‘కవిశేఖర’

# కీ॥శే॥ శ్రీ గురుజాడ రాఘవశర్మగారి



# శత జయంత్యుత్సవ సంచిక

కీ॥శే॥ 'కవిశేఖర'

శ్రీ గురుజాడ రాఘవశర్మ గారి

శత జయంత్యుత్సవ సందర్భమున శుభాకాంక్షలతో.....

# బృందావనపుర కమీషన్ & హోల్‌సేల్ మర్చంట్స్ అసోసియేషన్

మరియు

# బృందావనపుర కళ్యాణ మందిర్

మచిలీపట్నం - 521 001.

| శ్రీ కొల్లూరి రామకృష్ణారావు | శ్రీ చింతకుర్తి అచ్యుతరావు | శ్రీ వరదా రామానుజరావు |
|---|---|---|
| అధ్యక్షులు | కార్యదర్శి | కోశాధికారి |

శ్రీ గోకవరపు గంగాధరరావు

సంయుక్త కార్యదర్శి

| శ్రీ శ్రీరాం సత్యనారాయణ | శ్రీ కొనకళ్ళ నాగలింగేశ్వరరావు |
|---|---|
| ఉపాధ్యక్షులు | కన్వీనర్ - కళ్యాణ మందిర్ |

కార్యవర్గ సభ్యులు

- శ్రీ తాడేపల్లి హరగోపాలరావు
- శ్రీ మామిడి వేణుగోపాలరావు
- శ్రీ తాడేపల్లి రంగనాధరావు
- శ్రీ పొట్టా సూర్యనారాయణరావు

కళ్యాణ మందిర్ కార్యవర్గ సభ్యులు

- శ్రీ మామిడి నాగేశ్వరరావు
- శ్రీ మాటూరి వెంకటరామపూర్ణచంద్రరావు
- శ్రీ దామెర భూమాచలం

వాణిజ్యం దేశానికి సౌభాగ్యం



'కవిశేఖర'

# శ్రీ గురుజాడ రాఘవశర్మగారి

# శతజయంతి ఉత్సవ

## ఆహ్వానము

### పూజ్య అతిథి

శ్రీ సిద్ధేశ్వరీ పీఠాధిపతులు (కుర్తాళం)

**శ్రీశ్రీశ్రీ సిద్ధేశ్వరానంద భారతీమహాస్వామీజీ**

### విశిష్ట అతిథి

**శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉన్నత విద్యాశాఖామాత్యులు

### ముఖ్య అతిథి

**శ్రీ బాడిగ రామకృష్ణ**, బందరు పార్లమెంట్ సభ్యులు

### సభాధ్యక్షులు

**బోయిన వెంకటేశ్వరరావు**, I.A.S

జడ్జి - డిస్ట్రిక్ట్ కన్స్యూమర్స్ ఫోరం, కాకినాడ

### గౌరవాతిథులు

**శ్రీ పేర్ని వెంకట్రామయ్య (నాని)**, M.L.A.

**శ్రీ మండలి బుద్ధప్రసాద్**, M.L.A.

**శ్రీ బూరగడ్డ వేదవ్యాస్**, M.L.A.

**శ్రీ బచ్చుల అర్జునుడు**, మున్సిపల్ ఛైర్మన్

### ఆత్మీయ అతిథి

**శ్రీ ద్వైత రామచంద్రశాస్త్రి**,

సెక్రటరీ & కరస్పాండెంట్ హిందూ కాలేజి మరియు అనుబంధ సంస్థలు

తేది : ది. 20-6-2004 ఆదివారం సా॥ 5 గం.లకు

వేదిక : హిందూ కాలేజి ఆడిటోరియం, మచిలీపట్నం

అందరూ ఆహ్వానితులే

శ్రీ సిద్ధేశ్వరీ పీఠాధిపతులు (కుర్తాళం)

**శ్రీశ్రీశ్రీ సిద్ధేశ్వరానంద భారతీమహాస్వామివారి** ఆశీస్సులతో

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, కవి, పండితులు, వాస్తు, జ్యోతిష్య శాస్త్రవేత్త,

## కవిశేఖర శ్రీ గురుజాడ రాఘవశర్మగారి

# శతజయంత్యుత్సవము

**ది. 20-6-2004 ఆదివారం సా॥ 5-00 గంటలకు**

మచిలీపట్నం, హిందూ కాలేజి ఆడిటోరియంలో జరుగును.

కార్యక్రమ అనంతరం విశిష్ట వ్యక్తులకు సన్మానం :

**శ్రీ వేదాంతం అనంత పద్మనాభాచార్యులు,** ఆగమశాస్త్ర పండితులు

**శ్రీ పింగళి వేంకట సుబ్రహ్మణ్యాచలపతిరావు,** జ్యోతిష్య శాస్త్రవేత్త

**శ్రీ మర్రి వెంకటేశ్వరరెడ్డి,** స్వాతంత్ర్య సమరయోధులు

**శ్రీ దాసి బసవయ్య,** ప్రముఖ కవి

**శ్రీమతి పి.వి. లత ,** ప్రముఖ సంగీత విద్వాంసురాలు

**సాయంత్రం 5-00 గంటలకు**

**యువగీతిక మచిలీపట్నం వారిచే సంగీత విభావరి**

('కవిశేఖర' శ్రీ గురుజాడ రాఘవశర్మగారు రచించిన దేశభక్తి గేయాలు)

తేనీటి విందు : సాయంత్రం 5-00 గంటలకు

కావున సభకు తామెల్లరూ విచ్చేసి జయప్రదము
చేయగోరుచున్నాము.





ఇట్లు

**ఆహ్వాన సంఘం**

**కార్యక్రమము సరిగ్గా 5 గంటలకు ప్రారంభించబడును.**
**కావున సకాలములో విచ్చేయ ప్రార్థన.**

బృందావన్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్ మరియు
విష్ణు ఏజన్సీస్ వారి సౌజన్యంతో

# కార్యక్రమం

సా॥ 6-00 గంటలకు : **వేదాశీర్వచనం**

ప్రార్థన : **శ్రీమతి విశ్వనాథ శాంత కుమారి & గురుజాడ సిస్టర్స్**

కార్యక్రమ వివరణ : **గురుజాడ చిరంజీవి**, కవి, వాస్తు, జ్యోతిష్య పండితులు

జ్యోతి ప్రజ్వలన : **శ్రీ బాడిగ రామకృష్ణ**, బందరు పార్లమెంట్ సభ్యులు

చిత్రపట ఆవిష్కరణ : **శ్రీ ద్వైత రామచంద్రశాస్త్రి**
సెక్రటరీ & కరస్పాండెంట్, హిందూకాలేజి మరియు అనుబంధ సంస్థలు

అధ్యక్షోపన్యాసం : **శ్రీ బోయిన వెంకటేశ్వరరావు**, I.A.S
జడ్జి - డిస్ట్రిక్ట్ కన్స్యూమర్ ఫోరం, కాకినాడ

అనుగ్రహ భాషణ : శ్రీ సిద్ధేశ్వరీ పీఠాధిపతులు (కుర్తాళం)
**శ్రీశ్రీశ్రీ సిద్ధేశ్వరానంద భారతీమహాస్వామీజి**

ముఖ్య అతిథి ప్రసంగం : **శ్రీ బాడిగ రామకృష్ణ**, బందరు పార్లమెంట్ సభ్యులు

సంచిక ఆవిష్కరణ : **గౌ॥ శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉన్నత విద్యాశాఖామాత్యులు

## ప్రసంగములు

**శ్రీ పేర్ని వెంకట్రామయ్య (నాని)**, బందరు శాసన సభ్యులు

**శ్రీ మండలి బుద్ధప్రసాద్**, అవనిగడ్డ శాసన సభ్యులు

**శ్రీ బూరగడ్డ వేదవ్యాస్**, మల్లేశ్వరం శాసన సభ్యులు

**శ్రీ బచ్చుల అర్జునుడు**, మున్సిపల్ ఛైర్మన్, మచిలీపట్నం

**శ్రీ కూచిభొట్ల చంద్రశేఖర శర్మ**, మైసూర్ దత్త పీఠ ఆస్థాన విద్వాంసులు
అంశం : మహా మనీషి - గురుజాడ

**శ్రీ పువ్వాడ తిక్కన సోమయాజి**, రిటైర్డ్ ఎల్.ఐ.సి ఆఫీసర్
అంశం : 'కవి - పండితుడు - కవిశేఖర గురుజాడ'

**డా॥ బృందావనం ధన్వంతరి ఆచార్య**, అధ్యక్షులు - హిందూ కాలేజి మరియు అనుబంధ సంస్థలు
అంశం : బహుముఖ ప్రజ్ఞాశాలి - గురుజాడ

**శ్రీ యాబలూరి లోకనాథశర్మ**, అధ్యక్షులు, జ్యోతిష్య విద్యా పీఠం, విజయవాడ
అంశం : జ్యోతిష్య శాస్త్రవేత్త - రాఘవశర్మ

**శ్రీ దింటకుర్తి అచ్యుతరావు**
కార్యదర్శి - బృందావనపుర కమీషన్ & హోల్‌సేల్ మర్చంట్స్ అసోసియేషన్
అంశం - నేనెరిగిన గురుజాడ రాఘవశర్మగారు

**శ్రీ ఆర్.డి.ఎల్. నరసింహమూర్తి**, సంపాదకులు - ఉదయసంచారి
అంశం - 'విశిష్ట వ్యక్తి - రాఘవశర్మ'

వందన సమర్పణ - **శ్రీ ముదిగొండ శాస్త్రి**
ప్రభుత్వ పాఠ్య పుస్తకాల రచయిత

# ఆహ్వాన సంఘం

అధ్యక్షులు : శ్రీ పేర్ని వెంకట్రామయ్య (నాని),
బందరు శాసన సభ్యులు

సమన్వయకర్త : శ్రీ దింటకుర్తి అచ్యుతరావు

ఉపాధ్యక్షులు : డా॥ బి.ధన్వంతరి ఆచార్య
'కళాబంధు' శ్రీ చలమలశెట్టి నాంచారయ్య
శ్రీ గుడివాడ రామచంద్రరావు
డా॥ శ్రీ రావి రంగారావు

కార్యదర్శులు : శ్రీ గురుజాడ చిరంజీవి
(G.D.N. Sharma)
శ్రీ సి. శేషాచార్యులు (అప్పాజీ)

సంయుక్త కార్యదర్శులు : శ్రీ కొల్లు శ్రీనివాసరావు, M.D. Siti Cable
శ్రీ ముదిగొండ శాస్త్రి

## కార్యవర్గ సభ్యులు

శ్రీ గురుజాడ వెంకటేశ్వరరావు
శ్రీ గుడివాడ వెంకట గున్నయ్యశెట్టి
శ్రీ శిర్విశెట్టి సత్యన్నారాయణ (తాతారావు)
శ్రీ ఆర్.డి.ఎల్. నరశింహమూర్తి
శ్రీ సి.వి.ఎస్. రామకృష్ణ
శ్రీ దొండపాటి దేవదాసు
శ్రీ ఎ.ఆర్.కె. మూర్తి
శ్రీ కె.వై.యల్. నరసింహం
శ్రీ యం.కామశాస్త్రి
శ్రీ బి.హెచ్.వి.యస్. మురళీకృష్ణ
శ్రీ చలమలశెట్టి కోటేశ్వరరావు
శ్రీ విశ్వనాథ సత్యనారాయణ
శ్రీ దైత శివరామ శాస్త్రి
శ్రీ దైత లక్ష్మణశాస్త్రి
శ్రీ చిత్తజల్లు నాగేశ్వరరావు
శ్రీ బొమ్మిడి శ్రీరాములు
శ్రీ మద్దుల గిరీష్ కుమార్
డా॥ పింగళి గోవిందరావు
డా॥ ఎ. అశ్వనీకుమార్
శ్రీ కొల్లూరి కోటేశ్వరరావు
శ్రీ జంధ్యాల రాధాకృష్ణ
శ్రీ కారుమూరి రాజేంద్రప్రసాద్
శ్రీ విడియాల చక్రవర్తి
శ్రీ ఎస్. కృష్ణాజీ
శ్రీ కొల్లూరు రామకృష్ణారావు
శ్రీ ఎమ్. వి. సీతాపతిరావు
శ్రీ జి.యస్.వి.ఆర్.పి. సత్యన్నారాయణ
శ్రీ కె. శివకుమార్ (ఆడిటర్)
శ్రీ యం. నాగేంద్ర కుమార్ (ఆడిటర్)
శ్రీ వేమూరి రామకృష్ణ
శ్రీ ఘంటసాల పద్మనాభ శర్మ
శ్రీ పి. మురళీకృష్ణ (ఇంజినీర్)

మనుమలు, మనుమరాళ్ళు, అల్లుళ్ళు, కోడళ్ళు మరియు
బృందావన్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్ స్టాఫ్ & విష్ణు ఏజన్సీస్, విజయవాడ.



# కీ॥శే॥ 'కవిశేఖర' శ్రీ గురుజాడ రాఘవశర్మగారి
# శత జయంత్యుత్సవ సంచిక

సంకలనం :

**గురుజాడ చిరంజీవి**

ఆవిష్కరణ :

**గౌ॥ పిన్నమనేని వెంకటేశ్వరరావుగారు**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యాశాఖామాత్యులు

**తేది : 20-6-2004**

**బందరు హిందూకళాశాల ఆడిటోరియం**

ప్రచురణ :

కీ॥శే॥ 'కవిశేఖర' శ్రీ గురుజాడ రాఘవశర్మగారి

శత జయంత్యుత్సవ ఆహ్వాన సంఘం, మచిలీపట్టణము



కవి, సంస్కృతాంధ్రములలో పండితులు, సహస్రావధాని, శ్రీ సిద్ధ కాళీమాత ఉపాసకులు

శ్రీ సిద్ధేశ్వరీ పీఠాధిపతులు (కుర్తాళం)

**శ్రీశ్రీశ్రీ సిద్ధేశ్వరానంద భారతీమహాస్వామిజీ**



ఆగమశాస్త్ర పండితులు శ్రీమాన్ వేదాంతం అనంత పద్మనాభాచార్యులు గారిని సత్కరిస్తున్న గురుజాడ చిరంజీవి దంపతులు మరియు విష్ణు ఏజన్సీ ప్రొప్రయిటర్ జి.పి.ఎ. శర్మగారు



శ్రీ పింగళి వేంకట సుబ్రహ్మణ్యాచలపతిరావుగారిని సత్కరిస్తున్న తాళ్ళూరి రామకృష్ణ ప్రసాదు, వారి సతీమణి రాజరాజేశ్వరీ



స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ మర్రి వెంకటేశ్వరరెడ్డిగారిని సత్కరిస్తున్న శ్రీ భట్లపెనుమర్తి నారాయణమూర్తిగారు మరియు వేమవరపు సత్యనారాయణగారు



ప్రముఖ కవి దాసి బసవయ్యగారిని సత్కరిస్తున్న భట్లపెనుమర్తి మురళీగారు వారి సతీమణి లక్ష్మీ అన్నపూర్ణగారు, వేమవరపు సత్యనారాయణగారు వారి సతీమణి మల్లికగారు



శ్రీ దైత రామచంద్రశాస్త్రిగారిని సత్కరిస్తున్న శ్రీమతి గురుజాడ రాజరాజేశ్వరి




శ్రీ దైతా రామచంద్రశాస్త్రిగారికి జ్ఞాపికను అందజేస్తున్న శ్రీ బచ్చుల అర్జునుడు

# ఆశీర్వాద శ్రీముఖము



పరమహంస, పరివ్రాజకాచార్య, జగద్గురు
**శ్రీ సిద్ధేశ్వరానంద భారతీస్వామి**
సిద్ధేశ్వరీ పీఠాధిపతి - కుర్తాళం

శ్రీ గురుజాడ రాఘవశర్మగారు జ్యోతిశ్శాస్త్రవేత్తగా, కవిశేఖరునిగా, స్వాతంత్ర్య సమరయోధునిగా సుప్రసిద్ధులు. నాలుగు దశాబ్దాల క్రింద వారు తరచుగా గుంటూరు వస్తూ ఉండేవారు. అప్పుడు వారితో సన్నిహితంగా ఉండే అవకాశం కలిగింది. జాతక విభాగంలో వారికున్న ఆజ్ఞ, త్రైకాలిక విషయాలు చెప్పటంలో వారికిగల ప్రతిభ, సాహిత్య రంగంలో వారు చూపిన సృజనాత్మకశక్తి, విశేషించి వారి మృదుభాషిత్వము నన్నెంతో ఆకర్షించినవి. తరువాత వారితో కలిసి కొన్ని గోష్ఠి కార్యక్రమాలలో పాల్గొనటం కూడా జరిగింది. ఆంధ్రప్రభ దినపత్రికలో వారితో ఒక ఇంటర్వ్యూ చేసి ప్రచురించుట జరిగింది. బహుముఖీనమైన వారి వ్యక్తిత్వం ఎంతో విశిష్టమైనది. అటువంటి మహాత్ముని గూర్చి శతజయంతి ఉత్సవాలు చేయటం, ఆ సందర్భముగా ఒక సంచిక ప్రచురించటం ఎంతో ముదావహమైన అంశం. జరామరణ భయములులేని వారి యశశ్శరీరము తేజస్వంతమై, స్ఫూర్తి ప్రదాయకమై అలరారును గాక!



శ్రీ రాఘవశర్మగారి తల్లిదండ్రులు కీ॥శే॥ శ్రీ త్రియంబకం, వెంకమ్మగారలు



సతీమణి శ్రీమతి మల్లికాంబగారితో రాఘవశర్మగారు




దక్షిణభారత ఖాదీ ప్రదర్శన బొంబాయి, మద్రాసు, బెంగుళూర్లలో మహాత్మా గాంధీగారిచే బహూకరింపబడిన సువర్ణ, రజిత పతకములు



శ్రీ వేదాంతం అనంతపద్మనాభాచార్యులుగారికి జ్ఞాపికను అందజేస్తున్న
శ్రీ దింటకుర్తి అచ్యుతరావు మరియు జి.పి.ఎ.శర్మ



కవి, పండితులు శ్రీ పువ్వాడ తిక్కనసోమాయాజిని జ్ఞాపికతో
సత్కరిస్తున్న శ్రీ బచ్చుల అర్జునుడు

## రాఘవశర్మగారికి స్వాతంత్ర్య సమరయోధుడిగా వివిధ సందర్భములలో బహూకరింపబడిన పతకములు













# ముందు మాట

శ్రీ 'కవిశేఖరు' గురుజాడ రాఘవశర్మగారు బందరు పట్టణములో పేరెన్నికగన్న కవి - పండితులు, జ్యోతిష - వాస్తు శాస్త్ర నిష్ణాతులు, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు. ఆనాటి పురప్రముఖులు శ్రీ భోగరాజు పట్టాభిసీతారామయ్య, శ్రీ కోపల్లె హనుమంతరావు, శ్రీ ముట్నూరి కృష్ణారావు మొదలైన వారి సాన్నిహిత్యంతో సాహిత్య, రాజకీయ రంగాలలో వారితో కలిసి పనిచేసి ఎంతో కీర్తి గడించారు.

వారు స్వర్గస్థులై నేటికి షుమారు 17 సం॥లు అయినవి. బందరులోని సాహిత్య, వాణిజ్య, రాజకీయ ప్రముఖులు కొందరు వారి 'శత జయంతి ఉత్సవము' జరపాలని సంకల్పించి ఒక ఆహ్వాన సంఘముగా నేర్పడి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఒక 'స్మారక సంచిక' వెలువరించాలనే సంకల్పముతో ప్రముఖులైన పండితుల నుంచి రచనలను ఆహ్వానించి ఈ సంచిక వెలువరించడం జరిగింది. శ్రీ గురుజాడ రాఘవశర్మగారి మనుమలు చి॥ సుందర నారాయణశర్మ, వారి బృందావన్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్‌లో సర్వాంగ సుందరముగా ముద్రించిన ఈ సంచికకు శ్రీ కుర్తాళం సిద్ధేశ్వరీ పీఠాధిపతులు వారి 'ఆశీర్వాద శ్రీముఖము' ను అందించుటచే, సంచిక బంగారుకు తావి యొనగూడినట్లయినది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యాశాఖామాత్యుల సువర్ణ హస్తములతో ఆవిష్కరింపబడిన ఈ కృతి కన్యక సర్వాలంకార భూషితయై విరాజిల్లినది. సంచికకు తమ తమ సందేశములను అందించిన పెద్దలకు, అమూల్య రచనల నందించిన మహనీయ రచయితలకు, ప్రకటనకర్తలకు మా హృదయ పూర్వక కృతజ్ఞతాభి వందనములు.

**ఆహ్వాన సంఘం**

**పిన్నమనేని వెంకటేశ్వరరావు, బి.ఇ.,**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉన్నత విద్యాశాఖామాత్యులు
రుద్రపాక



# సందేశం

కవి, స్వాతంత్ర సమరయోధులు, జోతిష్యవేత్త, శ్రీ గురుజాడ రాఘవశర్మగారి శతజయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నారని తెలుసుకుని నేను ఎంతో సంతోషించాను. శ్రీ గురుజాడ రాఘవశర్మగారు స్వాతంత్ర ఉద్యమంలో అందున ఉప్పు సత్యగ్రహంలో పాల్గొని కఠిన కారాగార శిక్షను అనుభవించినారు. అప్పట్లో వారు స్వాతంత్ర ఉద్యమ సందర్భముగా గేయాలు పాడుతూ ఉద్యమకారులను ఉత్తేజ పరిచేవారు. స్వాతంత్ర ఉద్యమం కోసం తమ ఉద్యోగాన్ని కూడ వదిలిపెట్టారు.

రాఘవశర్మగారు వ్రాసిన పుస్తకాలలో జాతీయగీతాలు, కల్పలత వంటి పుస్తకాలు వివిధ విశ్వవిద్యాలయాలలో పాఠ్యపుస్తకాలుగా ఎంపిక చేసారు. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ వీరి గ్రంధాలను స్వయంగా ప్రచురించి విద్యార్థులకు అందజేసింది. అప్పట్లో వీరి కవిత్వం విని రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్, అప్పటి మంత్రులు బెజవాడ గోపాలరెడ్డి, యమ్.ఆర్. అప్పారావులు ఘనంగా సత్కరించారు. మా తండ్రిగారు కోటేశ్వరరావుగారికి రాఘవశర్మగారు మంచి మిత్రులు. రాఘవశర్మగారిని కైకలూరులో మంత్రి యమ్.ఆర్. అప్పారావుగారు సన్మానించినప్పుడు ఆ సభకు మా తండ్రిగారే అధ్యక్షత వహించారు. అనర్గళంగా అశు కవితలు చెప్పేవారు. ఈ ఉత్సవాలలో పాలుపంచుకోవటం నేను అదృష్టంగా భావిస్తున్నాను. వారి సాహిత్యాన్ని మరిచిపోకుండా, వారి కుటుంబ సభ్యులు తగిన శ్రద్ధ తీసుకుంటారని ఆశిస్తూ....

అభినందనలతో....
**పిన్నమనేని వెంకటేశ్వరరావు**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉన్నత విద్యాశాఖామాత్యులు

**మచిలీపట్నం,**
**15-6-2004.**

**బాడిగ రామకృష్ణ**
బందరు పార్లమెంటు సభ్యులు
రెవెన్యూ కాలనీ, మచిలీపట్నం

सत्यमेव जयते



# సందేశం

## ఆహ్వాన కమిటీ పెద్దలకు

## నమస్సుమాంజలులు

స్వాతంత్ర్య సమరయోధుడు, బహుగ్రంధకర్త కీ॥శే॥ గురుజాడ రాఘవశర్మగారి శతజయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు అని తెలిసి చాలా సంతోషించాను. గాంధీజీ నుండి ప్రేమాభిమానాలనే కాకుండా గౌరవ మర్యాదలు కూడా పొందిన గురుజాడ రాఘవశర్మగారు బందరు పట్టణ నివాసి అని చెప్పుకునేందుకు అందరూ గర్వించాలి. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని రాజమండ్రి, రాయవలూరు జైళ్ళలో వారు శిక్ష పొందారు. ఆ సందర్భముగా కోర్టులో పద్య రూపంలో సాక్షం చెప్పి బ్రిటీషువారిని దుయ్య పట్టిన ధైర్యశాలి, గొప్ప సాహితీవేత్త. వీరు ఎంతో శ్రమకు, వ్యయ ప్రయాసలకోర్చి వివిధ జాతీయ ఉద్యమాల్లో పాల్గొన్న సందర్భంలో 32 ఏళ్ళ కాలంలో వ్రాసిన పద్యాలు, గేయాలు మనకు 'స్వాతంత్ర్యపథం' అనే పుస్తకంలో కనబడతాయి. ఈ పద్యగేయ సంపుటిని చదివినపుడు నా మనస్సు పులకరించింది. గురుజాడ రాఘవశర్మగారి మనస్సులో, శరీరంలో అణువణువులోను జాతీయ భావాలు ఇమిడి ఉన్నాయి. వీరు మనకు అందించిన సాహిత్యాన్ని ఈ తరం యువతరానికి అందించవలసి ఉంది. అదే విధంగా వారి ఆశయాలు అమలు చేసేందుకు రాఘవశర్మగారి అనుయాయులు ముందుకు రావలసినదిగా కోరుతున్నాను.

అభినందనలతో....
**బాడిగ రామకృష్ణ**
బందరు పార్లమెంటు సభ్యులు

**మచిలీపట్నం,**
**14-6-2004.**

**పేర్ని వెంకట్రామయ్య (నాని)**
మచిలీపట్నం శాసనసభ్యులు
అధ్యక్షులు
శ్రీ గురుజాడ రాఘవశర్మ
శతజయంతి ఉత్సవ ఆహ్వాన కమిటి



# సందేశం

## సాహితీ ప్రియులకు, పెద్దలకు, నమస్కృతులు

ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, కవి, జోతిష్యవేత్త, శ్రీ గురుజాడ రాఘవశర్మగారి శతజయంతి ఉత్సవాలు నిర్వహించేందుకు పట్టణ పెద్దలు సమావేశమై నన్ను ఆహ్వానించారు. ఆహ్వాన కమిటీకి అధ్యక్షులుగా ఉండమని కోరారు. ఒక గొప్ప మహనీయుని శతజయంతి ఉత్సవాలు నిర్వహించే ఆహ్వాన కమిటీకి అధ్యక్షులుగా నన్ను ఉండమని కోరినందుకు నేను ఎంతో సంతోషించాను. పట్టణంలో నేను శాసనసభ్యునిగా ఎన్నిక అయిన తరువాత నిర్వహిస్తున్న ఒక మంచి కార్యక్రమం ఇది. ఈ కార్యక్రమంలో ఎందరో కవులు, వ్యాపారవేత్తలు భాగస్వామ్యం అయ్యారు. ఇలా ఈ మహనీయుడు చేసిన మంచి కార్యక్రమాలను జ్ఞప్తికి తెచ్చుకునే అవకాశం ఈ శతజయంతి ఉత్సవాలు వలన ఏర్పడింది. మా నాన్నగారు దివంగత పేర్ని కృష్ణమూర్తిగారు కూడా గురుజాడ రాఘవశర్మగారికి మంచి మిత్రులు. కొన్ని కొన్ని సందర్భాలలో మా తండ్రిగారు వారి సలహాలు తీసుకునేవారు. రాఘవశర్మగారు నిర్వహించిన త్యాగాలను, పట్టుదలను, సేవా కార్యక్రమాలు స్ఫూర్తిగా తీసుకుంటూ యువతరం ముందుకు పోవలసిన అవసరం ఎంతైనా వుంది. వారి గేయాలు వింటుంటే మన హృదయం పులకరిస్తుంది. జాతీయ భావాలు గల ఇటువంటి పెద్దలు చేసిన త్యాగాలను మరిచిపోకుండా ఉంటారని ఆశిస్తూ...

అభినందనలతో....
**పేర్ని వెంకట్రామయ్య (నాని)**
మచిలీపట్నం శాసనసభ్యులు

**మచిలీపట్నం,**
**14-6-2004.**

**బూరగడ్డ వేదవ్యాస్**, బి.కాం., బి.యల్.,
మల్లేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యులు
మచిలీపట్నం



# సందేశం

బందరు పట్టణ ప్రజలు గర్వించే ఒక గొప్ప స్వాతంత్ర సమరయోధుడు శ్రీ గురజాడ రాఘవశర్మగారు. స్వాతంత్ర ఉద్యమంలో ఎప్పుడు ఏ సందర్భములోను భయ పడక ఆయన అందిరిన్ని నడిపించారు. ఉప్పు సత్యగ్రహం చేస్తున్నప్పుడు వారిని అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరిచినారు. ఆ సమయంలో కోర్టులో న్యాయమూర్తి అడిగిన ప్రశ్నలకు గేయాలలో బ్రిటిష్ ప్రభుత్వాన్ని తీవ్రంగా దుయ్యపడుతూ సమాధానం చెప్పారు. ఆ రోజు కోర్టులో వారందరూ గురుజాడ రాఘవశర్మగారు చెప్పిన గేయాల విని ఆశ్చర్యపడ్డారు. జడ్జిగారు ఒక చిరునవ్వు నవ్వి తొమ్మిది నెలలు జైలు శిక్ష విధించారు. అది అప్పటి న్యాయం. అయితే రాఘవశర్మగారు ఎప్పుడూ ఉద్యమంలో వెనుకడుగు వేయకుండా గాంధీజీ ప్రశంసలు పొందారు. ఖద్దరు బట్టలు కట్టుకోవడం అంటే ఆయనకు ఎంతో ఇష్టం. ఖద్దరు ప్రదర్శనలో వీరు ప్రదర్శించిన వస్త్రాలు చూసి గాంధీజీ అంతటి వారు ముగ్ధులైయ్యారు. ప్రదర్శన సందర్భంగా ఏర్పాటు చేసిన బంగారు పతకాన్ని, ప్రశంస పత్రాన్ని రాఘవశర్మగారికి యిచ్చి సత్కరించారు. సహకార రంగంలో కూడా రాఘవశర్మగారు అందవేసిన చేయి. ఇలా ఒక బహుముఖ ప్రజ్ఞాశాలి శత జయంతి ఉత్సవ సభలో పాల్గొని, ఆ మహనీయుని గుర్తుచేసుకోవటం ఒక అదృష్టంగా నేను భావిస్తున్నాను. వారు వ్రాసిన పద్యాలను, గేయాలను తర్వాత తరం వారికి అందించేందుకు విద్యావేత్తలు పూనుకుంటారని ఆశిస్తున్నాను.

అభినందనలతో....
**బూరగడ్డ వేదవ్యాస్**
మల్లేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యులు

**మచిలీపట్నం,**
**13-6-2004.**

**బచ్చుల అర్జునుడు**
చైర్మన్
మచిలీపట్నం పురపాలక సంఘం



# అభినందనలు

ప్రముఖ సాహితీవేత్త, స్వాతంత్ర సమరయోధుడు శ్రీ గురుజాడ రాఘవశర్మగారి శత జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్న సందర్భముగా నిర్వాహకులకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. అప్పట్లో గురుజాడ రాఘవశర్మగారు అశువుగా పాటలు పాడుతూ సాతంత్ర్య ఉద్యమకారులను ఉత్ర్రూతలూగించేవారు. ఉప్పు సత్యాగ్రహ సమయంలో ఆయన చూపిన చొరవ అందరిని ఆశ్చర్యచకితులని చేసింది. జైలుకి వెళ్ళి కూడా ఆయన పద్యాలలో, గేయాలలో ఇంటికి ఉత్తరాలు వ్రాసేవారు. కోనేరుసెంటరులో జరిగిన ఉద్యమ సభలలో ఆయన ఉపన్యసిస్తూండేవారు. గురుజాడ రాఘవశర్మగారు లేకుండా ఏ రాజకీయ సభగాని, సాహిత్యసభగాని జరిగేదికాదు. జ్యోతిష్యశాస్త్రంలో రాఘవశర్మగారు గొప్ప దిట్ట. ప్రముఖ రాజకీయ నాయకుల జాతక చక్రాలు వారి ఇంట్లో వుండేవి. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతిల సన్మానాలు, సత్కారాలు వీరు పొందారు. రాఘవశర్మగారు బందరు పట్టణం గర్వించదగ్గ వ్యక్తి. ఆ మహానుభావుడు చేసిన త్యాగాలను ఈ శత జయంతి ఉత్సవ సందర్భముగా జ్ఞాపకం చేసుకునేందుకు ఒక అవకాశము ఏర్పడిందని నేను భావిస్తున్నాను. వారు చేసిన త్యాగాలు నేటి యువతరానికి అందిస్తారని ఆశిస్తూ.......

అభినందనలతో....
**బచ్చుల అర్జునుడు**
చైర్మన్, మచిలీపట్నం పురపాలక సంఘం

**మచిలీపట్నం,**
**13-6-2004.**

# ప్రజ్ఞా ధురీమణులు - శ్రీ గురుజాడ

**డా॥ బి. ధన్వంతరి ఆచార్య**
అధ్యక్షులు, హిందూ కాలేజి మరియు అనుబంధ సంస్థలు
మచిలీపట్నం

శ్రీ గురుజాడ రాఘవశర్మగారు నాకు పితృతుల్యులు. మా తండ్రిగారు, పిన తండ్రిగార్లకు అత్యంత సన్నిహితులు, ఆప్త మిత్రులు. ఆ చొరవతో నేను తరచు వారి వద్దకు వెళ్ళటం జరుగుతూ వుండేది. నా కన్నా పెద్దవారైన శ్రీ శర్మగారు నన్ను ఎంతో ఆప్యాయత, వాత్సల్యాలతో ఆహ్వానించి "ఏమోయ్ ఏమిటి విశేషాలు"? అని పలకరించేవారు. వారి అనుభవాన్ని, స్వీయరచనలనూ, స్వాతంత్ర్యపోరాట సంఘటనలను ఎన్నో విషయాలు చెప్పేవారు. తరచూ నేను సాయంకాలం వెళ్ళేవాడిని. రైల్వేస్టేషన్ మీదుగా వీచే చల్లని గాలి కిటికీ గుండా వస్తూవుంటే ప్రక్కన విశాలమైన వాలు కుర్చీలో కూర్చొని కళ్ళు మూసుకుని క్షణం ఆలోచించి మన సమస్యకు పరిష్కారం చెప్పే ధీరగంభీర మూర్తిని మనం ఒక్కసారి జ్ఞాపకం తెచ్చుకొంటే మన మనో నేత్రానికి కనబడతారు. అటువంటి సౌజన్య మూర్తికి పాదాభివందనములు అర్పిస్తూ మరిన్ని విషయాలు వ్రాయటానికి సాహిసిస్తున్నాను.

శ్రీ గురుజాడ రాఘవశర్మగారు కారణజన్ములు. సార్థక జన్ములు కూడా. వారి జీవితం దరులనొరుసు కొంటూ ప్రవహించే శాంత గంభీర గంగా ప్రవాహం. ఆయన ఒక ప్రజ్ఞా నిధి. కొంత వరకూ ఏక ముఖంగా సాగినవారి జీవన గమనం కాలానుగుణ్యంగా బహుధా విస్తరమైనది.

ఆనాటి స్వాతంత్ర్య సంగ్రామ స్ఫూర్తితో దేశభక్తులై, సహకారోద్యమ, ఖాదీ-కలంకారీ దుస్తుల ఉద్యమ వ్యాప్తిలో ఖ్యాతి నార్జించారు. తర్వాత వారి కవిత్వ శక్తి వారి కలం ద్వారా జాలువారింది. దాని ఫలితంగానే ఎన్నో గ్రంథాలు, ఖండ కావ్యాలు, నాటికలు వెలువడ్డాయి. కవి కులాలంకారులై 'కవిశేఖరు'లైనారు. 'వాసుదేవనామశతకం', 'ముకుందమాల', 'మహాలక్ష్మీ దివ్యగుణ వైశిష్ట్యము' మొదలయినవి ఆధ్యాత్మికములైతే, 'నవకాళి', 'స్వాతంత్ర్యపథము', 'జాతీయ గీతాలు' మొదలైనవి రాజకీయ - స్వాతంత్ర్య ఉద్యమ విషయక గ్రంథాలు.

శ్రీ శర్మగార్కి పోతనామాత్యుని కవిత్వం పట్ల ఎనలేని అభిమానం. భాగవతంలోని పోతన కవిత్వాన్ని మెచ్చుకొంటూ కొన్ని పద్యాల్ని చదువుతూండేవారు. వారి ఇష్టదైవం 'కృష్ణ భగవాను'డు మనతో మాట్లాడుతూనే "కృష్ణా-వాసుదేవ ప్రభూ" అని నిరంతరం మననం చేసుకొనే వారి అలవాటు అనాలోచితంగానే వారిని ప్రథమశ్రేణి కృష్ణ భక్తుల్ని చేసింది. భ్రమరగీతికలు, కల్పలత వంటి పద్య సంపుటిలు వారి కృష్ణ భక్తికి తార్కాణం. వారి నివాసానికి 'బృందావనం' నామకరణం చేశారు. ఇంటి ముంగిటి ఆవరణలో కృష్ణ విగ్రహ స్థాపన వారి భక్తికి ప్రత్యక్షసార్థకం మీ ఇంటి పేరూ బృందావనమేనయ్యా - మా నివాసం పేరు బృందావనమేనయ్యా -

బృందావనం అందరిదీ అయినా – కృష్ణుడు మాత్రం మావాడేనయ్యా – మా ఇంట్లోనే వున్నాడు" అని చతురంగా మాట్లాడే శర్మగారు నేటికీ నా మనస్సులో మెదలుతూనే వున్నారు. శ్రీ శర్మగారు కేవలం దేశభక్తులు, దేశభక్తి కల్గిన కవులు మాత్రమే కాదు. వారి ప్రజ్ఞ కేవలం కవిత్వంతో ఆగలేదు. ఒక ప్రముఖ జ్యోతిష్కునిగా, వాస్తు శాస్త్రపారంగతునిగా, సంఖ్యాశాస్త్ర నిపుణునిగా వారు సమాజంలో గౌరవ ప్రతిపత్తులను పొందారు. జ్యోతిష, ముహూర్త నిర్ణయంలోనూ, వాస్తు సలహాలలోనూ ఎంతో మందికి ఆయన దిశా నిర్దేశకులైనారు.

ఒకసారి నేనుండగానే ఒకరికి ఏదో వాస్తు సందేహాన్ని తీర్చి సలహా ఇచ్చారు. ఆయన వెళ్ళిన తర్వాత నేను వాస్తు గురించిన సందేహాన్ని శర్మగారితో ముచ్చటించాను. 'అసలు వాస్తు అనేది ఒక ప్రధాన విషయమా? కిటికీలు, దర్వాజాలను బట్టి మన జీవన గమనం, జీవిత ఫలితాలు కలుగుతాయనటం నేను నమ్మలేకపోతున్నాను' అన్నాను. ఆయన కొంతసేపు మౌనం వహించి నవ్వుతూ "వుందనుకొనేవాడికి వుంది – లేదను కొంటే పోతుంది. నిన్నేంచేయదు. వాస్తు ఒక బురదకొయ్య, జెర్రిగొడ్డు లాంటిదోయ్ మనం ఎదురు నిలిస్తే అవే పారిపోతాయి. కానీ 'జాతకం' అలా కాదు. అది త్రాచు పాము లాంటిది. దాన్ని మంచి చేసుకుని మనం తప్పుకు పోవటం మంచిది. అని ఆనాడు ఆయన చెప్పినమాట నాకు మనస్సులో నాటుకుపోయి ఈ నాటికీ ఆచరణలో వుంది. మనం ఎవరమైనా ఒక ప్రశ్నవేస్తే ఆ పశ్న సమయాన్ని బట్టి, వచ్చిన వారాన్ని బట్టి అడిగిన ప్రశ్న అక్షర సంఖ్యను బట్టి లెక్కకట్టి ఫలితాన్ని వెంటనే చెప్పగలిగే సంఖ్యాశాస్త్ర (Numerology) నైపుణ్యము శ్రీ రాఘవశర్మగారి సొత్తు. వారిని గమనించిన నాకు, వారి శాస్త్రగరిమతోపాటు వాక్శుద్ధి కూడా తోడై జరుగబోయే వాటిని ముందుగా చెప్పగలుగుతున్నారని అనిపించింది. "కౌకికానాం హి సాధూనాం వాక్యం అర్థానుధావతి" అన్న ఆర్యోక్తి నిజమయింది.

ఇటువంటి ప్రజ్ఞా ధురీణులయిన శ్రీ గురుజాడ వీర రాఘవశర్మగారిని గూర్చి నాకు తెలిసిన మాటల మూటలను విప్పి ఏర్చికూర్చి మీకు సమర్పించే అవకాశం కల్గటం అదృష్టంగా భావిస్తున్నాను. శ్రీ శర్మగారితో ప్రత్యక్ష పరిచయం వారి వాత్సల్యాన్ని పొంది ఆనందించే నా భాగ్యోన్నతికి కృతజ్ఞతలు తెలియజేసు కొంటున్నాను.

**(ఈ వ్యాసకర్త డా॥ బి. ధన్వంతరీఆచార్యగారు పట్టణంలో ప్రముఖ వైద్యులు. హిందూ కాలేజి అనుబంధ సంస్థలకు అధ్యక్షులు. ఎన్నో ప్రముఖ సాంఘిక సేవా సంస్థలకు ముఖ్య పదవులను అలంకరిస్తూ సామాజిక సేవలందిస్తున్న ప్రముఖ వ్యక్తులు).**

**- సం॥**



# 'మహోదాత్తవ్యక్తి' - 'కవిశేఖర' శ్రీ గురుజాడ రాఘవశర్మగారు

**కె. చంద్రశేఖరశర్మ**, M.A., (Skt. & Tel.)
**"ఆస్థాన విద్వాన్" గణపతి సచ్చిదానంద అవధూత దత్త పీఠమ్**
**మైసూర్ (కర్ణాటక)**
**ఆస్థాన పండితులు : సిద్ధేశ్వరీ పీఠం, కుర్తాళం**

బందరుకు బృందావన పురమనేపేరు సార్థకమైనది. బృందావనంలో ప్రతిదీ శ్రీకృష్ణ మురళీ రవమాధుర్యాస్వాదనంతో పరిపూతమైంది. ఈ బందరులో ఒకనాడు శ్రీ కృష్ణ ముఖోపదిష్టమైన గీతామృతం ప్రవహించి భక్త హృదయ సీమల్లో జ్ఞాన విజ్ఞానాలు పండించింది. మహాపండితులను లోకానికి అందించింది. మహామేధావుల్ని దేశానికి కానుకగా సమర్పించింది. ప్రతి యింటా భక్తి సంగీతం వీనుల విందు చేసింది. సర్వతోముఖ విజ్ఞాన వీచికలతో ఈ బృందావనం చల్లని పవన పరంపరలను పంపి భారతమాతకు వింజామరలు వీచింది. తూర్పు సంద్రంలోంచి తొంగి చూచే ఉదయభానుని బంగారు కిరణజాలంతో రంగారిన బందరు కళకళలాడింది. సర్వకళామయ సహజ సౌందర్యంతో కనులు మిరుమిట్లు గొలిపిన కాంతి పుంజాలు విదేశీయుల హృదయాలను కల్లోల పరిచాయి.

ప్రాతఃకాల ప్రాకృతికరామణీయకంలో వేదాలు శ్రీ కృష్ణ పరమాత్మకు సుప్రభాత గీతాలనాలపించాయి. కమనీయ కవితా సౌరభాలు, హరికథా గానాలు నిత్యం ప్రవర్తిల్లిన అమృత ఘడియలవి. వాల్మీకి వంటి కవి కోకిల గానాలు నిత్యం ప్రవర్తిల్లిన అమృతఘడియలవి. వాల్మీకి వంటి కవి కోకిలలు కొమ్మకొమ్మన కూర్చొని కవితాకుహూరావాలతో బృందావనసీమనంతా మైమరపించిన ఆ సుమధుర సుముహూర్తాలు తలపునకొస్తున్నాయి. అలాంటి స్వర్ణయుగంలో కవితాశాఖనలంకరించి గొంతు సవరించుకొని భావోద్వేగంతో పంచమస్వరంలో పలికిన పలుకులు విదేశీయులకు ములుకులై స్వదేశ భక్తుల నుత్తేజపరచిన స్వతంత్ర కవికోకిల మన గురుజాడ రాఘవశర్మ 'కవి శేఖరులు'.

శ్రీ గురుజాడ రాఘవశర్మ గారి పేరు వినబడితే చాలు ఆనాటి యువత హృదయాల్లో దేశభక్తి వెల్లివిరిసింది. 'యత్రాకృతి స్తత్ర గుణాభవంతి' అన్నట్లు శ్రీ శర్మగారి మూర్తిని చూచిన వారికి ఆయన గుణ సంపద మనసుకు తోచేది. ఆయన మాటలు వింటూంటే తేనె వాకలు కట్టేది. ఆపాదమస్తకం ఖద్దరు వస్త్రధారణం ఆయన గాంభీర్యాన్ని యినుమడింప జేసింది.

శర్మగారి విశాలమైన నొసట కొట్ట వచ్చినట్లు సుగంధబంధురమైన పుండ్రం వింత సొగసుతో మెరిసి పోయేది. మనసు నిండా ఎనలేని ఆప్యాయత. ప్రథమ దర్శనంలోనే చిరకాల పరిచయమున్నట్లు, అనురాగ స్నేహపూర్ణమైన పలకరింపు. మామూలు మాటల్లో సయితం కలకండ పలుకులు, కావలసినంత ఉత్సాహం. పాంచజన్యం పూరించినట్లు కంఠనాదం, నవ్వుల




వెన్నెలలు కురిపించే ముఖ మండలం, అన్నింటికీ మించి వైదిక ధర్మం మూర్తీభవించినట్లు కనబడే వేష భాషలు.

అది 1946వ సంవత్సరం ప్రాంతమను కుంటాను. నేను బందరు గొడుగుపేటలోని సాంగవేద పాఠశాలలో సంస్కృతం చదువుకొంటున్న రోజులు. శ్రీ మండలీక వేంకట శాస్త్రి మహోదయులు ఆ పాఠశాలకు ప్రాచార్యులుగా ఉండేవారు. శాస్త్రిగారు అపరవ్యాస మహర్షిలాగా వేదాంత పాఠాలు చెపుతూండేవారు. సాయంకాలం భాగవత ప్రవచనం చేసేవారు.

పుంభావ సరస్వతిలాగా వుండే శాస్త్రిగారి ఉపదేశాలు గంభీరంగా సాగుతూంటే అశేషజనం ఆనందంలో ఓలలాడేవారు. ప్రాతః కాలాన బందరులోని పండితులు, పెద్దపెద్ద ఉద్యోగులు, న్యాయవాదులు, మొదలయిన వారెందరో వయోభేదం లేకుండా వచ్చి వెంకటశాస్త్రిగారి వద్ద ప్రస్థానత్రయ భాష్యం చాలా శ్రద్ధగా అధ్యయనం చేస్తూండేవారు. అప్పుడు 'వృద్ధాశ్శిష్యాః గురుర్యువా' అన్నట్లు శ్రీ దక్షిణామూర్తి గురుదేవులు మదిలో మెదిలేవారు.

అందరూ సంధ్యావందనాదులు పూర్తి చేసుకొని మడిగా వచ్చి సనాతన ధర్మం రూపు ధరించినట్లు కూర్చొని శ్రవణం చేస్తూంటే ఆ పాఠశాల ప్రాంగణం ఒకనాటి ఋషి వాటికలను తలపింపజేస్తూండేది. ఆ భాష్యాలనధ్యయనం చేసే వారిలో శ్రీ గురుజాడ రాఘవశర్మగారు చాలా ఏకాగ్రతతో వింటూ ముఖ్య విషయాలు వ్రాసుకొంటూ వుండటం ఇతరులకు ఆదర్శంగా వుండేది. 'సాంగవేదభాస్కర' కుప్పా లక్ష్మణావధాన్లుగారు, 'జ్ఞానఖని' సర్వాశివరామకృష్ణ శాస్త్రిగారు, ఆంధ్ర సంస్కృత పండితులు జంధ్యాల సుబ్రహ్మణ్యశాస్త్రిగారు, శ్రీ రాళ్ళబండి సీతారామ శాస్త్రిగారు వంటి ఉద్దండుల మధ్య రాఘవశర్మగారు వినీత వేషంతో తానూ ఒక వేద పండితునివలె బ్రహ్మతేజోవిరాజితులై కనబడుతూండేవారు.

రాఘవశర్మగారు నిజంగా 'కవిశేఖర' బిరుదానికి పూర్తిగా తగినవారు ఆయన వుంటే ఎలాంటి సభైనా రక్తికట్టేది. ఏ సాహిత్య సభలోనో, కవితా గోష్ఠిలోనో ఆయన పాల్గొంటే పాంచజన్యం పూరించిన కృష్ణపరమాత్మలాగా విజృంభించేవారు. శర్మగారు పాల్గొనని సభలు లేవు. మేఘగంభీర కంఠ స్వరంతో సభనంతటిని వింజమాకిడినట్లు చేసే ప్రతిభా సంపన్నులు.

బందరు చరిత్ర చూనస్తూంటే ఒడలు పులకరిస్తుంది. మనస్సు గతంలోకి వెళ్ళి ఎన్నో గాధలు తవ్విపోస్తుంది. అనేకానేక మధుర ఘట్టాలతో మైమరపిస్తుంది. దానికి కారణం కారణ జన్ములయిన మహనీయులెందరో ఈ బందరు నేలపై పుట్టటమే. విభిన్న రంగాలలో వినుతికెక్కిన విశిష్ఠ వ్యక్తులకనేకులకుకాణాచి యీ బృందావనపురం. వాళ్ళందరూ బందరుకు విశిష్ఠ చరిత్రను సృష్టించారు.

“మా కొద్దీ తెల్ల దొరతనం” అంటూ జనవాహిని ఘోషించిన మరపురాని రోజులవి. గాంధీ మహాత్ముని ప్రభోదాన్ని బాగా చెవికెక్కించుకొని ఉద్వేల్లితమైంది బందరు. మహాత్ముని బోధలు మనసుల్లో బాగా నాటుకుపోయి మహోద్యమంగా విశ్వరూపం దాల్చింది.

పట్టాభి సీతారామయ్యగారు అహరహం దేశ స్వాతంత్ర్యాకాంక్షతో పోరు సల్పిన స్వర్ణయుగమది.

గాంధీ సిద్ధాంతాలను తు.చ. తప్పకుండా పాటించి కుటుంబాన్ని ఉద్యమానికి అంకితం చేసిన మహోన్నత వ్యక్తి ఆయన. ఆయన్ని అనుసరించి ఎంతో మంది త్యాగాలు చేశారు. తోట నరసయ్యలాంటి యోధులు రాబర్ట్సన్‌పేట కుండుమీద ఒక ప్రక్క పోలీసుల లాఠీ దెబ్బలు తింటూనే పట్టుదలతో కాంగ్రెసు పతాకాన్ని నిలబెట్టిన సన్నివేశం ఆయనతో బాటు "జండా ఎత్తరా - జాతికి ముక్తిరా"అంటూ గానం చేస్తూ దెబ్బలుతిన్న శర్మగారి యోధ్యత ఎన్నటికి మరువలేనిది.

అదే సమయంలో కవితాయుధానికి పదనుపెట్టి, దేశభక్తితో విజృంభించి కదంత్రొక్కిన స్వాతంత్ర్యయోధులు మన రాఘవ శర్మగారు. తెల్లదొరల దుండగాలను తూర్పారపడుతూ గేయాలు, గీతాలు పాడి జనసందోహాన్ని ఉత్తేజపరచిన 'కవిశేఖరులు' శ్రీ రాఘవశర్మగారు.

మైకుల మోతలు లేని ఆ రోజుల్లో తన కవితాగళం విప్పి పై స్థాయిలో శ్రీనాధమహాకవి గౌడ డిండిమభట్టు కంచుఢక్కను పగులగొట్టినట్లు పరాయిప్రభువుల గుండెలను తల్లడిల్లచేసినారు శర్మగారు.

శ్రీరాఘవశర్మ వీరావేశం చూచి తీరాలి. ఆయన దేశభక్తి పూర్ణమైన స్వాతంత్ర్య భావోద్రేకం "నయాగరా" జలపాతంలో హోరుసల్పి దేశద్రోహుల్ని దద్దరిల్లజేసింది. మామూలు మాటలే పాటలై, తేటతెలుగులో కవితలై యువతను ఉద్రేకపరచి కర్తవ్యోన్ముఖులను చేసింది.

ఓడ రేవులోని లైటుహౌసు ఓడలను దరి చేరేందుకు సంకేతమైనట్లు స్వాతంత్ర్యోద్యమ కారకులైన అనేక స్వాతంత్ర్యయోధులకు స్ఫూర్తినిచ్చి నిలిచింది బందరు పట్టణం.

ఆధ్యాత్మిక రంగంలో ముట్నూరి కృష్ణారావుగారు కృష్ణాపత్రికముఖాన జనజాగృతి కల్పించారు. పత్రికా రంగంలో ఆయనొక వింధ్యాద్రి. కోరాడ రామచంద్రశాస్త్రి, చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రిగార్లు పాండిత్య కవితా రంగాలలో మేరు హిమనగాలయి వెలుగొందారు. వాగ్గేయకారులైన హరినాగభూషణం గారు అన్ని విధాలా అపర త్యాగయ్య అనిపించుకొన్నారు. నాదస్వర విద్వాంసులు దాలిపర్తి పిచ్చిహరిగారొక మహా విద్వాంసుడు. నాటక రంగానికి పవిత్రత కలిగించి జీవం పోసిన "నటశేఖరులు " శ్రీ డి.వి. సుబ్బారావుగారు హరిశ్చంద్రుణ్ణి ప్రత్యక్షం చేశారు. ఇలా ఎందరో మహానుభావులు విలసిల్లిన బందరు పట్టణంలో సాంగవేదపాఠశాలను నెలకొల్పి వేదశాస్త్ర అధ్యయనాన్ని ప్రోత్సహించి మహా పండితులను తయారుచేసిన పురాణం కృష్ణమూర్తిగారిని, రాళ్ళబండి సీతారామశాస్త్రిగారినీ ఎవరూ మర్చిపోలేరు.

కోపల్లె హనుమంతరావుగారు, ముట్నూరి, పట్టాభిలతో కలిసి జాతీయ భావాలను నూరిపోశారు. వారు ముగ్గురు మూర్తిత్రయంగా బందరు చరిత్రలో మణిదీపాలు.

ఆ మూర్తిత్రయముతో వచ్చిన స్ఫూర్తి మన గురుజాడ రాఘవశర్మగారిని రంగంలోకి దింపింది. శర్మగారిలో విశేషమేమిటంటే ఆయన మహాకవిగా, మంచి అధ్యాపకుడిగా, వక్తగా, స్వాతంత్ర్య యోధుడిగా ప్రఖ్యాతి పొంది కారాగారాన్ని దేవాలయంగానే భావించిన పవిత్ర మూర్తి. ప్రవృత్తిలో

నివృత్తిని సాధించిన మంచి సాధకులు. స్వధర్మాచరణకు ఏ మాత్రం లోపం కలుగకుండా దేశభక్తి ఊపిరిగా చేసుకొని జీవితాన్ని భారతమాత పాదపద్మాలకు అంకితం చేసిన పుణ్యమూర్తి.

బంగ్లాదేశ్‌లోని నౌకాలి దురంతం శర్మగారి హృదయాన్ని గాయపరిచింది. ఆ విషాదంలోంచి వీర కవితా ప్రవాహం గేయరూపంగా బాహిరిల్లి ప్రజల గుండెలలోతుల్లోకి చొచ్చుకుపోయింది. ఆయన గేయం పాడినా, పద్యం చదివినా తన అనుభూతిలోనుంచి వస్తుండటం విశేషం.

గాంధీ మహాత్ముడు కాలూనిన పవిత్రమైన నేల బందరు పట్టణం. ఇక్కడ జాతీయ భావాలు వెల్లువలు కాగా మహనీయుల జాతీయ భావాలకు ప్రతీకగా ఆంధ్ర జాతీయ కళాశాల నెలకొన్నది. తద్భావభావితులైన వారే విశ్వనాథ, పింగళి, కాటూరి, అడవి, పువ్వాడ, అద్దేపల్లి మొదలగు మహా కవులు వారి కవితా వ్యాసాంగాన్ని ఈ బందరు పట్టణంలో ప్రారంభించారు. జాతీయ జెండాను రూపొందించిన పింగళి వెంకయ్యగారు ఈ కోవకు చెందిన యోధుడే.

విభిన్న రంగాల్లో లబ్ధ ప్రతిష్ఠులైన వారి లక్షణాలన్ని పుణికి పుచ్చుకొన్న శ్రీ గురుజాడ రాఘవశర్మగారు అజాత శత్రువు. భోలా శంకరుడు. మొగమాటం లేకుండా మాట్లాడే స్వభావం, అల్ప సంతోషి. గుణాలనే గౌరవించే మంచి వ్యక్తిత్వం కలవారు. మాటపడని ఆత్మ గౌరవంతో జీవితాన్ని సాగించారు. ఏ మాత్రం గర్వం లేకుండా గలగలా మాట్లాడే వ్యక్తి. దేశ భక్తిని కేంద్రంగా చేసుకొని సనాతన ధర్మానికి ఏ మాత్రం ఇబ్బంది కలగకుండా చిన్నవారితోను, పెద్దవారితోను కలిసిమెలసి పోయే స్వభావం శర్మగారిది.

శర్మగారు కృష్ణ భక్తులు, ఉపాసకులున్నూ. మాట్లాడే సమయంలో కూడా ఎక్కువగా కృష్ణ నామ స్మరణం చేస్తుండేవారు. అందుకనేగాను 'ముకుందమాల'ను తెలుగు పద్యాల్లో మధురంగా అనువదించి తెలుగు వారికి విందు చేశారు.

బందరు పట్టణాన్ని బృందావనంగా భావించారు కనుకనే ముకుందుని కీర్తించారు. అందుకనే 1951లో తాను నిర్మించుకొన్న గృహమునకు "బృందావనము", తాను వ్రాసి ప్రచురించుకొన్న కావ్యాలకు "బృందావన ప్రసూనములు" అని, తన పిల్లలు పెట్టిన ప్రింటింగ్ ప్రెస్‌కు "బృందావన ప్రింటర్స్" అని పేరు పెట్టారు.

గురజాడ అప్పారావుగారు మహా కవిగా జాతిని జాగృతం చేసిన వైతాళికులు కాగా, మన గురుజాడ రాఘవశర్మ కవిశేఖరులు తన కవితా శంఖం పూరించి జాతిని స్వాతంత్ర్య సమరోన్ముఖం చేసి ఆంధ్రజాతికి జవసత్వాలు కలిగించిన వైతాళికులు. పండిత పామరుల కుభయులకు ఆత్మీయులు. నిత్య సంతుష్టులు. స్మిత పూర్వభాషులు.

శ్రీ శర్మగారు తన యింటి పేరు గురజాడ కాదు "గురుజాడ" అనేవారు. అలాగే అక్షరాలా గురువు యొక్క జాడనెఱిగిన ఆధ్యాత్మిక దృష్టి కలవారు.

శ్రీ గురుజాడ రాఘవశర్మగారు అన్ని విధాల సమర్థులు కనుకనే "కవి సామ్రాట్" విశ్వనాథ వారు శర్మగారిని స్వరాజ్యోద్యమంలో ఒక యోధునిగాను, కవిగాను, గాయకునిగాను, బంధితుడుగాను అభివర్ణించి వారి జీవితాన్ని ప్రశంసించారు.



చెరుకువాడ నరసింహం పంతులుగారంతటి మహా వ్యక్తి శర్మగారి నిర్దుష్ట జీవితాన్ని, ఆస్తిక్య సంపదను, స్వయంకృషి లబ్ధమైన సాహిత్య జ్ఞానాన్ని మనసారా మెచ్చుకొని ఆశీర్వదించారు. డాక్టరు పట్టాభి సీతారామయ్యగారే కాక యింకా ఉన్నవ లక్ష్మీనారాయణగారు, మాడభూషి అనంతశయనం అయ్యంగారూ మొదలగు వారెందరో మహనీయులు శ్రీ శర్మగారి సామర్థ్య వైదుష్యాలను ప్రశంసిస్తూ ఆశీర్వదించారు. వీరి రచనల్లో జాతీయ గీతాలు, నవకాళి, స్వాతంత్ర్యపథం, ముకుందమాల, వాసుదేవనామ శతకం, సువర్చలాంజనేయం మొదలైన గ్రంథాలు ప్రసిద్ధాలు. రాఘవశర్మగారికి నా యందు ఎనలేని వాత్సల్యం ఉండేది. అందువల్ల మా యిరువురికి సాహిత్య సాన్నిహిత్యం ఎక్కువ. వారు తన "స్వాతంత్ర్య పథం" గ్రంథాన్ని ప్రచురించే ముందు నన్నొకసారి పరికించమని అడిగారు. అలాగే చదివి చూసి ఆనందించాను. పీఠికలో నా పేరు కూడా పేర్కొన్నారు. కృతజ్ఞుడను. వారి గ్రంథాలపై వ్రాయాలంటే అదొక పెద్ద పరిశీలనా వ్యాసం అవుతుంది. ఇప్పుడలాంటి మహనీయునికి 105వ జయంతి చేయటం ఆంధ్రజాతిని తిరిగి జాగృతం చేయడమే అని నా భావన.

శ్రీ గురుజాడ రాఘవశర్మగారు ఇంత ఉదాత్త వ్యక్తిత్వం గల మహానుభావుడు కావడమే కాక తన కుటుంబ సభ్యులను కూడా సత్సంప్రదాయమార్గంలో నడిపించి ఆదర్శ కుటుంబీకులయ్యారు.

వినయ విధేయతలు, పెద్దలయెడల గౌరవాదరాలు, భగవద్భక్తి మొదలగు సద్గుణ సంపన్నులైన సంతానం కలగటం విశేషం. వారి కుమారులు చిరంజీవిగారు ఆంజనేయస్వామి లాగానే పితృ భక్తి, విజ్ఞత మొదలైనవిగల సత్పురుషులు. తరువాత వారి సంతానం కూడా తాత తండ్రులయందమేయ భక్తి, భావం కలవారు. కనుకనే "శర్మగారిని మనస్సులో ఆరాధిస్తూ" ఈ ఉత్సవం చేస్తున్నారు. శర్మగారి ధర్మపత్ని అన్ని విధాలా శర్మగారికి చోదేడు వాదోడుగా నిలచిన మహాసాధ్వీమణి. ఆ దంపతలిరువురూ పార్వతీ పరమేశ్వరులులాగా మాకు గోచరించేవారు.

శ్రీ రాఘవశర్మగారు ఉదారచరితులు. జీవన్ముక్తులు. "ఉదారచరితానాంతు వసుధైవ కుటుంబకమ్"

"భాగవతమె వేద పరమార్థదము నాకు
భాగవతులె నాకు పరమ గురులు
భాగవతపు వేల్పు పరగనా ఇలువేల్పు
భాగవత పదమ్ము పరమ పదము

'కవిశేఖర' గురుజాడ

(ఈ వ్యాసకర్త శ్రీ కూచిభట్ల చంద్రశేఖరశర్మగారు సాహిత్య విద్యా ప్రవీణ, భాషా ప్రవీణులేకాక - సంస్కృత, ఆంధ్రభాషల్లో ఎం.ఏ. పట్టాపొంది బందరు ఆంధ్ర జాతీయ కళాశాలలో సంస్కృతాంధ్రోపన్యాసకులుగా పనిచేసి రిటైరు అయినారు. మైసూరు గణపతి సచ్చిదానంద ఆశ్రమ ఆస్థాన విద్వాంసులుగాను, శ్రీ సిద్ధేశ్వరీ పీఠం (కుర్తాళం) ఆస్థాన పండితులుగాను నియుక్తులగుట వారి పాండిత్య పాటవానికి గీటురాయి).

- సం॥

# శతజయంతి నివాళి

**మండలి బుద్ధప్రసాద్**
**ఎం.ఎల్.ఏ., అవనిగడ్డ**

ప్రముఖ స్వాతంత్ర్యసమరయోధులు, కవి, పండితులు, జ్యోతిష్యశాస్త్రవేత్త స్వర్గీయ గురుజాడ రాఘవశర్మగారి శతజయంతి జరపడం ముదావహం. శతజయంతి సంఘానికి నా అభినందనలు.

స్వర్గీయ రాఘవశర్మగారు స్వాతంత్రోద్యమంలో ప్రముఖ పాత్రధారి. ఉప్పు సత్యాగ్రహ సమయంలో అరెస్టయి మేజిస్ట్రేటు కోర్టులో వారిచ్చిన గేయ వాఙ్మూలం సుప్రసిద్ధమైంది. ఆనాటి జాతీయ గీతాలను సంకలనపరచి తెలుగు జాతికి అందించిన మహానుభావుడు రాఘవశర్మగారు. తెలుగు నాట జాతీయ భావాలను తన రచనల ద్వారా వ్యాప్తి చేసిన మహోన్నత జాతీయవాది రాఘవశర్మగారు. "మా కొద్దీ తెల్ల దొరతనము" అనే పాట వ్రాసిన గరిమెళ్ళ సత్యనారాయణగారంటే శర్మగారికి వల్లమాలిన అభిమానం. గరిమెళ్ళ వారిని జాతీయ కవిగా గుర్తించాలని కోరుతూండేవారు.

మా నాన్నగారు మండలి వెంకట కృష్ణారావుగారిపై శర్మగారు ఎంతో వాత్సల్యము చూపేవారు. నాపట్ల గూడా ఎంతో ప్రేమాభిమానాలు చూపేవారు. బందరులో బృందావనపురంలో వారిని తరచు కలుస్తుండేవాడిని. అవనిగడ్డలోని మా గాంధీ క్షేత్రంలో జరిగిన ఎన్నో సాహిత్య, రాజకీయ కార్యక్రమాలు ఏర్పాటుచేసి పిలిస్తే కాదనకుండా వచ్చేవారు. మా నాయనగారి షష్ఠిపూర్తికి వచ్చి వారిని, మమ్మల్ని అందర్నీ ఆశీర్వదించారు. మా నాయనగారికి కూడా వారంటే ఎంతో గౌరవం వుండేది. కవి సమ్మేళనాలను రక్తి కట్టించేవారు. వారి వద్ద నుండి కృష్ణాజిల్లా స్వాతంత్ర్యోదమ ముఖ్య ఘట్టాలను, ఆనాటి నాయకుల జీవిత విశేషాలను వారినోట వినే అదృష్టం నాకు కల్గింది.

శ్రీ రాఘవశర్మగారు గొప్ప జ్యోతిష్యశాస్త్రవేత్త. మా నాయనగారు రాష్ట్రంలో మంత్రి అవుతారని చెప్పారు – నిజమైంది. ఎంతో మంది ప్రముఖుల జాతకాలు వారి వద్ద బౌండు పుస్తకాల్లో నిక్షిప్తమై ఉండేవి.

నా వివాహానికి ముహూర్తం పెట్టి, హైదరాబాద్ వచ్చి దగ్గరుండి నా వివాహం జరిపించారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఆవుల సాంబశివరావుగారి అధ్యక్షతన జరిగిన కవి సమ్మేళనంలో మా దంపతులపై కవితాశీస్సులు అందించి ఆశీర్వదించారు. నా జీవితంలో వారితో పెన వేసుకున్న మహత్తర ఘట్టమది.

బందరులో శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారి షష్ఠిపూర్తి జరిగింది. ఆ కార్యక్రమాన్ని మా నాయనగారు, సంజీవరెడ్డి, కళా వెంకట్రావుగారు, చాపరాల బ్రహ్మానందంగారు, చిట్టయ్యగారు మొదలైనవారు నిర్వహించారు. ఆ సభా నిర్వహణకు శ్రీ రాఘవశర్మగారి ముఖ్య పాత్ర కూడా

ఉన్నది. ఆ సందర్భంగా ఒక సంచిక ముద్రించుట జరిగినది. దాని సంకలనాన్ని శ్రీ శర్మగారు, వారి కుమారులు చిరంజీవిగారు నిర్వహించి ఎంతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.

ఖాదీ ఉద్యమానికి శ్రీ శర్మగారు ఎనలేని సేవలందించారు. శర్మగారి వంటి బహుముఖ ప్రజ్ఞాశాలులు అరుదుగా ఉంటారు. బందరు పట్టణానికి తన మహోన్నత వ్యక్తిత్వం ద్వారా విశిష్టత చేకూర్చారు. వారి శతజయంతి సందర్భముగా వారి స్మృతి శాశ్వతంగా ఉండేలా స్మారక చిహ్నం నెలకొల్పితే బాగుంటుంది. శ్రీ శర్మగారి అముద్రిత రచనలను ముద్రించే కార్యక్రమం తీసుకోవాలి. శతజయంతి సందర్భంగా గురుజాడ రాఘవశర్మగారి పవిత్రాత్మకు జోహార్లర్పిస్తున్నాను.

(ఈ వ్యాసకర్త మండలి బుద్ధప్రసాద్‌గారు అవనిగడ్డ శాసన సభ్యులు. వీరి తండ్రి కీ॥శే॥ మండలి వెంకట కృష్ణారావుగారు కూడా శాసన సభ్యులై రాష్ట్ర విద్యాశాఖా మంత్రిగా చేయుటయేకాక, అవనిగడ్డలో గాంధీ క్షేత్రాన్ని నిర్మించి గాంధీగారి ఆశయ సాధనకు కృషి చేసినారు. బుద్ధప్రసాద్‌గారు గూడా వారి తండ్రి అడుగుజాడలలో నడుస్తూ సామాజిక సాంఘిక, రాజకీయ పరంగా సేవలందిస్తున్నారు. పులిగడ్డ - పెనుమూడి వారధికి సారథియై సాధించిన అపర భగీరథులలో వీరొకరు).

- సం॥



స్వాతంత్ర్యసిద్ధి రజతోత్సవ సందర్భముగా ముఖ్యమంత్రి టి. అంజయ్యగారిచే సన్మానం

# శ్రీ రాఘవశర్మ గారితో నాకు గల పరిచయము

**ఆచార్య కోట సుందరరామ శర్మ**
M.A.,M.O.L.,M.Ed.,
**వ్యవస్థాపకులు : త్రిపుర సుందరీ ఫౌండేషన్**

1960-66 సంవత్సరముల మధ్య కాలంలో నేను ముస్సోరీ (డెహ్రాడూన్ జిల్లా) లో, ఆనాటి నేషనల్ అకాడమి ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ (నేడు లాల్ బహుదూర్ శాస్త్రి పరిపాలన అకాడమీ) లో ఉద్యోగం చేస్తూ ఉండేవాడిని. అప్పటికే శ్రీ గురుజాడ రాఘవశర్మగారితో బందరులో కొద్దిపాటి పరిచయం ఉండేది. ఆయన ముస్సోరీ వచ్చి మా ఇంట్లో రెండు పూటలున్నారు. ఆ దినములలో కేంద్ర సాహిత్య అకాడమీ వారు నాకు భగ్నమూర్తి (శ్రీ దేశపాండే గారి మరాఠీ కావ్యము) యొక్క ఆంధ్రానువాదము పనిని నాకు కల్పించారు. దాన్ని నేను స్వచ్ఛంద ఛందస్సులోకి అనువదిస్తున్నాను. శ్రీ రాఘవ శర్మగారికి అనువాదం కొంత భాగము విన్పించాను. ఆయన చాలా బాగుంది అని కొన్ని సూచనలు ఇచ్చారు. అప్పటికే ఆయన సంస్కృతాంధ్ర భాషలలో పేరొందిన కవి అని నాకు తెలును. ఆ సూచనలననుసరించి నా అనువాద కావ్యము పూర్తి చేసాను.

తదుపరి శ్రీ దేశపాండేగారింట్లో, నా అనువాదాన్ని, ఆ కావ్యాన్నీ కన్నడ భాషలోనికి అనువదించాను. శ్రీ బేంద్రేగారి అనువాదాన్ని పోల్చుకుంటూ, ఒక సాయంత్రం గడిపాము.

శ్రీ రాఘవ శర్మగారికి ఆయన మా ఇంటి నుండి వెళ్ళేటప్పుడు, నా దగ్గర వున్న ఖద్దరు శాలువా ఒకటి సమర్పించి ధన్యుడను అనుకొన్నాను. ఆ సంగతి బందరు వచ్చి మా అన్నగారైన శ్రీ వల్లభ జోశ్యుల (కోట) ఆనంద కృష్ణారావు (అడ్వకేట్) గారితో చెప్పి తమ సంతోషం తెలియపర్చిరి. నాకు ఆ విషయము అంతా మా అన్నగారు ఉత్తరము ద్వారా తెలియపర్చిరి. తర్వాత అనేక సందర్భాలలో, ముఖ్యంగా మా అమ్మాయి వివాహ విషయములో జాతకాలు పంపించి ఆయనను సంప్రదిస్తూ ఉండేవాడిని. అప్పుడు ఆయన కొత్తగా బందరు రైల్వేస్టేషన్ ఔటర్ సిగ్నల్ దగ్గర ఇల్లు కట్టుకుని, అందులో ఉండేవారు. ఒకసారి నేను ఆ ఇంటికి వెళ్ళి ఏదో జాతకాల విషయం సంప్రదిస్తూ ఉంటే, ఆయన జాగ్రత్తగా, తేదీల వారీగా, భద్రపరుచుకున్న ఉత్తరాల కట్టలోంచి నా ఉత్తరం తీసి, పునః పరిశీలించి, లోగడ నాకు వ్రాసిన సమాధానమే, పునః ఉద్ఘాటించారు. ఈ సంగతి ఎందుకు వ్రాస్తున్నానంటే, ఆయన ఉత్తరాలతో పాటు కవరులు కూడా జాగ్రత్తగా భద్రపరచిన విషయము, దానికి ఆయన వ్రాసిన సమాధానముల తాలుకూ లఘు టిప్పణితో కూడిన ఆ ఉత్తర ప్రత్యుత్తరముల జాగ్రత్త ఎంత శ్రద్ధగా భద్రపరిచేవారో ఈ పై విషయము ధృవీకరించును. ఇట్లే నేటి తరం వాళ్ళు కూడా అనుసరిస్తే బాగుంటుంది అని నా సూచన. ఆయన జ్ఞాపకశక్తి కూడా అద్భుతంగా ఉండేది. తదుపరి

1967సం॥లో మా అమ్మాయి వివాహ కార్యక్రమమునకు గుడివాడ విచ్చేసి, వధూవరులను ఆశీర్వదిస్తూ పద్యాలు శ్రావ్యంగా చదివి సభ్యులను ఆనందపరిచినారు. అటువంటి పెద్దల ఆశీర్వచనబలము వల్లనే మా అమ్మాయి, ఆమె సంసారం అమెరికాలో స్థిర నివాసం ఏర్పరుచుకొని, సుఖంగా కాలక్షేపం చేస్తున్నారు.

తదుపరి నేను, అమెరికాలో ఉండగా, మా తెలుగు పద్యములు ఎక్కడ అచ్చు వేయించాలని అనుకుంటుండగా ఒక స్నేహితుని భార్య శ్రీ రాఘవశర్మ గారి మనుమడు బందరులో ఆఫ్‌సెట్ ప్రెస్ పెట్టి అచ్చు వేయిస్తున్నాడని చెప్పినది. ఆ విధంగానే 1993లో నేను అక్కడి నుండి బందరు వచ్చిన తదుపరి, నా పుస్తకాల్ని ఆయన మనుమడి ప్రెస్సులో (ఆంధ్ర సారస్వత సమితి వారి ద్వారా) అచ్చు వేయించడం జరిగింది.

ఈ సందర్భంలో వారి శత జయంత్యుత్సవము ద్వారా స్మరణకు తెచ్చుకొనే భాగ్యం కల్గినందులకు చాలా ముదావహంగా ఉంది.

ఓం తత్సత్.

(ఈ వ్యాసకర్త ఆచార్య కోట సుందరరామశర్మగారు బహు భాషావేత్త అగుటయేకాక వాటిల్లో ప్రావీణ్యం కలిగి ఆ భాషయొక్క నుడికారమును అందలి భాషాసాంప్రదాయమును పరిశోదనగావించిన మహా పండితుడు. త్రిపుర సుందరి ఫౌండేషన్ స్థాపించి సామాజిక సేవను చేయుచున్న త్యాగశీలి). - సం॥



ఢిల్లీలో జరిగిన కవి సమ్మేళనములో రాఘవ శర్మగారికి జరిగిన సన్మాన అనంతరం సభాధ్యక్షులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారితో...

'కవిశేఖర'

# శ్రీ గురుజాడ రాఘవశర్మ

**డా॥ మాదిరాజు రామలింగేశ్వరరావు**

**ఎం.ఏ., (తెలుగు), ఎం.ఏ., (ఇంగ్లీషు), ఎం.ఏ., (హిందీ) పి.హెచ్‌డి.,**

**రిటైర్డ్ రీడర్, హిందూకాలేజి**

ప్రముఖ జ్యోతిష్యశాస్త్ర పండితులు, స్వాతంత్ర్య సమరయోధులు, జాతీయ కవి, కవి శేఖరులు శ్రీ గురుజాడ రాఘవశర్మగారు పండిత లోకము నుండి ప్రశంసలందుకున్న మహనీయులు. వారి రచనలను, అందలి విశేషములను ముచ్చటించుకొనుట ఈ లఘు వ్యాస లక్ష్యము. శ్రీ రాఘవశర్మగారి తొలి రచన "శ్రీ వాసుదేవ నామ శతకము" అందులో......

"శతకం బొక్కటి గూర్ప నెంచితి, దయాస్వాంతుడవై పల్కఁజే
సితివా! నీకును బేరు, దాన ఫలమున్ చేకూరు నా కింక, నం
చిత భక్తిన్ పఠియింపనబ్బును జయశ్రీ జన్మమున్ జెందు
ధన్యతఁ, బూజించెద నామ మంజరులఁ కృష్ణా! వాసుదేవ ప్రభూ"

అంటూ శతక రచనకు కావలసిన స్ఫూర్తిని, శక్తిని ప్రసాదించమని కోరతారు శర్మగారు. శ్రీ కృష్ణుని లీలా విలాసమును వృత్తములో స్తుతిస్తారు. గీతాచార్యునిగా అభివర్ణిస్తూ అంజలి ఘటిస్తారు.

మ॥ నరునిం దోడ్కొని, నిల్పితా యుభయసేనా మధ్యమందీవు, సం
గర కౌతూహల మానసుల్ గురువులున్ జ్ఞాతుల్ సుహృద్బంధులున్
దరియన్ శంకిలు పార్థుఁద్రిప్పితివి, గీతాశాస్త్రమున్ జెప్పిఁ మున్
వర గీతామృతవారధీ! వరద! కృష్ణా! వాసుదేవ ప్రభూ.

చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రిగారు ఈ శతకాన్ని విశ్లేషిస్తూ "శ్రీ కృష్ణాష్టోత్తర శతనామము"లనుసరించి యొక్కొక్క పద్యమునందొక్కొక్క నామార్థమును గూర్చి వ్యాఖ్యానప్రాయముగా వ్రాసిన శతకము చక్కని శైలిలో వ్యర్థ పదములు లేక, మృదు మధురమైన పద్ధతిలో నించుమించు కదళీపాకములోనున్నది. ఇయ్యది పండితులకే కాక పామరులకు గూడా హృద్యముగా నున్నది అన్నారంటే ఈ శతక సార్థక్యాన్ని మనమూహించుకోవచ్చు కదా!

శ్రీ కులశేఖర ఆళ్వారు విరచితమైన ముకుందమాలకు తెలుగు అనువాదము వీరి రెండవ రచన. ఈ అనువాదము నిర్దుష్టము గానూ, ప్రసాదగుణోపేతముగాను, ధారాళముగాను, మూలానుసరణముగాను యున్నది అనుటలో సందేహం లేదు. మచ్చున కొక శ్లోకమునకు శర్మగారి అనువాదము.

శ్లో॥ ధ్యాయంతే విష్ణు మనంత మవ్యయం
హృత్పద్మమధ్యే సతతం వ్యవస్థితమ్
సమాహితానాం సతతాఽభయ ప్రదం
తే యాంతి సిద్ధిం పరమాంచ వైష్ణవీమ్.

చ॥ పదిలముగా మనమ్ము బిగఁబట్టి సునిశ్చలభక్తి నెవ్వఁడేన్
హృదయ సరోజ మధ్య కృత నిత్యనివాసు, ననంతు, నవ్యయున్
ముదమునఁగొల్చు, నయ్యనఘుఁ బ్రోచెడివిష్ణుఁడు, సంతతాభయ
ప్రదుఁడయి నిత్య నవ్య సుఖ వైష్ణవ సత్పదపీఠిఁ జేర్చుచున్.

ఇక మూడవ రచన "స్వాతంత్ర్య పథం" శ్రీ రాఘవశర్మగారి జైలులో ఉన్నప్పుడు కొన్ని, జైలు వెలుపల ఉండి కొన్ని 1922 సం॥ నుండి 1947 సంవత్సరాల మధ్య రచించిన దేశభక్తి గీతముల సంపుటి "స్వాతంత్ర్య పథం". ఈ గేయములు రాగతాళ యుక్తముగా ఉండటం విశేషం.

"బాపూజీ యరెస్టు" అనే గేయమును ముఖారి రాగంతో ఎంత హృద్యంగా శ్రీ శర్మగారి కలం నుండి వెలువడిందో చూడండి.

వింటివా! బ్రిటిషు వీరుల ధైర్యము
తంటాలు పడి పట్టిరంట బాపూజీని
అర్థరాత్రి ఒంటి గంటకు ॥వింటివా॥
చైత్రయాత్ర వేగ సాగించి సాగించి
చేరె గాంధీజీ కరాడి
బడలి నిద్రజెందెనుసేనతోడి
అర్థరాత్రి తోడనె తెల్లవాడి
సేన వెలిగించె టార్చి పైబడి
లేప పని యున్నదయ్యా నా తోడి
యనగ బంది జేసితిమని
బాపును పట్టిరంట ॥వింటివా॥

బాపూజీ నిర్యాణంపై శ్రీశర్మగారు స్పందిస్తూ...

"నీ చేతులెట్లాడెరా! మన గాంధినిన్‌జంప, మనసొచ్చెరా
నీచ! నీచే జాతికి తీరని, నిందకొడ గట్టితివిరా
ఇట్టి వాడింత వరకు జగతిలో పుట్టనే లేదు కదరా!
నీ పుట్టేమి మున్గినదిరా గాంధీని పొట్ట బెట్టు కొనగ"

అని ప్రశ్నిస్తారు గాంధీని చంపిన హంతకుడిని.

శ్రీ రాఘవశర్మగారికి ఆంధ్రదేశమంటే అపారమైన అనురాగం. ఆంధ్రప్రతిభ అనే ఖండికలోని ఈ పద్యం ఎంత హృద్యంగా ఉందో గమనించండి.

సీ॥ స్వాతంత్ర్య మంత్రరాజము నుగ్గుపాలతో
 త్రాగినరాజు మా "భోగరాజు"
ధైర్య సాహస గుణోదార గుణమ్ములా
 టలనేర్చు బంటు మా "టంగుటూరు"
కొండవిఱుగ జంకు గొంకెఱుగనట్టి యౌ
 దార్య భూజము మ్రోయుదండ "కొండ"
కోయని పిలచిన కోటానుకోట్ల నా
 కర్షించు మంత్ర శిఖామణి 'గిరి'

గీ॥ కర్మ యోగమె జీవిత ధర్మమని వి
రాగియై తపి యించునా నా యోగి "బులుసు"
యిట్టి వారందెటినొ గన్న నీ వెంత ధన్య
వాంధ్రమాతా! నమస్కారమమ్మా! నీకు

శ్రీ శర్మగారి హృదయం ఈ సంపుటిలో ఆవిష్కరింపబడింది అంటే అతిశయోక్తి కాదు.

శ్రీ శర్మగారు నాల్గవ రచన "నవకాళి" మహాత్మా గాంధీ అహింసా యాత్రను కన్నులకు కట్టినట్లు చూపిన ఖండ కావ్యమది. శ్రీ అనంత శయనం అయ్యంగార్, శ్రీ ఉన్నవ లక్ష్మి నారాయణలు ఈ కావ్యానికి "ముందు మాట" వ్రాశారు.

హిందువులను, ముసల్మానులను సోదరులుగా భావించి భరతమాత ముద్దు బిడ్డలుగా వారిని నిరూపిస్తూ వ్రాసిన పద్యమిది.

ఉ॥ హైందువులైన నేమిఁక మహమ్మదు సంతతియైన నేమి మే
మందర మొక్కటే కద! గృహమ్మున నీ కృప బుట్టి పెర్గి యా
నందమునన్ జరించితిమి నాదును నేడును లేని యిట్టి యీ
చిందర వందరల్ కఱకు సేంత లిసీ! యెటు దాపరించెనో!

నవకాళిలో జరిగిన ఘోర కాండను అభివర్ణిస్తూ, కవి కంట నీరు పెట్టుకున్న దృశ్యమిది.

సీ॥ తనమానరక్షణార్థము పెనంగెను సతి
చిట్లినగాజులు చెదరె నిచట
మానమే ప్రాణము మానినికని వీడె
ప్రాణముల్ మ్రానిపై మానిని యిటఁ
పరమతస్వీకారభయముచే నేతల్లి
బిడ్డతో ప్రాణముల్ వీడె నిచట
చెట్టున కంటగాఁగట్ట గృహస్థుండు
ప్రాణముల్ నిలువనఁ బాసె నిచట

గీ॥ ప్రాణరక్షణకై, యింటిపైన దూఱ
నగ్ని నంటింప, హుతమయి, యట్టెరాలె
మారిమసఁగినయట్టు లూరూర నెచట
గాంచ నంత శ్మశానమ్ముఁగాగఁ దోచె.

శ్రీ రాఘవశర్మగారి మరొక రచన "కల్పలత". ఆంధ్ర విశ్వవిద్యాలయం, శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయం, మద్రాసు విశ్వవిద్యాలయం, ఉస్మానియా విశ్వవిద్యాలయం, ఉత్కల విశ్వవిద్యాలయం ఈ సంకలనాన్ని పాఠ్య పుస్తకంగా తమ విద్యార్థులకు నిర్దేశించటం జరిగింది. ఆచార్య పింగళి లక్ష్మీకాంతం గారు " ఈ కల్పలతలోని ప్రతి ఖండము, ప్రతి పద్యము, ప్రతి వాక్యము అంతశ్శుద్ధిద్యోతకమే కాని కృత్రిమమును బూటకమును కాదని త్రికరణ శుద్ధిగా చెప్పగలను" అంటూ ఈ సంకలనాన్ని ప్రశంసించారంటే ఇది ఎంతటి ఉత్తమ కృతియో మనం గ్రహించ వచ్చును.

శర్మగారి పోతనమాత్యుని యందు విశేషమైన భక్తి శ్రద్ధలున్నవి. ఈ పద్యంలో శర్మగారు ఎలా వాటిని ప్రకటించుకున్నారో గమనించండి.

భ్రాంతితొలంగఁ గర్వవిసరమ్మును గ్రక్కున నుక్కడంప, నిం
తింత యనంగరాని, గ్రహియింపఁగ రాని ప్రధాన తత్త్వమే
యంతటఁదేట తెన్గున, ముదావహమై గ్రహియింపఁ బల్కు నీ
వింతటి వాడవంచు వచియింపగ, నెవ్వడు చాలుఁ! బోతనా!

"గ్రహస్తవము" అనే ఖండికలో నవగ్రహములను స్తుతిస్తూ శ్రీ శర్మగారు వ్రాసిన పద్యములు చాలా హృద్యంగా ఉన్నవి.

సూర్యుడిని స్తుతిస్తూ శ్రీ శర్మగారు వ్రాసినపద్యం ఇది :
అహమున్ సేయు విధాఁత జీవులకు ప్రాణాధారమో వేల్పు ప

ద్మహితుండాశ్రిత బాంధవుండు శుభకర్మ ప్రోక్తయున్ సాక్షియున్
గ్రహరాట్ మిత్రుడు నాత్మకారకుఁడునైరాజిల్లు సూర్యుండను
గ్రహమున్ గూర్చుతనాపయిన్ నిరతమున్ రాజ్యప్రదుండై ధరన్.

దీపాల పిచ్చయ్య శాస్త్రిగారు ఈ సంపుటిని గురించి వ్రాస్తు "శారదా సాదర కరుణా కటాక్షములం బొందిన మీ నవ్యదివ్య కవితారస వాగ్ఝరిలో నోలలాడి అత్యంతమానందించితిని" అంటారు.

ఇంకా మరెన్నో రచనలు శ్రీ శర్మగారి లేఖిని నుండి వెలువడి ముద్రణకు నోచుకోక ఆంధ్ర పాఠకులకు అలభ్యమైనవి. అందులో ముఖ్యమైనది "సిద్ధేంద్రయోగి" అనే అయిదు అంకములుగల నాటకం. హిందీలో రచింపబడిన "మిలన్" అనే కావ్యాన్ని శ్రీ శర్మగారు 1930వ సంవత్సరములో జైలులో ఉన్నప్పుడు తెలుగులోకి అనువదించారు. ఇది కూడా ముద్రణకు నోచుకోలేదు.

శ్రీ రాఘవశర్మగారు తాను నమ్మిన సిద్ధాంతాలను తమ రచనల్లో చూపారు. అందుకే ఆయన పలువురి మన్ననలను పొందగల్గారు. ఆయన తన రచనల వల్ల చిరంజీవులయ్యారు.

**(ఈ వ్యాసకర్త మాదిరాజు రామలింగేశ్వరరావుగారు బందరు హిందూ కళాశాలలో రీడర్‌గా పనిచేసి పదవీ విరమణ చేసినారు. వీరు ఆంగ్ల, హిందీ, తెలుగు భాషలలో ఆంధ్రవిశ్వవిద్యాలయము నుండి ఎం.ఏ డిగ్రీలు తీసుకున్నారు. అంతేకాక హిందీలో పి.హెచ్.డి. డిగ్రీ కూడా పొందారు. వీరి వ్యాసాలు, కథలు అనేక పత్రికలలో ప్రచురింపబడినవి.)**

- సం॥



హైదరాబాదు త్యాగరాజ గాన కళాసమితిలో జరిగిన సాహిత్య సభావేదికపై ప్రముఖులతో శర్మగారు

# మాపెదనాన్నగారు-గురుజాడ

**గురజాడ వెంకటేశ్వరరావు**, ఎం.ఏ.,
ప్రెసిడెంట్, సర్వోదయా సేవా కేంద్రము
గురుజాడ, కృష్ణాజిల్లా

'కవిశేఖరు'లు శ్రీ గురుజాడ రాఘవశర్మగారు నాకు పెదనాన్న. మాది గురుజాడ గ్రామము. పుల్లేటి ఒడ్డున ఉన్నది. ఇది కృష్ణాజిల్లా ఉయ్యూరు కె.సి.పికి 1 కి॥మీ దూరములో గలదు. శర్మగారు గురుజాడ గ్రామములో పుట్టి పెరిగినారు. తదుపరి బందరు వెళ్ళినారు. గురుజాడ అనగా గురువు జాడ తెల్పునది అని పెద్దలు చెప్పుచుందురు.

గురుజాడ గ్రామమునకు, గురుజాడ వంశీయులకు బంధము అనేక విధములుగా పెనవేసుకున్నట్లుగా చరిత్ర గోచరించుచున్నది. ఈ గురజాడ గ్రామములోనే గురుజాడ వారు మూడు కుదుళ్ళుగా 10, 15 కుటుంబముల వారు 1980 వరకు వున్నట్లు తెలియజేయుటకు సంతోషించుచున్నాను.

1. మొదటి కుదుర్లోని గురుజాడ వీర్రాజు, శరభరాజు, ఆదెయ్య, సాళ్వాపతి, త్ర్యయంబకం, కామేశ్వరరావు మున్నగువారు కలరు. వారిలో శ్రీ త్ర్యయంబకంగారి జ్యేష్ఠ పుత్రులే శ్రీరాఘవశర్మగారు. ఈ కుదుర్లోని వారే గ్రామ కరణంగా, గ్రామ పెత్తందార్లుగా ఉండేవారు.

2 గురుజాడ భానుమూర్తిగారు, విజయ రామయ్యగారు, సుబ్బారావుగారు మరికొందరు యీ కుదుట్లోని వారే. వీరి పెద్దల్లో అనగా పై తరమువారు మహా కవి గురుజాడ అప్పారావుగారు, రామదాసు పంతులు మున్నగువారు కూడ యుండిరి. మూడు తరములకు ముందుగా అప్పారావుగారి పూర్వీకులు విజయనగరము వెళ్లినట్లు చరిత్ర తెలియజేయుచున్నది. గురుజాడ సుబ్బారావుగారు, మరియు వారి కుమారులు గురుజాడ భానుమూర్తి గ్రామ మునసబుగా గ్రామ పెత్తందారీ వ్యవహారములు చక్కదిద్దేవారు.

3. మూడవ కుదుర్లోని గురుజాడ రామన్న, లక్ష్మన్న వంశీయులలో గురుజాడ నరసింహారావుగారు, సీతారామయ్యగారు, గురజాడ రామచంద్రయ్య పంతులుగారు మున్నగు పెద్దలు గలరు. గురుజాడ రామచంద్రయ్య పంతులుగారు, భాస్కరరావుగార్లు గురుజాడ గ్రామంలో శ్రీ కృష్ణానంద పరపతి సహకార సంఘమును 1918లో స్థాపించి ప్రక్క గ్రామములలో కూడ సహకార పరపతి సౌకర్యమును అందించినారు. మరియు 1930లో గురుజాడ రామ చంద్రయ్య పంతులుగారు గురుజాడలో గ్రామ పంచాయితీ ఏర్పాటుచేసి చుట్టు ప్రక్కల గ్రామస్తుల సమస్యలు పంచాయతీ చేసి ఎనలేని సేవలు అందించినారు. వీరు స్వాతంత్ర్య సమరములో కూడ పాల్గొని దేశభక్తిని చాటు కున్నారు. గ్రామ కరణము, మున్సబు, పంచాయితీ మరియు సహకార సంఘ ప్రెసిడెంట్లుగా గురుజాడ వంశీయులే

నిర్వహించిరి. (తదుపరి ప్రభుత్వము వారు చేసిన కొత్త చట్టము ప్రకారము (రిజర్వేషను) పాలనా పద్ధతి మారినది). గురుజాడలో వీరి పాలనలో యితోధిక సేవలందించి గ్రామ ప్రజలతోనే కాక చుట్టు ప్రక్కల గ్రామ ప్రజలలో విశేష మన్ననలు పొంది ఆదర్శవంతముగాను, గౌరవముగా జీవనము గడిపి ప్రజలలో ఆదర్శప్రాయులుగా చెరగని ముద్ర పొందినారు. ఈ వంశములో వారే హరిజనోద్ధరణ సామాజిక సంఘ సంస్కరణలు, వరకట్న నిషేధము మున్నగునవి ఎన్నో తెచ్చినారు.

గురుజాడ గ్రామములో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర స్వామివారి ఆలయము పశ్చిమ ముఖ ద్వారము వుండుటచే పరశురామ ప్రతిష్ఠ అని చెప్పబడుచున్నది. తరువాత కొంతకాలమునకు శిధిలమై, మరుగన పడియున్న శివలింగము ఒక రోజున రాత్రి గురుజాడ వంశములోని వృద్ధమాతకు స్వప్నములో శ్రీవారు రెండు జమ్మి వృక్షముల మధ్య ప్రదేశములో లింగరూపములో వున్నట్లు తెలుపుట వలన అప్పటి గురుజాడ వంశీయులు, పెద్దలు వెళ్లి త్రవ్వి శ్రీ స్వామివారిని గుర్తించి చిన్న ఆలయము ఏర్పాటుచేసి ధూపదీప నైవేద్యములు జరుపుచుండెడివారు. స్వప్న దర్శనమును పొందిన వృద్ధమాత శ్రీ రాఘవశర్మగారి వంశములోని పూర్వీకులే. ఈ వంశమువారు ఈశ్వర ఆరాధన భక్తులు అగుటవలన నాటి నుండి ఈ వంశము వారిలో త్ర్యయంబకం, సాళ్వాపతి, కామేశ్వర, శ్రీత్రిపురసుందరి, కామేశ్వరి, శ్రీ రాజేశ్వరి, అన్నపూర్ణ మున్నగు వివిధ నామములు కలవు. ఈ వంశము వారిలో పంచాయతన దేవతార్చన, అగ్నికార్యము (వైశ్వదేవం) కూడా నేటికీ జరుగుచున్నవి. అందు మూలముననే కాబోలు శ్రీ రాఘవశర్మ పెదనాన్నగారు స్వాతంత్ర్య సమరయోధులై ననూ అంతర్ముఖముగా గొప్ప ఉపాసనాపరులు.

గురుజాడ వంశీయులే శివాలయమునకు సమీపములో శ్రీ కోదండరామస్వామి వారి దేవాలయము ఒకే ప్రాంగణములో ఏర్పాటుచేసి 53 ఎకరముల మాగాణి భూమి ఏర్పాటుచేసి సదరు దేవాలయములలో నిత్యనైవేద్య దూపదీపారాధనలకు ఉత్సవములు జరుపుటకు భూవిరాళముగా సమర్పించుకున్నారు. శ్రీ గురుజాడ భాస్కరరావుగారు 1928 సంIIలో శ్రీ స్వామివార్ల 35 సంIIల ఆలయ చరిత్ర సేకరించి వ్రాసినారు. ఈ చరిత్రయందు గురుజాడ వంశీయుల పాత్ర విపులముగా వ్రాయబడినది. శ్రీ స్వామివారి అనుగ్రహమే కాబోలు శ్రీ పెదనాన్నగారికి వాక్శుద్ధి, పాండిత్యము, పట్టుదల, త్రికరణశుద్ధి, ఔన్నత్యము, కవిత్వము, జ్యోతిష్యము మొIIలగు ఉన్నత శ్రేణి విద్యలు, సద్గుణములు ఒకే వ్యక్తిలో మూర్తీభవించి వున్నవని నా ప్రగాఢ విశ్వాసము.

'బృందావనము' మచిలీపట్టణములోని భాస్కరపురములో రైల్వే స్టేషనుకు సమీపములో ఒక చిన్న భవంతి. ప్రాంగణములో గేటుకు ఎదురుగా శ్రీ కృష్ణమందిరము, ఆవరణలో ఒక గోశాల, చుట్టు ప్రక్కల మైదానము ఎంతో ప్రశాంతముగా ఒక ఋషితుల్య నివాసముగా యున్న ఆ భవంతి మా పెదనాన్నగారి గృహము. ఆ గృహము టౌనుకు దూరముగాయున్నా ఎంతోమంది పండితులు, కవులు, నాయకులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, జోతిష్యులు మున్నగు వారందరూ వారి దర్శనార్థము వారి ఆశీస్సులు పొందుటకు, సందేహములు తీర్చుకొనుటకు నిత్యము వస్తూ వుండేవారు. వీరేకాక

పామరులు, సామాన్యులు, సంపన్నులు తమ జాతక భావములు తెల్సుకొనుటకు, ఆత్మ స్థైర్యము పొందుటకు ఈ మహనీయుని దగ్గరకు వచ్చు చుండెడివారు. మరియు గృహముల వాస్తు, శుభకార్యములకు ముహూర్తములు మరి ఎన్నో సందేహములు తీర్చుకొనుటకు, ఆశీస్సులు పొందుటకు వచ్చు చుండెడివారు.

నేను కూడ మచిలీపట్టణము పనిమీద వెళ్ళినప్పుడు పెదనాన్నగారిని చూచుటకు వెళ్ళుచుండెడ వాడను. నేను వయస్సులో చాలా చిన్నవాడైననూ వారికి నాపైగల వాత్సల్యముతో జాతీయ ఉద్యమము గురించి, భోగరాజు పట్టాభి సీతారామయ్యగారిని గూర్చి, మహాత్ముని గూర్చి, జాతీయ నాయకులను గూర్చి చెప్తూ మధ్యలో జాతీయ కవులు, గ్రంథములు గూర్చి తెల్పెడివారు. పనియందు మహా పట్టుదల కలవారగుటవల్ల దేశము నలుమూలలు తిరిగి జాతీయ ఉద్యమకారులు జాతీయ భావములతో వ్రాసిన కవితలు, గాథలు ఎన్నిటినో సేకరించి నాటి పరిస్థితిని కంటికి కట్టినట్లుగా తెలిపెడివారు. అవి ఒక గ్రంథ రూపములోగూడా వ్రాసినారు.

గురుజాడ వంశ వృక్షము సేకరించుటకు అనేక గ్రామములు, పట్టణములు, అనేక ప్రదేశములకు ముఖ్యముగా తామరకొలను, వెణుతురుమిల్లి, కైకలూరు, కాకినాడ, విజయనగరము, బరంపురము, హైదరాబాద్, బొంబాయి మున్నగు ప్రదేశములు స్వయముగా యాత్రచేసి తొమ్మిది తరములుగల గురుజాడవారి వంశము శాఖోపశాఖలుగా విస్తరించిన వంశ వృక్షమును తయారుచేసి మాకు అందించినారు. ఆ సందర్భములోనే వారు విజయనగరము మహాకవి గురుజడ అప్పారావుగారి ఇంటికి వెళ్ళుట వారి పుట్టు పూర్వోత్తరములు సంగ్రహముగా గ్రహించి ఈ వంశ వృక్షములో పొందుపరచి ఎనలని సేవచేసి గురుజాడ వంశమునకు కీర్తి తెచ్చుటయేకాక, మాకు తెలియని అనేక విషయములు పెద్ద హృదయముతో తెలియజేసిన కారణజన్ములు.

అతిథులు, అభ్యాగతులు, బంధువులు, మర్యాదలు అన్ని పనులు మా పెద్దమ్మగారు చూచుకొనేది. ఆ దంపతుల ముఖముల్లోని చిరునవ్వు, వర్ఛస్సు పార్వతీ పరమేశ్వరులను తలంపు చేస్తుండేది. వారు ధన్యజీవులు, చిరస్మరణీయులు.

(ఈ వ్యాసకర్త శ్రీ గురుజాడ వేంకటేశ్వరరావుగారు ఎం.ఏ., చదువుకొని స్వగ్రామమైన గురుజాడలో ఉంటూ సర్వోదయా సేవా కేంద్రములో ప్రెసిడెంటుగా చేస్తూ ఉన్నారు. గురుజాడ అప్పారావుగారి పేర ఒక లైబ్రరీని వారి తండ్రిగారి పేర ఒక పరపతి సంఘాన్ని వారు స్వంత స్థలమున దానము చేసి నిర్మించారు. గురుజాడ గ్రామానికి పంచాయితీ ప్రెసిడెంటుగా ఉండి ఉత్తమ ప్రెసిడెంటుగా మన్నలను పొందినారు.)

- సం॥

✦✦✦✦

# గురుజాడ వారిని గురించి

**పువ్వాడ తిక్కన సోమయాజి**, ఎం.ఏ.,
రిటైర్డ్ ఎల్.ఐ.సి ఉద్యోగి
మచిలీపట్నం

'కవిశేఖర' శ్రీ గురుజాడ రాఘవశర్మగారు బహుముఖ ప్రజ్ఞాశాలి. బహుగ్రంథకర్త, పరమ భక్తి తత్పరుడు. దేశభక్తి ఆయనలో అణువణువున జ్వలించే శక్తి. స్వాతంత్ర్య సమరయోధుల్లో అగ్రశ్రేణికి చెందిన త్యాగశీలి, దీక్షాపరాయణుడు, స్వాతంత్ర్య సమరం ఆయనలోని కవితాశక్తిని ఆవిష్కరించిందో, లేక ఆయన కవితాశక్తికి స్వాతంత్ర్య సమరం ఆలంబనమయిదో చెప్పటం కష్టం. ఈ దేశభక్తికి, కవితా శక్తికి అతీతమైనది ఆయనలోని కృష్ణ భక్తి తత్త్వం. కృష్ణ నామం, కృష్ణ గీతం,కృష్ణ గానం అంటే ఆయన పరవశించిపోతారు. కృష్ణాష్టమిని ఆయన ఇంట్లో మహాపర్వదినంగా శోభాయమానంగా జరుపుకొనేవారు. నేను కూడా వెళ్లేవాడిని.

గురుజాడ రాఘవశర్మగారు వాస్తు జ్యోతిష శాస్త్రవేత్తగా బందరులోనే కాకుండా యావదాంధ్ర దేశంలోనే పేరు ప్రతిష్టలు సంపాదించుకొన్నారు. బందరులో ఆ రోజుల్లో ఇద్దరే ప్రసిద్ధులైన సిద్ధాంతులుండేవారు. సిద్ధాంతరీత్యా వారిద్దరు తూర్పు పడమరలవంటి వారు. వాస్తు జ్యోతిష విషయాల్లో రాఘవశర్మగారి సలహా సంప్రదింపుల కోసం రోజూ అనేకులు ఆయన వాకిట వేచి యుండటం నేను చూచేవాణ్ణి. ఆయన్ని చుట్టు ప్రక్కల గ్రామాలవారు కూడ వాస్తు చూడటానికై వెంట తీసికొని వెళ్ళేవారు. రాఘవశర్మగారు జ్యోతిష విషయాలు అడిగిన వెంటనే సమాధానం చెప్పేసేవారు. ఆయన మంచి ఉపాసనాపరులు. ఆయనది సిద్ధ వాక్కు. కొన్ని వేలమంది వ్యక్తుల జాతక చక్రాలు దశాంతర్దశా వివరాలతో రాఘవశర్మగారు బైండు పుస్తకాల్లో భద్రపఱచి యుంచటం నేనెఱుగుదును.

గురుజాడ వారికి, పువ్వాడవారికి బంధుత్వం ఉన్నది. మా నాయనగారి మేనమామ గురుజాడ బాపిరాజుగారు. గురుజాడవారు మా నాన్నగార్ని 'బావా' అని సంబోధించకుండా ఉండేవారు కాదు ఎక్కడ తారసపడినా. రాఘవశర్మగారి యిల్లు మా పేటలోనే (భాస్కరపురం)లో ఉన్నది. పేట మొదట్లో హిందూకాలేజి వైపు మా యిల్లు, పేట చివర్లో అప్పటి రైల్వే స్టేషను వైపు వారి యిల్లు. నేను వారింటికి చాలాసార్లు వెళ్లేవాణ్ణి. ఎక్కువగా జ్యోతిష సంబంధమైన విషయాలకై వెళ్లేవాడిని. ఆయా సందర్భాలలో ముందుగా ఆయన వ్రాసిన తాజా పద్యాలు తీసి చదివి వినిపించేవారు. నేను చాలా ఆనందించే వాణ్ణి. 'ఎలా ఉన్నాయి పద్యాలు అని అడిగేవారు'. నేను వయసులో చాలా చిన్నవాణ్ణి. నాకు ఆయన పద్యాలను గురించి అభిప్రాయం చెప్పగలిగే తాహత ఉంటుందా? నాకు తోచిన మాటలు చెబితేనే ఎంతో పొంగిపోయేవారు. ఆయన అల్ప సంతోషి, బోళా శంకరుడు. వారి మాటల్లో ప్రేమ, ఆదరణ, ఆప్యాయత, నిష్కపటత్వం వెల్లివిరిసేవి.

గురుజాడ వారితోనే కాకుండా, వారి కుటుంబంలోని వారితో నాకు దగ్గర సంబంధం

ఉండేది. ఆయన కుమారుడు దుర్గానాగేశ్వరశర్మ (గురుజాడ చిరంజీవి) నా సహాధ్యాయి. ఇద్దరం ఫిఫ్తుఫారం, స్కూలు ఫైనలు కూడా బందరు హిందూ హైస్కూల్లో చదివాము. వెంపటి రామయ్యగారు హెడ్మాష్టరు. అద్దేపల్లి లక్ష్మణస్వామిగారు తెలుగు మాష్టారు. మా చేత పద్యాలు వ్రాయించేవారు. పోటీపడి వ్రాసే వాళ్లం. హైస్కూలు సావనీర్లలో ప్రచురితమయ్యేవి.

కొంతకాలానికి రాఘశశర్మగారి మనుమలతో కూడ (బృందావన్ ప్రింటర్స్ అధినేతలు) నాకు సన్నిహిత పరిచయం ఏర్పడింది. నేను బందరు యల్.ఐ.సిలో పనిచేస్తున్నప్పుడు మా శాఖవారు ప్రచురించే (డివిజనల్ న్యూస్‌లెటర్) మాసపత్రిక వీరి ప్రెస్సులోనే ముద్రింపబడేది. ఆ పత్రికా సంపాదకత్వపు భారం నా భుజస్కంధాలపైనే పడేది.

గురుజాడ రాఘశర్మగారితో మా కుటుంబానికి గల మరో విధమైన ఆత్మీయత కూడా ఆనందదాయకమైంది. ఈ ఆత్మీయతను ఆయన నాతోను, మా బావమటిది చిట్టా ప్రగధ రామమోహనరావుగారితోను ఎంతో ఆసక్తిగా చెప్పేవారు. అదేమిటంటే, మా మామగారు కీ॥శే॥ చిట్టాప్రగడ శ్రీరంగారావు గారు, మా శ్రీమతి చిన్నతనంలోనే పరలోక గతులయ్యారు. ఆయన కూడా స్వాతంత్ర్య సమరయోధులు. గుడివాడలో ప్రసిద్ధిగాంచిన జ్యోతిష విద్వాంసులు, సాహిత్య ప్రియులు కూడ. మా మామగారు, గురుజాడ వారు స్వాతంత్ర్య సమర సందర్భముగా ఒకే జైలులో చాలా కాలం ఉండటం తటస్థించిందట. అప్పటి సంగతులు గుర్తు చేసుకుంటూ చెమర్చిన కళ్ళతో చెబుతుంటే మా హృదయం ద్రవించేది. అంతేకాదు, చిట్టాప్రగడ వారి వంశంలోగల ఇతర ప్రసిద్ధులైన కవులను గురించి కూడా మాతో ముచ్చటించేవారు.

బందరు పురప్రముఖులందరికీ గురుజాడ వారి సాహిత్య విహారం సుపరిచితమే. ముతుక ఖద్దరు పంచె, లాల్చీ ధరించి పేటంచు ఉత్తరీయం బుజాన వేసుకొని నుదుట విబూది రేఖలతోను, నొసట కుంకుమతోను సాక్షాత్కరిస్తే ఆయనలో దేశీయత ప్రస్ఫుటంగా గోచరించేది. ఆయన సాహిత్య ఉపన్యాసాలు, కవి సమ్మేళనాలు నేను వినే అవకాశం కలిగేది. గురుజాడవారి షష్టిపూర్తి మహోత్సవం అవటపల్లి హనుమంతరావుగారి ఆధ్వర్యంలో ఖొజ్జిల్లిపేట, నాగేశ్వరస్వామి ఆలయ ప్రాంగణములో జరిగింది. ఆచార్య పింగళి లక్ష్మీ కాంతంగారు అధ్యక్షత వహించారు. విశేషమేమిటంటే, గురుజాడ వారు తన షష్టిపూర్తి మహా సభలో చాలా మంది సహకవులను గౌరవభావంతో వస్త్రాలతోను, శాలువాలతోను సత్కారం చేశారు.

'కవిశేఖరు'లైన రాఘవశర్మగారు రచించిన గ్రంథాలు కవితా సుగంధ భరితాలు. అందులో 'జాతీయ గీతాలు' అనే బృహద్గ్రంథం వారి ప్రతిభకు నిలువెత్తు దర్పణం. స్వాతంత్ర్య సమర సందర్భంగా గళమెత్తి, తమకలాలు కరవాలాలుగా ఝుళిపించిన మహాకవుల పద్యగేయ రచనల సంకలనం అది. అందులో ఆయన వ్రాసిన పద్యాలు గేయాలు కూడ తగు వివరణలతో ఉదహరింపబడినాయి. గురుజాడ వారి దేశభక్తిని పట్టి యిచ్చే పద్య గేయ సంకలనం ప్రత్యేకించి 'స్వాతంత్ర్య పథం' పేరిట ప్రచురితమైనది.

గురుజాడవారి 'నవకాళి' అనే ఖండకావ్యం కూడా స్వాతంత్ర్య పోరాటానికి సంబంధించినదే. బ్రిటీష్ పాలకులు హిందూ, ముస్లీముల మధ్య

అనైక్యతను రగుల్కొపుతుండగా గాంధీ యొనర్చిన అహింస సిద్ధాంత ప్రబోధం అందులోని కవితా వస్తువు. రచన చిన్నదైనా రస పోషణలో తన ప్రత్యేకతను నిల్పుకొన్న గ్రంథమిది.

ఆయన రచనల్లో ఒక కలికితురాయిగా చెప్పదగినది 'కల్పలత' అనే ఖండకావ్యం. అది ఒక భక్తి రసతుందిలం. ధారాశుద్ధిగల పద్యాలు మనోజ్ఞంగా ఉంటాయి యిందులో. అనేక విశ్వ విద్యాలయాల కళాశాలల్లో ఈ గ్రంథం పాఠ్య గ్రంథంగా నిర్ణయించబడింది. శ్రీకృష్ణ అష్టోత్తర శతనామావళిని వివరణాత్మకమైన పద్యాలలో పొందుపఱచిన మరో గ్రంథం శ్రీ వాసుదేవనామ శతకం. ఇది కాక కులశేఖరాళ్వారు విరచితమైన సంస్కృత 'ముకుంద మాల' ను కూడా రాఘవశర్మగారు పద్యాలలో అతిరమ్యంగాను, రసభరితంగాను అనువదించారు. అదికూడా శ్రీకృష్ణ భక్తి తత్త్వ ప్రతిపాదకమే.

కవిగా రాఘవశర్మగారు ధన్యులైనారని చెప్పవచ్చు. ఎందుకంటే, ఏది వ్రాసినా శ్రీ కృష్ణ పరమాత్ముని పాదారవింద సమర్చనా పుష్పమై, భక్తి రస పుష్కలమై పాఠకులకు పారమార్థిక మార్గదర్శకమై చెలువారింది. అటువంటి భక్త కవిశిఖామణికి వారి శతజయంతి మహోత్సవాల సందర్భంగా అక్షర నివాళులర్పిస్తున్నాను.

(ఈ వ్యాసకర్త బందరు నివాసులు, ప్రముఖ కవి, 'కవి పాదుషా' శ్రీ పువ్వాడ శేషగిరిరావుగారి కుమారులు శ్రీ పువ్వాడ తిక్కన సోమయాజిగారు. వీరు ఎల్.ఐ.సి.,లో ఆఫీసరుగా పనిచేసి రిటైర్ అయినారు. తండ్రిగారి మార్గంలో ఛందోబద్ధమైన పద్య రచన చేయుటలో మంచి నేర్పు, నిజ జీవితంలో ఓర్పుగల వ్యక్తి.)

- సం॥

✧✧✧✧



రాఘవశర్మగారి బృందావనంలో జరిగిన శ్రీ కృష్ణజయంతి సందర్భంగా
పూజా మందిరంలో రాఘవశర్మగారు



With Best Compliments from :
G.Ramesh Babu
Managing Director
BHAVANA OFFSET PRINTERS PVT. LTD.
HEIDELBERG
BHAVANA
Offset Printers (P) LTd.,
D.No.40-1-116, Chandramoulipuram,
Near Benz Circle, Vijayawada- 10.
Ph: 2481504, 2479277, 5530011.
Branch:
D.No.29-1-15, Seshadri Sastri St.,
Governorpet, Vijayawada-2.
Ph: 2434030, 5564030,5561100.

కీ॥ శే॥ గురుజాడ రాఘవశర్మగారి శతజయంత్యుత్సవ సందర్భముగా

**శుభాకాంక్షలతో**




# YUGANDHAR OFFSET PRINTERS

# 26-23-31, Sundaramma St. Near Jayaram Theatre, Gandhinagar, VIJAYAWADA-3

✆ : 2578157, 5599966. CELL : 98481 14344

Speciallists in : Wall Posters, Brouchers, Visiting Cards, Calendars, Wedding Cards, Souvenirs and All Types of Printing & Designing Works

# నాలుగు తరాల గురువు

**కీ॥శే॥ మల్లాది సూరిబాబు**
**శ్రీ గాయత్రీ జ్యోతిష్య కేంద్రం**
**మచిలీపట్నం**

మచిలీపట్టణం చరిత్రలో స్వాతంత్ర్య సమరకాల సమయంలో దేశ స్వాతంత్ర్యం కోసం తమ సర్వస్వాన్ని త్యాగం చేసిన మహా వ్యక్తుల జాబితాలో కనబడే ముఖ్యమైన పేర్లు : శ్రీ ముట్నూరి కృష్ణారావుగారు, డా॥ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు, శ్రీ కొంపెల్ల లక్ష్మణ రావుగారు, శ్రీ తోట నరసయ్యగారు, శ్రీ పురాణం సూరిశాస్త్రిగారు, శ్రీ తంగిరాల వీరరాఘవరావుగారు, శ్రీ కాశీనాధుని పూర్ణ మల్లిఖార్జునుడుగారు, శ్రీ కొడాలి ఆంజనేయులు గారు, శ్రీ ఆవుటపల్లి హనుమంతరావుగారు, శ్రీ చెరుకువాడ నరసింహంగారు, శ్రీ గురుజాడ రాఘవశర్మగారు.

మా కుటుంబంలోని నాలుగు తరాల వారికి శ్రీ గురుజాడ రాఘవశర్మ గారితో సంబంధం వుంది.

మా కుటుంబ సభ్యుల యెడల వారికి ప్రత్యేక అభిమానం, ప్రేమ, వాత్సల్యం.

దీనికి కారణం ఉప్పు సత్యాగ్రహం రోజులలో శ్రీ శర్మగారు, మా తాతగారు సాహితీవేత్త, సంఘ సంస్కర్త, దాత, దేశభక్తుడు స్వాతంత్ర్య సమర యోధుడు శ్రీ పురాణం సూరిశాస్త్రిగారి సహచరుడు ప్రియ మిత్రుడు. ఆ సందర్భంగా శ్రీ శర్మగారు మా యింటికి తరుచూ వచ్చేవారు.

క్విట్ ఇండియా ఉద్యమ కాలంలో శ్రీ శర్మగారు, మా అమ్మమ్మగారు పురాణం కనకమ్మగారు, ఆ అమ్మగారు మల్లాది వెంకట రమణమ్మగారు వీరంతా కాంగ్రెసు పక్షాన పోరాడిన వారు.

ఆంధ్రదేశానికి శ్రీ శర్మగారు చేసిన గొప్ప ఉపకారం - వారు సంకలనం చేసిన దేశభక్తి గేయాలు గ్రంధం "జాతీయ గీతాలు".

స్వాతంత్ర్య పిపాస గలవారి కలం నుండి వెలువడిన యీ కవితా కుసుమాలు. కాల గర్భంలో కలసిపోకుండా కాపాడిన ఘనత శ్రీ శర్మగారికి దక్కింది.

ఈ పాటలు చాలా సన్నివేశాలలో మచిలీపట్టణం మహిళా సేవామండలి అధ్యక్షురాలు మా యిల్లాలు శ్రీమతి మల్లాది రుక్మిణీదేవి పాడారు.

షుమారు 50 సం॥ల క్రితం బందరు టౌను హాలు వెనుక ప్రస్తుత టెలిఫోను ఎక్స్చేంజి ఉన్న ప్రదేశంలో బుట్టాయిపేట నాటకశాల అని వుండేది. అందులో చాలా కాలం క్రితం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుట్టాయిపేటలోని నాటకం హాలులో "భువన విజయ" ప్రదర్శన జరిగింది.

ఆ సభలో శ్రీ శర్మగారు అష్ట దిగ్గజాలలో ఒకరు. పై కార్యక్రమం ఫోటోగ్రాఫ్ చేసే అదృష్టం నాకు కలిగింది.

నేను చేస్తున్న పనిని - రంగ స్థలం నుండి శ్రీ శర్మగారు దీక్షగా చూస్తున్నారు.

కార్యక్రమం అనంతరం ఫోటోలు తీసుకొని వెళ్ళి వారిని కలిస్తే వారు నన్ను అభినందిస్తూ తాతయ్య గారి పేరు పెట్టుకున్నందుకు వారి విద్య కూడా నీకు అబ్బింది 'సంతోషం' అని అన్నారు.

మా తాతగారు శ్రీ పురాణం సూరిశాస్త్రిగారు, శ్రీమాన్ సింగ్‌గారు ఆ కాలంలో మా నగరంలోని గొప్ప ఫోటో గ్రాఫర్స్‌గా పేరు పొందారు.

మా తాతగారి యింట్లోనే స్వంత ఫోటో స్టూడియో ఉండేది. తాతగారి ఫోటోగ్రఫీ హాబీ ద్వారా ఆయనకు యీ విద్య వారసత్వంగా మాకు ఎందరినో మంచి స్నేహితులను సమకూర్చినది.

మా తరం వారికి యీ రూపేణ శ్రీ శర్మగారు మంచి స్నేహితులైనారు.

మా తాతగారి ప్రియ స్నేహితులు శ్రీ శర్మగారు ఒక విషయంలో నాకు గురువు అయ్యారు.

అది జ్యోతిష్య శాస్త్రం. శ్రీ శర్మగారు స్వాతంత్ర్య సమరయోధులు, దేశభక్తుడు, ఒక క్రమశిక్షణకు, నీతిప్రవర్తనకు జీవితమంతా గడిపిన విషయం అందరికి ఆ తరం వారికి, యీ తరం వారికి తెలిసిన విషయమే, జగద్విఖ్యాతమే.

ఆయన గొప్పతనం అక్కడితో ఆగలేదు. శ్రీ శర్మగారు లబ్ధ ప్రతిష్ఠులైన, నిష్ణాతులైన జ్యోతిష్య శాస్త్ర పండితులు. వాస్తు నిపుణులు. ఆగమ శాస్త్ర విషయంలో కూడా వారికి మంచి అవగాహన ఉంది.

శుభముహూర్త నిర్ణయంలో వారికి వారే సాటి. వారు గుణించి నిశ్చయించిన శుభ ముహూర్తాలకు శుభకార్యాలు జరిపించినవారు. దాని వల్ల లబ్ధి పొందినవారు సుఖ సంతోషాలతో ఉన్నారు. వారి జీవితాలు మూడుపువ్వులు ఆరుకాయలుగా ఉన్నాయి.

దానికి కారణం శ్రీ శర్మగారికి గల ఉపాసన బలం. ఈ విషయంలో శర్మగారికిగల ప్రత్యేకత వారు పరిశీలించిన జాతకాలు, వాటి వివరాలు, వారు నిర్ణయించిన శుభ ముహూర్తాలు, తేదీల వారీగా ప్రారంభకాలం నుంచి శ్రీ శర్మగారు అవతారంచాలించే దాకా క్రమబద్ధమైన పద్ధతిలో వారు గ్రంథస్థం చేయడం. ఆ గ్రంథాలలో సామాన్యుల జాతకాలతో బాటు నాయకులు, దేవతలు, అవతార పురుషుల జాతకాలు ఉండటం విశేషం.

మాకు సంబంధించిన కొన్ని శుభకార్యాలకు వారు శుభముహూర్త నిర్ణయం చేయడం జరిగింది.

వారి అనంతరం కూడా యీ శాస్త్రం వారి కుటుంబంలో నిలబడి ఉండటం ముదావహం. శ్రీ శర్మగారి కుమారుడు శ్రీ 'చిరంజీవి' గారు కూడా లబ్ధ ప్రతిష్ఠులైన జ్యోతిష్య పండితులు.

ముద్రణా రంగంలో వావిళ్ళ వారిలాగానే శ్రీ శర్మగారి 'బృందావన్ ప్రింటర్స్'కు ప్రత్యేక స్థానం ఉంది. మన నగరంలో ప్రింటింగ్ ప్రెస్‌లకు నాణ్యతకు, క్వాలిటీ అండ్ ఎర్రర్ ఫ్రీ ప్రింటింగ్ కు ప్రముఖస్థానం ఉంది.

మా యింట్లో జరిగే శుభకార్యాలకు సంబంధించిన శుభలేఖలు, నేను రచించిన రెండు గ్రంథాలు 'అమృత మధనం', 'హరివిల్లు' వీరి సంస్థల్లోనే ముద్రించడం జరిగింది. వాటిలో 'అమృత మధనం' గ్రంథానికి రెండు పురస్కారాలు కూడా వచ్చాయి.

శ్రీ శర్మగారు యశఃకాయులు. దీర్ఘమైన నామ ఆయుర్దాయం కలిగిన పుణ్య పురుషులు, లక్ష్య సిద్ధి పొందిన సాధకులు.

వారి ఆశీస్సులు, అనుగ్రహం ఈ తరం వారికి, ముందు తరాల వారికి అవిచ్ఛిన్నంగా ఉండాలని ఆ సర్వేశ్వరుడిని ప్రార్థిస్తున్నాను.

(ఈ వ్యాసకర్త శ్రీ మల్లాది సూరిబాబు ప్రముఖ కవి. మల్లాది రామకృష్ణ శాస్త్రిగారి కుమారుడు. బందరు పురప్రముఖులలో ఒకరైన పురాణం శాస్త్రిగారి మనుమడు అగుటయేకాక ప్రముఖ జ్యోతిష పండితుడు, కవి, నవలా రచయిత. వీరి కథలు, కవితలు ప్రముఖ పత్రికల్లో ప్రచురితమగుటయేకాక మద్రాసు ఆకాశవాణి ద్వారా ప్రసారమైనాయి. వీరు ఈ మధ్యనే కీర్తిశేషులైనారు. నిజంగా "కీర్తిశేషు"లే)

- సం॥

# గురుతుల్యులు - శ్రీ గురుజాడ

**ఆర్.డి.ఎల్. నరసింహ మూర్తి**
ఎడిటర్ - ఉదయ సంచారి
మచిలీపట్నం

శ్రీ గురుజాడ రాఘవశర్మగారి కుటుంబ సభ్యులు, ముఖ్యంగా మూడవతరం తాతగారిపై గల భక్తి ప్రపత్తులతో వారి శతజయంతి జరపటానికి నడుంకట్టడం ఎంతో ముదావహం.

శ్రీ రాఘవశర్మగారితో నా పరిచయానికి షష్టి పూర్తి అయింది. సాన్నిహిత్యానికి స్వర్ణోత్సవం అయింది. మా తండ్రిగారు రాళ్లభండి సీతారామశాస్త్రిగారు ఒక ప్రక్క లౌకిక వృత్తిలో న్యాయవాదిగా వున్న వారి మనసు, మాట – ఆర్షవేద సంస్కృతి పరిరక్షణ. అందుకుగాను స్థానిక ఆస్తికోత్తముల సహాయ సహకారములతో సాంగవేద పాఠశాల స్థాపించి 1939లో గొడుగుపేట, శంకరమఠంలో పాఠశాల భవనాలు ఏర్పాటు చేశారు. నాటికీ నేటికీ ఆ సంస్థ సజీవంగా వేద రక్షణ చేస్తోంది. ఆ రోజుల్లో ఆధ్యాత్మిక ధార్మిక కార్యక్రమాలు అంటే శంకరమఠం చిరునామ. ఉద్దండులైన పండితులు ఉపాధ్యాయులు ఉండేవారు. బ్రహ్మశ్రీ మండలీక వేంకటశాస్త్రిగారు ప్రతిరోజూ ఉదయాన శంకర భాష్య ప్రవచనం చేసేవారు. శ్రీ రాఘవశర్మగారు ఎంతో భక్తి శ్రద్ధలతో పాల్గొనేవారు. శంకరమఠంలో ఏ కార్యక్రమం జరిగినా దానికి మంచి ముహూర్తం పెట్టడం శ్రీ శర్మగారి వంతు. శ్రీ సీతారామ శాస్త్రిగార్కి శర్మగారి మీద అంతటి గురి. ఒకసారి కార్యక్రమానికి 'కవి సార్వభౌమ' శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారు ముఖ్య అతిథిగా రావాలి. ఆయన విజయవాడ నుండి రావాలి. ఆలస్యం అవుతోంది. వెంటనే శ్రీ శాస్త్రిగారు రాఘవశర్మగార్ని ప్రశ్న వేశారు. ఆయన లెక్కవేసి ఇప్పుడు రావలసిన ప్రధాన వక్త 'రామ' శబ్దం పలుకుతోంది. సత్యన్నారాయణగారికి అవకాశం లేదు అన్నారు. ఆశ్చర్యం! చివరకు కంభంపాటి రామమూర్తి శాస్త్రిగార్ని నిర్ణయించటం జరిగింది. ఇట్లాంటి సన్నివేశాలు ఆయనతో సన్నిహితంగా వున్నవారితో కోకొల్లలు.

ఏదైనా ఒక విద్యలో పాండిత్యం సంపాదించటం ఒక ఎత్తు. దానిని పవిత్రంగా కాపాడటం ఒక ఎత్తు. పాలు అయినా తోలు తిత్తిలో మలినమే. అలాగే శ్రీ శర్మగారి కర్మానుష్ఠానం, జపతపాలు వారి వాక్కును సరస్వతీ కటాక్షం చేశాయి. ఇలా జరుగుతుంది, ఇలా జరగాలి. అంటే అలా అయి తీరుతుంది. మా సన్నిహిత బంధు వర్గంలో అమ్మాయిని భర్త ఏలుకోకుండా మనక్షోభకు గురిచేస్తుంటే, శ్యామలా దండకం చదువుకోమని చెప్పు, 4 నెలల్లో వాళ్ళు కలుస్తారు అని అభయం ఇచ్చారు. ఆ అమ్మాయి శ్రద్ధగా పారాయణ చేయటం, నాటికి నేటికి (50 సం॥లుగా) అన్యోన్య దంపతులుగా జీవిస్తున్నారు.

నేను ఆంధ్రాసైంటిఫిక్ కంపెనీలో ఆఫీసరుగా వుండగా 1952లో ప్రఖ్యాత వార్తా పత్రిక 'కృష్ణాపత్రిక' ఆర్థిక పరిస్థితులు బాగాలేనందున వారి కుటుంబం వారు ఎవరికైనా లీజుకు ఇవ్వాలని నిశ్చయించుకోవటం నేను దానికి ముందుకు వచ్చి లీజు మీద 1958 వరకు నడపటం అన్నది చాలా దైవికమైన ఘటన. లీజు తీసుకొన్న రోజున నా వయస్సు 26 సం॥లు మాత్రమే. పత్రిక నిర్వహణకు తీసుకున్న రోజున మా నాన్నగారు శ్రీ చిట్టా బాలకృష్ణశాస్త్రిగార్లతోపాటు, శ్రీ రాఘవశర్మ గారు కూడా పాల్గొని ఆశీస్సులు అందించారు. తర్వాత ఆ ప్రాంగణంలో (కృష్ణారావుగారి దర్బారు కాకపోయినా) ఏవో సాహిత్య గోష్టులు జరుగుతూ వుండేవి. తరుచు శ్రీ శర్మగారు పాల్గొనేవారు. మేమందరం ఎంతో ఉత్సాహంగా 1953లో లలిత కళాపరిషత్ స్థాపించి ఆ రోజుల్లో విజయవాడలో నాటకోత్సవాలు జరుపుచున్న శ్రీ పృధ్విరాజ్‌కపూర్ చేత ప్రారంభోత్సవం చేయించాం. ప్రతినెల ఒక నాటిక సభ్యుల కోసం వేయించేవారం. శ్రీ శర్మగారు అన్నారు "లలిత" పదానికి "శ్రీ" వుండాలి. అలా మార్చకపోతే ఎన్నాళ్లో నిలబడదు అన్నారు. అలాగే 2,3 సం॥లు అవగానే మూతబడింది. కృష్ణా పత్రికలో అంతకు మునుపు లేని ప్రత్యేక సంచికల సంప్రదాయం నేనే ప్రారంభించాను. అందులో నా స్వార్థం ఉంది. వ్యాపార ప్రకటనలు లేనిదే ఏ పత్రికా మనజాలదు. పెద్ద సంస్థలను కలిస్తే మీరేదైనా ప్రత్యేక సంచిక వేసినప్పుడు యిస్తాం అనేవారు. అందువలన ఉగాది సంచిక, స్వాతంత్ర్య దినసంచిక, దసరా / దీపావళి సంచిక అని ప్రచురిస్తే అనుకున్న విధంగా వ్యాపార ప్రకటనలు అందేవి. ఈ ప్రత్యేక సంచికలు అన్నింటిలో శ్రీ శర్మగారి భావస్ఫోరకమైన పద్యాలు ఉండేవి. ఉగాది సంచికలో వసంతశోభమీద, స్వాతంత్ర్య దిన సంచికలో ఉత్తేజకరమైన సందేశంతో కూడిన పద్యాలు, ఆయా సందర్భాలను బట్టి వారు ఇవ్వటం, వాటిని తప్పని సరిగా ప్రచురించటం జరిగేది.

బందరు పట్టణంలోనేగాక, హైదరాబాద్, మద్రాసు వంటి పట్నాల నుండి జ్యోతిష్యపరమైన సలహా సంప్రదింపులకు ఎందరోవచ్చి వారి సలహాలు తీసుకునే వారు. ఏదైనా పని చేయాలంటే క్రమశిక్షణ, నిర్దిష్టమైన పద్ధతులు ఆయనకు అలంకారాలు. తాను స్వాతంత్ర్య సమరంలో గాంధీ గారి పిలుపుపై జరిగిన పోరాటాలలో పట్టాభిగారి మంచి నాయకుల శుశ్రూష వలన అబ్బిందని అంటారు. ఆ శుశ్రూష ఫలితమే రాఘవశర్మ గారిని చరఖా సంఘంలో క్యాషియర్‌గా పట్టాభిగారిచే నియోగించటం జరిగింది. అలా చరఖా సంఘంలో క్యాషియర్‌గా పనిచేస్తూనే ఆ రోజుల్లో చరఖా సంఘంలో తయారైన ఖాదీ వస్త్రాలను బుజాన వేసుకొని గ్రామ గ్రామాలకు తిరిగి విక్రయించటంలో ఆయన పొందిన అనుభూతి మరువలేనిది అనేవారు.

చరఖా సంఘం మూతపడిన తర్వాత శ్రీ శర్మగారు ఆంధ్రాబ్యాంకు స్టాఫ్ కో-ఆపరేటివ్ సొసైటీ (ప్రస్తుతం ఆంధ్రా బ్యాంకు ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ బ్యాంకుగా మారింది) కి ప్రథమ ఉద్యోగిగా మేనేజరు పదవిని నిర్వహించి రిటైరు అయినారు. అయితే ఆయన చాలా నిరాడంబరజీవి, తపస్సంపన్నుడు. "క్రియాసిద్ధిఃసత్వే భవతి మహతాం నోపకరణే" అన్నట్లుగా ఆయన జీవనం సాగింది. ఇంట్లోనే వుంటూ తనపై గౌరవంతో

సంప్రదించటానికి వచ్చేవారికి సలహాలు ఇచ్చే వారు. ఆయన వద్ద బైండు పుస్తకాలలో ఏన్నో వేల జాతక చక్రాలు పొందుపరిచి వుండేవో ఆశ్చర్యం వేసేది. నేను ఎప్పుడైనా అడిగితే అదుగో 5వ వాల్యూంలో 320వ పేజీ తియ్యమనేవారు. అంతగుర్తు. జాతకం గూడా కంప్యూటర్‌లాగా 'స్టోర్'లో వుండేది. అటువంటి మహోన్నత వ్యక్తికి సన్నిహితంగా మెలిగిన అదృష్టం మరువలేనిది. అంతేకాక మళ్ళీ వారి ఏకైక పుత్రుడు చిరంజీవి, మనుమళ్ళు, మనుమరాళ్ళు కూడా ఆ సాంప్రదాయం పాటిస్తూ సాన్నిహిత్యాన్ని కొనసాగించటం ఎంతో ఆనందకరమైనది. ఈ శతాబ్ది సంచిక ద్వారా శ్రీ శర్మగారి బహుముఖ ప్రజ్ఞా పాటవాలు అక్షర నిక్షిప్తాలై భావితరాలకు కరదీపిక కాగలదని నమ్ముతున్నాను.

(ఈ వ్యాసకర్త ఆర్.డి.ఎల్‌గా ప్రాచుర్యం కల్గిన మూర్తిగారు పురప్రముఖులలో నొకరు. వైదిక కర్మానుష్టానపరులైన సాంగవేద పాఠశాల వ్యవస్థాపకులు, పరివ్రాజకులు గాయత్రీ పీఠాధిపతులు. పూర్వాశ్రమంలో శ్రీ రాళ్ళభండి సీతారామశాస్త్రిగారి జ్యేష్ఠ పుత్రులై వారి ఆశయసాధనకై నాటికీ నేటికీ కృషి చేస్తున్న నాటి-నేటి తరాలకు వారధులు. ఆంధ్రా సైంటిఫిక్ కంపెనీ ఆఫీసరుగా, నాటి కృష్ణాపత్రికాధిపతులుగా, నేటి ఉదయ సంచారి పత్రికా సంపాదకులుగా, మరెన్నో సంస్థలకు క్రియాశీలక సభ్యులుగా పేరెన్నిక కల్గినవారు - మా నాయనగార్కి వారన్నట్లుగా మూడుతరాల పరిచితులు, సచ్చరితులు)

- సం॥



ఆంధ్రసాహిత్య అకాడమీ (హైదరాబాద్) వారు రాఘవశర్మగారు సంకలనం చేసిన జాతీయ గీతములను ప్రచురించి రాఘవశర్మగారికి సన్మానం చేసిన సందర్భంలో బెజవాడ గోపాలరెడ్డిగారితో....

# గురుజాడ - లో - గురుజాడ

డా॥ జొన్నలగడ్డ రామకృష్ణమూర్తి
ఇందిరా హాస్పటల్
మచిలీపట్నం

బ్రహ్మశ్రీ రాఘవశర్మగారు మా కుటుంబమునకు సుపరిచితులు. మా తండ్రి గారికి వీరితో సాన్నిహిత్య సంబంధాలు ఎక్కువ. మా బావగారు కనగాల రామారావుగారు, శ్రీ శర్మగారికి అత్యంత ప్రీతిపాత్రులు. జ్యోతిష్య శాస్త్రంలో రామారావుగారు బాగా అనుభవంగల్గిన పండితులు. వీరిద్దరు తరుచు శాస్త్ర సంబంధమైన సంగతులు చర్చించెడి వారు.

దైవాంశ సంభూతులైన మా అన్నగారు (పెత్తండ్రిగారి కుమారులు) తెనాలి వాస్తవ్యులు జొన్నలగడ్డ శివసుందరరావుగారు రాజరాజేశ్వరీ భక్తులు. వారికి శ్రీ అమ్మవారి సాక్షాత్కారము కలుగుటయే గాక దృశ్య, శ్రవణ శక్తిమంతులైన ఉపాసకులు. వీరికి గురుజాడ రాఘవశర్మగారు శిష్యులయిరి. మా వదిన గారు (ఆయన భార్య) వారి కుమార్తె బాల కూడా రాజరాజేశ్వరి భక్తులే. వీరిరువురు ఉపాసనాపరులు. పుణ్య ఫలం చేత ఈ రెండు కుటుంబాలు, చివరి వరకు విడదీయరాని అనుబంధంతో మెలిగి శర్మగారి కుమారుడు చిరంజీవిగారికి, తన తండ్రిగారి ద్వారా, పైన ఉదహరించిన అనుబంధం బంధుత్వంగా మారి మరింత దగ్గరయ్యారు.

ఈ కారణముల చేత రాఘవ శర్మగారితో పరిచయం, వారి కుటుంబ సభ్యులలో ఒకరిగా మారింది. నేను వారిని నా మాధ్యమ వయస్సు నుండి బాగా ఎరుగుదును.

శ్రీ రాఘవశర్మగారు వాస్తు పండితులు, మహా కవులు, రచయిత. ఆశు చక్రవర్తులు. శ్రీ కృష్ణ పరమాత్మను తమ ఎదలో పదిలపర్చుకొన్న ధర్మరాజు సంతతివారు.

వారు "భువన విజయం"లో అల్లసాని పెద్దన్నగా, రామరాజు భూషణుడు పాత్రను అద్భుతంగా నిర్వర్తించిరి.

శ్రీ రాఘవశర్మగారు సనాతన ధర్మ పరాయణులు. సకల శాస్త్ర పారంగతులు, సదాచార సంపన్నులు, కవి, నిష్ఠాగరిష్ఠులు, మీదుమిక్కిలి సహృదయులు.

ప్రతిచోటా జరిగే అన్ని సభల్లో వారు లేనిది అంటూ వుండదు. పద్య పఠనం ఆధికంగా శ్రోతలను ఆకట్టుకొంటుంది. శాస్త్రరీత్యా కవితా ఛందస్సులతోనే పద్యం నడుస్తుంది. సారస్వత సాహిత్య క్షీర సాగర మథనంలో ఆవిర్భవించిన కాలకూటాన్ని కంఠం నందు నిల్పిన పరమేశ్వరులు. అమృతాన్ని పంచి ఇచ్చిన ఆది విష్ణు స్వరూపులు.

సాంఘిక సేవా కార్యక్రమాల్లో అపారమైన సేవ చేశారు. కాంగ్రెస్ సంస్థ అంటే ఆయన జన్మ హక్కు. చివరి వరకు కాంగ్రెస్ వస్త్రధారణ నియమంగా చేశారు. మహాత్ముని (గాంధీ) ఆశయాలు పాటించిన వ్యక్తి.

వీరు ఇంటా, బయటా సనాతన సాంప్రదాయాలతో మెలిగారు. నిత్యాభిషేకాలు, పూజలు తృప్తిగా చేసి తమ శ్రీమతిని సహధర్మచారిణిగా గృహస్థాశ్రమంలో జీవితం పునీతమైన వ్యక్తి.

చిన్నవారి యందు ప్రేమ, పెద్దలయందు గౌరవంతో తన జీవితాన్ని ధన్యజీవిగా చేసుకొన్న మహావ్యక్తి. తన కుమారుడు చిరంజీవిగారు ఇంకా ఆయన సాధనలో కృషి సాగిస్తూ తన పిల్లలను కుటుంబమును తీర్చిదిద్ది గురుజాడ వారి వంశ ప్రతిష్ఠ కాపాడుతూ, వారి కీర్తి చంద్రికలు ఆచంద్ర తారార్కం వెలుగులు ప్రసరించుగాక యని అమ్మవారిని ప్రార్థించుచూ... శెలవు.

**(ఈ వ్యాసకర్త శ్రీ జొన్నలగడ్డ రామకృష్ణమూర్తి బందరులో ప్రముఖ వైద్యులు, దేవీ ఉపాసకులు, ఆధ్యాత్మిక, సాహిత్య, రాజకీయ వేదికలలో అనర్గళ వాచస్పతి, మా కుటుంబానికి అత్యంత సన్నిహితులు.**

- సం॥



ఆకాశవాణి హైదరాబాదు కేంద్రంవారు శాంతి స్వరూప్‌తో ఏర్పాటుచేసిన ముఖాముఖి చర్చలో....

# శ్రీ గురుజాడ రాఘవశర్మగారు - కొన్ని జ్ఞాపకాలు

**డా॥ ఎ. అశ్విని కమార్**
**ప్రొఫెసర్ ఆఫ్ మెడిసిన్**
**ఆశ్రమ్ మెడికల్ కాలేజి, ఏలూరు**

శ్రీ రాఘవశర్మగారు మా నాన్నగారికి (డా॥ ఎ.ఎన్.రావుగారికి) స్నేహితులు. మా నాన్నగారి స్నేహితులు అందరూ అప్పుడప్పుడూ మా నాన్నగారి మెడికల్ షాపు వెనుక ఆవరణలో కూర్చుని కబుర్లు చెప్పుకోవడం నాకు గుర్తు.

మా మామగారు డా॥ మారెళ్ళ కృష్ణమూర్తిగారు బరంపురం నుంచి వచ్చి మా వివాహ విషయంలో (డా॥ కృష్ణమూర్తిగారి పెద్దమ్మాయి- నా శ్రీమతి) జాతకాలు చూపించడములో వారిద్దరకీ పరిచయమవడమూ - శ్రీ రాఘవశర్మగారు బరంపురంలో మా వివాహానికి వచ్చి ఆశీస్సులు ఇవ్వడము, పంచరత్నాలు చదవడము నాకు బాగా జ్ఞాపకము.

నేను యం.డి. పాసైన తరువాత కర్నూలు గవర్నమెంట్ జనరల్ హాస్పటల్‌లో ఉద్యోగముచేసి బదిలీ మీద బందరు గవర్నమెంటు హాస్పటల్‌కి వచ్చిన తరువాత వారితో పరిచయము మరింత బలపడింది. వారు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య విషయముకాని, నేను మా కుటుంబ సభ్యుల జాతక విషయాలలో వారిని కలుస్తూ ఉండేవాడిని.

వారు జ్యోతిష్య శాస్త్రములో దిట్ట. ఎంతో ఖచ్చితంగా చెప్పేవారు. చెప్పినవి చెప్పినట్లుగా జరిగేవి.

వారు ఒకసారి బందరు హాస్పటల్‌లో ఆపరేషను కొరకు చేరి ఉన్నారు. ఆ సమయంలో ఢిల్లీలో ఉన్న మా బావగారి ఆరోగ్య పరిస్థితి బాగులేదు. మా అక్కగారి జాతకము ఇచ్చి ఏమైనా చెప్పవలసినదిగా కోరాను. ఒక్క క్షణం చూసి ఈ జాతకము చూడడము అనవసరము. జీవితంలో ఎంత విపత్తు రావాలోఅదే వస్తోంది. ఈమె ఎవరో తెలియదుకాని ఈమె భర్త గొంతు సంబంధమైన వ్యాధి వలన త్వరలో చనిపోతారు అని చెప్పారు.

అలాగే ఒక నెలలో మా బావగారు గొంతు కాన్సర్‌తో చనిపోయారు.

ఒకసారి నా భార్య చేతి ఉంగరము పోయింది. ఎంత వెతికినా కనపడలేదు. అది పెళ్ళి ఉంగరము. మనస్సుకి బాధ. వారి దగ్గరకి వెళ్ళి ప్రశ్న అడిగాను. ఆయన ఎక్కడకి పోలేదు. ఒక కలుగులో దొరుకుతుంది అని చెప్పారు. అది బాత్‌రూములో ఒక కన్నములో కొద్ది రోజులలో దొరికింది.

మా గృహప్రవేశానికి వారు ముహూర్తము పెట్టారు. నాకు తెలిసిన మరొక పండితులు వచ్చి ఈ ముహూర్తానికి ఇంట్లోకి వస్తే ఉద్యోగం బదిలీ వస్తుంది అని చెప్పారు. శ్రీ రాఘవశర్మగారిని వెళ్ళి అడిగాను. ఏమి అనుమానం వద్దు. ఆలోచించకు. నువ్వు ఆ ఇంట్లోనే ఉంటావు అన్నారు. గృహప్రవేశానికి 10రోజులు ముందు నాకు బదిలీ

వచ్చింది. భయపడ్డాను. హైదరాబాద్ వెళ్ళి పై అధికార్లకు నా పరిస్థితి వివరించాను. ఆర్డర్సు కాన్సిల్ చేశారు. ఇద్దరూ పెద్ద పండితులు. కరక్టుగానే చెప్పారు.

1987 ఏప్రిల్‌లో వారు మా ఇంటికొచ్చారు. మా అమ్మ నాన్నగారలను పలకరించి వచ్చారు. కొంతసేపు ముభావంగా ఉన్నారు. తర్వాత నాతో కొన్ని నెలల్లో నువ్వు కర్మచేయక తప్పదు అన్నారు. బెంగపడి, ఏమిటి ఇలా చెప్తున్నారు అని అడిగాను. కాలచక్రంలో ఇవి తప్పవు. ధైర్యంగా ఉండు అన్నారు. ఆయన చెప్పినట్లుగానే 1987 నవంబరు 22న చిన్నపాటి సుస్తీచేసి మా అమ్మగారు మరణించారు. ఆరు నెలలు తిరగకుండా మా నాన్నగారు వెళ్ళిపోయారు.

అన్నిటికన్నా ఆశ్చర్యకరమైన విషయం వారు బందరులో గవర్నమెంటు ఆసుపత్రిలో సుస్తీతో చేరారు. ఎంత వైద్యము చేసినా ఫలితము రాలేదు. వారి జాతకము వ్రాసిన పుస్తకములో ఒక తేది క్రింద ఎర్రని గీత గీసారు. తర్వాత ఏమి రాయలేదు. ఆ రోజు ఆయన మరణించారు.

వారు కవులు. కవితా ప్రపంచంలో దిగ్గజం. ఎన్నో భువన విజయాలలో పాల్గొనేవారు. నేను కొన్ని చూసాను. మహానుభావులు. వారి శత జయంతి ఉత్సవాలు జరుగుతున్నాయి. ఒక్కసారి వారు మనసులో మెదిలారు. జ్ఞాపకాలు తరుముకుంటూ వచ్చాయి. అవే మీతో పంచుకుంటున్నాను. వారు చిరస్మరణీయులు.

**(ఈ వ్యాసకర్త డా॥ అశ్వనీ కుమార్‌గారు బందరులో ప్రముఖ వైద్యులు. క్రిందటి శతాబ్ధపు వైద్యులైన ఎ.ఎన్.రావుగారి కుమారులు. ధనాపేక్షతో కాకుండా కేవలం సేవా ధృక్పదంతో ధనికులకు, పేదలకు కూడా ఎంతో ఓర్పుతోను, సహనంతోను వైద్య సేవలందిస్తున్న అపర ధన్వంతరీ అవతారం. వారిచ్చే మందులకంటే వారి చిరునవ్వుతో ఇచ్చే సలహాలే రోగులకు సగం ఆరోగ్యం కల్గిస్తాయనుటలో అతిశయోక్తి లేదు.)**

**- సం॥**



'జాతీయ గీతాలు' గ్రంథముతో రాఘవశర్మగారు

స్వాతంత్ర్య సముజ్జ్వల భావజ్వాలా ప్రజ్వాలకుడు

# శ్రీ గురుజాడ రాఘవశర్మ

నాట్యావధాన సరస్వతి
**శ్రీ స్వర్ణరాజ హనుమంతరావు**

భారతదేశ స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రలో నాటి కృష్ణాజిల్లాకు, అంతకు మించి బందరు పట్టణానికి ఒక ప్రముఖ స్థానం ఉంది. అలా ఒక ప్రముఖ స్థానం బందరు పట్టణానికి కలగటానికి ఎందరో త్యాగశీలురకు, పుణ్య పురుషులకు, జాతీయ భావతత్పరులకు అది వాస స్థానము కావటమే కారణము. భారత దేశ స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రలోని క్రమ పరిణామాలు ఈనాటి తరానికి అంతగా తెలియవు. అది మేధావుల యొక్క మేధో మథనము, దేశభక్తి తత్పరుల యొక్క గుండె పఱవళ్ళు, సాహితీ మూర్తుల యొక్క పాటలు దిద్దిన ఒరవళ్ళు కలిసి ఏర్పడిన త్రివేణీ సంగమ ఫలితమని చెప్పవచ్చు.

క్రీ॥శ॥ **1611-1612** సంవత్సరాల కాలములో దక్షిణ భారతదేశంలో ముఖ్యంగా బందరులో కాలిడిన ఆంగ్లేయులు వర్తకానికని ప్రవేశించి 200 సంవత్సరాలలో అంటే క్రీ॥శ॥ 1800 నిండే సరికి ప్రభువులై పరిపాలన సాగించటం మొదలు పెట్టారు. ఎవరైనా ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తే వారు దాన్ని తెలివిగా తిరుగుబాటుగా, విప్లవంగా పేర్కొన్నారు. ఒక సుసంఘటిత వ్యవస్థ లేక పోవటం, ప్రజలలో అట్టి వ్యవస్థ యొక్క ఆవశ్యకత తెలియక పోవడంతో, ఐక్య సంఘటిత శక్తి ఏర్పడకపోవటంతో ఆంగ్లేయుల పాలన యధేచ్ఛగా కొనసాగింది.

అలా పరిస్థితులు కొనసాగుతున్న తరుణంలో లాలాలజపతిరాయ్, బి.పిన్. చంద్రపాల్, బాల గంగాధరతిలక్‌గారల మేధో మధనం వలన వారి నిశితమైన ఆలోచన విధానము వలన భారతీయులేం చేయాలో, ఎలా ముందుకు సాగాలో, ఏం జరిగితే ఈ దేశానికి మేలు జరుగుతుందో, అది ఎలా నడపాలో అనే విషయాలు దేశంలో కొంతవరకు పరివ్యాప్తమైనాయి.

ఈ నేపథ్యంలోనే 1885లో ఏర్పడిన భారత జాతీయ కాంగ్రెస్ దీనికొక పథాన్ని రూపొందించి నడిపించటానికి సన్నద్ధమైంది. కాని అధికారం చేతిలో ఉండి కర్ర పెత్తనం చెలాయించే వారి కుండే సౌలభ్యం సామాన్య పౌరునికి ఉండదు గదా! అయినా కొందరు పుణ్యాత్ములీ భారత భూమిపైన కారణజన్ములుగా అవతరించారు. ఆ పుణ్య పురుషులు వారికి భగవన్నిర్దేష్టమైన కార్యభారాన్ని నిర్దుష్టంగా నిర్వర్తించారు. అలాంటి వారిలో శ్రీ గురుజాడ రాఘవశర్మగారొకరు. ది. 11-2-1899న జనన మొందిన శ్రీ రాఘవశర్మగారికి దేశానికి స్వాతంత్ర్యమవసరమన్న పవిత్ర భావము చాలా చిన్న వయస్సులోనే ఏర్పడింది. బాల్యము నుండి యౌవ్వనములోకి అడుగిడి ఒక పాఠశాలలో ఉపాధ్యాయునిగా జీవితాన్ని ప్రారంభించేలోపే తొలితరం స్వాతంత్ర్య యోధుల మహత్తర ముద్ర వారి గుండెపైన బలంగా పడింది.



పదహారేళ్ళు నిండీ నిండని వయస్సులోనే డాక్టరు అనిబిసెంటు బందరు వచ్చి చేసిన మహోపన్యాసము వారిలో ఒక మహోన్నత భావతీవ్రతను రేకెత్తించింది. తరువాత సహాయ నిరాకరణోద్యమ కార్యక్రమాన్ని సంకల్పించి విజయవాడ వచ్చిన గాంధీగారి ఉపన్యాసము, దుగ్గిరాల గోపాలకృష్ణయ్యగారు దాన్ని తెనుగు చేసిన తీరు, శ్రీ శర్మగారిపైన మరింత తీవ్రమైన ముద్ర వేశాయి. ఆ ప్రభావంతోనే 20 సంవత్సరాల వయస్సులో తాను చేస్తున్న ఉపాధ్యాయ పదవికి రాజీనామా చేసి స్వాతంత్ర్య సమర కార్యక్రమంలోకి ధైర్యంగా అడుగిడి గాంధీ వంటి నాయకుల అడుగు జాడల్లో ముందుకు సాగుతూ గురుజాడల వెంట భద్రంగా సాగిన రాఘవులైనారు. 1921లో విజయవాడలో జరిగిన కాంగ్రెసు కార్యనిర్వాహక వర్గమువారి సమావేశంలో కాంగ్రెసు అగ్రనాయకులను దర్శించటం వారికొక గొప్ప అనుభవము. వారి ఉపన్యాసాలతో వారి ఒళ్ళు జలదరించింది. ఆనాడు దేశభక్తి బృందాలు చేసిన జాతీయ గానాలు ఆయనకొక గొప్ప ప్రేరణ కలిగించాయి. మంగిపూడి వారి "మహాత్మా గాంధీ దర్శనమే పావనము" వంటి గీతాలు ఆయనలో నూతన చైతన్య జ్వాలల్ని రగుల్కొలిపాయి. అప్పటికి కొద్ది సంవత్సరాల ముందు బందరు నోబుల్ కళాశాలలో చదువుతున్న సమయములోనే జాతీయోద్యమ ప్రభావానికి లోనైన అద్వితీయ దేశభక్తుడు శ్రీ గరిమెళ్ళ సత్యనారాయణ 1922 నాటికి రాజమండ్రిలో ఎల్.టి. (అంటే ఈనాటి బి.ఇడి.,) చదువుతున్న జాతీయ గేయ కవిసార్వభౌముడు "మా కొద్దీ తెల్లదొరతనమనే" 160కిపైగా చరణాలు గల ఆయన వ్రాసిన పాట దేశాన్ని ఒక ఊపు ఊపివేసింది. తమిళులు ఘనంగా తమ మాతృ భూమిలో జన్మించాడని చెప్పుకొనే సుబ్రహ్మణ్యభారతివలె తెలుగుగడ్డపై గరిమెళ్ళ గానం చేసిన స్వీయ కవితల్ని శ్రీ రాఘవశర్మ కంఠస్థం చేసి, స్వయంగా తాను గానం చేస్తూ జాతీయోద్యమ ప్రచారంలో అంకిత భావంతో పాల్గొన్నారు.

అంతేకాక దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించటం కోసం ఆంధ్రదేశం నలుమూలల నుండి ఎంతోమంది గేయ పద్య కవితల్ని వెలువరించారు. కాని పద్య కవితల కంటె గేయమే ఎక్కువగా ప్రభావితమై జాతినాడిని కదిలించింది. విశ్వనాథ వారన్నట్లు పద్య రచయితలు తాము వ్రాసిన పద్యాలతోఅలా నిలబడిపోతే, గేయ రచయితలు చాలా మంది తమ పాటలతో బరిలోకి దిగి విస్తృతంగా, స్వయంగా ప్రచారం చేశారు. అంతేకాక వారి పాటలను ఆధారంగా చేసుకొని సామాన్యులు కూడా ప్రచారంలోకి దిగారు. శ్రీ రాఘవశర్మ పద్యాలలో, పాటలలో శతాధికంగా స్వాతంత్ర్యభావోద్దీప్తిని కలిగిస్తూ రచనలు చేశారు. (అవే ఆ తరువాత స్వాతంత్ర్య పథం అనే పేరుతో 1978లో సంకలనంగా వెలువరించారు.)

ఆ విధంగా వారు స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొనటమే కాకుండా ది.6-4-1930న బందరు కుందు సెంటరు (ఈనాడు దాన్ని కోనేరు సెంటరు అని పిలుస్తున్నారు; కాని కుందుగాని కోనేరుగాని ఇప్పుడు లేవు) కుందు మధ్యలో గల స్తంభము పై జాతీయ జెండాను ఎగురవేయటానికి శ్రీ స్వామితత్త్వానందతోకలిసి శ్రీ రాఘవశర్మ నియమితులైనారు. అయితే దాన్ని పోలీసులు సాగనీయకుండా వ్రారి ప్రయత్నము ఫలింపకపోవటము వలననే శ్రీ తోట నరసయ్యానాయుడు ఆ కార్యాన్ని నిర్వర్తించటానికి నియమితుడై చావుదెబ్బలు తిని కూడా

దాన్ని సాధించాడు. అంతేకాక బందరుకు సమీపంలో జరిగిన ఉప్పు సత్యాగ్రహంతో వారికి ప్రత్యక్ష సంబంధముంది. ది. 3-5-1930న జరిగిన ఉప్పు సత్యాగ్రహానికి శిక్షగా శ్రీ రాఘవశర్మతో కలిసి మొత్తం 9 మంది జైలు శిక్ష అనుభవించారు. కోర్టులో జరిపిన విచారణలో కూడా శ్రీ రాఘవశర్మగారు తనను కోర్టు వారడిగిన ప్రశ్నలకు పాట పాడుతూ గేయంలోనే సమాధానం చెప్పటం శర్మగారి విశిష్ఠత.

ఈ సందర్భంలోనే మనం మరొక ముఖ్య విషయాన్ని కూడా చెప్పుకోవాలి. ఆంగ్లేయుల ఆగ్రహానికి, దమన నీతికి గురియై రాజమండ్రి, రాయవెల్లూరు కారాగారాలలో శిక్ష అనుభవిస్తున్న సమయంలో వారు వ్రాసిన లేఖలు వారిలోని భావుకతను, సుకుమార మనస్తత్వాన్ని, ప్రేమను, వియోగ వేదనను చాలా లోతుగా తెలియజేస్తాయి. ఉదాహరణకు ఒక పద్యాన్ని చూద్దాం.

ఉ॥ కట్టు గొనంగ బట్ట, తినఁగాసరి పట్టెడు కూడు లేదే! యి
ప్పట్టున భారతీయులకు, ప్రాణ ప్రదంబగు నిన్ను బాసి యా
కట్టిడి బందెకానఁ జొరగాఁ దుల కొందునె? భారతా వనిన్
బుట్టితి, మాతృదేశ ఋణమున్ సరితీర్పగఁ గంకణమ్ము జే
గట్టితిగాన, నిట్లు వడిగా దొరకొంటిని మాతృ సేవకున్

స్వాతంత్ర్యము వచ్చిన తరువాత కూడా శ్రీ రాఘవశర్మగారి మనసులో ఒక గాఢమైన భావము నిలచి ఉండేది. స్వాతంత్ర్య సమరంలో తమ కవితల్ని పలికి దేశభక్తిని పాదుకొల్పి ప్రజా హృదయాలను ఉప్పొంగునట్లుజేసి ఉద్యమాన్ని బలవత్తరం చేసిన మహామహుల కవితలు, వారి జీవిత విశేషాలు కాలగతిలో విస్మృతమై పోకుండా నిలచిపోవాలని వారు అనుకొంటూ ఉండేవారు. అందుకోసం వారు చాలా శ్రమపడి ఆ జాతీయగీత సాహిత్యాన్ని ఏరికూర్చి స్వాతంత్ర్యానంతరము పాతిక సంవత్సరాలకు ఒక గొప్ప జాతీయగీతాల సంపుటిని రూపొందించి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ వారి ఆధ్వర్యంలో శ్రీ విశ్వనాథ, గోపాలరెడ్డి వంటి వారి సహాయముతో ఆ గ్రంథాన్ని ప్రచురింపచేసి తెనుగువారి కందించారు. నిజంగా వారిలో కలిగిన ఈ జాతీయతా భావం మహోన్నతమై, యావద్భారత దేశం ఆయనకు ఋణపడేటట్లుచేసింది. వేరు వేరు రచయితలు జాతీయ భావస్ఫూర్తితో చేసిన రచనల కూర్పు "జాతీయ గీతాలు" అనే గ్రంథమైతే స్వయంగా తాము జాతీయ భావ స్ఫూర్తితో చేసిన గ్రంథం "స్వాతంత్ర్య పథము" అనే గ్రంథం. ఇది గాక గాంధీజీ నౌకాళీ యాత్ర వివరిస్తున్న "నవకాళీ" అనే పద్య గ్రంథాన్ని వ్రాశారు.

ఇంకావారిలో దేశభక్తి మాత్రమేకాక దైవభక్తి ప్రపత్తులు వారిలో తక్కువేమీ కాదు. వారు కృష్ణమంత్రోపాసకులు. తెనాలి నివాసియగు శ్రీ భాగవతుల అన్నపూర్ణయ్యశాస్త్రిగారి వంటి ఉపాసకులతో వారు సన్నిహితులుగా ఉండి, భక్తి భావాన్ని, దాన్ని తీర్చి దిద్దుకొనవలసిన రచనలు, అనువాదాలు ఎన్నో చేశారు. వానిలో సువర్చలాంజనేయము, ముకుంద మాలానువాదము మొదలైనవి ఉండగా, శ్రీ కృష్ణాష్టోత్తర శతనామ సంయుతమైన శ్రీ వాసుదేవనామ శతకం కూర్చారు. "కల్పలత" వారిదైన మరొక ఖండకావ్య సంపుటి. వారి కృష్ణ మంత్రోపాసనకు మరొక నిదర్శనగా సిద్ధేంద్రయోగి నాటకం. ఎందుచేతనంటే సిద్ధేంద్రయోగి భామాకలాపము మొదలైన వానిలోని ఆంతర్యము కృష్ణభక్తి తత్పరత కావటమే. జీవులన్నీ స్త్రీ రూపంకాగా

పురుషోత్తముడైన కృష్ణుడొక్కడే పరిపూర్ణ పురుషుడై ఆ జీవుల వేదనను అర్థం చేసుకొని తనలో జీవబ్రహ్మైక్యాన్ని కలిగిస్తాడని సిద్ధేంద్రయోగి నాట్యకలాపాలు మనకు తెలియజేస్తాయి. అలాంటి సిద్ధేంద్రయోగి జీవితాన్ని వారు నాటకీకరించడం వెనుక దాగిఉన్న ముఖ్యోద్దేశమదే.

ఇంకావారి కృష్ణభక్తికి నిదర్శనంగా వారి ఇంటికి పెట్టుకొన్న పేరు బృందావనం. వారి ప్రచురణ సంస్థకు పెట్టుకున్న పేరు బృందావన ప్రచురణములు. వారి పౌత్రులు స్థాపించుకున్న ప్రింటింగు వ్యవస్థకు బృందావన ప్రింటర్సు అని పేరు. ఇంకా మరొక ముఖ్య విషయమేమంటే వారి గృహప్రాంగణంలో ఒక కృష్ణ మందిరం కూడా ఉంది.

స్వాతంత్ర్యానంతరం కూడా వారు జ్యోతిష్య, వాస్తు శాస్త్ర నిష్ణాతులు కావడం వలన ఎందరెందరినో గృహ నిర్మాణ, వివాహాదులకు ముహూర్తాదులు నిర్ణయించి, వారివారి జీవితాల్లో చిక్కు ముడులకు జ్యోతిష శాస్త్ర విధాన పరిష్కారాలు నిర్ధారించి చెప్పి ప్రజల అభిమానానికి పాత్రులై వారికందరికి తమ సేవలందించారు. సహస్రమాస జీవిగా తను జీవనయానం సాగించి తొంబదికి దగ్గరగా ది. 23-8-1987న తనువు చాలించిన శ్రీ రాఘవశర్మగారు ధన్యజీవి. వారు జననమొంది ఇప్పటికి 105 సంవత్సరాలైంది. అయినా వారి శత జయంత్యుత్సవము ఇప్పుడైనా జరగటం ముదావహము. కృష్ణా పుష్కరాలు దగ్గరవుతున్న సందర్భంగా వారిని మనం స్మరించుకోవటంలో ఆ పుణ్య పురుషునికి భారతీయులమైన మనం పడ్డ ఋణం కొంత తీర్చుకొన్న వారమవుతామేమో!

**(ఈ వ్యాసకర్త శ్రీ స్వర్ణరాజ హనుమంతరావు బందరు నోబుల్ కాలేజీలో ఆంధ్రోపన్యాసకుడుగా పనిచేసి పదవీ విరమణ చేశారు. ధారా రామనాథంగారు రూపొందించిన నాట్యావధాన విధానాన్ని వీరున్ను అనుకరించి ఆంధ్రదేశంలో పెక్కు సభలలో ప్రదర్శించి "నాట్యావధాన సరస్వతి" అనే బిరుదు పొందారు. వీరు మంచి కథా రచయిత, విమర్శకులున్ను. సాహిత్యంతో అవధానమును సంధానముచేసి సభికులను ఆనందింప చేస్తారు.)**

**- సం॥**




శ్రీ కొమరగిరి కృష్ణమోహనరావుగారు వ్రాసిన 'రామాయణ పాత్రలు' గ్రంథ ఆవిష్కరణ సభలో ప్రసంగిస్తున్న రాఘవశర్మగారు

# "కీర్తి" "శేషులు" శ్రీ రాఘవశర్మగారు

విద్యాలంకార, భాషప్రవీణ
**డా॥ సి.హెచ్. శివరామకృష్ణశర్మ**

కవిశేఖర గురుజాడ రాఘవశర్మగారి జీవితం, కవిత్వం పరిణతమైనవి. బహుముఖ ప్రజ్ఞావంతులయిన శ్రీ గురుజాడ వారిని చాలా అదృష్టాలు వరించాయి. మొదటిది హనుమదుపాసక వరులయిన శ్రీ భాగవతుల అన్నపూర్ణ శాస్త్రిగారి శిష్యరికం. 'తొలి జన్మాంతర పుణ్యలేశమది యేదో కల్గ నీ జన్మమందు' అది లభించిందని శ్రీ సువర్చలాంజనేయంలో వారే వెల్లడించారు.

రెండవది స్వాతంత్ర్య సమరంలో పాల్గొనడం, మూడవది కవి పుంగవులు కావడం. వారి స్వాతంత్ర్య పథం చదివితే ఆనాటి స్వాతంత్రోద్యమం కళ్ళకు కట్టినట్లు కన్పిస్తుంది. ఆయన స్వాతంత్ర్య సమరంలో జైలు శిక్షను అనుభవించారు. కవిగా జైలు బాధలను వెల్లడించారు. నాటి స్వాతంత్ర్య సమరయోధులను కీర్తించారు. బ్రిటీషు ఉద్యోగుల దుర్మార్గాలను ఎండగట్టారు. పాటలు కట్టి స్వాతంత్ర్య భావాలను ప్రచారం చేశారు. స్వరాజ్య సిద్ధి కోసం ఎందరు ఎంతెంత కష్టాలు పడ్డారో వివరించారు.

ఏలూరులో గరికపాటి మల్లావధాని గారని ఒకరుండేవారు. వారూ స్వాతంత్ర్య సమరయోధులే. వారు కవిశేఖర బిరుద భూషితులే. వారు పాటలు వ్రాసి స్వాతంత్రోద్యమ ప్రచారం చేసిన వారే. వీరిరువురికీ ఈ పోలిక లెలా వచ్చాయో!

శ్రీ శర్మగారికి కాంగ్రెసు సంస్థ కార్యకలాపాలలో భాగస్వామ్యమున్నందువలన భారత జాతీయ పతాక చరిత్ర, జాతీయ గీతాలు పరిచయం, ప్రముఖ గేయకవి గరిమెళ్ళ సత్యనారాయణగారి చరిత్ర వంటి పలు అంశాలను చెప్పగలిగారు. శ్రీ గరిమెళ్ళ చరిత్ర కంట తడి పెట్టించింది. స్వాతంత్ర్యం వచ్చాక మన పాలకుల ఉపేక్ష వల్ల ఎందరు త్యాగులు నికృష్ట దరిద్రులుగా జీవించారో!

ఇది ఈ తరం వారి చేత, విద్యార్థుల చేత చదివించాలి. అపుడే స్వాతంత్ర్యం విలువ తెలిసే అవకాశం ఉంది.

గురుజాడ వారు 'గురువు'లయి ఇతరులకు ప్రబోధం చేయడమే కాక తాను ఆచరించడం వల్ల సహకారోద్యమం, ఖాదీ, కలంకారీ ఉద్యమాల్లో ప్రముఖ పాత్ర వహించారు. కావున మహాత్మాగాంధీ చేతి మీదుగా అవార్డు గ్రహించే అదృష్టం పొందారు.

శ్రీ శర్మగారు ఆంధ్ర జాతీయ కళాశాలలో అద్దకం, ముద్రణ విభాగంలో మేనేజరుగా పనిచేశారు. నేను ఇప్పుడా కళాశాలలో రీడర్‌గా పనిచేస్తున్నాను.

వారికీ నాకూ గౌరవ పాత్రులయిన డాక్టర్ పట్టాభి, ముట్నూరి, కోపెల్లల గురించి వారు వ్రాసిన పద్యం చూడండి.

సీ॥ తన యద్వితీయ మేధాశ్రీల శ్రితపాళి
బూర్ణ కాముల జేయు భోగరాజు
తన దివ్యపూర్ణ బోధా- సమలక్షణా
కృతుల నాకర్షించు కృష్ణరావు
తన దివ్య దేశ విద్యా వైభవశ్రీల
మహిమ జాటిన హనుమంతరావు
తన వాక్సుధాధార ఘన రాజకీయమ్ము
జిప్పిల వర్షించు, చెఱుకువాడ
గీ॥ ఇట్టివా రెందరినొ, గన్నయట్టి తల్లి
ధన్యురాలవు నీవు బందరు పురమ్మ!
ధన్యులము మేము నీదు సంతానమగుట
స్వీకరింపుము, మా నమస్కృతులు నేడు॥

దీనిలో అద్వితీయ మేధా సంపదగల డా॥ భోగరాజు పట్టాభిరామయ్య, తన దివ్య పూర్ణ బోధలతో నాకర్షించు శ్రీ ముట్నూరి కృష్ణారావు, తన దివ్య దేశ విద్యా వైభవ మహిమను చాటిన కోపెల్ల హనుమంతరావు, తన వాక్సుధాధారతో గొప్పవీ మంచివీ అయిన రాజకీయ భావాలను వర్షించిన శ్రీ చెరుకువాడ నరశింహం గారిని, వారి జన్మభూమి అయిన బందరు పురాన్ని, అక్కడ నివసించిన వారినీ ప్రశంసించారు. ఈ పద్యం బందరు అభిమానులు కంఠ హారంగా ధరించదగింది. ఇలా ఎందరెందరో స్వాతంత్ర్య సమరయోధుల ఘనత, 'స్వాతంత్ర్య పథ' కావ్యంలో కనబడుతాయి.

ఆంధ్ర ప్రతిభ, ఆంధ్ర మాత, అనేక దేశ భక్తి గేయాలను వ్రాసిన శ్రీ గురుజాడ స్వాతంత్రోద్యమ చరిత్రను గుర్తుకు తెచ్చే దేశభక్తి గేయాలనెన్నోటినో సేకరించి జాతీయ గీతాలుగా ప్రకటించడం గొప్ప సేవ. వాటిని యువత ఉపయోగించుకోవాలి.

సంస్కృతంలో భాష, భావం, శైలి అతి మనోహరంగా ఉండే కుల శేఖరాళ్వారుల ముకుందమాలను మధురంగా శ్రీ గురుజాడ ఆంధ్రీకరించారు. పద్యాలు గూడా అర్థం చేసుకోలేని వారి కోసం తాత్పర్యాలు గూడా వ్రాశారు.

భక్తవరుల నాలుకలపై నడయాడే ఈ శ్లోకం ముకుందమాల లోనిదే

కృష్ణ త్వదీయ పద పంకజ పంజరాంత
మద్యైవమే విశతు మానస రాజహంసః
ప్రాణ ప్రయాణ సమయే కఫ వాత పిత్తైః

కంఠావ రోధన విధౌ స్మరణం కుతస్తే
దీనికి శర్మగారి అనువాద మిది

మ॥ అమితంబై కఫ వాత పిత్తములు పై నడ్డంగఁ బ్రాణ ప్రయా
ణము సేకూరుతతిన్ స్మరించుటెటు? కృష్ణా! మన్మనో రాజహం
సము నేడే భవదీయ పాద కమలాంచత్పంజరాంతః ప్రవే
శము గావించి సుఖించుగాక! పరమోత్సాహమ్ము భాసిల్లగన్

మహాత్ముని నవకాళి అహింసా యాత్రను నవకాళి అనే పేరుతో రచించి ఆనాటి సన్నివేశాలను కన్నులకు కట్టేలా చేశారు శ్రీ గురుజాడవారు. ప్రళయ దారుణ దుస్సహంగా రక్తం వెల్లువలా ప్రవహించిన నవకాళికి అహింసా యాత్రకు వెళ్ళిన మహాత్ముని రూపం ఇలా ఉంది.

మ॥ బలహీనంబుగ దోచుమేను, మొలఁద్రిప్పంజాలు వస్త్రమ్ము, నా
మొలపైనన్ గడియార, మొప్పగు నురమ్మున్, దాల్చకే పాదర
క్షలు, చేఁగఱ్ఱయుఁ గళ్లజోడు గని, సాగన్ వచ్చె నాజాను బా
హువుల సమ్మోహన విగ్రహుండు, కనుమోహో! బ్రహ్మ తేజోనిధిన్

ఇలా బొమ్మగీసినట్లు వర్ణించగల్గడం సామాన్య కవులకు సాధ్యంకాదు. శ్రీ గురుజాడ వారి కవితా ప్రస్థానంలో బాగా పరిపక్వమయిన రచన కల్పలత. దీనిని అనేక విశ్వవిద్యాలయాలు డిగ్రీ విద్యార్థులకు పాఠ్య వాచకంగా ఉంచాయి. భాష, భావం, శైలి మనోహరంగా ఉన్న కల్పలత కవితా సంపుటి రసవంతంగా ఉంది. పోతన కవితను ప్రశంసించే యీ పద్యం చూడండి.

కలిగెన్, లోతగు భావ సంపదయుఁ, బల్కన్ నేర్పు, లెన్నేని జ
న్మల పున్నెమ్మొ! ఫలోన్ముఖంబయి సుధా మాధుర్య చైతన్య ధా
రల నానంద రసప్రవాహమయి బారన్, సర్వజీవాళి ని
ర్మల హృత్పద్మము లెల్లలేచి, వికసింపన్ బల్కెదే! పోతనా!

భక్తులకు, దేశభక్తులకు, సహృదయులకు, పద్య కవితా ప్రియులకు, గేయ ప్రియులకు గురుజాడ వారి కవిత్వం ఆనందాల విందు చేస్తుంది. వారి శతజయంతి శుభ సందర్భంగా వారి విశిష్ట జీవితాన్ని, సుందరమూ, ప్రబోధకమూ అయిన కవిత్వాన్ని ఒకసారి మననం చేసుకోవడం ఆ మహనీయునికి ఈ తరం అర్పించే ఉత్తమ నివాళి.

**(ఈ వ్యాసకర్త శ్రీయుత చిఱ్ఱావూరి శివరామకృష్ణశర్మగారు బందరు జాతీయ కళాశాలలో రీడర్‌గా పనిచేస్తున్నారు. వీరికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం (1989 సం॥లో) ఉత్తమ అధ్యాపక పురస్కారం యిచ్చి గౌరవించింది . పుష్పగిరి జగద్గురు శంకరాచార్య పీఠం వీరికి "విద్యాలంకర" బిరుదును యిచ్చి గౌరవించింది. "ఆంధ్ర మునిత్రయ తత్త్వ దర్శనం" మహాపండితుల ప్రశంసలనందుకొనిన సిద్ధాంత గ్రంథం. వీరు సంస్కృతాంధ్రములలో యం.ఏ., డిగ్రీ చేసి వ్యాకరణములో పి.హెచ్‌డి., చేసినారు. వీరిని శృంగేరీ జగద్గురు మహా సంస్థానం ఆస్థాన పురాణ విద్వాంసునిగా గౌరవించింది.)**

**- సం॥**

# శుభాకాంక్షలు

# అరుణోదయ

## నోట్‌బుక్ మాన్యుఫ్యాక్చరర్స్ ప్రైవేట్ లిమిటెడ్

విజయవాడ రిజిష్టర్డ్ ఆఫీస్ : 33-5-9, సీతారాంపురం. ఫోన్ : 0866-2439927 ఫాక్స్ : 0866-2431546

గుంటూరు బ్రాంచి ఆఫీస్ : 25-16-114 A&B, జి. టి. రోడ్, చుట్టుగుంట. ఫోన్ : 0863-2256887, 2233968

తిరుపతి బ్రాంచి ఆఫీస్ : C-10, ఇండస్ట్రియల్ ఎస్టేట్, రేణిగుంట రోడ్. ఫోన్ : 0877-2285181



మేనేజింగ్ డైరెక్టర్ :
యస్వీ. శేషగిరిరావు

---

Ph : 2431422, 2439463 Fax : 0866-2431546

SRI ARUNODAYA

# శ్రీ అరుణోదయ ప్రింటింగ్ ప్రెస్

మల్టీకలర్ &
వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

ప్రొప్రయిటర్ :
యస్వీ. శేషగిరిరావు

33-5-9, పాపయ్యవీధి,
సీతారాంపురం, విజయవాడ-2.

---

Ph : 5561422 Fax : 0866-2431546

# శ్రీ సూర్యోదయ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

మల్టీకలర్ &
వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

ఎడ్వయిజర్ :
యస్వీ. శేషగిరిరావు

33-5-9, సెకండ్ ఫ్లోర్,
సీతారాంపురం, విజయవాడ-2.

---

మేనేజింగ్ పార్టనర్ :
యస్వీ. శేషగిరిరావు

Ph : 2439927 Fax : 0866-2431546

USHODAYA

# ఓం ఉషోదయ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

మల్టీకలర్ & వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

33-5-9, ఫస్ట్ ఫ్లోర్, సీతారాంపురం, విజయవాడ-2.




'కవిశేఖర' శ్రీ గురుజాడ రాఘవశర్మగారి

శత వసంతోత్సవాల వేడుకల

కళ-కళ లో

రాఘవశర్మగారి కుటుంబ సభ్యులకు
హితులకు - సన్నిహితులకు, శిష్యులకు - శ్రేయోభిలాషులకు
మా హృదయపూర్వక అభినందనలు...

# J. C. GRAPHICS Pvt. Ltd.,

B - 5, Industrial Estate
VIJAYAWADA - 520 007.

*A Unique Presentation of*
*Printing & Packaging*

# శాంత్యహింసల సందేశాన్ని అందించిన పద్యకావ్యం - నవకాళి

**డా॥ రావి రంగారావు,**
**బి.ఇడి., లెక్చరర్**
**మచిలీపట్నం**

కొందరు అనేక రంగాలలో విశిష్ట సేవలందించినా ఏదో ఒక రంగంలోనే గుర్తింపు పొందుతారు. గురుజాడ రాఘవశర్మ సాహిత్యరంగంలో విశిష్ట సేవలందించినా స్వాతంత్ర్య సమరయోధుడిగా మాత్రమే మంచి పేరొచ్చింది. గురుజాడ గొప్ప కవి, గాయకుడు, పండితుడు కూడా.

'కవిశేఖర' బిరుదు పొందినవారు గురుజాడ. ఆయన జాతీయ కవి. స్వాతంత్ర్య సమరంలో అనుభవాలు ఆయనచేత గొప్ప కవిత్వం వ్రాయించాయి. గాంధీజీ సత్యాహింస సిద్ధాంతాన్ని చిత్త శుద్ధితో నమ్మి, ఆ సిద్ధాంతాల్ని నిజ జీవితంలో కూడా ఆచరించిన వారు శ్రీ గురుజాడ. చెఱుకువాడ వెంకటనరసింహంగారు గురుజాడ 'కవిత్వం కమ్మగా ఉంటుందని, మంచి శైలి' అని ప్రశంసించారు. విశ్వనాథ సత్యనారాయణ గురుజాడను 'దేశభక్తి, కవితా శక్తి, మనోరక్తి' మూర్తీభవించిన ప్రకాశంగా వర్ణించారు. గాంధీజీ ఆరంభించిన స్వరాజ్య ఉద్యమంలో యోధుడిగా, కవిగా, గాయకుడిగా విశిష్ట సేవలందించిన మహానుభావుడు. పట్టాభిగారికి గురుజాడ మంచి శిష్యులు కూడా.

ఉన్నవ లక్ష్మీనారాయణ, గురుజాడ రాఘవశర్మగారలు మొదట కలిసింది రాజమండ్రి జైలులో. గురుజాడ త్యాగశీలం, ఉత్సాహం, కవితాపాటవం ఉన్నవను బాగా ఆకర్షించాయి.

మహాత్ముని జీవితంలోని నవకాళి ఘట్టం తీసుకొని గురుజాడ రాసిన పద్యకావ్యం "నవకాళి" జనవరి 1950లో ప్రచురించారు. దీనికి ఉన్నవతోపాటు అప్పటి డిప్యూటీ స్పీకర్ మాడభూషి అనంత శయనం అయ్యంగారు ముందు మాటలు రాశారు.

తూర్పు బంగాళంలో "నౌకాళి" లో హింసాకాండ పెరిగిపోయింది. మహమ్మదీయులు ఎక్కువగా వున్నచోట హింసలు ప్రబలినాయి. ముస్లింలు, హిందువుల మధ్య పోరాటాలు జరిగిన దశలో శాంతిని పునరుద్ధరించటానికి గాంధీజీ "నౌకాళి" కి వెళ్ళి పాదయాత్ర చేస్తూ శాంతి సందేశం అందించిన అంశాన్ని క్లుప్తంగా చక్కగా శాంతరసాత్మకంగా గురుజాడ అభివర్ణించారు. "నౌఖాళి" లోని మహమ్మదీయులు రక్తపిపాసులైనపుడు, మత విద్వేషంతో హింసాకాండ ప్రజ్వరిల్లిన సమయములో మహమ్మదీయులలోని కాళీ స్వరూపాన్ని రూపుమాపి 'నవ-కాళి'గా వెలుగొంద జేశారు. హింసాకాండలో నమ్మకం తొలగించి అహింసామార్గంలో జనాన్ని నడిపించిన గాంధీజీ అంటే అనంతమైన ప్రేమ గురుజాడకు. సత్యాహింసాల సాధనాలతోనే ఆత్మ స్వారాజ్యం రాఘవశర్మ ముందు మాటలో మనవి చేశారు.

హిందువులైనా, ముస్లిములైనా అందరు భరత మాత ముద్దు బిడ్డలేనని ఆయన భావన.

హైందవులైన నే మింక, మహమ్మదు సంతతి యైననేమి, మే
మందర మొక్కటేకద! గృహమ్మున నీకృపఁబుట్టి, పెర్గి, యా
నందమునన్ జరించితిమె నాడును నేడును లేని యట్టి యీ
చిందరవందరల్ కఱకు సేత లివీ! యెట దాపురించెనో!

సీస పద్యం ఎంత సరళంగా, ఎంత కరుణారసాత్మకంగా రాశారో చూడండి.

సీ॥ ఇచ్చోటనే కదా! హిందూ పతివ్రతా
స్త్రీల మానమ్ము హరించినారు
ఈ తావుననె కదా! యింతింత లేసి బా
లికల బాలురఁ దస్కరించినారు
ఇచ్చోటనే కదా! యింటింటి కగ్గిర
గిల్చి సపాటమ్ముఁ గూల్చినారు
ఈపట్టుననె జీవనోపాధిగా దాచు
కొన్న యాస్తులఁ గొల్లగొట్టినారు

గీ॥ ఏమనందుము! కటాకటా! యిట్టి ఘోర
నరక మింకనున్నె! 'నవకాళి' ధరణిగాక
సాటి మానవుఁడను బుద్ధి, జాలి లేదె!
దేశ దౌర్భాగ్య మిదిగాక, దేవుఁడెచట?

ఇంత దుర్మార్గం జరుగుతుంటే చూస్తూ దేవుడేం చేస్తున్నాడని ప్రశ్నించటం కవిగా ఆయన పడుతున్న ఆవేదనకు దర్పణం.

గాంధీజిని ఎలా వర్ణించారో చూడండి.

మ॥ బలహీనంబుగ దోచు మేను, మొలఁద్రిప్పంజాలు వస్త్రమ్ము, నా
మొలపైనన్ గడియార, మొప్పగు నురమ్మున్, దాల్చకే పాదర
క్షలు; చేఁగఱ్ఱయుఁ గళ్లజోడుగని, సాగన్ వచ్చె నాజానుబా
హుల సమ్మోహన విగ్రహుండు, కను మోహో! బ్రహ్మతేజోనిధిన్.

గాంధీజీని కళ్ళకు కట్టినట్లు వర్ణించిన గురుజాడ కవిత్వం ప్రశంసనీయం.

ముస్లిముల మధ్యనే తిరుగుతూ, వాళ్లతోనే వుంటూ, వాళ్ళిచ్చినదే తింటూ శాంతి సందేశం అందించిన గాంధీజిని ఎలా ప్రస్తుతిస్తారో చూడండి.

ఉ॥ వైరి గృహాల రాత్రులనివాసము; వార లొసంగు పండ్లె యా
హారము, చెట్టునీడలవిహారము, వెన్నెల రాత్రులందు సం
చారము, లూరనూరను బ్రచార మహింసగురించి, హైందవా
చారమునన్ మహాత్ముఁడు విచారము లేకయె యాత్రమై చనెన్.

చ॥ భయము రవంత లేదు, యరివర్గమటన్న యళంకులేదు, ని
శ్చయము లవంతవీడదు, ప్రశాంతముఖమ్మది మారబోదు, సం
శయమది లేనెలేదు, తన సాధనలన్ సడలింపలేదు ని
ర్భయముగ, శాంతిదూతగఁబురమ్ములు బల్లెలుఁ జొచ్చియేగెడిన్.

"అడుగడు దేశ సైనిక సహాయ మొసంగెదమన్నగూడ" అంటూ ప్రభుత్వం రక్షణ కల్పిస్తానన్నా వద్దని ధైర్యంగా జనం మధ్య తిరిగినవారు గాంధీజీ అని స్తుతించారు. జనం మధ్య ప్రభుత్వ రక్షణలో తిరిగేవారు నాయకులు కాదన్న గాంధీ సిద్ధాంతం కవి చక్కగా చెప్పా రిక్కడ.

చ॥ క్షమ కవచమ్ము, కార్ముకము సత్య మహింసలె, చూడ నీ శరీ
రమె రథ, మందు జీవుఁడె తిరమ్ముగఁదా రథికుండు, బుద్ధి యు
త్తమ రథచోదకుండు, బెడిదంబగు కామగుణాది శత్రువ
ర్గమును జయించి, ధర్మము జగమ్మున నిల్పుటె పూరుషార్థముల్.

మరో పద్యంలో "అంతః శత్రువౌ కోపమున్ గని కోపింపక, బైటి శత్రువువయిన్ కాల్దువ్వమేలానొకో" అంటూ లోపలి శత్రువుల్ని జయిస్తే అంతా బాగానే వుంటుందంటారు కవి. గాంధీగారి వలన అక్కడి మనుషులు "ఆయన అమృతమయ ఆశీర్వాద సుస్నాతులైనా"రని అందువలన వారి హృదయ తాపం నశించి సంతుష్టులైనారని చక్కగా వర్ణించారు.

తెలుగు నుడికారం సొగసులు గురుజాడ పద్యాల్లో అందంగా ఒదిగాయనటానికి ఈ క్రింది పద్యం చూడండి.

మ॥ ఒకరైనన్ ముసు నేడుగాని కలరేమో! తెల్పరే! యుట్టిగ
ట్టుక వ్రేలాడుదు మెప్పుడన్న మొనగాండ్రున్ జల్లఁగా జారిపో
వకయున్నారలె! యేరుగాని సహజంబౌ ప్రాణికిన్ జావు పు
ట్టుక, లన్నింట సమంబటంచుఁ గనుపట్టున్ లో విచారించినన్

గాంధీజీ ఆశయం సిద్ధించింది. ముగింపులో ఆశయసిద్ధిని చక్కగా చెప్పారు కవి.

గీ॥ ఈ మహాత్ముని హితబోధ నెల్లవారి
హృదయములు శాంతిఁ జెందఁగా, హిందువులు, మ
హమ్మదీయులు మరల స్నేహమ్ముతోడఁ
గలసి మనజొచ్చి, రంత నౌకాలిలోనఁ
బ్రజలు జేజే లొసంగి, స్తోత్రమ్ముఁజేయ.

**(ఈ వ్యాసకర్త డా॥ రావి రంగారావుగారు బందరు ఆంధ్ర జాతీయ కళాశాలలో బి.ఇడి., అధ్యాపకులు. కవి, పండితుడు, రచయిత, మంచి వక్త కూడా. మచిలీపట్నంలో "సాహితీ మిత్రులు" వ్యవస్థాపక అధ్యక్షులు. బహుజనహితుడు, మాకు స్నేహితుడున్నూ.)**

**- సం॥**

# 'ఓ తెలుగు వెలుగు' గురుజాడ

"నవ్యకవి", "గేయ కవిశేఖర"
**నాదెళ్ళ పురుషోత్తమ శాస్త్రి**

జీవితంలో తారసపడే వ్యక్తుల్లో కొందరు మాత్రమే దృష్టి పథంలో నిలిచి వుంటారు. అలా నా మనోయవనికపై స్థానం కలిగించుకున్న మిత్రులు, ఆత్మీయులు, గౌరవనీయులు, దివంగత 'కవి శేఖరులు' గురుజాడ రాఘవశర్మగారిని ఈ విధంగా మననం చేసుకొనే సదవకాశం లభించడం నాకు మహదానందంగా వుంది.

వయో బేధం మా మధ్య ఎంతో వున్నా మా ఉభయుల మధ్య సాన్నిహిత్యం పెరగడానికి కారణం మా యిరువురికి గల సాంస్కృతికాభిమానం. 1948 నుండి నేను నిర్వహించిన అనేకానేక కార్యక్రమాలలో చాలా భాగం శ్రీ శర్మగారు వేదిక మీద లేకుండా జరగలేదు. ఆయనకు పాండిత్యంతోబాటు కొంత చాదస్తం కూడా వుండేది. దానిని నేను తగ్గించడంలో కృతకృత్యుడనయ్యాను. వారు సజీవులుగా ఉన్నంత కాలం అంటూండేవారు. 'శాస్త్రీ నువ్వేనోయ్ నా ఛాందసాన్ని తగ్గించినవాడివి' అని.

వారు సాంప్రదాయక కవితా నిబద్ధులై కవిశేఖరులుగా ఖ్యాతి వహించిన వారే అయినా, ఆధునిక కవిత్వాన్ని సమాదరించే వ్యక్తిత్వం వారిది. కాలంతోబాటు మారగల మనస్తత్వం వారిది. వారి ఆధునీకతకు స్వాతంత్ర్యోద్యమ కాలంలో వారి కలం నుండి జాలువారిన స్ఫూర్తిదాయకమైన ప్రబోధ గీతాలే నిదర్శనం.

ఒకసారి మా ఇంటి వద్ద వారు కలిసినప్పుడు మా పితామహులు, తండ్రిగారు ఛందోబద్ధ కవితాధురంధరులై కీర్తి గడించిన వారి మనుమనిగా, తనయునిగా నువ్వు వారి పథంలోకాక నవ్య కవితా విధంలోనే నడక సాగించడానికి కారణం ఏమిటని శర్మగారు నన్ను ప్రశ్నించారు.

మా పితామహులు పితృపాదులు, పద్య కవితలో దిట్టలని కీర్తి గడించివారు కావడం నిజమే. కాలం మారింది, పద్యకవితకు ఆదరణ తగ్గింది. వెనుకంజ వేసింది.

నేను వారి కోవనే నడిస్తే, వారి కంటె మించి వ్రాయలేను. నాకు ప్రత్యేకత, గుర్తింపు లభించదు. ఆధునిక కవిత్వం జడలు విప్పింది. నేను ఏదైనా ఒక శైలి రూపొందించుకొని రచనా వ్యాసంగం సాగిస్తున్నాను. పదుగురిని ఆకట్టుకున్నాయి. నా గురువుగారు 'అభినవ రామకృష్ణ' స్వర్గీయ అద్దేపల్లి లక్ష్మణ స్వామిగారికి నా కవితలు వినిపించాను. ఆధునిక కవిత్వానికి బద్ధ విరోధులైన వారు, నా విధానం కాదనలేదు. క్రమేపీ వారే గీత రచనకు పూనుకున్నారు. అందు ఆధునీకత చొప్పించారు. వారనే వారు 'గురువే శిష్యుడాయె, శిష్యుడే గురువాయే' అని. అందుకు నేను గర్వపడలేదు. అది నేననుసరిస్తున్న విధానానికి ప్రోత్సాహకమైంది.

ఆ విధంగా నా కవితలు, మా తండ్రిగారి సహాధ్యాయి, 'కవి సమ్రాట్' విశ్వనాథ సత్యనారాయణగారికి, 'కవిపాదుషా' పువ్వాడ శేషగిరిరావుగారికి, శ్రీ దివాకర్ల వేంకటావధానిగారి వంటి ఉద్ధండులకు వినిపించి వారి ఆమోదం పొందాను. ప్రోత్సాహం లభించి, నడక సాగించానని చెప్పాను.

నేను ఆదిలో వినూత్న పథ కవితలు వ్రాస్తూ, భావగీతాలు వ్రాసేవాడిని. కొన్ని భావ గీతాలు వినిపించి, వాటికి సమాంతరంగా నేను వ్రాసిన ఛందోబద్ధ చంప కోత్పలాలు కూడా వినిపించాను. విన్నారు. పరమానందపడి నువ్వు సవ్యసాచివి. అయినా, నీవు అనుసరిస్తున్న నీ విధానంలోనే పయనించు, నీకు కీర్తి వస్తుందని ఆశీర్వదించారు. అదే జరిగింది.

శర్మగారు మాటల చమత్కారి. ప్రతి పదానికి నానార్థభూయిష్టంగా, అక్షరాక్షర విశ్లేషణతో వివరించడం వారి నైజం. ఒక సభలో నన్ను గూర్చివారు ప్రస్తావిస్తూ 'నాదెళ్ళ' అంటే నా దెల్ల అనుకునే మనస్తత్వం కావడాన, తాను నిర్వహించే ప్రతి కార్యక్రమం తనదైన శైలిలో నడుపగల సమర్థుడు అన్నారు. నేను యింటి పేరు వ్రాసుకొన్నప్పుడల్లా శ్రీ శర్మగారు గుర్తుకు వస్తుంటారు. శర్మగారు కావడానికి నిత్యానుష్ఠానగరిష్ఠులే అయినా, మహాత్మా గాంధీ పిలుపు మేరకు స్వాతంత్ర్యోద్యమంలో ఆయన భూమిక వహించి, స్వాతంత్ర్య సమరయోధులయ్యారు, కడదాకా ఖద్దరే ధరించారు.

రాఘవశర్మగారికి నేను దగ్గరవడానికి మరో కారణం కూడా వుంది. వారు దైవజ్ఞులుగా పేరు కన్నవారు. జ్యోతిష్యశాస్త్రం సమగ్రంగా ఔపోసన పట్టినవారు కావడం; ఆ శాస్త్రంలో కొద్దో గొప్పో నాకు ప్రవేశం వుండడం మూలానా, తరుచూ వారిని కలియడం జరిగేది. జాతక పరిశీలనలో వారిదొక క్రొత్త వరవడి. అది నన్ను ఆకర్షించింది. ఏ జాతక చక్రం వారు పరిశీలించినా, ముక్కుసూటిగా చెప్పేవారు కాదు. ఉపమానోపమేయాలతో సమన్వయించి గ్రహాలను ఉదహరించకుండా ఎదుటివారికి సంబోధకమయ్యే విధంగా తెలియజెప్పే నైపుణ్యం వారిది.

కులమత వ్యత్యాస రహితంగా సమాజంలో వెలుగుతున్న వారి ఆచార వ్యవహారాలను విడనాడకుండా, సాంప్రదాయాల్ని పాటించిన మహనీయుడు. మీదుమిక్కిలి ఆయన కృష్ణ భక్తులు. వార్షికంగా కృష్ణాష్టమి ఉత్సవాలు వారి ఇంట నిర్వహింపబడేవి. నేను వెడుతూ వుండేవాడిని. వారు పునీతులై ఎదుటివారిని పునీతుల్ని చేసిన దైవభక్తి పరాయణులు.

శర్మగారు ఈర్ష్యాద్వేషాలు లేని వ్యక్తి. 1975లో ప్రభుత్వం వారు తొలిగా ప్రపంచ తెలుగు మహా సభలు హైదరాబాదులో నిర్వహించినపుడు ఆ సందర్భాన్ని పురస్కరించుకొని, రాష్ట్రంలో కొందరు ప్రముఖులకు సన్మానాలు నెఅప నిర్ణయించుకొని, అందులో ఒకనిగా నాకు లేఖ వ్రాశారు. అది అందిన మరుక్షణమే శ్రీశర్మగారికి ఫోనుచేసి నా ఆనందం వ్యక్తం చేయగా, వారు యెంతో సంబరపడిపోయి నన్ను అభినందించారు. అంతేగాని వారికి రాలేదన్న భావన వారి వాచకంలో ద్యోతకం కాలేదు. ఆ సాయంత్రం శర్మగారు నాకు

ఫోనుచేసి తనకూ ఆహ్వానం అందిందని మన మైత్రికి ఇది ప్రతీక, ఒక వేదికపై యిరువురం సన్మానం అందుకుంటున్నాం అని అన్నారు. తనకు దక్కనిది మరొకరికి దక్కిందనే అసూయ, వారిలో లేదని నా మనస్సులోనే వారిని అభినందించాను.

ప్రపంచ తెలుగు మహా సభలు పురస్కరించుకొని, రాష్ట్రంలో సన్మానింపబడ్డ 483 మంది తెలుగు వెలుగుల్లో ఒకరైన 'కవిశేఖర' గురుజాడ రాఘవశర్మగారు ఒక 'తెలుగు వెలుగు'గా బందరు కీర్తికందమైనవారుగా స్మృత్యంజలి ఘటిస్తున్నాను.

(ఈ వ్యాసకర్త శ్రీ నాదెళ్ళ పురుషోత్తమ శాస్త్రి బందరులోని లబ్ధప్రతిష్ఠులైన తాత, తండ్రులవలె సాహిత్య కృషి చేస్తూ ఆధునిక యుగ ప్రక్రియయైన గేయ కవితను ఆధారంగా చేసుకొని ఎన్నో రచనలు చేశారు. సభలలో గానం చేసి "నవ్యకవి", "గేయ కవిశేఖరులు" అయినారు. మంచి వక్త, నటుడు. నాటక, సాహిత్య సభల విధానం-సంధానంలోను మంచి దిట్ట.)

- సం॥




బందరులో ఆంధ్రా సైంటిఫిక్ కంపెనీ (ప్రస్తుతం BEL) ఏర్పాటుచేసిన సభలో వేదికపైన జనరల్ మేనేజర్ వై.ఎస్.నారాయణ, వర్క్స్ మేనేజర్ టి. ఉమామహేశ్వరరావుగారితో రాఘవశర్మగారు

# ఉత్తమ గురువు

**డా॥ జంధ్యాల రాధాకృష్ణ**
రీడర్

స్వాతంత్ర్య సమరయోధులు, వాస్తు జ్యోతిష్య శాస్త్రజ్ఞులు, కవి, పండితులు, బహుముఖ ప్రజ్ఞావంతులు, కీ॥శే॥ గురుజాడ రాఘవశర్మగారి శతజయంత్యుత్సవ సందర్భంగా శత జయంత్యుత్సవ సంచికను ఆవిష్కరించటానికి పూనుకున్న శ్రీ గురుజాడ చిరంజీవిగార్కి, శ్రీ జి.ఆర్.కె.ఎస్.ఎన్. శర్మగార్కి, జి.పి.ఏ. శర్మ గారికి అభినందనలు.

వారిని గురించి వ్రాసే శక్తి నాకు లేదు. అయినా వారితో నాకున్న కొద్దిపాటి పరిచయంతో, వారిలో వున్న విశిష్ట గుణాలు, మన సంస్కృతి, ఆధునిక భారతానికి ఏం కావాలో, వారికి వున్న నిక్కచ్చి అభిప్రాయాలు కొనియాడదగినవి తెలియచేస్తాను.

నేను ఆంధ్రవిశ్వ విద్యాలయంలో పిహెచ్.డి.కి, ప్రసంగ వ్యాసానికి కావాల్సిన సమాచారం, ముఖ్యంగా జాతీయ ఉద్యమంలో పాల్గొన్న మన జాతీయ నాయకులను గురించి తెలుసుకోవటం కోసం 1976లో వారిని ఆశ్రయించటం నా అదృష్టం. వారి నిష్ఠ, పూజాది కార్యక్రమాలనంతరం నాతో చర్చించేవారు. నేను తీసుకొన్న ప్రసంగ వ్యాసంపై వారు మక్కువ పెంచుకొన్నారు. రిసర్చి చేస్తున్నందుకు అభినందించేవారు. వారి ఓర్పు, సహనాలకు నా ధన్యవాదాలు అర్పించేవాడిని.

అప్పుడనిపించేది గురువు అంటే పాఠశాలలో పాఠ్యాంశాలను భోదించే గురువేకానక్కర్లేదు. ఆశ్రయించిన వారికి, ఆదరంతో సంశయ నివృత్తి చేసేవాడే ఉత్తమ గురువు. ఆయనలో ఒక ఉత్తమ గురువును చూశాను. మన జాతికి గురువుల ఆశీర్వచనాలు చాలా అవసరం అనిపించింది. గురువు ఆశీస్సులు పొందిన జాతిలో నిబిడీకృత చైతన్యం జ్వలితమౌతుందనటంలో అతిశయోక్తి లేదనిపించేది. ఆ జాతి ప్రపంచానికి ఆదర్శంగా వుంటుందనేవారు. భౌతిక ఆధ్యాత్మిక జీవితాలకు గురు మార్గమే శ్రేయోదాయకం అనిపించింది. గురువు ఆశీస్సులకు గురువు యిచ్చే సందేశాలకి, మార్గాలకి హిందూ మతంలో చాలా ప్రాధాన్యం వుందనిపించింది. పరిపూర్ణ ఆత్మజ్ఞానాన్ని పొందినవాడు మాత్రమే గురువు అని అపుడు భావించాను. నిర్ద్వందదైవ అనిలః అనేది గురువు లక్ష్యం కావాలి. భ్రాంతిని తొలగించి కాంతిని చూపించే మార్గగామి గురువు. గురువు జాజ్వల్యమానంగా ప్రజ్వలితంగా వుండాలి. గురువు జ్ఞానాన్వేషణకు మార్గదర్శి. గురువు నుండి నేర్చుకోవాలనే సంకల్పం వుంటే చాలు. ఆ సంకల్పమే మనకు జ్ఞాన మార్గాన్ని అందిస్తుంది. అట్టి నిజమైన గురువే శ్రీ గురుజాడ రాఘవశర్మగారు. ఇవి శ్రీ రాఘవశర్మగారిలో ఒక

గురువుగా నేను గ్రహించిన సత్యాలు.

ఆయన బోధన నాకింకో సత్యాన్ని తెలియజేసింది. మన సంస్కృతిపై వారికి ఎంతో మక్కువ. వారి దృష్టిలో భారతీయ సంస్కృతి లక్ష్యం ఆత్మసాక్షాత్కారము. ప్రపంచ సంస్కృతిలో భారతీయ సంస్కృతి చెక్కు చెదరకుండా వుండటానికి ధార్మికత కారణమని వారి దృఢ విశ్వాసం. భారతీయ సంస్కృతిలో మతంపట్ల సమ్మేళానాత్మక దృక్పథం అనేది సమకాలీన భారతీయ సమాజానికి చాలా అవసరం అని ఆయన తన ఆవేదనను పలుసార్లు వ్యక్తం చేసేవారు. పురుషార్థాలు అనేవి ఎప్పుడైనా, ఏ కాలంలోనైనా మానవునికి మార్గదర్శకం కావాలనేవారు.

జాతీయ ఉద్యమం ముఖ్యంగా గాంధీ యుగంలో, ఆయన పాల్గొనటం లౌకికతత్పరత అవసరమనే గుర్తింపు చెప్పుకోదగిన విషయం. ఆయనకు దైవం పై వున్న విశ్వాసం, బోధనలు ఒకవైపు అయితే, రెండోవైపు లౌకికతత్వం. అన్ని కులాల వారిని సమానంగా చూచే ఆయన తత్వం అనేక మంది శిష్యులను ఆకర్షించేది. పూజా పునస్కారాలు అనేవి వ్యక్తికి సంబంధించిన అంశాలు అయితే సమాజం లౌకిక వ్యవస్థే అని ఆయన నమ్మకం. జాతీయ ఉద్యమంలో అందరితో, అన్ని కులాల, మతాల వారితో కలసి సహజీవనం, జైలు జీవనం ఆయనలోని మనవతా దృక్పథానికి సాక్షీరూపం. ఆయన కులతత్వాన్ని రూపుమాపాలంటే సరి అయిన విద్యా అవకాశాలు అందరకు అందుబాటులో వుండాలని నాతో అనేవారు. మంచి పనికి, సామర్థ్యతకు కులం అడ్డు గోడ కాకూడదని చెప్పేవారు.

తాత్విక సిద్ధాంతాలలో మార్పులు వస్తే సామాజిక పరివర్తన ఏర్పడుతుందని సహనము, అహింస విశ్వజనీన దృక్పథం కలిగిన సంస్కృతి రావాలని అనేవారు.

మారుతున్న కాలానికి అనుగుణంగా సూచనలు అనేకం సూచించేవారు. ఆయన అభిప్రాయాలు ప్రస్తుత సమాజానికి ఎంత అవసరమో, సమంజసమో యిప్పటికీ 28 సంవత్సరాల తరువాత కూడా అనిపిస్తుంది.

ఈ విధంగా ఆయనతో విద్యార్థిగా నేను పాల్గొని తెలుసుకున్న ఉత్తమ గురువు అయిన శ్రీవారికి మనసారా ప్రణామం చేయటం కంటే కృతజ్ఞతలు తెల్పుకోవడానికి వేరు మార్గం లేదని భావిస్తూ... ఇంతటితో ముగిస్తున్నాను.

**(ఈ వ్యాసకర్త శ్రీ జంధ్యాల రాధాకృష్ణ ఆంధ్ర జాతీయ కళశాలలో రీడర్‌గా పనిచేసి రిటైర్ అయినారు. మంచి రచయిత, అనేక నాటక రచయిత, ప్రయోక్త, ప్రదర్శ కుడు కూడాను. )**

- సం॥

-*-*-*-*-





# ‘కవిశేఖర’ శ్రీ గురుజాడ రాఘవశర్మగారు

**డా॥ విన్నకోట సుశీలాదేవి, ఎం.ఏ., పి.హెచ్‌డి.**
**లెక్చరర్**

మానవులు జన్మిస్తారు. కాలం తీరాక మరణిస్తారు. సముద్రంలో పడే వాన చినకుల వంటివి వారి జీవితాలు. కాని కొన్ని వాన చినుకులు ముత్యపు చిప్పలలో పడ్డప్పుడు వాటి జీవితం సార్ధకమై మేలిమి ముత్యాలై భాసిస్తాయి. అట్టివే మహనీయుల జీవితాలు. వారు తమ సత్ప్రవర్తనలోను, పాండిత్య ప్రకర్షతోను, ఉత్తమ జీవన విధానంతోను సమకాలికులను ప్రభావితులను చేయుటే గాక భవిష్యత్కాలములలోను వారి జ్ఞాపకాలు మనుషుల మనస్సులలో శాశ్వితములౌతాయి. యువతరానికి పథనిర్దేశికాలవుతవి. అట్టి ‘గురుజాడ’లను ఈ లోకంలో నిలిపి కనుమరుగైన మహనీయులలో శ్రీ గురుజాడ రాఘవశర్మగారొకరు.

అట్టి మహాత్ముల స్మరణతో మనస్సు ఆర్ద్రమౌతుంది. రాగద్వేషాతీతమవుతుంది.

బందరు ఒకప్పుడు విజ్ఞానవంతులకు పుట్టినిల్లు. కళలకు కాణాచి. ఎందరో గొప్ప వ్యక్తులు నడయాడిన నేల యిది. మా నాన్నగారు శ్రీ విన్నకోట సుబ్బారాయుడు గారికి ఒక కోరిక ఉండేది. బందరులో నివసించిన గురుజాడ రాఘవశర్మగారి వంటి ప్రముఖ వ్యక్తుల గురించి వ్రాయాలని. కొంత ప్రయత్నం చేశారు. కాని వారి ఆశయం సిద్ధించకుండానే ఆయన తెర వెనక్కి వెళ్ళిపోయారు.

మా నాన్నగారు తరుచు తలుచుకునే వ్యక్తుల్లో శ్రీ గురుజాడ రాఘవశర్మగారొకరు. వారి జ్ఞాపకాల్లో స్థిరంగా నిలిచిన వ్యక్తులు వారు. వారెంతో పవిత్రులని, దైవభక్తులని, వాక్శుద్ధి కలవారని పొగుడుతుండేవారు.

మా నాయన గార్కి శ్రీ శర్మగారు తల్లి వంక బంధువులు. మా నాయనమ్మ గార్ని పిన్ని అని మా నాన్నగార్ని “ ఏరా తమ్ముడూ” అంటూ ఆప్యాయంగా పిలిచేవారు. “తరుచూ మనింటి కొచ్చేవారు. మేమిద్దరం గంటల తరబడి కూర్చుని అనేక విషయాలు మాట్లాడుకునేవాళ్లం” అని చెప్పేవారు. “ఈ లోకంలో కృత్రిమ గౌరవాలు లభిస్తాయి. కాని స్వచ్ఛమైన ఆప్యాయతలు లభించవని” అంటుండేవారు నాన్నగారు. శ్రీ చిరంజీవిగారు మా నాయనగార్కి వాత్సల్యపూరిత వ్యక్తి. మా నాయన గారి వద్ద చిన్ననాటి నుంచి విద్యార్థి కూడా. నా యందు సోదరి ఆప్యాయత, వారి కుటుంబము వారితో మా యింటి వారి అందరికి అత్యంత సాన్నిహిత్యము.

శ్రీ గురుజాడ రాఘవశర్మగారు బహు గ్రంథకర్తలు. మా నాన్నగారికి శ్రీ గురుజాడ రాఘవశర్మ గారు వ్రాసిన ‘కల్పలత’ అనే గ్రంథం చాలా ఇష్టం. దానిని తరుచు చదువుతుండేవారు. ఆ గ్రంథంలోని శర్మగారి మధురమైన పద్యరచన గురించి కల్పనాకౌశలము, భగవద్భక్తి గురించి నాకు

వివరణాత్మకంగా చెప్తుండేవారు. నాన్నగారి వలన ఆ గ్రంథమును నేను కూడా తరుచూ చదివేదాన్ని.

నాన్నగారు ఆ కల్పలతలోని 'గ్రహస్తవము' అనే ఖండిక శర్మగారి జ్యోతిష పాండిత్యమునకు నిదర్శనంగా ఉందని, అంతేకాదు గ్రహస్తవము నిత్యం పారాయణం చేసే విధంగా ఉందని ఆయన రోజూ చదువుతూండేవారు. నన్నూ చదవమనే వారు.

మా నాన్నగారు జ్యోతిష పండితులు. వారి పాండిత్యమంతా శ్రీ శర్మగారి దగ్గర శిష్యరికం చేయడం వలన లభించినదే. అంతేకాదు శ్రీ శర్మగారు ప్రసిద్ధ వాస్తు కళా నిపుణులు. మా ఇంటి నిర్మాణ క్రమంలో వాస్తుపరంగా శర్మగారు ఎన్నో సూచనలిచ్చారు.

శ్రీ శర్మగారు దేశభక్తులు. కాంగ్రెసు వాది. శ్రీ రాఘవశర్మగారి దేశభక్తి గేయం ఒకటి నేను ఇటీవల చదవడం తటస్థించినది. ఆ గేయం చిన్నది. కాని దానిలోని దేశభక్తి గొప్పది.

"జండా యెత్తర - జాతికి ముక్తిర
నిండగు శక్తిర - నిల్పర కీర్తిర
దండిగ వైరులు - గుండులు పేల్చిన
చెండుచు నెత్తురు - కండలు రాల్చిన
ప్రాణ మొండె - యభిమానమొండె మన
ప్రాణములైనన్ - బలియొసంగి"
॥మన జండా॥

"గృహస్థులై నియమబద్ధ జీవితము నెఱపుచు, భగవత్ప్రసాదితమగు కవితా ద్రవ్యమును భగవత్కైంకర్యమునకే వినియోగించు సుకవులు చాలా అరుదుగా ఉందురు. అట్టివారిలో కవిశేఖర శ్రీ గురుజాడ రాఘవశర్మగారొకరు". అన్న శ్రీ దువ్వూరి వెంకటరమణశాస్త్రి ప్రశంసావాక్యములతో ఈ వ్యాసమును ముగించుచున్నాను.

పుంభావ సరస్వతులైన శ్రీ గురుజాడ రాఘవశర్మగారిని స్మరించుకునే అదృష్టమును కల్పించిన నా శిష్యురాలు గురుజాడ రాజరాజేశ్వరికి కృతజ్ఞతలు.

**(ఈ వ్యాసకర్త శ్రీమతి విన్నకోట సుశీలాదేవిగారు ప్రముఖ విద్యావేత్త. ఆంధ్రజాతీయ కళాశాల తెలుగుశాఖ ప్రధాన అధ్యాపకులుగా పదవీ విరమణ చేసిన కీ॥శే॥ శ్రీ విన్నకోట సుబ్బారాయుడుగారి కుమార్తె. ఈమె కూడా తండ్రివలె ఎం.ఏ., పిహెచ్.డి., (తెలుగు) చేసి శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ కళాశాలలో తెలుగు లెక్చరర్‌గా పనిచేయుచున్నారు. మంచి వక్త, కథాకథన రచయిత్రి).**

**- సం॥**

❄❄❄❄❄

# మా బావ గురుజాడ రాఘవశర్మ

**వీణెం వెంకటరత్నం**

**గురుజాడ**

కీ॥శే॥ పూజ్యులు బ్రహ్మశ్రీ గురుజాడ రాఘవశర్మగారి శతజయంతి సందర్భములో వారి ఏకైక కుమారుడు చి॥ గురుజాడ చిరంజీవి, వారి తండ్రి జ్ఞాపకార్థం, సావనీరు ప్రచురింపదలచి తన స్వగ్రామమైన గురుజాడ వచ్చి, తన సంకల్పము చెప్పి, "మీరు పెద్దవారు, నా తండ్రిగారిని గురించి మీకు తెలిసిన విషయములు వ్రాసి పంపితే సావనీరు ప్రచురపరుస్తానని" నన్ను కోరిన మీదట, నాకు తెలిసినంతవరకు విశదపరుస్తున్నాను.

నాకు యిప్పుడు వయస్సు 89. శ్రీ రాఘవశర్మగారి పూర్వీకుల ఇల్లు మా ఇంటి పక్కనే వున్నది. నా చిన్నతనంలో కీ॥శే॥ రాఘవశర్మగారి తాతగారైన ఆదినారాయణగారిని కూడా యెరుగుదును. పొట్టిగా వుండి, ముక్కుకు కాడ కూడా వుండేది. వారికి త్రియంబకరావుగారు, సాళ్వాపతిశర్మగార్లు యిద్దరు కుమారులు. శ్రీ రాఘవశర్మగారు త్రియంబకరావుగారి జ్యేష్ఠ పుత్రులు. వారి బాల్యం నాకు తెలియదు. నాకు కొంత వూహ తెలిసిన తరువాత శ్రీ రాఘవశర్మగారు బందరులోనే విద్యాభ్యాసం చేసి, అక్కడే ఉద్యోగం చేస్తూ, బందరులోనే స్థిరపడ్డారని తెలిసింది.

1924 సం॥లో గాంధీ మహాత్ముడు విజయవాడలో జరిగిన కాంగ్రెస్ మహా సభకు వచ్చి శ్రీ పట్టాభిసీతారామయ్యగారి కోరికపై బందరు వెళుతూ, ప్రజల కోరికపై వుయ్యూరులో కొద్ది కాలము ఆగారు. అప్పుడు నా వయస్సు 9 సం॥లు. వుయ్యూరులో మా బంధువుల ఇంటి వద్ద వుండగా తెలిసి వెళ్లి చూచాను. ఆనాటికి గాంధీగారు వయస్సులోనే వున్నారు. తెల్లటి ఖద్దరు పంచె, చొక్కా, టోపీ, నల్లటి మీసాలుతో ఉండి ప్రక్కన వారి సతీమణి శ్రీమతి కస్తూరిబా కూర్చుని వున్నారు. శ్రీ రాఘవశర్మగారు పట్టాభి సీతారామయ్య గారికి, ముట్నూరి కృష్ణారావు గారికి ప్రియశిష్యులై స్వాతంత్ర్య సమరంలో పాల్గొని, గాంధీ మహాత్ముడు నిర్వహించిన కార్యక్రమములు నిర్వర్తించుచూ వుండేవారు.

1929 సం॥లో మహాత్ముడు అహింసాయుత స్వాతంత్ర్య సమర ఆవశ్యకతను ప్రజలలో ఉత్తేజపరుస్తూ, దేశం యావత్తు పర్యటిస్తూ మన కృష్ణాజిల్లా పర్యటనలో భాగంగా కీ॥శే॥ శ్రీ కొల్లిపర సూరయ్యగారి ఆహ్వానం అంగీకరించి కపిళేశ్వరపురం విచ్చేసారు. ఆనాటి ఉద్యమం విదేశీ వస్త్ర బహిష్కరణ, ఖద్దరు వస్త్రధారణ. ఆ సమయంలో నాకు 14 సం॥ల వయస్సు, నాల్గవ ఫారం చదువులో వుండి గాంధీ గారిని చూచుటకై కపిళేశ్వరపురం వెళ్లి గాంధీగారికి దగ్గరలోనే కూర్చొన్నాను. అప్పుడే కీ॥శే॥ శ్రీ గురుజాడ రాఘవశర్మగారు, వారి వెంట వుండి చక్కటి కంఠ

మాధుర్యముతో "మా కొద్దీ తెల్లదొరతనము" "కొల్లాయి గట్టితేనేమి", "మా గాంధి కోమటై పుట్టితేనేమి" అనే పాటలు పాడి శ్రోతలను వుర్రూతలూగించారు. ఎందరో స్త్రీలు తన నగలను వలచి, గాంధీగారికి సమర్పించారు. విదేశీ వస్త్రములను తగలబెట్టారు. సభ ముగింపులో వందేమాతరంతో గొంతు కల్పారు. అప్పటినుండి యింటింటా రాట్నములు వెలసి ఖద్దరు వస్త్రాలనే ధరించడం ప్రారంభించారు. అప్పటి నుండి రాఘవశర్మగారు స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని, జైలు శిక్ష అనుభవించినారు. స్వాతంత్ర్యం వచ్చిన దర్మిలా ప్రభుత్వం వారికి తామ్రపత్రంతో పాటు చిలకలపూడి రైల్వే స్టేషను దగ్గరలో 10 ఎకరముల భూమి కూడా యిచ్చారని తెలిసింది (ప్రస్తుతం లేదు).

రాఘవశర్మగారు మంచి కవి. 'కవిశేఖర' అనే బిరుదుతో చాలా చోట్ల సన్మానాలు పొందారు. వారు చాలా నిష్ఠాగరిష్టులు. జ్యోతిష్యశాస్త్ర ప్రవీణులు. ఏ శుభకార్యానికైనా వారి చేతనే లగ్నం నిశ్చయం చేయించుకొనుటకు, వారినే గురువులుగా భావించేవారు, సుదూర ప్రాంతాల నుండి వచ్చేవారు.

ఎప్పుడైనా స్వగ్రామమయిన గురుజాడ వచ్చినప్పుడు, తప్పక మా యింటికి వచ్చి "ఏరా బావా! బాగున్నావా" అని సంబోధిస్తూ మా కుటుంబ యోగక్షేమములు తెలుసుకునేవారు.

వారి శతజయంతి సందర్భములో వారిని స్మరించుకుంటూ, నా మనోవాక్కులు అర్పిస్తున్నాను.

వారి ఏకైక కుమారుడు, పితృభక్తి భావనతో సావనీరు ప్రచురించుచున్నందుకు ముదావహం. చి॥ చిరంజీవిని దీర్ఘాయుష్మాన్‌భవగా, శ్రీమతి చిరంజీవిని దీర్ఘ సుమంగళీభవగాను మా శుభాశ్శీశ్శులు, వారి కుటుంబ పుత్ర, పుత్రికా సంతతికి నా శుభాకాంక్షలు.

**(ఈ వ్యాసకర్త శ్రీ వీణెం వెంకటరత్నం మా స్వగ్రామం గురుజాడలోనున్న మా యింటి నానుకొన్న యిల్లు. మా తాతగారితో బంధుత్వమే కాక, మా ముత్తాత ఆదినారాయణ శర్మగారి నుంచి మా కుటుంబముతో అత్యంత సాన్నిహిత్యం గల వ్యక్తి. ఉయ్యూరు కో-ఆపరేటివ్ బ్యాంకు ఉద్యోగిగా పనిచేసి పదవీ విరమణ చేసి మా స్వగ్రామములోనే విశ్రాంతి తీసుకుంటున్నారు).**

**- సం॥**

❋❋❋❋❋



ఆగష్టు 15 స్వాతంత్ర్యదినోత్సవ సందర్భముగా లేడియాంప్టిల్ జూనియర్ కాలేజిలో ప్రముఖులతో రాఘవశర్మగారు

# సంస్మరణ

**డా॥ రాపర్ల జనార్దనరావు**
**రిటైర్డు కాలేజి ప్రిన్సిపాల్**

నిండైన విగ్రహం. విశాలఫాలంపైన కుంకుమ, శిఖ కల్గిన సంప్రదాయ పండిత స్వరూపం. చూడగానే చేయెత్తి నమస్కరించవలెననెడి భావం స్ఫురింపచేసేవారు కీ॥శే॥ గురుజాడ రాఘవశర్మగారు. మరల జాతీయభావ ప్రేరణ కలిగించే నిత్యమూ ఖద్దరు వస్త్రధారణ, ప్రాచీన ఆధునిక కాలముల మేటి సమ్మేళనం శ్రీ గురుజాడవారు.

ఒకసారి నేను ప్రిన్సిపాల్‌గా ఉండగా బందరు లేడియాంప్తిల్ ప్రభుత్వ మహిళా కళాశాలలో వారొసగిన ఉపన్యాసం వారి బహుముఖోన్నతను చాటింది. ఏ విషయమైనా సరే ఆద్యంతమూ తెల్పగల్గిన ధీశాలి. బందరు పురమునకు గర్వ కారకుడు.

తరచు కూరగాయల మార్కెటులో కన్పించేవారు. వయోభేదం పాటించక ఆత్మీయతతో అనేక విషయాలు నాకు తెల్పుతూ ఉండేవారు. వారి మాటల్లో నిర్భీకత, సత్యసంధానము, సందేశమూ తెలియ వచ్చెడిది. అందరూ ఆయన బిడ్డలే. అందరూ ఆయన శిష్యులే. ఒకసారి మార్కెట్‌లో నన్నాపి "గురజాడ అంటే గురుజాడ", గురువు జాడలో మెలిగిన శిష్య కుటుంబం మాది" అని తెల్పగా సంతోషించాను. గురుతుల్యులు వారిని సంస్మరించిన నాకు, నేడు పుణ్యదినం.

**(ఈ వ్యాసకర్త డా॥ రాపర్ల జనార్ధనరావుగారు గవర్నమెంటు కాలేజీ ప్రిన్సిపాల్‌గా పనిచేసి పదవీ విరమణ చేశారు. వీరి 'ఋషివాణి' గ్రంథం వారికి శేముషిని సంపాదించి పెట్టింది. వీరు సనాతన ధర్మ అభిమాని. వీరి సూక్తి సుధామధువును ఎందరో ఆకాశవాణి శ్రోతలు ఆస్వాదించారు).**

**- సం॥**

*****

# "బహుముఖ ప్రజ్ఞాశాలి" మా బాబాయి

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత
**ముదునూరి వేంకటేశ్వరరావు**
హైదరాబాదు

డియర్ బ్రదర్, శ్రీ చిరంజీవి &
చి॥ జి.ఆర్.కె.యస్.యన్. శర్మ,
చి॥ జి.పి.ఎ. శర్మలకు ఆశీర్వచనములు.

మీరు మా బాబాయిగారి శతజయంతి ఉత్సవము జరుప తలపెట్టి చేస్తున్న ప్రయత్నం ఎంతో అభినందనీయం. ఆయన నాతో ఒకప్పుడన్నారు "నేను స్థాపించే ప్రెస్ ద్వారా నా తరువాత తరం నా పేరును నిలబెడుతుంది" అని. అది అక్షరాలా నిజం చేస్తున్న మీ యావత్తు కుటుంబానికి ఈ సందర్భముగా నా అభినందనలు తెలుపుచున్నాను.

నాకు తోచిన విధంగా చంద్రునికో నూలు పోగుగా, ఉడతా భక్తి అన్నట్టుగా బాబాయి గారిని గురించి యదార్థ చిత్రణ చేయ ప్రయత్నించాను. ఉచితానుచితములు నిర్ణయించవలసిన వారు మీరే.

భారతదేశ స్వాతంత్ర్య చరిత్ర చాలా ఉజ్జ్వలమైనది. తొలి రోజుల్లో భారత జాతీయ కాంగ్రెస్ తెలుగుదేశంలో 'దేశీయ మహాసభ' పేరుతో వ్యవహరించబడేది. దాని ప్రథమ సమావేశం 1885లో మద్రాసులో జరిగింది. తరువాత, తరువాత ఆ సభా సమావేశాలు దేశం నలుమూలలా జరుగుతూ ఉండేవి. అలాంటి సభలలో ఒకటి 1923లో కాకినాడలో జరిగింది. దాన్ని చారిత్రాత్మకమైనదిగా భావించారు ఆనాటి వారు. దానికాహ్వాన సంఘాధ్యక్షులు 'దేశభక్త' శ్రీ కొండా వెంకటప్పయ్యగారు. అది మొదలుగా తెలుగుదేశం యావత్తు జాతీయాభిమానంతో పరవశించి పరవళ్ళు తొక్కడం మొదలైంది.

అంతకుముందే కృష్ణాజిల్లా బందరు నుంచి 'జాతీయ ఉద్యమానికి సారధ్యం' వహించిన వారు డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు. వారికి అండదండగా నిలబడిన దేశాభిమానులు, పురప్రముఖులు శ్రీ కోపల్లె హనుమంతరావుగారు, శ్రీ ముట్నూరు కృష్ణారావు మొదలైన వారు. వీరంతా గాంధీజి అహింసా సూత్రాల పట్ల ఆకర్షణ పొందినవారే.

గాంధీజీ ఉద్యమ ఆశయాలు అర్థం చేసుకొన్న వీరు ప్రజలలో జాతీయభావాలు పెంచడానికి 'జాతీయ విద్య' ఆవశ్యకతను గుర్తించి, 1910లోనే బందరులో ఆంధ్ర జాతీయ కళాశాలను స్థాపించారు. ఉద్యమాన్ని విస్తృతం చేయడానికి కుల విచక్షత లేని విధానాల కోసం ఆలోచించి, ఆ విద్యా సంస్థలో సవర్ణులతోపాటు, హరిజనులకు కూడా చదువుకొనే అవకాశం కల్పించారు. స్వయం పోషక విద్యలయిన తివాచీ నేత, రకరకాల చేతిపనులు, ఖద్దరు ఒడకడం, బట్టలు నేయడం, కలంకారీ, సివిల్

ఇంజినీరింగ్ లాంటి అంశాలను ఎన్నిటినో విద్యలో భాగంగా ప్రవేశపెట్టారు. ఆ కళాశాలలోనే మా బాబాయి పల్నాడు తాలూకా, మాచర్ల వగైరా గ్రామాలకు వెళ్ళి అచట నుంచి మగ్గాలు నేసే సాలీలను తీసికొచ్చి వారి చేత బందరు, ఆంధ్ర జాతీయ కళాశాలలో వృత్తి విద్యలలో ఒక భాగంగా చేనేత వస్త్రాలు తయారు చేయించి కలంకారీ అద్దకం పనులు చేయించారు. ఆ విధంగా ఈ నాటికీ కలంకారీ అద్దకం వస్త్రాలకు మచిలీపట్నం ప్రసిద్ధిచెందినది. దేశీయ భావాల ప్రచారంతో ఎటుచూచినా, కాలేజి వెలిగిపోతూ ఉండేది. అంతటితో ఆగక శ్రీ పట్టాభి సీతారామయ్యగారు 1919లో "జన్మభూమి" ఆంగ్ల వార పత్రిక స్థాపించి, ఆనాటి విద్యావంతులలో 'దేశీయ భావాలు' ప్రోత్సహించడమేగాక 'స్వరాజ్యోద్యమ లక్షణాలు అందరిలో ప్రచారమయ్యేలా చేశారు. అలా ఆనాటి 'ఎడ్యుకేటెడ్ యంగ్' కు దేశభక్తిని గురించి సదావగాహన కలిగేలా వారిని రీ ఎడ్యుకేట్ చేశారాయన. అంతేకాదు, కవితావేశం జాతీయ భావ ప్రకటనాభిరుచి - ధైర్యం కలిగిన యువకవి, పండితులను కూడా జాతీయ గీతాలు వ్రాసేందుకు ప్రోత్సహించి 'దేశాభిమానం' ప్రజలలో ఎంతగానో పెరిగేట్టు చేశారాయన. దేశాభిమానం క్రమంగా స్వాతంత్ర్య సమరయజ్ఞమయి ప్రజలందరినీ యజ్ఞ ఋత్విక్కులుగా మారేట్టు చేసింది. ఆ స్వాతంత్ర్య సమర యజ్ఞంలో సమిధయై తన వంతు సేవను ప్రజలకందించిన సమర యోధులలో ముఖ్య పాత్ర వహించిన ప్రముఖ సమరయోధుడు మా బాబాయి 'శ్రీ గురుజాడ రాఘవశర్మ గారు'.

నాకు 6-8 సంవత్సరాల వయస్సులో ఆయన మా ముదునూరు వచ్చేవారు. ఆ రోజుల్లో ఆయన మా నాన్నగారి వద్ద ''జ్యోతిష్యశాస్త్రం'' నేర్చుకొనేవారు. నేను పెద్దవాణ్ణయ్యాక బందరులో చదువుకు వెళ్ళినప్పుడు బాబాయి ఈ విషయం నాతో చెప్పేవారు. ఆయన గొప్ప నిరాడంబరుడు. ఖద్దరు పంచ, చొక్కా, ఉత్తరీయం ఒక చేసంచితో ఉండేవారు. ఎప్పుడు చూసినా సైకిలు మీదే హడావుడిగా వెళ్తూండేవారు. 1942లో మేము గూడూరు ఉన్నత విద్యకు వెళ్ళిన కారణంగా, 1963లో నేను కృష్ణాజిల్లా అడ్డాడ గ్రామంలో హయ్యర్ సెకండరీ పాఠశాలలో పనిచేయడానికి వచ్చేంత వరకు మా బాబాయి గారిని నేను కలవడానికి అవకాశం కలగలేదు. అక్కడకు వచ్చినప్పుడల్లా కలిసేవారు. నాకు సాహిత్యాభిమానం ఉన్నదని గుర్తించి నాకు వారి కవితలు వినిపించుతూ ఉండేవారు. నేను మా స్కూల్లోగాని, యితరంగా గాని 'సాహిత్య సభలు' నిర్వహించినప్పుడు నా ఆహ్వానం మేరకు మా బాబాయిగారు అందులో పాల్గొంటూ ఉండేవారు. కవిత్వం వ్రాయడమే కాక, పఠనం చేయడంలోను కూడా బాబాయి గొప్పవారు. వారు వ్రాసిన పాటలు, గేయాలన్ని దేశభక్తికి చెందినవే. అవి ఆయన గానం చేస్తూంటే శ్రోతలు ఎంతో ఆసక్తితో వినేవారు. ఒకసారి బాబాయి వ్రాసిన బృందావన ప్రసూనం-4 ఒక కాపీ నాకు ప్రేమతో బహూకరించారు. మొదట నుంచీ క్రమ శిక్షణకు అలవాటుపడిన మా బాబాయి, అలా ఆయన నియమబద్ధ జీవితాన్ని గడిపారు. కవులలో అలా నియామాలు పాటించేవారు చాలా అరుదు. అది ఆయన ప్రత్యేకత. అలా మా బాబాయి ఆ రోజుల్లో

కవి, బహు గ్రంథ రచయిత, గాయకుడు, వక్తగా పేరు తెచ్చుకున్నారు.

ఇక వారి వాస్తు-జ్యోతిష్య శాస్త్ర జ్ఞానాన్ని గూర్చి చెప్పాలంటే, చాలా విషయాలున్నాయి. అయితే, ఈ సందర్భంలో ఆయన వాస్తు-జ్యోతిష్య శాస్త్ర ప్రావీణ్యతను తెలిపే ఒక సంఘటన మాత్రం తెలుపుతున్నాను. 1969లో నేను నూజివీడులో 'విద్యానగర్ కాలనీ' స్థాపించి, ఆ కాలనీ వాసులకు బాబాయి చేతను 'ఇళ్ళ ప్లానులు' వేయించాలనుకొన్నాను. అలాగే నా కోరిక బాబాయికి తెల్పి, నూజివీడులో మా యింట 4-5 రోజులుండే ఏర్పాటు చేశాను. 'కాలనీ'లో ప్లాటులన్నీ పరిశీలించి, అందరికీ తృప్తికరంగా ప్లానులు తయారు చేసి అందించారు బాబాయి. ఆ కాలనీలో నాది 800 గజాల ప్లాటు. తూర్పు-పడమరలకు విస్తరించింది. నా ప్లాటుకు తూర్పు వైపున నా గృహనిర్మాణం జరగవలసినదిగా ప్లాను ఇచ్చారు. నాకెంతో ఆనందం కల్గింది. ఆ తరువాత కొందరు 'సిద్ధాంతులు' నా యిల్లు చూచి 'పడమరంతా వదిలి, తూర్పున ప్రహరీ మీదకు వచ్చేట్టు గృహ నిర్మాణం చేశారేంటి, అది మంచిదికాదే అంటూ అనుమానాలు తెలిపేవారు. బాబాయిని కలిసి ఆ అనుమానాలు తెలిపాను. నాయనా, నేను మీ 'నాన్న' స్థానంలో నిన్ను నా బిడ్డగా భావించి ప్లాను వేశాను. నీకు ఏం పరవాలేదు. విమర్శించిన వారంతా కేవలం 'వాస్తు' తెలిసిన వారు అయి ఉంటారు. నా ప్లాను వేయడంలో జ్యోతిష్యశాస్త్ర ప్రమేయం కూడా ఉంది. కనక నీకెట్టి బాధలు రావు అన్నారు. అయిదేళ్ళు గడిచాక, నేను దానిపైన మరోఅంతస్థు వేసి, పైకి వెళ్దామనుకున్నాను. కాని నా వద్ద తగినంత డబ్బు లేదు. వెంటనే పడమరనున్న 400 గజాలు అమ్మి, బ్యాంకులో కొద్ది "లోను" తీసుకొని పై భవన నిర్మాణం చేశాను. అప్పటి నుండి నా జీవితం ఎంతో ఎదిగింది. అప్పుడనుకున్నాను బాబాయి వాస్తులోనే కాక జ్యోతిషంలో కూడా ఎంత గొప్పవాడో. ఈ నా భవిష్యత్తు నిర్మాణము దాని ద్రవ్యావశ్యకత ముందుచూపుతో ఆలోచించి కదా! తూర్పున యిల్లు కట్టించింది! అని. అలాంటి మా బాబాయిని నేను ఎలా మరుస్తాను.

బాబాయి అనేక రచనలు చేశారు. అందులో 'కల్పలత' అనేక విశ్వవిద్యాలయాల్లో పఠనీయ గ్రంథంగా నెలకొనడం ఆయన కవితా ప్రతిభను తెలిపే అంశం. శక్తి ఉన్న వారందరికి గౌరవాలు లభ్యం కావు. బాబాయిని తెలుగు ప్రపంచ మహాసభ, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీలు సన్మానించాయి. ఇవన్నీ ప్రత్యేకంగా బాబాయి ప్రజ్ఞా పాఠవాలకు తార్కాణాలు.

అలా మా బాబాయి 'బహుముఖ' ప్రజ్ఞాశాలి.

(ఈ వ్యాసకర్త శ్రీ ముదునూరి వేంకటేశ్వరరావు రిటైర్డ్ టీచర్. టీచరుగా పిల్లలకు 'అ' నుండి 'క్ష' వరకు వర్ణ క్రమాలు నేర్పడమే కాక 'అక్ష'రమైన విజ్ఞానాన్ని కల్గించాలనే ఆశయంతో బాల సాహిత్యంపై కృషిచేసి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును కూడా సంపాదించి, భారత ప్రధాని నెహ్రూ, రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ మరియు ప్రస్తుత రాష్ట్రపతి అబ్దుల్ కలాం నుండి మన్నలను పొందిన మహనీయుడు, మాకు ఆత్మీయుడున్ను).

- సం॥

❋ ❋ ❋ ❋

# "మహా మనీషి" శ్రీ గురుజాడ రాఘవశర్మగారు

**ద్వైత శివరామశాస్త్రి**
**రిటైర్డ్ ప్రిన్సిపాల్, హిందూకాలేజ్**

'కవిశేఖర' బిరుదాంకితులు, కవితా ప్రభను దశదిశలలో ఘుమఘుమలాడించిన మహా ప్రజ్ఞాశాలి, బ్రిటిషు పరిపాలనను ధిక్కరించి చెఱసాలలో ప్రవేశించిన స్వాతంత్ర్య సమరయోధుడు, ఆధ్యాత్మిక చింతాపరుడు, అకుంఠిత ధర్మాచరణ నిష్ఠా గరిష్టుడు, అనవరత శ్రీ కృష్ణ చరణారవింద సేవాతత్పరుడు రాజకీయ, సాంఘిక, సాహిత్యాది అనేక రంగములలో నిస్వార్థ సేవచేసిన కర్మయోగి, వాస్తు, జ్యోతిష, ముహూర్త శాస్త్రములలో మహా విద్వాంసుడు తన్మూలముగా ప్రజలనేక మందికి సహాయపడిన మహోపకారి, తాను ఏమి చేసినను అంతయు దైవ దత్తమనే భావనతో, అహంకారమేమియు లేని, నిష్కళంకమైన జీవితమును గడిపిన మహా జ్ఞాని, మహా మనీషి శ్రీ రాఘవశర్మగారిని స్మరిస్తున్నానేగాని, ఆయనను గురించి ఏమి వ్రాయలన్న నేను ఒక అల్పజ్ఞుడనని భావిస్తున్నాను.

**శ్రీ శర్మగారి 'కవిశేఖర' బిరుదమును గురించి ఒక మాట**

ఈ బిరుదమును ప్రదానము చేసినవారు ఎంతో యోచించి చేసిరనుకుంటున్నాను.

మానవ శరీరములో ఏడు చక్రములు; మూలాధారము, స్వాధిష్ఠానము, మణిపూరము, అనాహతము, విశుద్ధము, ఆజ్ఞా, సహస్రారము అను ఏడు చక్రములున్నవని హైందవుల నమ్మకము. వాటిలో మూలాధారము అట్టడుగిది, సహస్రారము అన్నిటికి పైన ఉన్నది. శిరస్సుపైన శిఖరములాగా ఉన్నది. అది అమృత భాండము, శుద్ధ చైతన్యము. అక్కడకు చేరినపుడు అమృతధారలు అనేక రూపములలో కురుస్తవని హైందవుల ప్రగాఢ నమ్మకము. శ్రీ రాఘవశర్మగారి గుణ సంపత్తును పరిశీలిస్తే ఆయన శిఖరము నుండి అనేక రూపములలో ప్రవహించిన జ్ఞాన వాహినులే సహస్రార అమృత ధారలని చెప్పుటలో ఏ మాత్రము అతిశయోక్తి లేదు. శ్రీ శర్మగారికి 'కవిశేఖర' బిరుద ప్రదానము చాలా యోచనతో జరిగినదని అనుకొంటున్నాను.

శ్రీ రాఘవశర్మగారిని మొదటిసారిగా నేను చూచినది 1936 సం॥ మే నెలలో. ఆ రోజు హనుమజ్జయంతి. తెనాలి పట్టణములో శ్రీ భాగవతుల అన్నపూర్ణయ్య శాస్త్రిగారు అను ఋషి పుంగవుడు, హనుమత్ ఉపాసకుడు ప్రతి సంవత్సరము హనుమజ్జయంతిని మహా దీక్షతో మూడు రోజులు చేస్తూ ఉండేవారు. నేను 1936 సం॥లో మా తండ్రిగారితో కలిసి జయంత్యుత్సవములను అనుభూతి పొందుటకు వెళ్ళినపుడు శ్రీ రాఘవశర్మగారిని ప్రప్రథమముగా చూచినాను. ఆయన శ్రీ అన్నపూర్ణయ్య శాస్త్రిగారికి

ముఖ్య శిష్యుడని, ఒక ఆధ్యాత్మిక చింతాపరుడని అనుకున్నాను. అప్పుడంతకన్న నాకు శ్రీ శర్మగారితో ఏమీ పరిచయము లేదు. అప్పుడు నేను శ్రీ శర్మగారి కన్న చాలా చిన్న వాడిని అగుట కూడా పరిచయలేమికి కారణము కావచ్చును.

అటు తరువాత చాలా సంవత్సరములకు శ్రీ శర్మగారు బందరులో నివాసమేర్పరుచుకున్నప్పుడు వారు అనేక సాహితీ కార్యక్రమాలలోను, సాంఘిక కార్యక్రమాలలోను పాల్గొనుచుండెడివారు.

అప్పుడు వారిని ఎక్కువగా చూడగలిగాను, అర్థము చేసుకోగలిగాను. ముఖ్యముగా ఆయన కవితా సౌరభము నా మనస్సుకెంతో ఆకర్షించినది. ఆయన కవితలోని భావగాంభీర్యము, భావమునకు తగినట్టి పదజాలము, పద్యమును చదువుటలో ఉత్తేజవమైన కంఠస్వరము ఇవన్నీ ఎంతో ఆకర్షణీయముగా ఉండేవి.

ఆయన కవితను ఆనందించాలంటే ఆయన స్వాతంత్ర్య సమరములో వ్రాసిన పద్యాలు, గాంధీ మహాత్ముని గురించి వ్రాసిన పద్యాలు, స్వాతంత్ర్యము సిద్ధించినపుడు వ్రాసిన పద్యాలు, ఆయన ఆధ్యాత్మికచింతలో వ్రాసిన పద్యాలు, ఖండ కావ్యాలు, నిండు మనస్సుతో చదివితే తెలుస్తుంది.

శ్రీ రాఘవశర్మగారు బహుముఖ ప్రజ్ఞాశాలి. రాజకీయ, సాహిత్య, సాంఘిక రంగములలోనేగాక ఆయన వాస్తు, జ్యోతిష, ముహూర్త శాస్త్రములలో ఆయన తన పాండిత్యము వలన 'వాక్ శుద్ధి' వలన జీవితాలను ఉద్ధరించారు. "పరోపకారాయ పుణ్యాయ" అనేదే ఆయన జీవిత లక్ష్యము.

శ్రీ రాఘవశర్మగారి శతజయంత్యుత్సవాన్ని బందరులో పెద్దలనేకమంది కలిసి జరుపుతున్నారని విని ఎంతో సంతోషిస్తున్నాను. ఎప్పుడో చేయవలసిన పని ఇది. ఈ సందర్భములో ఆయన జ్ఞాపికకై ఒక "సంచిక" (Souvenir) ప్రచురిస్తున్నందుకు ఉత్సవ కమిటీవారు ఎంతో శ్లాఘనీయులు. దీనిలో శ్రీ రాఘవశర్మగారిని గురించి ఒక చిన్న వ్యాసము వ్రాయుటకు నాకు అవకాశము ఇచ్చినందులకు ఉత్సవ కమిటీ వారికి కృతజ్ఞుడను. ఈ "సంచిక" ముఖ్యముగా యువకులందరు చదవాలని నా కోరిక.

"Lifes of great men remind us
That we make our life subline"

మహా మనీషి శ్రీ రాఘవశర్మగారి జీవితమును గురించి చదివితే, అది యువకులను ఎంతో ఉత్తేజ పరుస్తుంది. వారికి ఎంతో స్ఫూర్తినిస్తుంది అని నా ప్రగాఢ నమ్మకము.

**(ఈ వ్యాసకర్త శ్రీ ద్వైత శివరామశాస్త్రిగారు బందరు, హిందూ కాలేజి గణితశాస్త్ర అధ్యాపకులుగా మరియు ప్రిన్సిపాల్‌గా పనిచేసి పదవీ విరమణ చేసినారు. హిందూ కాలేజీ దాని అనుబంధ సంస్థలకు సెక్రటరీగా చేసి స్వర్గస్తులైన ద్వైత శ్రీరాములుగారి తనయులలో అగ్రజులు. బందరు పట్టణంలో వయో వృద్ధులలో వీరును ఒకరు. గణితశాస్త్రవేత్తే అయినా సాహిత్యంలో మంచి అభినివేశము, జ్యోతిష శాస్త్రంలో ప్రావీణ్యము, ఆధ్యాత్మిక జీవనంలో కర్మానుసరణీయము కలిగిన వ్యక్తి. మా నాయనగారి యందు గౌరవాభిమానము మా కుటుంబము నందు మంచి ఆత్మీయత).**

- సం॥

****

# నీరాజనం

**విశ్వనాధ శాంతకుమారి**
యం.ఏ., యం.ఇడి.,
ఉపాధ్యాయిని - సెయింట్ ఫ్రాన్సిస్ హైస్కూలు

"నేను సైతం ప్రపంచాగ్నికి సమిధనొక్కటి ధారపోసాను" అంటూ ఎలుగెత్తి చాటారు శ్రీ శ్రీ. "వందేమాతరం" అంటూ దేశంకోసం తన శరీరాన్నే పణంగా పెట్టారు – అల్లూరి. తన జీవిత సర్వస్వాన్ని ఒడ్డి భరతమాత దాస్యాన్ని తొలగించడానికి అహోరాత్రులు కృషి చేసినటువంటి మహా మనీషి, గొప్ప తత్త్వవేత్త, యోగులు, కవి, వక్తగా, మీదు మిక్కిలి మంచితనం మూర్తీభవించిన మనిషిగా సకలాంధ్ర జనావళి హృదయాలలో ఒక విశిష్ట స్థానాన్ని ఏర్పరచుకొన్న నిగర్వి, నిరాడంబరుడు, వ్రాయడానికి సరిపోనటువంటి సుగుణాలనుతనలో దాచుకున్న చక్కని మానవతామూర్తి 'కవిశేఖర' శ్రీ గురుజాడ రాఘవశర్మగారు. ఎంతోమంది గాయనీమణులు, గాయకులు, విద్వాంసులు వీరి హృద్యంగమైన జాతీయ గీతాలను సుమారు 60 ఏళ్ళకుపైగా ఏ.ఐ.ఆర్‌లో పాడుతున్నారు. వారి జీవితాల్ని ధన్యం చేసుకున్నారు.

స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని అనేకమార్లు జైలుపాలయి, అడుగడుగునా బ్రిటిషు వారి ఆగడాలను తన కలంతో ఎదిరిస్తూ అలసట యెరుగక తన జీవిత గమనాన్ని స్వాతంత్ర్య ఆశయ సిద్ధి కోసం అహర్నిశలు సాగించిన వ్యక్తి, పుణ్యమూర్తి శ్రీ రాఘవశర్మగారు. వీరి రచనలలో అతి ముఖ్యమైన "ఎందరో మహానుభావులు" స్వాతంత్ర్య పథం అనే గ్రంథాన్ని ప్రతి ఆంధ్రుడు పఠించి ఆనాటి త్యాగమూర్తులను మరీమరీ తలచుకోవలసిన అవసరం ఎంతైనా వుంది.

గాంధేయవాది, గాంధీగారి ప్రియ శిష్యులైనటువంటి శ్రీ రాఘవశర్మగారు వారి అకుంఠిత కృషి వల్ల, అద్భుతమైన రచనల ద్వారా అనేక అవార్డులు, బంగారు పతకాలు, ప్రశంసలూ మరెన్నో మన్ననలు పొందిన ఘనులు. ఉప్పు సత్యాగ్రహము, శాసనోల్లంఘనము చివరకు క్విట్ ఇండియా ఉద్యమం వీటన్నిటిలోను గాంధీ గారితో సహా పాల్గొని సకల భారతావనికి మార్గదర్శకులైనారు. వీరి రచనల్లో అతి విశిష్టతను సంతరించుకున్నటువంటి "కాళరాత్రి" (కోస్తా ఆంధ్ర ఉప్పెన) ను గనుక మనం చదవినట్లయితే శ్రీ రాఘవశర్మగారి హృదయవేదన అక్షర రూపంలో కాగితంపై విషాదగీతమై చదువరుల గుండెను సైతం భయ భీతులకు గురి చేస్తుందా అనిపించేట్టు కళ్ళకు కట్టినట్టుగా మన ముందుంచారు. కోస్తా ఆంధ్రను స్మశాన వాటికగా మార్చినటువంటి ఆ ఉప్పెన తలచుకుంటే సహృదయంగల మానవులెవ్వరూ కంటతడి పెట్టకుండా ఉండలేరు. చిందర వందరై పడిన జీవుల కన్గొన బోయి, వారి యాక్రందన ఘోష అను పద్యము, పఠించిన నా మనసు భరింపలేని వేదనను అనుభవించినది. కారణం

అటువంటి ప్రళయాలు ఇకపై బందరు దృష్టిని తాకితే ప్రజల పరిస్థితి ఏమిటా అని!

"మా కొద్దీ తెల్లదొరతనమ"ంటూ ఎలుగెత్తి చాటినటువంటి శ్రీ గరిమెళ్ళ సత్యానారాయణగారి అమూల్యమైన జీవిత చరిత్రను మనకు కళ్ళకు కట్టినట్లుగా మహోదాత్తమయిన కృతిగా మనకు అందజేసినటువంటి శ్రీ రాఘవశర్మగారు తనలోని మహోన్నతమయిన సద్గుణాలను నివురు గప్పిన నిప్పువలె దాచి, అతి సామాన్యమయిన వ్యక్తివలె మనముందు సాక్షాత్కరించారు. వారి నిరాడంబరతయే వారికి అమ్యూలమైన ఆభరణంగా భాసిల్లింది.

మహారాజైన శ్రీ కులశేఖర ఆళ్వారు రచించినటువంటి ముకుందమాలను చక్కని నుడికారంతో మంచి అర్థము నొసగే పద్యాలతో తెలుగులోనికి అనువదించిన తీరు మహా కవులకే ఎంతో అబ్బురమయినది. ఏ స్వామిని తలిస్తే మన ఒడలు పులకరిస్తాయో, యమునా తీరం, వేణునాదం గోపికలు బృందావని యివన్నీ గుర్తుకు వచ్చేట్టు అత్యంత ప్రేమతో ముకుందుని దివ్యమూర్తిని మనకు చూపిస్తారు ఈ ముకుంద మాలలో శ్రీ శర్మగారు.

చిట్ట చివరగా శ్రీ గురుజాడ రాఘవశర్మగారి అపురూప రచనలైనటువంటి పద్యాలు, పాటలు, జాతీయ కవితలు, గ్రంథాలు, మరెన్నో అమూల్యమైన రచనలు యీనాటి జనవాహినికి అందుబాటులో ఉండే విధంగా సాహితీ పత్రికల రూపంలో వెలువడినట్లయితే వారి అసమాన ప్రతిభ అఖండ విద్యా సంపద యీనాటి జనత కూడా చదివే భాగ్యం అబ్బుతుంది. అటువంటి మహామనీషిని శతజయంత్యుత్సవ సందర్భములో తలచుకోవడం, వారికి హృదయాంజలిని సమర్పించుకోవడం మన పూర్వ జన్మ సుకృత ఫలము. ఎందరో మహానుభావులు, వారికి- తలమానికమైనటువంటి వ్యక్తి శ్రీ రాఘవశర్మగారికి నీరాజనము.

**(ఈ వ్యాస రచయిత్రి సంగీతములో డిప్లమో పొందారు. ప్రముఖ గాయనీమణి. గత 20 సం॥లుగా ఏ.ఐ.ఆర్ లో లలిత సంగీత గేయములను ఆలపిస్తున్నారు మరియు వివిధ ప్రాంతములలో లలిత సంగీత గేయముల ద్వారా ప్రజలను ఆనంద పరవశులను చేస్తున్నారు. 20 సం॥ల నుండి సెయింట్ ఫ్రాన్సిస్ ఇంగ్లీషు మీడియం హైస్కూలులో ఉపాధ్యాయినిగా పనిచేయుచున్నారు.)**

**- సం॥**

☆ ☆ ☆ ☆



కైకలూరులో జరిగిన సన్మాన సభలో
రాఘవశర్మగారిని సన్మానిస్తున్న
కమ్మిలి అప్పారావుగారు

# సుకృతి

**వై. వి. రమణరావు, ఎం.ఏ.,**
**ప్రాచ్య భాషాశాఖాధ్యక్షుడు**

శ్రీ గురుజాడ రాఘవశర్మగారు ఒక విశిష్ట వ్యక్తి. బహుముఖ ప్రజ్ఞావంతుడు. వారితో నాకు కొంత సన్నిహిత పరిచయముండేది.

శ్రీ శర్మగారు ప్రముఖ గాంధేయవాది. నాటి జాతీయోద్యమంలో వారి పాత్ర బహుధా ప్రశంసనీయము. స్వాతంత్ర్య సంగ్రామంలో జాతి తలమునకలై యున్నప్పుడు సాహితీ వైతాళిక గీతాలాపనతో తెలుగువారి గుండెల్లో దేశభక్తిని ప్రేరేపించి కర్తవ్యోన్ముఖులను గావించి, రంగ ప్రవేశం చేయించి, పురుగోమింపజేసిన అగ్రశ్రేణి వైతాళికులలో వారొకరు. కాహళ సంధించినట్లు గళమెత్తి స్వీయగేయ గానంతో ఉద్యమకారులను ఉత్సాహపరచి, ఉద్రేకంతో ఉఱ్ఱూతలూగించి, ఉద్వేగంతో ఉద్యమానికి ఊపిరి పోసేవారు. వచో ప్రాగల్భ్యంతో సరిపెట్టుకొనక, తా జెప్పినది స్వయంగా ఆచరించి ఉద్యమాలలో పాల్గొని కారాగారవాసమనుభవించిన ఆ సమరవీరుని నడవడి భావితరాల వారికి ఒక ఒరవడి. ఖద్దరు వస్త్రధారణయే జీవితాంతము దీక్షగా పాటించిన అకలంక దేశభక్తుడు.

శ్రీ శర్మగారు కమనీయ కావ్యకల్పనా చతురుడు. బహు గ్రంథ రచయిత. 'కవి శేఖర' బిరుదంతో ప్రశస్తి కెక్కిన ప్రథిత యశస్కుడు. పోతనవలె సహజ పాండిత్య ప్రకర్షతో నిర్వ్యాజమైన భక్తితో, నిసర్గమైన శైలితో పెక్కు కావ్యోపహారములను ఆంధ్ర సరస్వతికి అలంకారములుగానర్పించిన కావ్య కళాకోవిదుడు. వీరికి తన కవిత్వమును పరంధాముడే పలికించునని భావించిన భక్త కవి. నిరంతరం పారమార్థిక చింతనతో జీవయాత్రను సాగించిన వీరి అంతరంగము నుండి స్వీయానుభవజన్యమై గంగా స్వచ్ఛ తరంగ భంగములవలె, శుభ్రయశశ్శోభా విలసత్క్రమ కవితా రసవాహిని జాలు వారెడిది. వీరి కవితయందలి ధారాళమైన శైలి వస్తు వైవిధ్యములు కవనము నందు వీరికి గల అధికారమును అవగతమొనర్చును.

శ్రీ శర్మగారు నిర్మల హృదయుడు. మంచి వక్త. నాటి రాజకీయ, సాంస్కృతిక, సాహిత్య సమావేశముల యందు వారుపన్యసింపని సభ యుండెడిదికాదు. యువతరంలో సచ్ఛీలాన్ని, సదాచార పారీణతను, సమ్యక్పరిశీలన పాటవాన్ని, సద సద్వివేక చతురతను, సాంస్కృతిక పునరుజ్జీవనాన్ని సమకూర్చాలని అహరహము ఆరాటపడేవారు. వీరి రచనా వ్యాసంగము నందును, ఆలోచనా విధానమునందును, ఉపన్యాస వైఖరి యందును. దైనందిన వ్యవహారమునందును

ఈ విషయము సుస్పష్టము.

శ్రీ శర్మగారు నిరంతర శ్రీకృష్ణ దివ్యపాదారవింద సేవాసంసక్తచిత్తుడై పరహిత బుద్ధియై నవతి వర్ష పూర్ణాయుష్యంతో జీవితాన్ని పండించుకొనిన సుకృతాత్ముడు.

"జాతీయ గీతాలు" అనే బృహద్గ్రంధ సంకలయితగా శ్రీ శర్మగారు ఆంధ్ర జాతికి మహోపకారం కావించారు. స్వాతంత్ర్య సమర సమయంలో ఆంధ్రదేశంలో కూడ జాతీయోద్యమ స్ఫూర్తితో, ఎందరో కవి కంఠీరవాలు అసహాయోద్యమ ప్రారంభం (1921) నుండి స్వాతంత్ర్య సముపార్జన (1947) నాటి వరకు గల మధ్యకాలంలో, మహా కవి ముఖ నిర్గళితమైన కొన్ని వందల తెలుగు జాతీయ గీతాలను ఎంతోకాలం ఆంధ్రద్రేశమంతటా సంచారం చేసి, బహువిధ శ్రమలకోర్చి, సేకరించి, కాలగర్భంలో కలిసిపోనీక ఆంధ్రజాతికుపదగా సమర్పించిన గౌరవం శ్రీ శర్మగారికే దక్కింది. ఆ సంకలన గ్రంథానికి ఎనుబది పుటల అమూల్యమైన పీఠికను రచించి ప్రచురించారు. జాతీయోద్యమంలో ఆంధ్రుల ప్రకృష్టమైన పాత్ర నెఱుగగోరు పరిశీలకులకా గ్రంథమొక మణి దర్పణము. "స్వాతంత్ర్య పథము" అను వేరొక గ్రంథంలో స్వాతంత్ర్యోద్యమము నందలి వివిధ ఘట్టాలను హృద్యమైన పద్యాలలో, గేయాలలో పొందుపరిచారు. ఒక విశిష్టతను సంతరించుకొనిన జాతీయోద్యమ చరిత్రయే.

శ్రీ రాఘవశర్మగారి కమనీయ కవితా ప్రస్థానం, వారి నిష్కళంక గాంధేయ జీవన విధానం, సహాయనికారణోద్యమంలో శ్రీ శర్మగారి పాత్ర, మొదలగునంశములు జిజ్ఞాసువులైన వాఙ్మయ, చారిత్రక పరిశోధకులకు విశ్లేషింపదగిన విషయములు కాగలవని నా విశ్వాసము.

మహనీయుల చరిత్రలు, మహా కవుల సారస్వత సమీక్షలు, సామాజిక ప్రగతికి మహోపకారములు గదా!

"జయంతి తే సుకృతి నోరస సిద్ధాః కవీశ్వరాః !

**(ఈ వ్యాస రచయిత శ్రీ వై.వి.రమణారావుగారు బందరు, హిందూకాలేజి ప్రాచ్య భాషా శాఖాధ్యక్షుడుగా పనిచేసి పదవీ విరమణ చేసినారు.)**

- సం॥

☆☆☆☆



నిత్యదేవతార్చనలో శ్రీ గురుజాడ రాఘవశర్మగారు...

# గురుజాడ రాఘవశర్మగారు

**యం. వి. సుబ్బారావు,**
**బి.ఏ., ఎల్.ఎల్.బి.,**

గురుజాడ అనగానే కన్యాశుల్కం గురుజాడ అప్పారావుగారు మనస్సుకు స్ఫురిస్తారు. ఆ వంశమందలి ప్రఖ్యాత పురుషులే బందరులోని గురుజాడ రాఘవశర్మగారున్ను. 19వ శతాబ్ధము ఎందరెందరినో మహనీయులను, దేశ భక్తులను, కవులను, గాయకులను అన్ని వ్యావృత్తులలో మహోన్నతులను సృజించింది. స్వాతంత్ర్య వీచికలు ఎల్లెడలా వెల్లి విరిశాయి. దేశ స్వాతంత్ర్యము కొరకు సర్వమూ ఒడ్డిన వారున్నారు. తమ తమ ఉద్యోగాలను వదలిన వారున్నారు. డాక్టర్లు, ప్లీడర్లు తమ తమ వృత్తిని వదలి స్వాతంత్ర్యము కొరకు ముందుకు దూకిన వారున్నారు. డాక్టరు పట్టాభి సీతారామయ్యగారు తన వైద్య వృత్తిని వదిలివేశారు. ప్రకాశంగారు, గాంధీగారు, నెహ్రూగారు, ఆయన తండ్రిగారు మోతీలాల్ నెహ్రూగారు, పటేల్ మున్నగు వారు న్యాయవాద వృత్తిని వదిలివేశారు. కవులు, గాయకులు వీరి పంథాను అనుసరించారు. అట్టి వారిలో కీ॥శే॥ శ్రీ గురుజాడ రాఘవశర్మగారొకరు. దేశాభిమానము వెల్లివిరియ ఖద్దరుకు నడుముకట్టి, దేశ సేవకుడిగా చరఖా సంఘములో వుండి, ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని, కవిత్వంతోనే కోర్టు ప్రాంగణములో జవాబులు చెప్పిన శేముషీ సంపన్నుడు శ్రీ గురుజాడ రాఘవశర్మగారు. ఈయన మచిలీపట్నం వాస్తవ్యులు.

జనతా పాలనలో అనుకుంటా ప్రభుత్వమువారు టైమ్ క్యాప్సుల్‌ను విడిచిపెట్టారు. అది దేశ చరిత్రను చెబుతోంది. భవిష్యత్తులో చారిత్రక పరిశోధనలో సమగ్ర చరిత్ర అందించుటకు ఇది ఉపయోగపడుతుంది. ఆ కోవలో శ్రీ గురుజాడ రాఘవశర్మగారు దేశస్వాతంత్ర్య సమరములో జాతినుద్బోధించుటకు పాడిన, వెలువడిన జాతీయ గీతముల సంకలనము చేశారు. దీని కోసము ఆయన ఎంత శ్రమించినారో చెప్పనలవికాదు. ఒక బృహత్ గ్రంథమే అయింది. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ వారు దీనిని 1973లో వెలువరించారు.

దేశ చరిత్రలో కొన్ని స్వర్ణపుటలుంటాయి. దేశం సుఖ సంపదలతో తులతూగుతుంటె దాన్ని స్వర్ణయుగమంటాము. విజయనగర సామ్రాజ్య వైభవ సమయాన్ని స్వర్ణయుగమంటాము. ఒక ధ్యేయానికి, ముఖ్యంగా స్వాతంత్ర్యానికి మనుషులు కష్టాలలోకి దూకిన త్యాగధనుల కాలము కూడా స్వర్ణయుగమే. స్వరాజ్య సంపాదనకు వాడవాడలా పల్లెపల్లెలా స్వాతంత్ర్య సందేశం పాకటానికి జాతీయ గీతాలుద్భవించాయి. బెజవాడ గోపాలరెడ్డి గారు ఒకసారి "ఏ యుగములోనైనా, ఏ ఇతి హాసములోనైనా, ఏ అష్టాదశ పురాణాలలోనైనా ఊహించనిరీతిగా విస్తృత త్యాగ ఘట్టనలు చూపిన పవిత్ర ఉద్యమము భారత స్వాతంత్ర్య పోరాటము" అన్నారు. ఆ అసహాయోద్యమ దినములలో దేశమంతటా కనిపించిన మహత్తర జనశక్తి అపూర్వమైనది. ఆనాటి జాతీయతా వాయువులను పీల్చి తాను స్వయముగా పాల్గొని ప్రజలనుద్బోధించిన

గీతములను సేకరించి మనకందించారు శ్రీ శర్మగారు. శ్రీ గురుజాడ రాఘవశర్మగారి వాక్కులకు అమోఘశక్తి యుంది. కొన్ని గీతములను సూర్యుడస్తమించని బ్రిటిషు సామ్రాజ్యాన్ని గడగడలాడించాయి.

వందేమాతరం గీతం బ్రిటిషు వారిని ఎంత భయ భ్రాంతులను చేసిందో మరువలేము. మచ్చుకు కొన్ని జాతీయ గీతములు చూడండి.

ఏ దేశమేగినా యెందు కాలిడిన
ఏ పీఠమెక్కిన, ఎవ్వరేమనిన
పొగడరా నీ తల్లి భూమి భారతిని
నిలుపరా నీ జాతి నిండు గౌరవము
– రాయప్రోలు సుబ్బారావుగారు

ఈ ఉదృతమైన భావనలలో
వందేమాతరం – బకించంద్ర చటర్జీ
జనగణమన – ఠాగూర్
దేశమును ప్రేమించుమన్నా
– మహా కవి గురుజాడ

**జాతీయ జెండా గూర్చి :**

స్వాతంత్ర్య జాతికిది చక్కని వెలుగు
జాతి పేరు జగాన స్థాపించగలుగు
పన్నెండు దేశాలు పండుచున్నాగాని
పట్టెడన్నమె లోపమండి
ఉప్పు ముట్టుకొంటె దోషమండి
నోట మట్టి కొట్టి పోతాడండి
మా కొద్దీ తెల్ల దొరతనము
– గరిమెళ్ళ సత్యన్నారాయణగారు

మేలు కొనుమీ భరతపుత్రుడ
మేలుకొనుమీ సచ్చరితుడ
మేలు కొనవయ్యా వత్సా – మేలుకో – మంగిపూడి

ఎందరు గుందకుండ మరి యెందరు బందెల
కందకుండ, నిం
కెందరు దేశముల్‌విడిచి యీడిగల్ బడకుండ
యెవ్వరీ
చందమునన్ శ్రమంబడక చప్పున చొప్పుదునీ!
స్వరాజ్యమో
హైందవులారా! చింతిలకుడీ చెరసాలలకేగుమన్నచో

జాతీయం గీతములు సంకలనము పరమపావనమైనది. ఇందు స్వార్థము లేదు. త్యాగమే ధ్యేయము. పర శ్రేయస్సే ఆనందము.

చిలకమర్తివారి "తెల్లవారను గడుసరి గొల్లవారు" పాట, గరిమెళ్ల సత్యనారాయణగారి "మా కొద్దీ తెల్ల దొరతనము" అనే పాట, కవిగా, గ్రంథకర్తగా, జ్యోతిష్యశాస్త్రవేత్తగా, స్వాతంత్ర్యసమరయోధుడుగా చివరి వరకు సిద్ధాంతపరంగానే జీవించిన మహా యశోధనుడు శ్రీ గురుజాడ రాఘవశర్మగారు వారిని ఎప్పుడూ మరువలేము.

ఆయన కవిగా పోతనామాత్యునే తలపించినారు. వాసుదేవనామశతకము, కల్పలత, ముకుందమాల, భక్తి తత్పరతలో, కవిత్వ పోకడలలో ముమ్మూర్తులా పోతనే మరల రాఘవశర్మగారుగా జన్మించారా అన్న భావము కల్గుతుంది. కాళరాత్రి (1971లో దివిసీమను సముద్రము కబళించిన సమయమైన రాత్రి) కావ్యము భీభత్స, కరుణ రసములను ఉత్పన్నము చేస్తుంది. గాంధీగారు బెంగాలులో హిందూ మహమ్మదీయుల మధ్య సామరస్యమునకై ధైర్యంగా బెంగాలు ప్రధానమంత్రి షుహ్రావార్దీ వద్దంటున్నా నవకాళి మున్నగు ప్రదేశములలో సంచరించిన వైనము – నవకాళి కావ్యము ఆ దృశ్యాన్నంతటిని మన ముందు చిత్రీకరిస్తుంది. జాతీయ గీతముల సంకలనము ఆయన కృషికి నిదర్శనం.

ఆయన దైవజ్ఞులు, జ్యోతిషశాస్త్రవేత్త. సుమారు 10వేల జాతకములనైనా ఆయన గుణించారు. వాస్తులో సిద్ధులు. ముహూర్తములు ప్రశస్తమైనవి.

ఆయన జీవితములో సర్దుకుపోవడం అనునది ఎరుగరు. గాంధీగారు క్రమశిక్షణ మాదిరి ఆయన జీవించారు. అసలు సిసలు గాంధేయ వాదియేమో ఆమరణాంతరము ఖద్దరునే ధరించారు. ఆహార వ్యవహార నియమములు ఆయన దాటి ఎరుగరు. ఏ పనిచేసినా ప్రతిఫలాపేక్ష రహితంగా చేసేవారు.

మంచి కృష్ణ భక్తులు. తన యింటిలో కృష్ణుని విగ్రహాన్ని నిలబెట్టారు. శ్రీ కృష్ణాష్టమి పండుగ విశేషంగా జరిపేవారు. తన బల్లమీద కృష్ణుడు ఎదురుగా వుండవలసిందే. ఆ కృష్ణ భక్తిలోనే వాసుదేవనామ శతకమును రచించారు. అందుకని ఆయన శతక కర్తగా గూడా భాసించారు. 'కల్పలత' ఆ భక్తిలో ఉద్భవించినదే. ఎప్పుడూ మడిగా, నిష్ఠగా ఉండేవారు. 'వాసుదేవ' అని నిత్యము అనుకొనువారు. రమణ మహర్షి, కావ్య కంఠ గణపతిముని ఆయనకు పరమ యిష్టులు. సహకారోద్యమంలో భాగంగా ఆంధ్రాబ్యాంకు స్టాఫ్ కో-ఆపరేటివ్ సొసైటీ బందరు బ్రాంచిలో ఆదిలో మేనేజరుగా పనిచేశారు. నాకు తెలిసినంతమటుకు ఈ రాఘవుని కెవరూ ఎదురు చెప్పలేదు. "స్వాతంత్ర్య పథము", "అంజలి" వారి యితర రచనలు.

(ఈ వ్యాసకర్త శ్రీ యం.వి.సుబ్బారావుగారు బందరులో ఒకనాటి ప్రముఖ ముద్రణాలయం "హిందూ ప్రెస్" అధినేత కీ॥శే॥ మద్దూరి శేషాచలంగారి కుమారులు. వీరు తండ్రిగారితోను, అన్నగారితోను కలిసి 'ఏమెస్కో గ్రంథావళి', 'ఇంటింటా గ్రంథాలయం' అనే పేరుతో గ్రంథ ప్రచురణలను గావించినారు. కృష్ణాజిల్లా భారత్ స్కౌట్స్ & గైడ్స్‌కి ఉపాధ్యక్షులుగానే కాక అనేక ఆధ్యాత్మిక, సాహిత్య, సాంఘిక కార్యక్రమములను నిర్వహించి సామాజిక సేవ చేస్తున్నారు.)

- సం॥



కైకలూరులో రాఘవశర్మగారికి జరిగిన సన్మాన సందర్భముగా మంత్రివర్యులు కీ॥శే॥ యం.ఆర్. అప్పారావుగారితో ముచ్చటిస్తున్న రాఘవశర్మగారు

# 'కవిశేఖర' శ్రీ గురుజాడ రాఘవశర్మగారి శతజయంతి ఉత్సవ సందర్భంగా సమర్పించు పద్య కుసుమాంజలి

**యం.వి.యల్. నరసింహారావు**
ఎం.ఎ., బి.ఇడి.,

కం॥ స్వాగతమో! కవి చంద్రమ!
స్వాగతమో! సంయమీంద్ర! సద్గుణ సాంద్రా!
స్వాగతమో! 'సత్కులపతీ'!
స్వాగతము "సిద్ధేశ్వరాయ! సన్నుత చరితా! 1

కం॥ ఈ సాహిత్య నికుంజసీమ సొబగౌ, ఎన్నెన్నొ పుష్పావళుల్
నాసాగ్రమ్ముల విందు సేయగను, నానారుచ్య, భోజ్యంబులై
రాసుల్వోసిరి, సాహితీ ఫలములం రారండు సేవించగన్,
ఈ సాయంత్ర సమీరముల్, మనకు హాయింగూర్చగా, చల్లగా! 2

కం॥ గురుజాడ "రాఘవేశ్వరు"
గురితింపుగ, శతజయంతి, కోరికతీరన్
జరిపింపచేరి రిచ్చట
మురిపెంబుగ, సర్వజనులు, ముచ్చట పడగన్ 3

కం॥ అమితోత్సాహముతో, ప్రసన్న మదితో, అవ్యాజ రాగంబుతో
కొమరుం, డాప్తులు, పౌత్ర వర్గము, సఖుల్, కూర్మింగొల్చు శిష్యాళియున్,
నెమరుం వేసుక, వారి జ్ఞాపకములన్, నీరాజనంబివ్వగా,
అమరం, చేసిరి, ఉత్సవంబునిట, ఆత్మానంద సోల్లాసమై 4

కం॥ గురుజాడాహ్వయు, లెందరో కలరు మీకుందెల్లు, నిష్ణాతుల్
భరతోర్విం, వివిధోద్యమంబుల, మహా ప్రజ్ఞం, ప్రతిబించుచున్
వరలెన్, "రాఘవశర్మ" గారచట, యా వంశాబ్ధి ప్రభాసోముడై
పెరిగెన్, పేర్మితొా, కీర్తి సంపదల, దీప్తిం వెల్గె, శీతాంశుడై 5

సీ॥ సాహిత్య రంగాన, సత్కృతుల్, రచియించి
'కవిశేఖరుం' డన్న ఖ్యాతి గాంచె,
స్వాతంత్ర్య సమరాన, సరిజోడుగా నిల్చి,
మాతృసేవలొకడు, మాన్యుడయ్యె

వాస్తుశాస్త్రంబునం, వర్ధిష్ణుడై నిల్చి,
పరమార్థ సేవకు, పాటుబడియె
జ్యోతిష్య శాస్త్రాన, జ్యోతిగా వెలుగొంది,
ప్రజల భవితకు మంచి బాటవేసి, 6

తే॥గీ॥ భక్తి నిష్ఠల వరలెడి భాగ్యశాలి
రాజరాజేశ్వరీ, కృపా, రక్షితుండా
వెన్న దొంగకు, మనసన్న వెన్న నిచ్చె
సద్యశోమూర్తి "రాఘవ శర్మ" గారు

కం॥ అతులిత మాధురీ ఝురుల, యద్భుతమై, యనురాగ, మొల్కగా!
వెతలను బాపి, సద్విమల వీధుల, మమ్ముల నిల్పి, రక్షగా;
స్థితిమతు డౌచు నిల్చె, కరదీపికగా, దివికేగె, యైన, మా
స్మృతి పథమందు నిల్చు కడు చేరువయై, మముగాచు, నిత్యమున్ 7

శా॥ శ్రీ పట్టాభికి, తోడుగా నిలచి, ఓర్మింజాతి సంక్షేమమున్
కాపాడంగను, 'ఆంధ్రబ్యాంకు' నట, సంకల్పించి, తత్సేవలో
ప్రాపుంగాంచిరి శర్మగారచట, ఆ బాంకె, నేడన్నిటన్
ఓ ప్రామాణిక సంస్థగా నిలచి, ఎన్నో సేవలందించెడిన్. 8

చం॥ మనసది వెన్న, మాటలొక, మారవి, కర్కశ సదృశంబులై
వినుటకు బాధ కల్గు, మరి వేడిమి తగ్గి సమీక్ష చేయగా
అనువగు మార్గమేర్పడును, ఆయన వాక్కులు అమృతంబులై
మనలను చేర్చు దగ్గరకు, మాన్యుడు "రాఘవ శర్మ" గారిలన్ 9

చం॥ అరుదుగ కల్సుకొందు మెపుడైనను, మా మధుర క్షణంబులున్,
స్థిరముగ నిల్చు, నా మదిని, చేరికయై, యనురాగ మూర్తియై
గురువయి, ఆప్తుడై, సుగుణ కోవిదుడై, ననుగారవించు, తా,
మెరుగులు దిద్దు నా కవిత మెచ్చుచు, సూచనలెన్నొ చేయుచున్ 10

(ఈ "పద్యసుమాంజలి" రచయిత శ్రీయుత ఎమ్.వి.ఎల్. నరసింహారావుగారు శ్రీకాళహస్తిలో రిటైర్డ్ హెడ్మాస్టరు. ఉత్తమ ఉపాధ్యాయుడుగా ఉన్నత పదవుల నలంకరించుటయేగాక - శేషజీవితాన్ని శ్రీ కాళహస్తీశ్వరుని సన్నిధిలో గడపనెంచి సాహిత్య, ఆధ్యాత్మిక గ్రంథ రచన చేస్తూ ధన్యజీవితాన్ని గడుపుతున్నారు)

- సం॥

****

# హితుడు, సన్నిహితుడు శ్రీ గురుజాడ

**కొమరగిరి కృష్ణమోహనరావు**
**ఎడిటర్ : శ్రీవాణి, మచిలీపట్నం**

శ్రీ కృష్ణ భక్తులు, బహు గ్రంథ రచయిత, వాస్తు, జ్యోతిశ్శాస్త్రవేత్త, జాతీయగీతముల సంకలనకర్త, ప్రముఖ గాంధేయవాది, స్వాతంత్ర్యసమరయోధులు, కీ॥శే॥ శ్రీ గురుజాడ రాఘవశర్మగారి శత జయంత్యుత్సవ సంచికను ముద్రించ సంకల్పించుకోవడం నాకెంతో ఆనందాన్ని చూకూర్చింది. ఈ ప్రత్యేక సంచిక సర్వాంగ సుందరంగా రూపుదిద్దుకోవాలని ఆశిస్తున్నాను.

శ్రీ గురుజాడవారు సహజంగా ఆశు కవి. చిన్నతనంలోనే మహాకవి చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రిగారి దర్శనమాత్రం చేతనే ఆశువుగా కవిత్వం చెప్పినారట. వీరికి పోతన కవితా గురువు. భాగవతం వీరి ఆరాధ్య గ్రంథం. పోతన కవిత్వంతో వీరు ఉత్తేజితులై ఆ ఒరవడిలోనే కవిత్వ రచన ఆరంభించినారట. ఆయన కవితాధారకు 'కల్పలత' చక్కటి ఉదాహరణ.

1977వ సం॥ నవంబరు 19వ తేదిన వచ్చిన పెను ఉప్పెనను 'కాళరాత్రి' పద్య కావ్యంగా రచించి, భావితరాలకు ఆనాటి భయంకర బీభత్స దృశ్యాలను కన్నులకు కట్టినట్లుగా వర్ణించారు. 'కాళరాత్రి' గ్రంథంలో శ్రీ గురుజాడ రాఘవశర్మగారు వ్రాసిన ఆనాటి ఒక పద్యమును చదివితే, ఆనాటి బీభత్సం ఎంతటిదో మనకు బాగా బోధపడుతుంది.

"త్రావనీరెచట లేదు, తల దాచుకొనగ
కొంపలేదు, తినగ కూడు లేదింత
ఆలించిరవాల ఆక్రందనమ్ము
దేవుడే విని, దిగి రావలె"

అని వారు ఆనాడు పడిన ఆవేదనను తలచుకుంటే ఒళ్ళు జలదరిస్తుంది.

తెలుగులో భక్తి శతకములు అనేకం కలవు. వీరు రచించిన 'వాసుదేవనామ శతకము'లో లీలామానుష విగ్రహుడైన శ్రీ కృష్ణుని నూట ఎనిమిది నామములను, ఒక్కొక్క నామమును గురించి చక్కగా వర్ణించారు. వీరు స్వాతంత్ర్యోద్యమ కాలం నుండి ఆయా సన్నివేశములకు అనుగుణంగా వందలాది పాటలు, పద్యాలు ఆశువుగా రచించినారు. వీటిలో కొన్ని 'స్వాతంత్ర్య పథం' అనే పేరుతో వెలువరించిరి. స్వాతంత్ర్య సమరంలో పాల్గొని అశువులు బాసిన ఎందరో మహనీయుల గురించి ముఖ్యంగా గరిమెళ్ళ సత్యనారాయణ, కోడేటి రంగాచార్యులు, చెఱకువాడ వెంకట నరసింహం పంతులు, తోట నరసయ్యనాయుడు మొదలగు వారిని గురించి "భారత స్వాతంత్ర్య సమర యజ్ఞం" అనే శీర్షిక క్రింద వెలువరించిరి. మరియు అనేకమంది కవుల స్వాతంత్ర్య సమర గేయాలను 'జాతీయ గీతాలు' అనే పేరుతో ఒక సంకలన గ్రంథమును కూడా వెలువరించిరి.

బందరులో ఏ సాహిత్య సభ జరిగినా వీరు పాల్గొని ఆశువుగా పద్యాలతో కంఠమెత్తి పాడి సభను రంజింపజేసేవారు. వీరు ఆంధ్రదేశంలో అనేక సన్మాలను అందుకొనినారు. శ్రీ గురుజాడ వారు వారి కవితా వైభవముతో ఆంధ్ర సంస్కృతికి రాజధానియైన మచిలీపట్నం పేరు సాహిత్య రంగంలో మరింత ఇనుమడించిం దనుటలో ఏమాత్రం అతిశయోక్తి లేదు.

1984 డిసెంబరు 9వ తేదీన 'శ్రీవాణి' సాంస్కృతిక మాసపత్రిక ఆవిష్కరణ మహోత్సవ సభలో శ్రీ గురుజాడవారు ప్రత్యేకంగా పాల్గొని ఆశువుగా పద్య రత్నాలు చదివి శ్రీవాణిని ఆశీర్వదించినారు. మా గృహంలో జరిగిన ప్రతి శుభకార్యానికి వచ్చి, మా కుటుంబ సభ్యులనందరినీ ఆశీర్వదించేవారు. 1984వ సంవత్సరం ఫిబ్రవరి 12వ తేదీన జరిగిన మా జ్యేష్ఠ పుత్రిక చి॥ స్వరాజ్యలక్ష్మి వివాహ మహోత్సవానికి ప్రత్యేకంగా విచ్చేసి గురుజాడ వారు పద్య రత్నాలతో ఆశీర్వదించడం మా పూర్వ జన్మ సుకృతంగా భావించాము.

మాకు హితుడు, సన్నిహితుడు, మా శ్రేయోభిలాషి, మాకు సదా సముచితమైన సలహాలనిస్తూ, మా కుటుంబ సభ్యులను సన్మార్గమున నడిపించిన మా ఆత్మీయుడు కీ॥శే॥ శ్రీ గురుజాడ వారి శతజయంతి మహోత్సవాలు విజయవంతంగా జరగాలని మనసారా ఆకాంక్షిస్తూ... వారి ఆత్మ శాంతికి సాయీశ్వరుని ప్రార్థిస్తున్నాను.

(ఈ వ్యాసకర్త శ్రీ కొమరగిరి కృష్ణమోహనరావు 'శ్రీవాణి' పత్రికా సంపాదకులు. బాలాజీ విద్యాలయ వ్యవస్థాపకులు. వీరు ఆంధ్రప్రదేశ్ ట్యుటోరియల్స్ & కాన్వెంట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శులు. వీరి శ్రీవాణి పత్రిక ద్వారా సత్యసాయి శతకం, సాయి చమత్కారవాణి, సాయి లీలాతరంగిణి మొదలగు రచనల ద్వారా స్వామిజీ యందు తన భక్తి ప్రపత్తులను తెలియజేయుటయేకాక, పాఠకుల హృదయాలలో స్వామియందు అత్యంత భక్తితత్పరతను ప్రవర్తింపజేసిన మహనీయులు). - సం॥



ఆకాశవాణి విజయవాడ కేంద్రం ఏర్పాటు చేసిన ముఖాముఖీ ప్రసంగంలో ప్రముఖ రచయిత శ్రీ రావూరి భరద్వాజతో శ్రీ గురుజాడ రాఘవశర్మగారు....

# నన్ను తీర్చి దిద్దిన మా తాతగారు

**గురుజాడ రాజరాజేశ్వరి**
యం.ఏ., యం.ఫిల్
హిందూ హైస్కూల్, మచిలీపట్నం

అమ్మా! శారద! తొలిజ
న్మమ్మున, నీపాదరజము, మామక ఘన శీ
ర్షమ్మున దాకఁగ జిహ్వా
గ్రమ్మున నమృతాక్షరములు కదలె! ।గదమ్మా।

అని చెప్పుకొనిన మా తాతగారు సాక్షాత్తు ఆ శారదానుగ్రహమును పొందినవారు. శ్రీ కృష్ణోపాసకులు గనుకనే వారి జిహ్వాగ్రము నుండి అమృతధార వెలువడినది. ఆ అమృతధారలో నోలలాడిన నా జన్మ పరమపావనమైనది. ఇట్టి మహోదాత్త ఋషిపుంగవుల మనుమరాలగుట నా అదృష్టము. మేము పుట్టినదాది దాదాపు ముప్పది సంవత్సరములు ఏ విధముగా మమ్ము తీర్చి దిద్దిరో, మేమింతవారమగుటకు అట్టి మహానుభావుల మనుమరాళ్లమై పుట్టుటయే.

భగవంతుని సృష్టిలో లీలలు అనంతములు. ప్రతి మనిషి పుట్టుచునే యుండును గిట్టుచునే యుండును. ఎన్నో జన్మల సంస్కార పుణ్యవశము చేతగాని మానవ జన్మ లభించుట దుర్లభమని ఆర్యోక్తి. అట్టి ఈ మానవజన్మ నెత్తిన మనము చేయవలసిన ధర్మకార్యములను చేయలేకపోయినా, కనీసము మా తాతగారి వంటి మహనీయుల జీవితమును చూచినచో, లేదా వారితో కొంతకాలము గడిపినచో మన జీవితము సార్థకత నొందును. కారణము వారుగానీ, మా బామ్మగారుగానీ నన్ను పెంచిన విధానమే అందులకు తార్కాణము.

మా తాతగారికి చాలా మంది సంతానము నష్టమై మా నాన్నగారు ఒక్కరే వారికి మగ సంతతి. వేరే ఆడ సంతతి లేని కారణముగా నన్ను అతిగారాబముగా పెంచి పెద్దచేసి నామకరణ మహోత్సవము నుండి అన్ని శుభకార్యములను పుత్రికకు చేసిన దానికంటే ఎంతో ఎక్కువగా చేసి తృప్తి పొందిరి. మా పూర్వీకుల ఇంటి ఇలవేల్పు కామేశ్వరి "తరతరంబుల నుండి తరుగని మన పాలిపంట కామేశ్వరి యింటి వేల్పు" అని వారే 'కల్పలత'లో చెప్పుకొన్నందున నాకు "రాజరాజేశ్వరి" అని పేరు పెట్టుకొనిరి. వీరి గురువులు తెనాలి వాస్తవ్యులు జొన్నలగడ్డ శివసుందరరావుగారు, భాగవతుల అన్నపూర్ణయ్య శాస్త్రులుగారలు. శివసుందరరావుగారు రాజరాజేశ్వరీ భక్తులు. వారు, వారి భార్యకూడా రాజరాజేశ్వరీ సాక్షాత్కారము పొందినవారు. వీరి దగ్గరికి తరచు మా తాతగారు వెళ్తూండేవారు. నాకు ఊహ తెలిసిన తరువాత శివసుందరరావుగారి భార్య దగ్గరికి నన్ను తీసుకొని వెళ్ళటం వలన నాకు వారి ఆశీర్వచనాలు లభించినాయి. మా తాతగారు పితృభక్తి పరాయణులు. వీరు కల్పలతలో..

కొలిచినఁ గల్గు దేవతలకున్ దయ, యా పితృదేవతావళిన్
దలచిన వంశవృద్ధియగుఁ దామర తంపరవోలె, దట్టమై
మొలిచిన వంశభూజమటు పూచిన తంగెడు భంగి మా కొలం
బెలమి వహింప 'గల్పలత' నిచ్చెద మా పితృదేవతాళికిన్". అంటారు.

శ్రీ కృష్ణుని షోడశోపచార పూజలతో అర్చించెడివారు.

"బంధ విమోచనుఁ డీశుడు
బంధింపఁ బెనంగు జనని పాటోర్చి సుహృ
ద్బంధుఁడు గావున జననీ
బంధమున, గట్టువడియెఁ బాటించి నృపా"

"భగవంతుడు ఆత్మ బంధువు. వారిపైగల ఆదరణముచేత తాను పరమాత్మయైనప్పటికిని సుహృద్భావ బంధమున కట్టుబడెను" అని భాగవతములో చెప్పబడినట్లుగా శ్రీ కృష్ణునినే తన భావనాబలముచే బంధింపచేసికొన్న వారు మా తాతగారు.

నేను తెలుగు సబ్జెక్టు తీసికొని దానితో యం.ఏ. చదువుటకు తరువాత యం.ఫిల్. చేయుటకు మా తాతగారు నన్ను ప్రోత్సహించారు. వారితో మెలగిన రోజులు చిరస్మరణీయములు. మరల ఆ రోజులు తిరిగి వస్తే బాగుంటుంది అనిపిస్తుంది. శారీరకముగా మా తాతగారు లేకపోయినా వారి ఆశీర్వచనములు వారే చెప్పినట్లుగా

కొలిచినఁ గల్గు దేవతలకున్ దయ, యా పితృదేవతావళిన్
దలచిన వంశవృద్ధియగుఁ దామర తంపరవోలె, దట్టమై
మొలిచిన వంశ భూజమట పూచిన తంగెడు భంగి మా కొలం
బెలమి వహింప..........

సర్వదా సర్వధా నిలిచి ఉన్నాయి. ఉంటాయి. మాకు మార్గోపదేశాన్ని చేస్తున్నాయి.

(ఈ వ్యాస రచయిత్రి గురుజాడ రాజరాజేశ్వరి 'కవిశేఖర' శ్రీ గురుజాడ రాఘవశర్మగారి మనుమరాలు. బి.ఏ. స్వర్ణపతక గ్రహీత, ఆంధ్రా యూనివర్సిటి యం.ఫిల్. స్వర్ణపతక గ్రహీత, ఆచార్య నాగార్జున యూనివర్సిటి.)

- సం॥

****



ఆకాశవాణి విజయవాడ కేంద్రం వారు ఏర్పాటుచేసిన ముఖాముఖి ప్రసంగంలో ప్రముఖ, కవి, పండితులు ఉషశ్రీతో..

Grams : "YESVEEPOLY" శ్రీ వెంకటేశ్వర ఎడ్యుకేషనల్ సొసైటీ (రి) ☎: 251997, 251593

# శ్రీ వరలక్ష్మి పాలిటెక్నిక్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారిచే గుర్తింపు, ఎ.ఐ.సి.టి.ఇ. న్యూ ఢిల్లీ వారిచే అనుమతి పొందిన సాంకేతిక విద్యా సంస్థ

**చిలకలపూడి, మచిలీపట్నం - 521 002.**

మంచి అనుభవం కలిగియున్న క్వాలిఫైడ్ లెక్చరర్స్‌తో విశాలమైన తరగతి గదులు, 10,000 పుస్తకములు, జర్నల్స్ కల్గియున్న విశాలమైన గ్రంథాలయము, అధునాతనమైన లేబరేటరీ, కంప్యూటర్స్ వసతులతో ఈ క్రింది కోర్సులతో నడపబడుచున్న సంస్థ

1) సివిల్ 2) మెకానికల్ 3) ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్ 4) ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ 5) ఎలక్ట్రానిక్స్ & ఇనుస్ట్రుమెంటేషన్ 6) కంప్యూటర్స్

**దింటకుర్తి అచ్యుతరావు**, గౌరవాధ్యక్షులు
**చిత్తజల్లు నాగేశ్వరరావు**, అధ్యక్షులు
**మామిడి బత్తుల సుబ్రహ్మణ్యేశ్వరరావు**, కరస్పాండెంట్
**చలమలశెట్టి సుబ్రహ్మణ్యం**, కార్యదర్శి

కమిటీ సభ్యులు : చలమలశెట్టి నాంచారయ్య, మామాడిబత్తుల రాధాకృష్ణమూర్తి, పినిశెట్టి కామేశ్వరరావు, చలమలశెట్టి పాండురంగారావు, చలమలశెట్టి నారాయణరావు, చలమలశెట్టి రామకృష్ణబాబు, పినిశెట్టి బాలకృష్ణ, వడ్డి రాధా కృష్ణమూర్తి, మామాడిబత్తుల లక్ష్మీపతి, మామాడిబత్తుల వీరాంజనేయులు, మామాడిబత్తుల వీరాస్వామి, సుంకర హరికృష్ణ ప్రసాద్, కొండపల్లి నాగవెంకట రామానుజరావు, దింటకుర్తి దేవేంద్ర వరప్రసాద్, చిత్తజల్లు శాయిప్రసాద్, చలమలశెట్టి వెంకట సుబ్బయ్య

అడ్మిషన్లు జరుగుచున్నవి

ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది

WITH BEST COMPLIMENTS FROM :

# COLOUR XEROX

- Visiting Cards
- Wedding Cards
- Invitation Cards
- Digital Creation
- Colour Brochurs
- Colour Pamplets
- Multicolor Works




All of Them Just In Half an Hour

Colour Printouts On Paper
170 Gsm Art Paper
300 Gsm Art Board
& Sticker Paper
OHP Films
Projector Slides

## FLASH PHOTOSTAT

NEAR DURGAMAHAL, PATAMATA, VIJAYAWADA - 520 010
G2, VIJAYASOWDA COMPLEX, HIGH SCHOOL ROAD
BUS STOP, VIJAYAWADA-10
PH : 2550990, 2475760, CELL : 9848121119

*With Best compliments from :*

*M. Prasada Rao*

☎ 2422081 (O)
2563614 (R)

# SRI SURESH PAPERS

*Dealers in all kinds of Paper & Boards*




**D.No. 11-41-224**
**Kandulavari Street,**
**Vijayawada - 520 001.**

# త్రివేణి

**కొండపి మురళీకృష్ణ**
ఎల్.ఐ.సి. ఉద్యోగి
మచిలీపట్నం

దేశభక్తి, ఆధ్యాత్మిక భావనాసక్తి, కవితాశక్తి ముప్పేటలుగా త్రివేణీ సంగమముగా భాసిల్లే మహోన్నత వ్యక్తిత్వం శ్రీ గురుజాడ రాఘవశర్మగారిది. దేశభక్తి, దైవభక్తి, కవిత్వ వైభవము శ్రీ శర్మగారి ప్రధాన ప్రజ్ఞా విశేషములు కాగా, వాస్తు, జ్యోతిష శాస్త్ర విషయములలో వారి ప్రతిభా విజ్ఞాన విశేషములు వారి బహుముఖ ప్రతిభావంతమైన మూర్తిమత్వానికి నిదర్శనములు.

ప్రబంధ పరమేశ్వరుడు ఎఱ్ఱయ్య వేసిన భక్తి కవితా మార్గములో పరమోన్నతిని సాధించి ఆంధ్ర సాహిత్య కేదారములో భక్తి రసమును ప్రవహింపజేసిన మహా భాగవతోత్తముడు బమ్మెర పోతనామాత్యుని కవితా గురువుగా భావించి, ఆ మార్గములోనే పురోగమించిన కవితా జీవితము శ్రీ శర్మగారిది. పోతనగారి పద్య రచనా శైలి వీరి కావ్యాలలో ప్రతిబింబించి రసజ్ఞులకు ఆహ్లాదాన్ని కలిగిస్తున్నది. సరళ సుందరమైన పద్యం రాఘవాయుధమైనది. కవి సమ్రాట్టు విశ్వనాధ వారన్నట్లు పద్యం సుకుమారంగా, మధురంగా వ్రాయడం బందరులో కవులకు వెన్నతో పెట్టిన విద్య. ఈ మార్గాన్ని శ్రీ చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రిగారు దేశానికి ప్రసాదించి వెళ్ళారు. అందుకేనేమో శ్రీ వేంకటశాస్త్రి గారిని గూర్చి ...

యే కవికైన వేంకటేశ్వరుని దలంపకే కలము సాగదల నూగదు చేతబట్టితాను వడి బళ్ళు వెట్టగ మహోదయమో తెలుగుల కొలంబునన్ అంటూ కలియుగదైవము వేంకటేశ్వర స్వామివారిని కూడా కలిపి శ్లాఘిస్తారు శ్రీ శర్మగారు.

బాలకృష్ణుని దర్శించడానికి భిక్షువు రూపములో మహా శివుడు యశోద యింటికి వచ్చిన సన్నివేశాన్ని నిసర్గ కవితా మధురంగా, భక్తిరస బంధురంగా చిత్రించారు కల్పలతలో శ్రీ రాఘవశర్మగారు.

'పాలకడలి తరంగ పన్నుండు బిడ్డ నీ
పొత్తిటను శయించు పున్నెమబ్బె
కన్నులున్న వారు గనఁగల్గు భాగ్యమ్ము
కోరి నీకుఁ గొడుకుఁ గుట్టియయ్యె',
నీలమణివోలె నీయింట దోలనూగు
బాలకుని జయించుట యె నాదుపాలి కమృత
భిక్ష మొసగుము కన్నుల విందు నేడు -

అంటూ పరమేశ్వరుడు ఆ తల్లితో బాలకృష్ణుని చూడటం కన్నుల విందు అంటున్నాడు. ఆ నీలమణిని కృష్ణుని చూడగల్గటం అమృత భిక్ష అంటున్నాడు. చక్కని ఉపమానాలతో, అలంకార సుందరంగా, భక్తి రసబంధురంగా సాగుతోంది ఆ 'సందర్శనం' అనే ఈ ఖండిక. సకల పండిత ప్రశంసా పాత్రమైన 'కల్పలత' అన్ని విశ్వ విద్యాలయాలలో పఠనీయమై రమణీయమై ఖ్యాతిని సమార్జించుకొన్నది.

ముకుందమాల, కృష్ణా వాసుదేవ ప్రభూ మకుటముగాగల శ్రీ కృష్ణ శతనామావళికి వ్యాఖ్యాన ప్రాయమైన శతకము, సువర్చలాంజనేయము

మొదలగు పద్యరచనలు వీరి ధారా సుందర పద్య నిర్మాణచాతుర్యానికి భక్తి భావమాధుర్యానికి ప్రతీకలు. దేశభక్తి భావతరంగ ప్రపుల్లమైన వీరి హృదయము బాపూజీ పట్ల ఆకర్షితమైనది. మత విద్వేషమహాగ్ని కీలలను ఆర్పడానికి శాంతి సందేశ సుధలను కురిపించడానికి గాంధీ గారు చేసిన నవకాళి యాత్రను కరుణరసాత్మక కావ్యముగా మలచి జాతి కందించారు శ్రీ శర్మగారు.

ఈ మహాత్ముని హిత బోధనెల్లవారి
హృదయములు శాంతి జెందగా హిందువులును మ
హమ్మదీయులు మరల స్నేహమ్ము తోడ
గలసి మన జొచ్చిరంత నవకాళిలోన

శాంతి, స్నేహ, సామరస్యములు మనుజ జాతిని నడిపించవలెనంచు ఆకాంక్షించారు. నవకాళి, ఒక లఘు అలఘు కావ్యము. స్వయంగా దేశభక్తి గీతములను రచించుటే కాక దేశభక్తి ప్రపూరిత బోధనాత్మక గేయములను, పద్యములను సమీకరించి, జాతీయ గీతాలు పేరిట సంకలనంచేసి వానికి వారి పరిచయ పరిమళాన్ని అందించారు శ్రీ రాఘవశర్మగారు. కవిశేఖరులై సాహిత్యాన్ని......జేసిన ఆ కీర్తిమన్మూర్తిని తలచుకొనుట ఆ కావ్యములను చదువుట యువ హృదయములకు ఒక స్ఫూర్తి కాగలదు. మధుర మార్గ నిర్దేశ లోపము కాగలదు. మహాకవి, జగద్గురువు శ్రీ శ్రీ శ్రీ సిద్ధేశ్వరానంద భారతీమహాస్వామివారి ఆశీస్సులతో యిట్లు శ్రీ గురుజాడ రాఘవశర్మగారి శత జయంత్యుత్సవము జరుపుకొనుట ముదావహం. బృందావనపుర ప్రచురణములతో సాహిత్యమును సుసంపన్నము గావించిన ఆ కవిశేఖరునికి, ఆ బహుముఖ ప్రజ్ఞాశాలికి అంజలి ఘటిస్తున్నాను.

✪✪✪✪





శ్రీ కృష్ణాయనమః

# సతీ మల్లికాంబ స్మృతి

గీ॥ వసుధ, శ్రీ రుధిరోద్గారి వత్సరమున
విమల, కార్తీక కృష్ణపక్షమున. షష్ఠి
నెలమి, స్థిరవాస రా(శ్రేషఋక్షమందు
ఉదయకాలమున, (బశాంత యోగనిద్ర
(గమ్మ; విడనాడి, తనువు, దివమ్ముఁజేరె
పుత్ర పౌత్ర, సపౌత్ర సమూహందు
భర్తృసన్నిధి, బందరు, పట్టణమున
మానినీ సాధ్వి గురుజాడ - మల్లికాంబ

శా॥ నా యర్ధాంగి వటంచు, నా కనుగు ప్రాణంబీవటంచున్, సదా
శ్రేయోమార్గము గూర్చు, సద్వ్రతములన్, సేవించి సంతృప్తి, పూ
ర్ణాయుర్ధాయము బుచ్చి, చేరితివి, నిత్యానందధామమ్ము, శ్రీ
ఛాయాదేవి వలెన్, గమించితిని, నిచ్చల్, కోరికల్ పండగా.

మ॥ అతుల ప్రాభవ పుణ్యలబ్ధఫలమౌ, యాసేతుశీతాచల
స్థిత తీర్థమ్ముల, పెక్కు దేవళములన్ సేవించి, ధన్యోరు జీ
వితమున్ బుచ్చితి, ధర్మచారిణివలెన్, వెన్వెంట; పాల్గొంటి, స
త్క్రతువౌ, పూర్ణసహస్రచంద్ర పరిపూర్ణాలోకానందమున్.

మ॥ గతమాయెన్, గతమాయె, నెన్నియని, వక్కాణింతు కష్టాల సం
గతి, యోర్మిన్ భరియించి, యించుకయు లెక్కంజేయకే, భర్తకీ
స్థితి, నెంతే సహధర్మచారిణి యనన్ జేదోడు, వాదోడు, జీ
వితమున్ బుచ్చిన, పుణ్యజీవివిగ, తృప్తిన్ దాటితీ లోకమున్.

చ॥ పెరిగితి, పుట్టినింట, మురిపెంపు కుమార్తెగ, బాల్యమందె, నా
కరము గ్రహించి, జీవిత వికాసమునొందితి, సౌఖ్యమొంది తే
యరమరలేక, జీవన రహస్యము లేరి కెఱుంగ బల్కకే
స్థిరమగు భక్తిభావన, వశీకృత బుద్ధి, పరాంబ జేరితే

శా॥ దేవీ నామ మహాత్మ్యమేమనుదు సందేహమ్ములే, దామెయే
దేవీ, శ్రీ లలితాంబ రూపమున, నెంతేగాంచు డిందంచు, శ్రీ
దేవీభక్తులు, రాఘవాన్వయ మృదూక్తిన్, లోఁదలంపన్, పరా
దేవీ సత్కృప, సద్గతిన్‌గని, విముక్తింజెంది తీలోకమున్.

శా॥ స్వాతంత్ర్యోద్యమ మందు, యిల్విడచి, సంచారమ్మునన్ నేను, ని
ర్భీతిన్ బందెలగుందునాడు, గడునోర్మిన్, లోటు గన్పట్ట నీ
కే, తృప్తిన్బడియుంటి, దైవమిక లేదే; యంచు, పెల్లాస, వి
ఖ్యాతిన్ గొంటివి. నా సతీమణియటం చాఖ్యాతియే నిల్చెగా!

ఉ॥ నా దరిజేరుచుండెడి, జనమ్ముల పోకడ, గుర్తెఱింగి, శ్ర
ద్ధాదరభాషణమ్ముల, గృహమ్మున, నిల్పగ, నేనెఱింగి, స
మ్మోదముతోడ. వారి తలపుల్, గడుఁదీర్చిన, వారు రాగ, మ
ర్యాదల బల్కరింప, విపు, డట్టి, యదృష్టములేదు, మాకికన్.

ఉ॥ లేదన, కెప్పుడున్బలుకలేకయె, నర్థికినిచ్చు, భర్తృసం
పాదననుండి; యే వెలితిమాట, కనంబడనీక, సర్దు, న
త్యాదరభాషణమ్ముల, సుధామృతమున్ వెలయించు, మంచి ము
త్తైదువ దాటిపోయినదిరా! కనిరం డని వచ్చినారికన్
లేదుగ, యట్టిపల్కు వినలేముగదా! యిక, జన్మజన్మకున్.

మ॥ అనుగుం, బెన్మిటి, సర్వసౌఖ్యములు, మర్యాదల్ గడున్గూర్ప పా
యని భక్తిన్, తనయుండు, కోడలును, సేవాయత్తులై, నిత్యమున్
మనుమల్, కూడుక, మన్మరాంధ్ర, ననుకంపన్నిల్వ బృందావన
మ్మున, తెల్విన్గనుమూసి, చేరితి, దివమ్మున్ ధన్యవౌన్! మల్లికా!

చ॥ ఎనుబది వత్సరమ్ములు, సుఖించితి, మన్మలు, మన్మరాంధ్ర నీ
వనువుగఁబెంప, వర్ధిలిరి, హాయిగ, నీ మృదువాగ్విలాసముల్
మనముల వీడ, కీ, విడిన, మంచిదనమ్మె తలంత్రు, భూరి, దీ
వనల, ననుగ్రహింపు, మెడబాటు, సహింపని వీరినందఱిన్.

మ॥ కలరమ్మా! కలరమ్మ! నా కిటునటుల్ కాగల్గు వారెందఱో
కల రాత్మీయులు, ప్రాణనాథునకు, లెక్కల్లేని పెద్దల్; మహో
జ్జ్వల కీర్తిన్ మనువారటంచు, దమి, సంభాషించు, నీ విప్పుడా
కల వారందరు గాంచ వచ్చిరరుగో! కన్విప్ప వొక్కింతయున్
బలుకన్నేరవు, వేరే లోకము, గమింపన్బోయితే! మల్లికా!

ఓం శాంతిః శాంతిః శాంతిః ఓ తత్సత్.

**మచిలీపట్టణము**

**ది. 5-12-1983**

**మా తల్లిగారు శ్రీమతి మల్లిఖార్జునమ్మగారు ది. 5-12-1983 సం॥న దివంగతులైరి. ఆనాటి మా నాయనగారి పూర్వ స్మృతియే పద్యావళిగా మాకు దివ్య స్మృతియై నిలచినది. - సం॥**

# Centenary of KAVI SEKHARA : A Homage

May the All -Pervasive Goddess of Intelligence, Mother of all Arts and Learning, Who is favorably disposed and ever delighting in us. Visit us , dwell in us and grace us with Her Divine Presence. _ *Mahanarayana Upanishad.* I am very happy to be associated with the Centenary celebrations planned to pay homage to *Kavi Sekhara* on 20th June 2004 at Masulipatam, District Head Quarters of *Krishna. When* I received a message relayed by Rohini Phaneendra Oruganti that the Chiranjeevi of Guruzada wished that an article to be contributed to the Centenary Memorial Volume being planned on June 20th 2004, I deemed this as an honour bestowed on me . There are a couple of reasons for me to feel that way about the venerable departed soul in Higher realms. One was the familiar bonding connection and the second being the reverence to the Astrologer-Poet-Freedom Fighter for Indian Independence.

Our younger brother (Late Nata Raja) was the classmate of Shri Durga Prasad Guruzada while his daugher was the classmate of our youngest sister (Rohini ). Let me now try to tell the way I happened to have my maiden meeting with *Kavi Sekhara* way back in November 1956. It is an Unposted letter that I utilize for the narration! (There is a title that has been authored by Tripuraneni Gopichand as *" Postu Cheyani Uttaralu"!* The parallelism is only to the title of the Publication and not contents!!) ———————————
— UTPALA MAALA PUTTITHI NE SARASWATHIKI BOLPUGA BOOJALU CEYUNAADU; MEE PUTTUKAYUN MANOHARAMU BOOTACHARITRA MATANCHU VINTI ; MEE PATTUNA NUNDE SAARADAYU BHAKTHIGA DECHHITHI BREMA PUSHPAMUL BITTUGA NAADARINCHI KURIPIMPUDI BREMA RASAMBU NAA PAYIN. *Kavi Sekhraa*! NAMASKAARAMULU! EE ROJU DEVI NAVA RAATRAMULALO TRIRATRAMULU MOOLA NAKSHATRAMU THO MODALAI KALASA STHAAPANA CHESI POOJINCHEDI SRI SARASWATI POOJA AARAMBHAMU. There is a letter in our house kept in the iron safe at our ancestral home 8/371, Godugupet, Masulipatam, Krishna District . (This iron safe was received from our Pedda Attayya Bala Tripura Sundari at a notional cost as a token of love to her puttillu and the youngest brother/our father Shri Somasundaram). The above post card was written by our maternal grand father Sri Kunisi Venkatasubbiah garu and reproduced : ................ My dear Somasundaram, Lord Venkateswara blessed you with a male child on Sunday 14.10.'34 at 8:45 am................ .......... EE VIVARAMULU MEEKU CHEPPINATLAINA —AMMA PUTILLU MENA MAAMA KU CHEPPINA SAAMETHA NATLUGU NEMO! (The horoscope has been erected and recorded in one of your ledger note books and the page number

200!) Although you are such a good friend of our father since Non-cooperation Movement days in 1921 or so, my first contact with you was only on 19th November 1956. It was on that day at the instance of our "Nannai" (father), I came to you to take your advice regarding my interview trip to Dehra Dun for selection as Indian Air Force (IAF) Pilot Officer(Signals Branch). Even though it was my first meeting with you , you spoke to me in your characteristic affectionate way —it looked to me as though you were knowing me from ages! You have taken down the details of birth : Date, and place of birthTime. Then you took about twenty minutes to cast the horoscope and observed that the time of birth noted has to be very accurate as ascendent (LAGNA) is just at the junction of two Zodiacs Libra(T.L.C.) and Scorpio (Vrischika). Then you came out with your own way of confirming the Lagna on the basis of father's position (PITRU STHAANA)! You fixed it as VRISCHIKA and gave the valid reason for such fixing (SPHUTAM) was THE NAME . You remarked SOMUDU SUNDARUDU KUUDA!! I was pleasantly surprised when you started reeling off one after the other, even minutest details about myself —having studied the horoscope for a few minutes. I was completely swept off my feet when you started giving such details about my (would-be) spouse, her parents and their sojourn abroad—and what not ! It was a marvel for me —as I have NOT come to consult about the alliance aspect! I ventured after a little while, that you may be endowed with intution as you are an UPAASAKA. But you emphatically denied such diviation powers but instead told me that this horoscopy is something like a chemical balance (Meteller?) which can weigh up to microgram or less—depending upon the interest of the scientific observer. You added that the accuracy can be increased to any decimal place by the skilful person studying the subject! True it was that Kamala Akkayya (ie., Mrs Vivekananda) sent the horoscope copy of Lalita (Tripura Sundari) —after keeping it in POOJA during DEVI NAVA RATRI . (At that time she did not know I was born on Sri Saraswati Pooja day; her veneration for the mother-in-law , Bala Tripura Sundari, who was herself having DEVI UPAASANA and performing DEVI NAVA RATRI with devotional fervour and who was responsible for Lalita's name , probably prompted her to do so). As my mission of my visit was to find out whether it was worthwhile to go to Dehra Dun for an interview extending over four full days (taking leave for nine days from Hindu College where I was working after M.Sc) I was not interested in the compatibility studies . You had advised me to go for the interview and take a chance! The interview was on 26th November - 30th November '56 and on all days continually evaluation will be done personality-wise by officers including a Psychologist. I tried for a postponement for the interview so that I can go during the next vacation in December so that I do not have to apply for a long leave of nine days continuously. But I did not receive anty response. Our beloved father came from Andhra Insurance Office (ADDALA MEDA) to see me off by the train that leaves at 2-05 pm to Mysore. Just as I boarded the train at Railway station (which was so close to your



home BRINDAVANAM ) and as it was heading towards the next station Chilakalapudi(Abode of Lord PANDURANGA VITHAL) I could see your terrace . Those who were selected will be escorted by the Squadron Leader of IAF and I was not one amongst them. So the result was known when I travelled to take the train at Dehra Dun to New Delhi! To view the result of selection in retrospect, it is somewhat amusing now. I have missed the selection , by a very narrow margin (of 3 marks) —this is what I have come to know when I returned to New Delhi on my way back. One Shri KGK Sastri(brother of Sri Kota Kamananda Sastri, LIC Divisional Office) hosted me at Karolbagh . Sri KGK had been extremely nice to me as he was knowing me as a student in Hindu College when he was Demonstrator in Physics. He took me to his Father-in-law (Shri Kundurti Iswara Dutt, famous journalist close to Prime Minister Nehru and Editor of Modern Review) . We were waiting when a neighbour(Telugu person) dropped in to meet Shri Dutt. He was PA(Personal Assistant) to Chief Air Marshall and is at Army Head Quarters, New Delhi. As I was introduced to him by Sri KGK, the visitor said thad he happened to see my file that was returned from Dehra Dun. It appears that I was pulled down by the President of Services Selection Board in the last and final interview. I thought that I had fared well; but, it seems, I did not fit in their regimentation code. The final question that the President asked me was this: "What is your opinion about states in India being reorganised on linguistic basis according to States Reorganization Report?" I immediately answered : "I am afraid it will lead to Balkanisation of the Country. Once you accept the idea that language as the basis on which borders can be delineated, then it will raise barriers between people. Further vivisection will occur by people who clamour for a unit of their own based on dialect—even though language is the same. For instance, Uttar Pradesh (UP) Hindi may be different from Bhojpuri(Rajasthani) Hindi. Such instances can be multiplied and it will be a great blow for emotional and National Integration" Then the President asked "What is the date today?" I repled "30th November 1956". He put another question: "When did Andhra Pradesh come into being?" I said : "1st November 1956". He concluded the interview " The states reorganisation is an accomplished fact now and you are critical about this". When I tried to respond by saying that I was asked my opinion , he told me that the interview was over! So I left the room on this note and almost knew the result then and there.

With best regards,

Yours respectfully,

Gurunadham G

****

# భక్తి తత్పరుడు గురుజాడ

**కారుమూరి రాజేంద్రప్రసాద్**
**అధ్యక్షులు, భారతీయ సాహిత్య పరిషత్**
**మచిలీపట్నం**

శారదాకృపా కటాక్షంతో సహజమైన కవితాధారను భగవదర్పితం కావించటానికి శ్రీ గురుజాడ రాఘవశర్మగారు 'శ్రీ వాసుదేవ నామ శతకము', 'ముకుందమాల', 'శ్రీ లక్ష్మీ దివ్యగుణ వైశిష్ట్యము', 'అంజలి' మొదలైన గ్రంథాలను రచించారు. 'కృష్ణా వాసు దేవ ప్రభూ! అనే మకుటం వ్రాసిన శ్రీ వాసుదేవనామ శతకం భక్తిభావ పూర్ణ ఛందోగానమై ఆర్తుల హృదయంలో అమృతం కురిపించి మానసిక ప్రశాంతిని కల్గించి ఆనందంబున నింపుతుంది. ఒక్కొక్క పద్యంలో శ్రీ కృష్ణాష్టోత్తర శత నామాలలోని ఒక్కొక్క నామానికి అర్థం సంఘటించి తెలుపుతూ వ్రాయబడిన గ్రంథరాజం ఈ శతకం. ఈ శ్రీ కృష్ణాష్టోత్తర శతనామాలకు వ్రాయబడిన వ్యాఖ్యానం వ్యర్థ పదాలు లేకుండా మృదు మధురంగా కదళీపాకంలో వ్రాయబడిన ఈ శతకం పండిత పామరులను కూడా అలరిస్తోంది. పోతనగారు "పలికెడిది భాగవతమట... పలికించెడు వాడు రామభద్రుండట.... అని చెప్పినట్లుగా శ్రీ శర్మగారు, శ్రీ వాసుదేవనామశతక ప్రార్థనలో...

పదియేండ్లాయెఁగదయ్య నీవిదియునన్ బల్కించి, యీ నాఁటి కి
య్యది నీపేర జగాన, వెల్వడఁగ జేయంగల్గి తీవంచు నెం
చెద, నీచేతకుఁ దృప్తిఁజెందెద భవచ్చిత్తమ్ము, నాభాగ్య, మె
య్యది, నీ గీచిన గీటు దాఁటునిలఁ గృష్ణా! వాసుదేవప్రభూ

అని చెప్పుకొనటం వారి వినమ్రతకు, భక్తి తత్పరతకు తార్కాణం. పోతన 'అల కర్ణాట కిరాత కీచకుల' నమ్మ త్రిశుద్ధిగ నమ్ము భారతీ యని నుడివినట్లుగా శ్రీ గురుజాడవారు వారి భావం ఇలా తెలిపారు.

"ఒక యేగానికొ పేరు పెంపెనఁగగానో కోరిమందాత్ములై
యొక సామాన్యుని కంకితంబిడఁగ నుద్యోగింతురే, కావ్య క
న్యకలన్ గొందఱు, వారు నిన్దెలియరయ్యా వాంఛితార్థ ప్రదా
యకుఁగా మోక్షపద ప్రదాతవుగఁ గృష్ణా! వాసుదేవ ప్రభూ."

ఈ విధముగా కావ్య కన్యకను సామాన్యులకు అంకితమయ్యేలా శారదారాధన గావించిన శర్మగారు ఆదర్శప్రాయులు. వారి కృతుల ద్వారా వారు అమరజీవులు. తెలుగు సాహిత్య వినీలాకాశంలో గురుజాడ ఒక ధృవతార.

❋❋❋❋

# స్వాతంత్ర్య సమరగేయ సాహిత్య సంకలనం

**ప్రజా రథం 10 ఏప్రియల్ 1970**

భారత స్వాతంత్ర్య సమరంలో దూకి రక్తాన్ని ఉరుకులెత్తించే తన గేయాలతో, ఇతరుల గేయాలతో ప్రజానీకాన్ని ఉద్రేకపఱచి, మాతృ చరణోన్ముఖుల్ని చేయజాలిన ప్రముఖ దేశభక్తులు, కవులు అయిన శ్రీ గురుజాడ రాఘవశర్మగారితో 'ప్రజారథం' ప్రత్యేక విలేఖరి ఇంటర్వ్యూ.

ప్ర॥ **మీరు "జాతీయ గీతములు" అని ఒక గ్రంథం ప్రచురించ బోతున్నారట. దాని వివరాలు చెప్పుతారా శర్మగారూ!**

జ॥ అవును... ప్రస్తుతం ఆ పనిలోనే ఉన్నా.... లోకోత్తర పురుషుడైన మహాత్మా గాంధీ ఆరంభించిన అసహాయోద్యమం నాటి నుంచి, జాతీయ, అహింసా సమరంలో ప్రజల నుత్తేజపరచి, ఉద్బోదించిన మహాకవుల గేయాలు, పద్యాలు స్వీకరించి "జాతీయ గేయములు" అను పేర ప్రచురించడానికి కృషి చేస్తున్నాను. అంటే 1921 నుంచి 1947 వరకూ కవులు రచించిన జాతీయగీతాలు, పద్యాలు ఇందులో చేర్చాలని నా అభిమతం.

ప్ర॥ **చాలా గొప్ప కార్యం ప్రారంభించారు. దీనికి చాలా కృషి అవసరం. దీనికి మీరు పూనుకోవడం గర్వించ తగిన విషయం. ఎంత పుస్తకం అవుతుందనుకుంటున్నారు?**

జ॥ ఇంత అని ఇప్పుడు చెప్పడానికి వీలులేదు. ఇంకా రచనలు సేకరిస్తున్నాను. ఎన్ని లభ్యమవుతాయో తెలియదు. వెయ్యి పేజీలకు మాత్రం తక్కువ వుండదు...

ప్ర॥ **మీ స్వంత ప్రచురణల క్రిందే వేస్తారా?**

జ॥ అవును... నేను 'బృందావన ప్రచురణలు' అనే పేరుతో కొన్ని ప్రచురణలు వెలికి తెచ్చాను. ఈ గ్రంథం కూడా ఆ పేరుతోనే వెయ్యాలని నా సంకల్పం.

ప్ర॥ **ఇంత వరకుమీరు చేసిన కృషి కొంచెం చెపుతారా?**

జ॥ దాదాపుగా అన్ని రచనలు సేకరించా ననుకొంటున్నాను. కాని నా భోగట్టాకు అందని రచనలు చాలా వుండవచ్చు. వాటి కోసం విజ్ఞప్తులు ప్రకటించాను. వీలైనంత మంచివి స్వయంగా వెళ్ళిచూశాను. కొన్ని వందల మందితో ఉత్తరప్రత్యుత్తరాలు నడిపాను. గత కొద్ది మాసాలుగా ప్రతిరోజూ ఇరవై ఉత్తరాల చొప్పున ఎవరి సహాయం లేకుండా నేనే వ్రాస్తున్నాను. వీలైనన్ని చోట్లకు వెళ్ళివచ్చాను.

ప్ర॥ **ఇది బృహత్కార్యక్రమం. మీరు ఒక్కరుగా నిలిచి సాధించడంలో ఎంతో ప్రత్యేకత ఉంది. మహాత్మా గాంధీ మీదా, మాతృదేశం మీదా, మీకు అనాదిగాగల అకుంఠితభక్తి విశ్వాసాలే మీకీనాడు యింతశక్తి నిస్తున్నాయను కొంటాను. మీ వయస్సెంత శర్మగారూ!**

జ॥ ఏళ్ళమాట అడుగుతున్నారా! ఏడుపదులు దాటాయి. 1921 నుంచి జాతీయోద్యమంలో చేరాను. అప్పటి నుంచీ జాతీయ గీతాలు ప్రచారం చేయడం ప్రారంభించాను. అనేకసార్లు జైళ్లల్లో ప్రవేశించాను. మొదటి నుంచి సారస్వత సేవమీద ఎంతో మక్కువ ఏర్పడింది. తర్వాత జ్యోతిష్యశాస్త్రంలో అనుభవం గడించాను. భక్తి రస ప్రధానమైన గ్రంథాలు వ్రాశాను. అనేక సభలలో సన్మానాలు పొందాను. ఇప్పుడు నా అనుభవాన్ని పురస్కరించుకొని ఈ జాతీయ సారస్వత అన్వేషణకు పూనుకొన్నాను.

ప్ర॥ **వీటి విషయంలో మీరిదివరకే చాలా ప్రచారం చేశారు. కాంగ్రెస్ సభల్లో మీరు ఎలుగెత్తి జాతీయ గీతాలుపాడి, సభికులనుప్పొంగచేయడం వేలవేలసార్లు విన్నాను. మీకు, ఆ రచనలకూ గొప్ప అవినాభావ సంబంధం ఉంది. మీకిలాంటి అభిలాష కలగడం తెలుగుదేశానికి ఎంతోమేలు అనిపిస్తోంది. మీరు ఈ గేయాలు సంపాదించడానికి పర్యటన కూడా చేశారా?**

జ॥ ఆంధ్రప్రాంతంలో చాలా మంది కవుల్ని కలుసుకొన్నాను. చాలా గ్రంధాలయాలకు వెళ్ళాను. మారుమూలల పడి వున్న వాటిని కూడా కొన్నిటిని సంపాదించానని చెప్పడానికి ఎంతో గర్వపడుతున్నాను. అన్నిటికంటె ఆశ్చర్యకరమైన విషయమేమంటే – అచ్చుపడకుండా పాత కాగితాల కట్టలలో పడివున్న గేయాలు, పద్యాలు కొన్నిటిని సేకరించాను. కొందరు రచయితలు వద్ద వారు వ్రాసిన ప్రతులు లేవు. అసలు వ్రాసామనే విషయం కూడా కొంతమంది మరచిపోయారు. అలాంటి వారు నేను కోరగానే జ్ఞాపకం చేసుకొని వ్రాసి ఇచ్చారు. ఆ విధంగా స్మృతి గర్భంలో పడిపోయిన వాటిని కూడా కొన్నింటిని బయటకు తీయడం జరిగింది.

ప్ర॥ **చాలా గొప్పసేవ చేస్తున్నారు శర్మగారూ! మీరు చెప్పిన దానినిబట్టి చూస్తే ఇంకా చాలా గేయాలు, పద్యాలు అజ్ఞాతంగా వుండి వుంటాయి. వాటికోసం మీరు పత్రికలలో విజ్ఞప్తులు చేయడం అవసరం.**

జ॥ చేస్తున్నాను. కరపత్రాలు కూడా వేశాను చాలా. మీ "ప్రజారథం" ద్వారా కూడా కొంత ప్రచారం జరుగుతుంది కదా!.... నాకు అందినవాటి నన్నిటినీ సంచికలో ప్రచురించడానికి శాయశక్తులా కృషి చేస్తాను.

ప్ర॥ **తప్పకుండా! ఇంకా మీరు చేయవలసిన కృషి ఏమిటి శర్మగారూ!**

జ॥ ఇటీవల హైదరాబాదు వెళ్ళి శ్రీయుతులు దేవులపల్లి రామానుజరావు, దాశరధి, కేశవ పంతులు లక్ష్మీనరసింహశాస్త్రి, కోదాడ నారాయణరావు ప్రభృతులను కలుసుకొని, తెలంగాణా రచయితల రచనలకోసం కొంత భోగట్టా సంపాదించాను. దాని ప్రకారం అక్కడ రచయితలను కూడా కలుసుకోవాలి.

ప్ర॥ **రచయితల ఫోటోలు ప్రచురించదలచారా?**

జ॥ ప్రచురిస్తే బాగానే వుంటుంది. కాని కొంత వ్యయ ప్రయాసలతో కూడినపని. ఎంతవరకు సాగుతుందో చెప్పలేను.

**ప్ర॥ గరిమెళ్ళ సత్యనారాయణగారి వంటి ప్రఖ్యాత రచయితల ఫోటోలన్నా కొన్ని ప్రచురించండి. వారు చిరస్మరణీయులు.**

జ॥ ప్రయత్నిస్తాను.

**ప్ర॥ మరి, శర్మగారు, మీరు చెప్పిన పర్యటనలకూ, విజ్ఞప్తులకూ, ఉత్తర ప్రత్యుత్తరాలకూ ఇప్పటికే చాలా సొమ్ము వ్యయమై వుంటుంది. తర్వాత గ్రంథాన్ని బయటకు తేవడానికి చాలా సొమ్ము కావాలి. మరి దీనికి మీరేమైనా ప్లాను వేసుకొన్నారా?**

జ॥ ఏమి లేదు........ అంతా ఈశ్వరేచ్ఛ – నాలో ఇలాంటి కృషి చేయాలనే భావం ఏర్పడింది. కార్యరంగంలోకి దుమికాను. ఇంత వరకూ కొంత విజయం సాధించాను. ముందు కూడా ఇదే విధంగా జరుగుతుందనే విశ్వాసం నాకు వుంది. నా ఆవేశాన్ని పద్యాలుగా మార్చాను. ఒకటి వినండి.

విమల విఖ్యాత కవుల గేయముల నుండి
ఏర్చి కూర్చినయట్టి ప్రత్యేక గేయ
ముల సమర్పింతు సద్భక్తి పూర్వకముగ
పొందుగా మాతృ పాదార విందములకు

**ప్ర॥ చాలా బాగుంది శర్మగారూ! మీ కృషికి జోహార్లు. మీకు వ్రాయదలచిన వారు – శ్రీ గురుజాడ రాఘవశర్మగారు, బృందావన ప్రచురణలు, భాస్కరపురం, మచిలీపట్నం అంటే సరిపోతుంది కదా!**

జ॥ ఆ! సరిపోతుంది... నేను సేకరించిన గేయాలలో నుంచి ఒక విచిత్రమైన విషయం బైటపడింది.

**ప్ర॥ ఏమిటది శర్మగారూ!**

జ॥ ఆ రోజుల్లో భోగంమేళాలంటూ వుండేవికదూ! స్వాతంత్ర్య సమర సమయంలో ఆ బృందాల్లో కొందరు జావళీలు వగైరాలు పాడటం మానివేసి వారితాళాలకు, నాట్యానికి సరిపోయేటట్లు దేశభక్తి గేయాలు వ్రాయించుకొని పాడటం మొదలు పెట్టారు.... అలాంటివి కూడా సేకరించాను.

**విలేఖరి : మీ కృషి చాలా ప్రశంసనీయం.**

**(ఈ ఇంటర్వ్యూలో శ్రీ శర్మగారు 'జాతీయ గీతములు' గ్రంథాన్ని తానే స్వయముగా బృందావన ప్రచురణముల క్రింద ప్రచురిస్తానని చెప్పియున్నారు. కాని గ్రంథ సంకలనం పూర్తయిన తరువాత కీ॥శే॥ బెజవాడ గోపాలరెడ్డిగారు ఆంధ్ర సారస్వత పరిషత్తుకి అధ్యక్షులు. ఈ సంకలనాన్ని చూచి, కృషికి మెచ్చి ఆంధ్ర సారస్వత పరిషత్తులో వారే ప్రచురిస్తామని వాగ్దానమొనర్చి, శ్రీ శర్మగారికి సన్మానము చేసి పరిషత్తువారే సంకలన గ్రంథాన్ని ప్రచురించారు.)**

✡✡✡✡



# స్వాతంత్ర్య సమరవీర ఆవేశ కవితాధీర గురుజాడ రాఘవశర్మ

శ్రీ గురుజాడ రాఘవశర్మగారు వెనకటి తరము స్వాతంత్ర్య సమరయోధులలో ఒకరు. ఆ రోజుల్లో వారి పాటలూ, పద్యాలు, సత్యాగ్రహయోధులకు ఎంతో స్ఫూర్తి నిచ్చేవి. ఎనభై యేళ్ల వయస్సులో కూడా ఎంతో ఉత్సాహంతో ఉరకలు వేస్తూ కవిత్వం రచించే ఆయనను చూస్తుంటే నలభై యేళ్ల, యాభై యేళ్ల క్రింద రచనలతో వచ్చిన కీర్తి తొడుగును ఈడ్చుకొనిపోయే కొందరు పెద్దలు గుర్తుకు వచ్చారు. వాటి స్వాతంత్ర్య సమర ప్రభావానికి ఉత్తేజితులై కవిత్వం పలికినట్లే నేటి సమాజంలో జరుగుతున్న సంఘటనలకు కూడా ఖేదమోదాలు చెందుతూ ఆయన లేఖిని కదులుతూనే ఉంది. మొన్నటి ఉప్పెనకూ, తుఫానుకూ శోకించిన ఆయన హృదయం శ్లోకమై కరిగి ప్రవహించింది. సహజంగా కృష్ణ భక్తుడాయన. ఇంటికి 'బృందావనం' అని పేరు పెట్టుకొన్నాడు. నాటి సత్యాగ్రహాలలో ఉప్పు తయారు చేసినందుకు కారాగారశిక్ష పడింది. మేజిస్ట్రేటుతో కూడా పాటలతోనే సమాధానాలు చెప్పిన ఆశు కవి గురుజాడ వారు. చిన్నతనంలో మహాకవి చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రిగారి దర్శనమాత్రంచేతనే కవిత చెప్పిన సహజకవి వీరు. కొన్నాళ్ళు వెణుతురుమిల్లి సత్యనారాయణగారితో కలిసి జంట కవిత్వం చెప్పారు. లలిత కలోపాసకులై ఆంధ్రనాటక రంగంలో ఆంధ్ర సభ మొదలగు పేరెక్కిన సంస్థల ప్రదర్శనలలో నటునిగా మన్నన పొందారు.

మరొక విశేషం జ్యోతిషంలో గురుజాడవారు గొప్ప పండితులు. కొన్ని వేల జాతకాలు పరిశీలించి ఫలితాలు చెప్పిన మేధావి.

పట్టాభి సీతారామయ్యగారు జైలులో ఉన్నప్పుడొకసారి వీరు '1931 జనవరి ఒకటవ తేదీ మీరు విడుదల అవుతారని' చెప్పారు. మామూలుగా ఆ తేదీ విడుదల తేదీ కాదు. కాని గురుజాడవారు చెప్పినట్లే జరిగినది. దాంతో ఆశ్చర్యపడి పట్టాభిగారు ఢిల్లీ నుంచి వచ్చే న్యూ లైఫ్ అనే పత్రికలో వీరిని గురించి పెద్ద వ్యాసం వ్రాశారు.

ఆచార్య శ్రీ పింగళి లక్ష్మీకాంతంగారు వీరిని గురించి పలుకుతూ 'పోతన భక్తితోపాటు ఆయన పలుకుబడులు కూడా శర్మకు అబ్బినవి. భక్తితో కవితను సార్థకముచేసికొన్న చరితార్థుడు ధన్యజీవి మా రాఘవశర్మ' అన్నారు.

దేశమంతా తిరిగి జాతీయ గీతాలు సేకరించి ఒక బృహత్సంకలనంగా ప్రకటించిన వీరిని ప్రశంసిస్తూ విశ్వనాథవారు 'ఈ పని పరదేశములలో నయినచో శిరసావహింపబడెడిది. ఒక వాల్టేరు, ఒక కార్లైలు, ఒక గోర్కీ చేసిన పనుల వంటి పనిగా దీనిని పరిగణించెడివారు' అని పలికారు. ఆ రోజుల్లో జాతీయతా ప్రాణవాయువును పీల్చిన అనేక మంది యువకుల్లో రాఘవశర్మగారొకరని, అప్పటి ఉద్యమాలతో ప్రత్యక్ష సంబంధం కలిగినవారనీ ఈ సంకలన సందర్భంగా ఎంతో మెచ్చుకుంటూ బెజవాడ గోపాలరెడ్డిగారు వ్రాశారు. ఆంధ్ర విశ్వవిద్యాలయోపాధ్యక్షులు ఎం. ఆర్. అప్పారావుగారు వీరిని 20వ శతాబ్దపు పోతనగా, ఎంతసేపైనా మొదలుపెట్టిన తర్వాత విడిచిపెట్టకుండా చదివించే

కవితతో ప్రజలను ఉద్రూతలూపే కవివర్యునిగా సంభావించారు.

కాటూరి వెంకటేశ్వరరావుగారు స్వదస్తూరీతో వీరిని గురించి వ్రాసిన ఉత్తరం ఒకటి చదివాను. అద్భుతంగా ఉందది. అందులోని కొన్ని వాక్యాలు చూడండి :

"రాఘవశర్మ నిత్య సంతుష్టుడు. కష్ట పరంపరలను లక్ష్యం చేయక ప్రతికూల విధిని నిందింపక ఆత్మను రక్షించుకుంటున్న ఆస్తికుడతను. ఎప్పుడూ ఒకరి కష్ట సుఖాలను విచారించుటే కాని తన యిబ్బందులను గూర్చి అతను చెప్పుకోవడం ఎరుగను. పితృభక్తిని, గురుభక్తిని, దైవభక్తిని, దేశభక్తినీ అతడెన్నడూ ఏమరి ఎరుగడు. అతని పాటలూ, పద్యాలు, గ్రంథాలు ఏదో ఒక భక్తిని ఎప్పుడూ చెపుతూ ఉంటవి. అతను భక్త కవి. కనుకనే పోతన కవనాన్ని ఒరవడిగా పెట్టుకొన్నాడు. అతని రచనలందు భావాన్ని, మాటలను మించి పరుగులు తీస్తుందాతని భక్త్యావేశం.

"అతని కలుపుగోలుతనం, నలుగురికీ తలలో నాలుకగా సంచరించే ఆప్యాయత, పరోపకార ప్రవణత, మనసారా ప్రేమించి నోరారా పలుకరించటం వీటిన్నిటిని మించి స్ఫాటిక స్వచ్ఛమైన హృదయ నైర్మల్యం శర్మను అందరికీ పరమాప్తుని చేసినవి.

స్వయం కృషితో అతనెన్నో విద్యలను సంపాదించాడు. వీటినన్నిటినీ పరుల కోసం ధారాళంగా ఉపయోగించారు. అతని సహాయాన్ని అడుగనివానిది దోషం. అతనిది యథాలాభ సంతుష్టి. ఆశలకు, ఆర్భాటాలకు పోడు. అల్ప సంతోషి అన్నా తప్పు లేదు. అతను నిరంతర కర్మశీలియైన నైష్ఠికుడు. అతని భక్తి కర్మ జ్ఞాన పరిపుష్టమైనది"

అంతటి విశిష్ట వ్యక్తిత్వం రాఘవశర్మగారిది. ఒకనాటి ప్రశాంతవేళ మేమిద్దరమూ కూర్చుని మాట్లాడుతుండగా నేను ప్రశ్నలడగటమూ, వారు సమాధానాలు చెప్పటమూ కాసేపు జరిగింది.

**ప్ర॥ శర్మగారూ మీ కవిత్వానికి ఎవరివల్ల ఎక్కువగా ఉత్తేజం కలిగింది?**

స॥ మహాకవి పోతనవల్ల.

శ్రీకౌండిన్యస గోత్రుడ<br>
శ్రీకృష్ణ పదారవిందసేవకుడ బుధ<br>
శ్లోకుండు పోతరాజమ<br>
హాకవి చరణా శ్రయుడనయా రాఘవుడన్.

**ప్ర॥ చాలా బాగుంది. పోతన భాగవతం మీ హృదయానికి నచ్చిన రచన అన్నమాట.**

స॥ అన్నమాటేమిటి – ఉన్నమాట.

భాగవతమె వేదపరమార్థము నాకు<br>
భాగవతులె నాకు పరమగురువులు<br>
భాగవతపు వేల్పు పరగ నా యిలవేల్పు<br>
భాగవత పదంబు పరమ పదము

**ప్ర॥ ఈ ఇరవైయవ శతాబ్ద ప్రథమార్థం మనజాతి చరిత్రలో ఒక మహా తపోవేళ కదా. ఆ కాలపు మహామహులను గురించి మీరెలా భావించారు?**

స॥ నిజం, ఆ దృష్టితో అదృష్టవంతుణ్ణి. బందరు స్వర్ణయుగంలా భాసించిన కాలంలో నేనూ ఒకడిగా ఉండగలిగాను. సర్వజీవులను ఉత్తేజపరచిన కాలమది. కవితా రంగంలో చెళ్ళపిళ్ళవారు వెన్నెలలు కురిపించిన వేళలవి. రాజకీయరంగంలో పట్టాభి, కోపల్లె, ముట్నూరి, చెఱుకువాడ, కౌతా శ్రీరామశాస్త్రి గార్ల సాహచర్యభాగ్యం పొందాను. ఇటు సారస్వత రంగంలో పింగళి, కాటూరి, విశ్వనాథ ప్రభృతులతో కలిసి మెలిసి సంచరించాను.

ప్ర॥ మీ రచనల వివరాలు కొన్ని చెప్పండి.

స॥ శ్రీకృష్ణ అష్టోత్తర శతనామ వ్యాఖ్యగా శ్రీవాసుదేవనామ శతకం రచించాను. కులశేఖరాళ్వారుల ముకుంద మాల తెనుగు పద్యాలలోకి అనువదించాను. శ్రీలక్ష్మీ దివ్యగుణ వైశిష్ట్యము ఒక స్తుతి గ్రంథం. అంజలి అనేది కామకోటి మహాస్వాముల మహిమా ప్రతిపాదక గ్రంథము. కల్పలత కావ్యం ఖండికల సంపుటి. దానిని భగవదర్పణం చేస్తూ ఇట్లా అన్నాను.

గత జన్మంబున నీ అనుగ్రహము కల్గన్ లబ్ధమో యేమొగీ
ష్పతివై శారదవై సహస్ర ముఖివై భాషింప ఆనందరాజి
తమౌ జీవిత కల్పవల్లి చిగురించెన్ పూచె నిండార శా
శ్వత కల్పలతా ప్రసూనములు దేవా! నీవ చేకొమ్మివే!

ఈ గ్రంథాలలో కొన్ని విశ్వవిద్యాలయాలచేత పాఠ్య గ్రంథాలుగా గ్రహింపబడినవి. ఇవి కాక కొన్ని వందల పాటలూ, పద్యాలు స్వాతంత్ర్యోద్యమ కాలంనుంచి రచించినవి ఉన్నవి. అందులో కొన్ని 'స్వాతంత్ర్యపథం' అన్న సంపుటిలో ప్రచురించాను. 30 జిల్లాలు తిరిగి నాటి కవుల స్వాతంత్ర్య సమర రచనలు సేకరించాను. అది పెద్ద సంపుటిగా వేశాను.

ప్ర॥ సంతోషమండి. మొత్తం మీద శారదానుగ్రహపాత్రులు మీరు.

స॥ అనే విశ్వాసం. అందుకే ఆ దేవినిలా భావించాను.

అమ్మా శారద తొలి జ
న్మమ్మున నీపాదరజము మామకఘన శీ
ర్షమ్మున దాకగ జిహ్వా
గ్రమ్మున నమృతాక్షరములు కదలె గదమ్మా!

ప్ర॥ **ధన్యాత్ములు మీరు!**

స॥ నా దేమున్నది – అంతా ఈశ్వరకృప
నా యత్నము మది లేను లేదు గద లోనం జేరి ప్రేరేచి యే
వో యూడించిన నాటలాడితిని ఏవో పల్కితిన్....

నేను నిమిత్తమాత్రుడ నని నా విశ్వాసం. భాగవతుల అన్నపూర్ణయ్యగారు, సుదర్శనం నారాయణాచార్యులుగారు, జొన్నలగడ్డ శివసుందరరావుగారు, మండలీక వెంకటశాస్త్రి గారు మహామహులు నేర్పిన మంత్ర, తారక, ఆధ్యాత్మిక మార్గంలో ప్రయాణించే సాధకుణ్ణి నేను. ఆ మార్గంలో జన్మ తరింపజేసుకోవటమే ధ్యేయంగా జీవితం కొనసాగిస్తున్నాను. అద్వైతస్థితి నా గమ్యం.

ఈ విధంగా కొనసాగింది మా సంభాషణ. స్వాతంత్ర్య యుద్ధపు ఒక వృద్ధ వీరుని ఆవేశ కవితాధీరుని, బహురచనా విహారుని గురుజాడ వారిలో చూచి గౌరవాభిమానాలు భావించాను.

**(ఈ వ్యాసం ప్రస్తుతం కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ సిద్ధేశ్వరానంద భారతీస్వాముల వారు పూర్వాశ్రమంలో శ్రీ ప్రసాదరాయ కులపతిగారు గురుజాడ వారితో చేసిన ముఖాముఖి ప్రసంగం. ఇరువురి కవితావేశం వ్యాసంగా రూపుదిద్దుకొని ది. 25-02-1979 ఆంధ్రప్రభ దినపత్రికలో వెలువడింది.)**

✤✤✤✤

**ఆంధ్రపత్రిక : ఆదివారం మార్చి 23, 1980**

# స్వాతంత్ర్య సమరయోధులు
## 'కవిశేఖర' శ్రీ గురుజాడ రాఘవశర్మగారి జీవిత సంగ్రహము

జాతీయోద్యమ కాలంలో కవితల ద్వారా స్వాతంత్ర్య శంఖారావం పూరించిన కవులలో గురుజాడ రాఘవశర్మగారు ప్రముఖులు. 1930-31 సంవత్సరాలలో రాజకీయ ఖైదీగా రాజమండ్రి, రాయవెల్లూరు జైళ్లలో జీవితం వెళ్ళబుచ్చారు. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ వారు వీరు సంకలనం చేసిన 'జాతీయ గీతాలు' గ్రంథాన్ని ప్రచురించారు. అదొక అమూల్య గ్రంథం. స్వాతంత్రోద్యమ కాలంలో వెలువడిన సాహిత్యాన్ని వీరు బహు శ్రమలకోర్చి పొందుపరచారు. స్వయముగా వీరు స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్న ఘట్టాలు చిరస్మరణీయాలు. జండా సత్యాగ్రహోద్యమం దేశమంతటా ముమ్మరంగా సాగుతున్న రోజుల్లో 1930 ఏప్రిల్ 6న బందరులో పట్టణమధ్య భాగంలో కోనేటి మధ్య గల స్తంభముపై (కుందుపై) జండా ప్రతిష్టించేందుకు వీరు, స్వామి తత్వానంద ప్రయత్నించారు. పోలీసులు లాఠీ ప్రయోగం చేసి దింపి వేశారు. ఆ సందర్భంగా రాఘవశర్మగారీ జాతీయ గీతం పలికారు.

కుందుపై జాతీయజండా ప్రతిష్టింప రండోయి! రండు! రారండు. ప్రాణముండి, యభిమానముండి, నిజప్రాణములైనన్ బలియొసంగి - మన జండా యెత్తర! జాతికి ముక్తిరా!......."

అని వీరావేశంతో ఎలుగెత్తి పలికారు. ఎనిమిది పదుల జీవితాన్ని పూర్తి చేసుకున్న రాఘవశర్మగారికి గాంధీ అంటే ప్రాణం. మహాత్ముని అహింసా విజయయాత్రను వర్ణిస్తూ 'నవకాళి' అనే ఖండ కావ్యాన్ని (1950లో) ప్రచురించారు.

'ఈ నవకాళి, నీ వలననేగద! నేడు సజీవమయ్యె, స్వ
ప్రాణములొడ్డి కాచిన దయామయా! యా నవకాళి నీవె సు
మ్మా! నవకాళి పాలి పరమాత్మవు, నాత్మవు, నీవులేని నా
డా 'నవకాళి', 'కాళికి' విహారము, 'కాళి'యె సుమ్మా!"

ప్రపంచ తెలుగు మహాసభలలో సన్మానితులైన కవులలో రాఘవశర్మ గారొకరు. వీరిని 'కవిశేఖర' బిరుదంతో కవి పండితులు ఆదరించారు. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్నందుకు 1930 మేలో వీరిని బందరులో మేజిస్ట్రేటు ముందు హాజరుపరచగా, వీరు కోర్టులో అడిగిన ప్రశ్నలకు గేయరూపమున సమాధానం యిచ్చిరి. దానికి బహుమానము 9 మాసాల జైలు శిక్ష. వీరు స్వాతంత్ర్య సమర రంగంలో సాగించిన కృషికి గౌరవ సూచకంగా వీరిని స్వాతంత్ర్యానంతరం 1964 లో రాష్ట్రపతి సన్మానించారు.

1899 ఫిబ్రవరి 11న జన్మించిన రాఘవశర్మగారు ఇప్పుడు మచిలీపట్నంలో తమ జీవితాన్ని యోగిలా గడుపుతున్నారు. జాతీయోద్యమంలో బహుళంగా పాల్గొని జీవించి ఉన్న బహుకొద్దిమందిలో వీరు చెప్పుకోదగినవారు.

**- డా॥ ఆర్. అనంత పద్మనాభరావు**

**న్యూస్‌టుడే : మోపిదేవి**

# జాతీయోద్యమంలో కలాలను ఝళిపించిన కృష్ణా కవిశేఖరులు

జాతీయోద్యమం ముమ్మరంగా సాగే రోజుల్లో సామాన్య ప్రజలను ఉత్తేజపర్చటానికి తెలుగుసాహిత్యం కొత్తపుంతలు తొక్కింది. స్వాతంత్ర్య సంగ్రామంలో నిశ్శబ్ద ప్రళయ శంఖారావాన్ని పూరించడంలో తల్లి భారతి బిడ్డలు ముందంజ వేశారు. కలంతోనే హాలాహలాన్ని పాశ్చాత్యుల గళాల్లో నింపారు. అటువంటి మహాకవుల కోవలో వెలుగులీనే తెలుగు బిడ్డలెందరో కాగా వారిలో మెరుపుతీగల్లా మిలమిలమెరిసే మేధాతిమేదావులు కృష్ణాజిల్లాలో పలువురు కనిపిస్తారు. తెలుగు సాహిత్యంలో ధృవతారలుగా వెలుగొందుతూనే సహజ చైతన్య విస్ఫూర్తితో కృష్ణాతీరం నుంచి మాతృదాస్య చ్ఛేదనా తృష్ణతో ప్రజలను స్వాతంత్ర్యయుద్ధ సన్నద్ధులను చేసిన కృష్ణాజిల్లా కవిమూర్తులను స్వర్ణోత్సవాల సందర్భంగా సంస్మరించు కోవాలి. విజయవాడకు సమీపంలోని పటమటకు చెందిన బసవరాజు అప్పారావు జాతీయోద్యమాన్ని మనసుకు పట్టించుకుని దాని గురించి ఆవేదనాభరితమైన గేయాలు అల్లారు. పాడారు. ముఖ్యంగా ప్రచారమే ఉద్దేశంగా కల్గిన బసవరాజు గేయాలలో కళాభిజ్ఞత కొట్టవచ్చినట్లు కనిపిస్తుంది. 'మా గాంధీ గేయంలో 'కొల్లాయి గట్టితేనేమి' 'మా గాంధి కోమటై పుట్టితేనేమి'! 'చకచక నడిస్తే జగతి కంపించేను' అంటూ గాంధీజి ప్రారంభించిన ఉప్పు సత్యాగ్రహాన్ని వర్ణిస్తూ స్వరాజ్యలక్ష్మి పెండ్లిల్లని, సదస్సులు దేవతలని, ఉప్పు తలంబ్రాలని, వశిష్ఠుడు గాంధీజీయని, కస్తూరీబా ముత్తైదువని, పరమేశ్వరుడే సాక్షి అని భారతీయ సాంప్రదాయం ప్రకారం శుభకార్యానికి కావలసిన అన్ని హంగులను గాంధీజి నుంచే స్వీకరించారు బసవరాజు. గాంధీజీ ప్రేరేపించిన విదేశీ వస్త్ర బహిష్కారం సంఘటను ప్రచారం చేయడానికి ప్రజాకవి బాపిరాజు - 'సిగ్గులేదా నీకు శరములేదా అన్నమైనా లేక బీదలల్లాడుతుంటేను సీతకోకచిలుకలాగ సీమగుడ్డకట్టి తిరుగ, మూటకూడులేని ప్రజలకు రాట్నమొకటే పెన్నిధియటంచు పవిత్రమైన రాట్నం ఖద్దరునెక్కిరింప అంటూ తన జాణతెనుగు పదవల్లరిలో చురకలేశారు. ఘంటసాల గ్రామానికి చెందిన చెరుకువాడ వెంకటనరశింహం పంతులు, చెరుకువాడ వెంకటరామయ్య స్వాతంత్రోద్యమాలలో మహాత్మా గాంధీని అవతారపురుషునిగా కీర్తించి గేయరచనలు చేశారు. చీరాల - పేరాల ఉద్యమ నాయకునిగా, రామదండు నిర్వాహకునిగా, శత్రుమూకలకు సింహస్వప్నంగా పేరుగన్న తెలుగుబిడ్డ 'ఆంధ్రరత్న' దుగ్గిరాల గోపాలకృష్ణయ్య జన్మస్థలం పెనుగంచిప్రోలు. ఎంతటి కష్టాన్ని గూడా ఆటకాయతనంతో కొట్టిపారేస్తూ జాతి జనులకు ఉత్సాహాన్నిస్తూ అందరినీ 'రామదండు' పేరుతో సత్యాగ్రహోద్యమంలో పాల్గొనే స్వచ్ఛంద సేవకులుగా తర్ఫీదునిచ్చాడు.

'ముప్పై కోట్ల ప్రజలు రాంభజన - పంజరబంధమైనారు రాంభజన - బంధాలు తెంపుకుని రాంభజన - అవతలపడాలి రాంభజన - గాంధీ మంత్రమిదేను రాంభజన - స్వరాజ్య మంత్రమిదేను రాంభజన. అంటూ నిర్వేదంలో కూడా నిప్పులు కురిపించాడు. బాపూజీ జీవితగాథను తేటతెనుగు పద్యాలలో ఆత్మకథ పేరున తెలుగువారికందించిన మహాకవి వేలూరి శివరామశాస్త్రిగారు కృష్ణాజిల్లాకు చెందినవారే. గాంధీతత్వాన్నే ప్రచారసాధనంగా చేసుకుని తద్వారా ఆయన జాతీయోద్యమంలో తన వంతు పాత్ర నిర్వహించారు. మచిలీపట్నంలో జన్మించిన కోరాడ రామకృష్ణయ్య పంతులు గొప్ప జాతీయోద్యమ

సూత్రధారి. 1905లో ఉవ్వెత్తున ఎగిసిన వందేమాతరం ఉద్యమంలో ఈయన యువతకు నాయకత్వం వహించారు. బెంగాల్ జాతీయోద్యమ సమయంలో అనేక గేయరచనలు చేశారు. సౌందర్య కావ్య నిర్మాతలు, సుకుమార జంటకవులలో ఒకరైన పింగళి లక్ష్మీకాంతం ఘంటసాల మండలం చిట్టూర్పు గ్రామంలో జన్మించారు. ఈయన కూడా స్వాతంత్ర్యోదమ కాలపు సమకాలీన ప్రభావానికిలోనై గేయాలను రచించి ప్రజలను ఉత్తేజితులను చేశారు. ఈయనతో జంట కవిత్వ మల్లిన కాటూరి వెంకటేశ్వరరావు ఉయ్యూరు మండలం కాటూరు గ్రామంలో జన్మించి, గాంధీజీ పిలుపుమేరకు సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొని ఉద్యమ గీతాలను ప్రచారం చేశారు. 'స్వేచ్ఛకొరకే బ్రతికాను స్వేచ్ఛకొరకే ప్రాణమిచ్చేము స్వాతంత్ర్యమే తల్లి మనకెల్ల, అరుణోదయమే తండ్రి మనకెల్ల' అంటూ కాటూరి స్వేచ్ఛా స్వాతంత్ర్యాల అర్థాన్ని చాటారు. తెలుగు సాహిత్యంలో ధృవతారగా వెలుగొందుతున్న 'కవి సామ్రాట్' విశ్వనాథ సత్యన్నారాయణ సమకాలీన స్వాతంత్ర్యోదమంలో సమిధికోత్సాహంతో పాలుపంచుకున్నారు. 'ఆంధ్ర పౌరుషమంటే మాటలా? రిపూత్కరముల గుండెలు వినినంత బ్రద్దలయ్యె' అంటూ ఆయన ఆంధ్రుల ఉజ్వల ప్రతాపాన్ని చాటారు. కాకలుతీరిన స్వాతంత్ర్య సమరయోధులలో కవితావేశంతో పాల్గొని జైలుపాలైన కవివరేణ్యులలో గురుజాడ రాఘవశర్మ ఒకరు. బందరు కోర్టులో సబ్ మెజిస్ట్రేట్ 'కరగ్రహారంలో ఉప్పు చేశారట నిజమేనా?' అని రాఘవశర్మను ప్రశ్నించగా 'పల్లెపట్టణముల - పిల్లా జెల్లా కలసి - బందరు రేవున మేము సంద్రపు నీళ్లు తెచ్చి కాచినాము. ఉప్పు! చట్టముల్లంఘించియే కాచినాము! అని గేయరూపంలో జవాబిచ్చి కఠిన కారాగారవాస శిక్షను బహుమతిగా పొందారు. విజయవాడకు చెందిన పైడిపాటి సుబ్బారామశాస్త్రి 'త్రిలింగదేశం మనదేనోయ్, తెలుగులంటే మనమేనోయ్' అని శ్లాఘించారు.

గుడివాడకు చెందిన 'కవిరాజు' త్రిపురనేని రామస్వామి జాతీయోద్యమంలో పాత్రవహించి 'వీరగంధము తెచ్చినారము వీరుడెవ్వడో తెల్పుడీ!' అని తెలుగువారిని అభినందిస్తూ 'నడుము కట్టిన తెలుగు బాలుడు వెనుకతిరుగండెన్నడున్' అంటూ ఆంధ్రుల తరపున దేశానికి హామీ ఇచ్చారు. 'తెలుగు బిడ్డా మరిచిపోకురా తెలుగుదేశము పురిటిగడ్డరా! కొక్కొరోకో పాట బాడర తెలుగువారల మేల్కొల్పర' అంటూ కవిరాజు కలం ఆనాడు కదంతొక్కింది. కృష్ణా పత్రికలో గేయాల ద్వారా, సంపాదకీయాల ద్వారా తెలుగువారిని జాతీయోద్యమ పథంవైపు మళ్లించిన గేయకవి ముట్నూరి కృష్ణారావు.

నిడుమోలుకు సమీపంలోని ఎలకుర్రు గ్రామస్థుడైన కాశీనాధుని నాగేశ్వరరావుపంతులు ఆంధ్రపత్రిక ద్వారా సాహిత్యంలో ఉద్యమస్ఫూర్తిని అందించారు. మోపిదేవి మండలం పెదకళ్లేపల్లి గ్రామానికి చెందిన పురాతనాంధ్ర గ్రంథ పరిశోధకులు వేటూరి ప్రభాకరశాస్త్రి తెలుగువారి ప్రాభవాన్ని గాంధేయోద్యమం వైపు మళ్ళించారు. 'దక్షిణాంధ్ర బాలకుడా! తెలుగువాడవు నాయనా!' అంటూ తెలుగుజాతి ఔనత్యాన్ని కాపాడాల్సిన అవసరాన్ని వేటూరి చాటిచెప్పారు. ఈడుపుగల్లు వాస్తవ్యులైన సుంకర సత్యన్నారాయణ ప్రజానాట్య మండలి ద్వారా జానపదరీతుల్లో ప్రబోధ గేయాల నందించారు.

ఈ విధంగా జాతీయోద్యమం కదంతొక్కుతున్న కాలంలో తెల్లవాడి చెరనుంచి విముక్తి కోసం ప్రజల భావోద్వేగాలకు స్పందించిన ఎందరో కృష్ణాజిల్లా సాహితీమూర్తులు తమ కలాలకు పదునుపెట్టి పరాయిదొరల నెదుర్కొన్నారు.

**(ఈ వ్యాసం 'ఈనాడు' కృష్ణాజిల్లా ఎడిషన్‌లో 9-8-1997న స్వాతంత్ర్య స్వర్ణోత్సవాలను పురస్కరించుకుని ప్రచురించినది. వ్యాసంలో ప్రస్తుతించిన కవులలో - కవిశేఖర గురుజాడ ఒకరు. )**

## 'కవిశేఖర' శ్రీ గురుజాడ రాఘవశర్మ గారికి
## బృందావనపుర పౌరసన్మాన సందర్భమున సమర్పింపబడిన

# పద్య రత్నములు

ఉ. శ్రీ గిరిజా సరస్వతు ల శేషకృపన్ నిజభక్త కోటి కిం
పొగతి కామితంబు లిడునట్టుల నాముగురమ్మ లేకమై
శ్రీ గురుజాడవంశ కవిశేఖరు రాఘవశర్మ కెప్పు డా
భోగ శుభోదయంబు లిడ మ్రొక్కద నిక్కపు భక్తి తోడుతన్.

క. పరమాత్ముండగు కృష్ణుని
నిరుపమ సద్భక్తి సేవ నెఱపినకతనన్
గురుజాడ లెఱుగనేర్చెను
గురుతర సంపదలు జేరె గురుజాడ కవిన్.

మ. తన జ్యోతిష్య ఫలంబు లెల్లపుడు సత్యస్ఫూర్తి కల్గించుటన్
తన కావ్య ప్రతిభా విశేషములు చిత్త స్పందముల్ గొల్పుటన్
తన గంభీర మధుస్వనంబు లమృతస్థాయిన్ ప్రసాదించుటన్
జను లెల్లన్ గడు మెచ్చుకొందురు నమస్కారంబులన్ రాఘవున్.

ఉ. ఏ ఘనరాజకీయ సభనేని, కవీంద్రుల గోష్ఠినేని, భ
క్త్యోఘముజేరిసేయు పరతత్త్వ విచారములందునేని, ప్ర
జ్ఞా ఘనులుండు శిష్టపరిషత్తులనేని, మతేసదస్సునేన్
రాఘవశర్మలేని సభ రంజిల దీ మచిలీపురంబునన్.

మ. కవి, దైవజ్ఞుడు, దేశ సేవకుడు, వాక్చాతుర్య సౌజన్యుడున్
నవనీతప్రియ కృష్ణభక్తుడును, ప్రజ్ఞాశాలి, యుత్సాహి, గౌ
రవసత్కాంక్షి, వయోధికుం, డ తి పవిత్ర శ్రౌత చారిత్రుడున్
స్తవనీయుండగు రాఘవుండె తగు మా సన్మానమున్ పొందగన్.

గీ. పైకి కడు నిరాడంబరు పగిదిదోఁచు, పెదవి గదపిన వీనుల విందొనర్చు
తనవచోడంబరము వియత్తలమునంటు, నివుఱు గప్పిన నిప్పు రాఘవ మనీషి.

ఉ. తావులొసంగునట్టి కవితా లతలన్ సమకూర్చి స్వీయ బృం
దావనమందు నాటగ, లతల్ సుమనస్సుల నింపొనర్చె, నాం
ధ్రావని నెల్ల ప్రాకె నొక యద్భుత "కల్పలతా"మతల్లి నె
త్తావులు జిమ్ముచున్ బరపె తత్కవికీర్తి లతామరందమున్.

మ. భువివెంకాంబిక శ్రీ త్రియంబకుల సత్పుత్రుండునౌ వానికిన్
నవకాళీకృతి కన్యకాపితకు ప్రజ్ఞాశాలికిన్ శీలికిన్
నవరత్నంబుల పద్యమాల నిదె సన్మానంబుగా నిచ్చె నా
పవమానాత్మజు పేరువాడు తన పూర్వస్నేహ చిహ్నంబుగా

గీ రాఘవార్యుండు కవి మనోరంజకుండు
దైన్యమెఱుగని నిత్య మోదంబువాడు
ఆయురారోగ్య భాగ్యభోగ్యముల నొంది
కృష్ణపరమాత్మ కృపను వర్ధిల్లుగాత !

**మచిలీపట్నం** ఇట్లు
**ది. 8-10-1962** **ఆవటపల్లి హనుమంతరావు**

(ఈ పద్యరత్న సన్మాన పత్రము శ్రీ శర్మగారికి బందరు, ఖొజ్జిల్లిపేటలోని శ్రీ నాగేశ్వరస్వామి దేవస్థానంలో జరిగిన షష్ఠిపూర్త్యుత్సవంను బృందావనపురవాసులు, వాణిజ్య ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు, రాజకీయ దురంధరులు, కవులు, గాయకులు, కళాకారులు మొదలైనవారెందరో సమిష్ఠి కృషిగా జరిపిరి. ఆనాటి సభలో షష్ఠిపూర్త్యుత్సవ కమిటీ సెక్రటరీ శ్రీ ఆవటపల్లి హనుమంతరావుగారు రచించి ప్రవచించిన పద్య రత్నాలు).



చిలకలపూడి పాండురంగా మున్సిపల్ హైస్కూలు ఆవరణలో ఏర్పాటు చేసిన జిల్లా స్వాతంత్ర్య సమరయోధుల శిలాఫలకం నందలి రాఘవశర్మగారి పేరు

# Raghava - Beloved of Gopal

Composed by : Sri Vempati Purushottam, M.A., L.I.T.,
and presented to

**Sri Guruzada Raghava Sarma, Musulipatnam**
**on the occasion of *Sanmanam* to him**
**on 8-10-1962**

I think, Raghav, I knew about thee well
To venture thus to others tell.

"But, why in English? Tchush!" you would say;
"Why not?" I ask, "when it is my way"
It may be a fashion to cry down English,
But mark thy style in thy own language,
How it doth bear a subtle English finish!
Scan not, deride not, where it is hard to guage.

Now then, what art thou Raghav, friend?
Let me to you express my modest mind.
So I'll a few question pose to yourself,
But I'll meet and answer them myself.

Art thou tall, slim and weak in physique?
No. Thou art short, stout and sturdy, unique.
Thou cans't walk miles and miles and work for hours together,
On the road or in the field, in any weather.
Thou cans't sit and write with an eye for future,
Thy culture is broad-based on agriculture.

You Coulds't keep pace with Gandhiji thro *'Naokhali'*,
and did not tire in your steps, most like an Akali.
The vim of thy body and the vigour of thy mind,
Are matchless quite among your kind.
Consistent Khadi and cap you wear,
But to call thee a bogus patriot, who can dare?"
No. Khadi is not an outward show with thee,

If affirms that in thee Plain - Living and high-thinking mix well and free
Thou art a robust patriot pure,
Thou art Gandhian to the core, for sure.

Art thou, a political-sufferer? say;
Yea, but wert never willing to make hay.
Job-hunting and power-seeking appealed not to thee,
Contentment and integrity gave thee such glee.
Punctuality has added beauty to these,
Thy pen and thy plough do thy independence increase.

What, in life, is thy ideal, dear associate?
It is the Gita way, as I know quite intimate.
Thy life has seen no clumsy curves,
It is one straight course that never swerves.
It is one upward graph without decline,
Governed by stern rules of self-discipline.

Art thou a sadhu or a householder? say;
Since I know thee close, I answer the bolder way.
Thou hast realised that One-ness - in - many,
And art an Advaitin in life's journey.
Thou art a householder pure,
with a blend of the Sadhu too, quite sure.

Any more claims do thou lay toSamskriti?
Then is the answer here, thou art a scholar in Telugu and Sanskrit.
Is that all or anything more?
Hast thou not gathered diamonds on Brindavan's Shore?
Thou art poet and bard - a sweet singer,
Whose melodies in verse persist and linger,
Long after the ringing lines by you are sung,
Romiding us of the bani from Guru Chellapilla sprung.
Thou art a composer of songs set to music and dance
That thrill the listener's souls into a trance.

Yet something more thou art, let me recount;
Or else, I shall be guilty of making a discount.

If affirms that in thee Plain - Living and high-thinking mix well and free
Thou art a robust patriot pure,
Thou art Gandhian to the core, for sure.

Art thou, a political-sufferer? say;
Yea, but wert never willing to make hay.
Job-hunting and power-seeking appealed not to thee,
Contentment and integrity gave thee such glee.
Punctuality has added beauty to these,
Thy pen and thy plough do thy independence increase.

What, in life, is thy ideal, dear associate?
It is the Gita way, as I know quite intimate.
Thy life has seen no clumsy curves,
It is one straight course that never swerves.
It is one upward graph without decline,
Governed by stern rules of self-discipline.

Art thou a sadhu or a householder? say;
Since I know thee close, I answer the bolder way.
Thou hast realised that One-ness - in - many,
And art an Advaitin in life's journey.
Thou art a householder pure,
with a blend of the Sadhu too, quite sure.

Any more claims do thou lay toSamskriti?
Then is the answer here, thou art a scholar in Telugu and Sanskrit.
Is that all or anything more?
Hast thou not gathered diamonds on Brindavan's Shore?
Thou art poet and bard - a sweet singer,
Whose melodies in verse persist and linger,
Long after the ringing lines by you are sung,
Romiding us of the bani from Guru Chellapilla sprung.
Thou art a composer of songs set to music and dance
That thrill the listener's souls into a trance.

Yet something more thou art, let me recount;
Or else, I shall be guilty of making a discount.

Don't you divine what the planets say?
O' Yes! Thy divinations are correct to the day.
And answers to direct questions are free from error, they say.
And yet you make no show, you take no fee,
That was your Guru's injunction, one can clearly see.

Bhagavathula and Siva Sundars were thy Gurus great,
Each in his particular style quite first rate.
They on thee have their fruitful blessings conferred,
Blest art thou to retain their spiritual powers transfered.
How grantified in Heaven they feel today.
To see their spirtual heir honoured thus in his hey-day!
They from heaven their blessings now shower in unison,
It makes us happy they help to deepen thy vision.

Thus, this humble role is thy precious right,
For they also serve who stand and wait.

Bard of *Brindavan, Kavisekhar*, Pride of Andrha,
Worthy grandson of hoary Gurazada,
The poet who wrote in people's spoken accent (s),
He, who, thro'staire, to remove social evils menat,
Whose centenary, this year, Andhra cel'brates the year round,
May Gopal bless thee with thy grandsire's greatness prefound!
May all thy writings, the fruit of thy mind mature,
Assure thee of a marked place in Andhra Literature.

Hail, hail to thee, brother dear,
Raghav, thou calln't thyself, Gopal Kishen, thou worship's (t)
With every breath of thine Gopala Kishen thou repeatest on thy lips.

God Gopal be with thee!
Thy Lord give every strength to thee!
To serve Him full and Learn to become free.
And why not? For Raghav is Gopal's true servant,
With all the depth of devotion most consistent.

Art thou, not rich in earthly things?
Fear not, In Heaven Gopal keeps thee richer than Kings,
Lord Gopal speed thee, brother Raghav, kind,
Purushottama, thy Friend will ever be with His Raghav, kind,

Thou shalt always be good,
Thou shalt always be good,
Thus that Gopal's name be thy staple food.

May, thy Beloved One, see all thy works published and n't publicized,
May thou live to witness thyself on thy hundredth birthday eulogised.
Purushottam, thy friend, offers thee this century-lined wreath of verse,
Pray, accept it, thou wilt find it weightier than a weighty purse.

* * *

*THREE CHEERS TO RAGHAV, MINE!!!*

* * *

OM
SATAMANAM BHAVATI
SATAMANTAM BHAVATI, SATAMAISWARYAM BHAVATI
SATAMITI SATAM DEERGHAMAYUHU

* * *



ఢిల్లీలోని ఆంధ్ర రాష్ట్ర ప్రముఖులు ఏర్పాటుచేసిన సన్మాన సభకు అధ్యక్షత వహించిన గౌ॥ శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారితో శ్రీ రాఘవశర్మగారు....





**ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్, మద్య నిషేధ, సాంస్కృతిక వ్యవహార శాఖామాత్యులు**

**గౌరవనీయులైన శ్రీ శ్రీ శ్రీ ఎమ్.ఆర్. అప్పారావుగారికిని,**

**'కవిశేఖర' శ్రీ గురుజాడ రాఘవశర్మగారికిని**

**కైకలూరు పంచాయితీ సమితి సన్మాన సంఘమువారు సమర్పించిన**

# సన్మాన పత్రము

**అమాత్య శేఖరా!**

ఆంధ్రప్రదేశ్ నడిబొడ్డుగానున్న కృష్ణా మండలమున ఔదార్యాది మహోన్నత గుణములచే వన్నె కెక్కిన సుప్రసిద్ధ వంశమున జన్మించి, "ఆంధ్రనాటక కళాపరిషత్తు" మున్నగు సంస్థల ద్వారా ఆంధ్రనాటక రంగమున కెనలేని సేవచేసి, "కళారాధకులని" ఖ్యాతిగాంచిన తమరు కవిశేఖరుని సన్మానోత్సవమునకు మేమాహ్వానించినంతనే దయతో విచ్చేసినందులకు మీకివే మా హృదయపూర్వక స్వాగతాంజలులు.

**కవి శేఖరా!**

కవితారంగముననే గాక, జ్యోతిష్యము, వాస్తు మున్నగు శాస్త్రములందును విశేష పాండిత్యమును గడించి, జాతిపిత గాంధీజి నాయకత్వమున జరిగిన "సహాయ నిరాకరణము", "ఉప్పు సత్యాగ్రహము" మున్నగు స్వాతంత్ర్య పోరాటములలో పాల్గొని, దేశ భక్తులుగా, కవి శేఖరులుగా విశేష ఖ్యాతి నార్జించిన తమరు మే మాహ్వానించినంతనే దయతో విచ్చేసినందులకిదే మా హృదయ పూర్వక స్వాగతము.

**కళారాధకులారా!**

రాజులను, రారాజులును అంతరించిన నేటి ప్రజాస్వామిక వ్యవస్థలో కవులను, కళాకారులను సన్మానించు బాధ్యత ప్రజలపై బడినది. పంచాయితీ పరిపాలనలో మన దేశమున ఆంధ్రప్రదేశ్ అగ్రగామియై నిలచిన విషయమెల్లరకును సువిదితమే. నేను మా పంచాయితీ సమితి ఆధ్వర్యమున, గౌరవనీయులైన స్థానిక శాసన సభ్యులు, సమితి అధ్యక్షులు పర్యవేక్షణలో అభ్యుదయ భావములు గల మా జిల్లా పరిషత్ అధ్యక్షుల అధ్యక్షతను, కళారాధకులను, కళా ప్రియులునైనా సాంస్కృతిక, వ్యవహార శాఖా మాత్యులచే ఒక కవి శేఖరునికి సన్మానోత్సవము జరుగుట నిజముగా మన ప్రజాస్వామిక వ్యవస్థలో పంచాయితీ పరిపాలనా చరిత్రలో నూతనాధ్యాయమును సృష్టించుటయే అనినచో అతిశయోక్తి కానరాదు.

ఇట్టి సదవకాశమును మాకు కల్పించిన తమ కివే మా ధన్యవాదములు. తాము ఆంధ్ర కళారంగమునకు ఇతోధికమైన సేవ చేయుటకు భగవంతుడు తమకు ఆయురారోగ్యములను ప్రసాదించుగాక!

**కైకలూరు** — **ఇట్లు**

**ది. 30-10-1965** — **పంచాయితీ సమితి సన్మాన సంఘము**

## 'కవిశేఖర' శ్రీ గురుజాడ రాఘవశర్మ గారికి
# ఆంధ్రసారస్వత సమితి సమర్పించు

## అక్షరాంజలులు

**'కవి శేఖరా' సుస్వాగతం**

మహనీయులైన పండితులు, కవులు, గాయకులు, నాటకకర్తలు, వేదవిదులు, నాదవిదులు, నటకులు పుట్టినగడ్డ బృందావనపురంలో రూపొందిన ఆంధ్ర సారస్వత సమితి తమ ఆరవ వార్షికోత్సవాలు పురస్కరించుకొని తమకు స్వాగతాంజలి ఘటిస్తున్నది.

పరమ భాగవతోత్తముడు, భాగవత కర్త శ్రీ పోతనామాత్యుని కవితారీతుల జాడను గురుజాడగా సహజ పాండిత్యమూర్తితో ప్రభాసించిన 'కవిశేఖరా' మీకు మా నమోవాకములు!

నంద నందన చరణ సమర్పితమైన మీ "వాసుదేవ నామశతకము" సాహితీ సరస్వతి చరణ సమర్పిత సుమశతము.

కులశేఖరాళ్వారు విరచిత "ముకుందమాల"కు మధురమైన ఆంధ్రానువాదం, సారస్వత పీఠార్పిత అర్చనా కుసుమం. మీ కవితా సంకలనం "కల్పలత" మీ కవితా జగత్తులో విద్యుల్లత. స్వాతంత్ర్యపథాన నడచిన మీ కవిత "స్వాతంత్ర్యరథము" కవితా భాను భాస్వందిన పథము. మీ "నవకాళీ" గీతికలు మహాత్ముని కీర్తిచంద్రిక కొక నివాళి.

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ గౌరవం పొందిన మీ "జాతీయగీతాలు" మాతృ దాస్య విమోచనా యుద్ధంలో మీ, మన, అందరి కృషికి అద్దము పట్టినట్లున్న ప్రతిభా పుష్పము.

మహనీయులు చెళ్ళపిళ్ళ, కాశీ, పింగళి, కాటూరి, విశ్వనాధ కవి సామ్రాట్టు, గడియారం ప్రభృతుల మన్ననలందుకున్న తమ స్వాతంత్ర్య ప్రియత్వం, కవితా పటిమ, ముమ్ముందు తరాలకు, నేటి యువకిశోరాలకు గురుజాడ కావాలని మా ఆశ, ఆశయం.

వాస్తు, జ్యోతిష్యం, సంస్కృతాంధ్రాలపై పలుకబడి, అధికారం కలిగిన తమ్ము, కొండంత దేవుని కొండంత పత్రితో పూజింప లేనట్లే, ఉడుతా భక్తిగా మిమ్ము గౌరవిస్తూ పరోక్షంగా తన్ను సన్మానించు కొంటున్నదని సవినయంగా మనవి చేసుకొంటున్న....

మచిలీపట్నం.
భవదీయం

ది. 2-12-1973
**ఆంధ్ర సారస్వత సమితి**

**ఇది బందరు పట్టణములోని ఆంధ్ర సారస్వత సమితి 6వ వార్షికోత్సవ సందర్భముగా శ్రీ గురుజాడ వారిని సన్మానిస్తూ సమర్పించిన సన్మాన పత్రము - పునర్ముద్రితము.**

'కవిశేఖర' శ్రీ గురుజాడ రాఘవశర్మ గారికి

# బృందావన పౌర పక్షమున సమర్పించిన

## సన్మాన పత్రము

**కవి శేఖరా!**

పురాతన నగరములందు పేరెన్నికగన్న మా బృందావనపురము మంధాయమానమందరమై సురభారతీ సురుచిరకంఠహారమున సమకూర్చు రతనములను, సాహితీసాగరమున నేటికిని సంపాదించుచునే యున్నది.

మహర్షి పగిది మహాకవియు సర్వమును సచేతనమొనర్పగల ప్రతిభాసమన్వితుడు. నశ్వరమును అనశ్వరముగను, భువిని దివిగను ప్రతిభాసింపంజేయు మీ కవితాప్రతిభ 'కల్పలత' లో పరిణతిఁజెంది పరాకాష్ఠ నందుకొనుట మాదృశులకు మహదానందదాయకము. పురాజనుష్కృత పుణ్యపరిపాకముచే ఫలిధవిల్లిన మీ కవితాలతయా 'కల్పలత' యై ఆ కల్పము లతయై వర్ధిల్లుననుటను బహుముఖ ప్రజ్ఞాపాండితీగరిమగల విద్వన్మణుల కాంతి ప్రసారాశీస్సులే ప్రబల తార్కాణములు. 'ప్రకృతికి భాష్యప్రణేతల్ కవుల్' అను నానుడిని సార్థక మొనర్చిన సరస్వతీ ప్రపన్నులగు మిమ్ము బృందావన పౌరులు నేడు సంభావించి సత్కరించుట సారస్వతలోకమున కొక సుందరశోభ,

**నందనందన చరణసరోజ షట్పదా!**

ముగ్ధమోహన సౌందర్య స్వరూపుడగు ముద్దుకృష్ణుని మురళీగానముచే సముపలబ్ధయైన మీ కవితా స్రవంతి 'వాసుదేవనామ శతక' రూపముదాల్చి వసుంధర విరాజిల్లుచు భక్తజనమనః కుహరముల పరిమళ ప్రసూనముల ప్రసరింపజేయుచు మానవజాతికి మార్గదర్శకయై మమత్వమును పారద్రోలి మోక్షేచ్ఛకు దోహదమగుట సత్యదూరము కాదని శతకపఠిత లెల్లరకు సువిదితమే.

**ముకుంద పాదారవింద సంసక్తహృదయా!**

కులశేఖరుని భక్తిపీయూషమును పుణికిపుచ్చుకొన్న మీరు కవిశేఖరులై రచించిన 'ముకుందమాల' ముకుందుని పాదముల పుష్పోపహారమై మీ జీవితమునకు సార్థకతను, మీ భక్తికి పారమ్యమును ప్రతిపాదింపజేసినది, లోకోత్తర రచనలు శివేతర క్షతినొనర్చి విశ్వకల్యాణ కారకములగునవి మీ కవిత సర్వత్ర చాటుచునేయున్నది.

## దేశభక్తి పరాయణా!

దేశమాతను పరదాస్యశృంఖలా విముక్తను గావించుటకు బద్ధకంకణులై సత్యాగ్రహములందు బాల్గొని కార్యశూరులగుచు కారాగృహమున బంధితులగు తతిని "వీడునె నందునినందనుండు దవనందనులన్ దన పుట్టి నింటిలో" అని నమ్మిక గల్గించి పలువురికి నానందముఁజేకూర్చుట మీ ప్రగాఢభక్తిని ప్రస్ఫుటము చేయుచున్నది.

## జ్యోతిష కళాభిజ్ఞా!

కాలజ్ఞులైన మీరు కాలాతీతుడైన పరమాత్మశక్తిని సంభావించి కాలికమైన మీ జీవిత పరమార్థమును సార్వకాలికము గావించుటయేగాక భవిష్యత్తు నెఱుంగగోరి భవదీయ సాన్నిధ్యమున కేతెంచిన ప్రాకృత పురుషులకు సంపూర్ణ సంతృప్తినొందించు మీ కాలజ్ఞత సర్వదా సంస్మరణీయము. వాస్తు పురుషుని వివిధ విలాస విన్యాసముల నెఱింగిన మీ వాస్తుశాస్త్ర పటిమ పరిణీయమై వాసి గాంచినది.

## శేముషీ విలసితా!

కామజనకుని కరుణారస నిష్యందముచే కమ్మనిగాత్రపు పల్కు తేట తెన్గు నుడికారపు తళ్కు మాకంద మరందరుచుల గల్కు గలిగి పోతున్నఁదలపింపజేయు మీ కవితాసరస్వతి కివే మా నమోవాక శతములు. వినూత్న గంభీర నాదముచే వియత్తలమంటు మీ వైఖరీవాక్కు విమతభావముల విధ్వంస మొనర్చి విమల తేజమును విస్ఫుటము గావించి, కవితా ప్రియులకు కల్పవల్లియై కలకాలము వీనులవిందొనర్చునట్లు దేవకీసూనుడు దీవించుగాత!

అర్వాచీన కవులలో నగ్రస్థానము వహించి ప్రాచీనకవితారీతులలో పరమాదర్శములను ప్రతిబింబింపజేసిన ఆచార్య శ్రీ పింగళి లక్ష్మీకాంత మనీషులు నేడీ సభ కధ్యక్షులగుట 'హేమ్నః పరమామోద' యని వేఱ చెప్పనక్కరలేదు.

మీకు త్రిమూర్త్యాత్మక పరబ్రహ్మము ఆయురారోగ్య భోగభాగ్యముల నితోధికముగ నందించుగాత!

**బృందావనపురము**
**ది. 8-10-1982**

ఇట్లు
**సన్మాన సంఘము**

****

## శ్రీమత్ పరాత్పర పరమపద సేవ్యమాన
## కీ॥శే॥ 'కవిశేఖర' గురుజాడ రాఘవశర్మగారి
## శత జయంతి ఉత్సవ సందర్భ ప్రత్యేక వర్తన శ్లోక ఆశీర్వాద మాలికా

**డా॥ వేదాంతం అనంతపద్మనాభాచార్యః**
లక్ష్మీ హయగ్రీవ ధ్యాన మందిరం
మచిలీపట్నం

శ్లో॥ శ్రియాశ్రితోరస్థల పారిజాతః
త్వదాశ్రితానాం భవతారకోఽసౌ
శ్రీ బృందపుర్యాశ్రిత గేహవాసః
శ్రీ వేణుగోపాల దదత్తు కీర్తిమ్ ।

శ్లో॥ నృసింహ విభురసౌ సురరాజవర్యః
క్లిష్ట బంధ భవమోచన రక్ష దీక్షః
భక్త బృంద పరిపాలన దివ్య తేజః ।
దద్యా దాత్మ పదం శత జయంత్యుత్సవేస్మిన్

శ్లో॥ గురుజాడే త్యుపనామక వంశజాతః
కౌండిన్యస గోత్రోద్భవ పవిత్ర సూనుః
శ్రీ రాఘవార్యేతి విశ్రుత నామధేయః
స్వాతంత్ర్యసమర సాధిత కీర్తి వంతః ।

శ్లో॥ కవివర జ్యోతిష వాస్తు పరాపరజ్ఞః
మల్లిఖార్జున సతీసేవిత పాదపద్మః
అధికారవర్గ సుగణ్య ఘనప్రభావః
శ్రీ వేంకమాంబ త్ర్యంబక జ్యేష్ట పుత్రః ।

శ్లో॥ జన్మాంతర వశాచ్చైవ బహుసంతాన నష్ట కె
దత్వా ప్రహ్లాద వద్భక్తం పుత్రం రాఘవశర్మణి
బృందపుర్యాం భాజనే భాగేఽన్న పూర్ణాశ్రమే తథా
సంతోషయన్నా రాసింహో రాఘవాచార్యేణ పూజితః ।

గద్య॥ అనేన వరదత్త పుత్రేణ చిరంజీవి నామక దుర్గా
నాగేశ్వర శర్మణా అమందానంద సమ్మోహేన ప్రవర్త
మానః చిరంజీవినం సర్వరక్షణాయ నారసింహ సా
న్నిధ్య సేవావంతం కృత్వా విద్యో ద్యోగోపనయన వైవాహిక
శుభాదికం నారసింహానుగ్రహేణ కారయేత్, సరస్వతీ
సతీ సమేతోయం పుత్రికాత్రయ పుత్రద్వయ సమేతః పితరం
మాతరం భగవన్తంచ అనన్య భక్తి భావేన పూజయన్ సర్వతోముఖాభి వృద్ధిం లబ్ధ్వా
మాతాపితరౌ భగవత్సాన్నిధ్య గతావివ సేవయన్నిదానీం

పితౄణాం సంతారణార్థంకృత శత జయంత్యుత్సవ సమయెకర్త్రూణాం సముదీరిత

**ఆశీర్వాద మాలికా**

**జయంత్యుత్సవ కార్యకర్త్రూణాం పుత్ర పౌత్రీ పౌత్ర పుత్రికా**

**దౌహిత్రీ స్ను షాది వర్గాణాం సహకార సేవ కానాంచ**

వేదోక్తాయుష్యాభివృద్ధిరరోగ ధృఢగాత్రతా అపరిమిత
ధనధాన్య సమృద్ధి రవిచ్ఛిన్నబహుక్షీర బహుఘృతాసారమృష్టాన్న
సమృద్ధి రవారితాన్న సంపత్తి రనుపమ పుత్ర మిత్ర కళత్ర
సంపత్తిరనేక సుజన సంసక్తిశ్చ భూయాదితి ఆశీః

ఇతిశమ్



# మా నాయనగారు

**గురుజాడ చిరంజీవి**
(G.D.N. Sarma)
Rtd. Andhra Bank Manager
బృందావనం, మచిలీపట్నంజ

శ్రీ కృష్ణభగవానుడు తన గీతలో ... విభూతి యోగంలో.... చెప్పినట్లు "వేటి యందు గుణములు అతిశయిల్లియుండునో అవి అన్నియూ తానే" అని ఒక్కొక్క వ్యక్తి ఒక్కొక్క గుణము – రంగమందు ప్రజ్ఞ సంపాదించి కీర్తి గడించును. కానీ మా నాయనగారు ఒక్క రంగంలోనేకాక బహుముఖముగా కవిత్వము, సంగీతము, జ్యోతిషము, వాస్తు, మంత్రానుష్టానములు, ఉపాసన యందేకాక వీటన్నిటీ మించి రాజకీయ జీవితమునందు ప్రావేశికత కల్గి యుండుటయేగాక అన్ని రంగముల యందు ప్రావీణ్యమును సంపాదించి కీర్తి గడించారు. వారు కృష్ణ భక్తులగుటచే గీత వాక్యాను సారంగా మరి సాక్షాత్ కృష్ణస్వరూపులే కదా ! ఆయనొక పరిపూర్ణ అద్వైతి – ఇది యొక విభూతి. దీనికొక చక్కని యుదాహరణము – మా నాయనగారి 'కల్పలత' కావ్యము 'కల్పలత' ఖండికలో ఆయన తన జన్మ వృత్తాంతమును వర్ణిస్తూ "తెల్లని నామమున్ సరిగదిద్దిన కస్తూరి బొట్టు నీలికాంతిరంజిల్లెడి మేనుకల్గి"న వాడు మా తాతగార్కి స్వప్నంలో "నీ భార్య నొప్పులు పడుతుంటే నీవు హాయిగా నిద్రిస్తున్నావా"? అని తట్టిలేపి మా స్వగ్రామము గురుజాడకు తూర్పుదిశనున్న మా నాయనగారి మాతా మహస్థానం పసుమర్రు వైపుకు వెళ్ళిపోయినారట. మా తాతగారు తన తల్లితో ఈ స్వప్న వృత్తాంతము చెప్పగా "మనకు ఆ శ్రీమన్నారాయణుడే – వంశ భూజమటు జనియించునని చెప్పినదట – ఆ కారణజన్ములే మా నాయనగారు.

**పో"తన" యైన పోతన :**

మా నాయగారు ఎలిమెంటరీ స్కూలులో 6వ తరగతి చదువుతున్నప్పుడే ఛందస్సు నేర్పిరట. ఆ వయస్సులోనే చిన్ని చిన్ని పద్యాలు వ్రాస్తే ఉపాధ్యాయులు ఎంతో ఆశ్చర్యము నొందెడివారట. అంతేకాక ఏదైనను పద్యము కానీ, పాఠము కానీ చెప్పినచో వెంటనే తిరిగి వప్పచెప్పెడి వారట. ఆయన అంతటి ఏకసంథానగ్రాహి. ఆ తర్వాత ఆయన "పోతన సత్కవిత్వము యుక్తియు – భక్తియు – శక్తియున్ – పోతన పాండితీగరిమ – పూతచరిత్రుని సువేదుని – నామదినెన్నుదున్ " అని ఏకలవ్య గురుత్వముతో సహజ కవియైనారు. తన "వాత్సల్యము" ఖండికలో వ్రాసినట్లు ఇలవేలుపు శ్రీ కామేశ్వరీదేవికి తానే "ఆ బాలుడై" పాలందివ్వగా ఆ తల్లి "పాత్రలోగల్గు క్షీరమ్మెలన్ వెసన్ ద్రాగి రిక్తపాత్ర" తనకివ్వగా ఆమెతో 'తన సగబాలు' తనికిమ్మని వేడుకొంటాడు, నిష్ఠురాలాడుతాడు. చివరికి మనసు కరిగి ఆ తల్లి తన వాత్సల్యకరుణాకటాక్ష క్షీరమును తనస్తన్యంగా పాత్రయందు నింపగా త్రాగినాడుట – ఆ బాలునికి "నల్లంత దీయని సారస్వతము స్రవించెను బ్రవాహమై ముఖాంబుజమ్ము నందున, దేవి కరుణా కటాక్షమది, చిందుల్ ద్రొక్కుచున్ బొంగcగా"

అమ్మా! శారద ! తొలి జ
న్మమ్మున, నీ పాదరాజము, మామక ఘన శీ
ర్షమ్మున దాకఁగ జిహ్వా
గ్రమ్మున నమృతాక్షరములు కదలెఁ గదమ్మా!

అంటారు ఆ "వాత్సల్య" కరుణా కటాక్ష ప్రపూర్ణ లబ్ధుడే మా నాయనగారు. శారదానుగ్రహ దత్తమైన సహజ కవిత్వముతోనే ఎన్నో గ్రంథ రచనలు గావించారు. అందులో 'కల్పలత' ఖండ కావ్యం. ఆంధ్ర, వేంకటేశ్వర, మైసూరు, ఉస్మానియా విశ్వవిద్యాలయాల్లో పాఠ్య గ్రంథంగా గ్రహింపబడింది. ఎన్నో అవధానాలు, సన్మానాలు పొంది పింగళి, కాటూరి, చెళ్ళపిళ్ళ వారి సరసన కవితా వ్యాసంగములు చేసి వారి మన్ననలను పొందారు. ఈ విషయమును శ్రీ పింగళి లక్ష్మీకాంతంగారు "కల్పలత"కు పరిచయ వాక్యములో తెలిపినారు.

**దైవజ్ఞులు :**

కృష్ణాజిల్లా - నెమ్మలూరు వాసి వీరంకి సీతారామయ్యగారి వద్ద జ్యోతిషంలో శిష్యరికంచేసి అనేకానేక గ్రంథ పరిశీలనచేసి వాస్తు జ్యోతిషములందు సిద్ధహస్తులైనారు. ఆంధ్రదేశమంతటా ఎందరెందరో వారి సలహాలు - సూచనలు పొంది ఈనాటికీ సుఖ శాంతులతో క్షేమంగా ఉన్నారు. వారి శాస్త్ర విజ్ఞానానికి తోడు శారదానుగ్రహ సిద్ధమైన వాక్సుద్ధి వారిని "దైవజ్ఞు" లను చేసింది. వారు చెప్పిన మాట ప్రతిదీ నిజమయ్యేది. 'ఋషీనాం వాచ మర్థోనుధావతి' యనినట్లుగా గ్రహములు కూడా వారి భవిష్యద్వాణికి అనుకూలంగా ఆయా రాశులలో వచ్చి కూర్చున్నరని అనిపిస్తుంది.

**సంగీతజ్ఞులు :**

నాకు తెలిసినంతవరకు వారెన్నడూ సంగీత సాధన చేసినట్లు తెలియదు. కానీ సుమారు 25-30 రాగాల పేర్లు చెప్పేవారు. వాటిల్లో తన కీర్తనలను, గేయాలను పాడి వినిపించేవారు. తను వ్రాసిన "స్వాతంత్ర్య పథం"లో గేయాలకు బాణీలు వారి సంగీత జ్ఞానానికి నిదర్శనలు. పింగళి లక్ష్మీకాంతం గారితో కలిసి చెళ్ళపిళ్ళవారి పాండవోద్యోగ విజయాలలోని కొన్ని రంగాలు ప్రదర్శించామని చెప్తుండేవారు. స్వాతంత్ర్య సిద్ధి అనంతరం ప్రతి సంవత్సరం ఆగష్టు 15 నాడు బందరు పార్కు నుండి ప్రభాత సేవ క్రింద ఎన్నో తన రచనలు శ్రావ్యంగా ఆలపించటం నేనెరుగుదును. సభలలో ఆశువుగా చదివే పద్యాలన్నింటినీ శ్రావ్యంగా ఎలుగెత్తి పాడేవారు.

**నిత్య కర్మిష్ఠి :**

ఉపనయనాది సంస్కారములందిన దగ్గర నుండీ సంధ్యా వందనం, గాయత్ర్యాది మంత్రానుష్ఠానములే కాక 'తర్కవేదాంత సార్వభౌమ' శ్రీ మండలీక వేంకటశాస్త్రి గారు, భాష్యాంత చతుర్వేద అధ్యాయి 'వేద భాస్కర' శ్రీ కుప్పా లక్ష్మావధానులు మొదలైన ఎందరో మహానుభావుల వద్ద ప్రస్థాన త్రయమును శ్రవణం చేసినారు. తెనాలి వాస్తవ్యులు, హనుమదుపాసకులు శ్రీ భాగవతుల అన్నపూర్ణయ్య శాస్త్రిగారి వద్ద ఉపాసనాక్రమముల నెఱిగి శ్రీకృష్ణోపాసకులైనారు. శ్రీ శాస్త్రిగారు ప్రతి సంవత్సరం హనుమజ్జయంతికి 3 రోజులు జరిగే కళ్యాణోత్సవాలకు శ్రీ కుప్పా లక్ష్మావధానులుగారు వైదిక కార్యక్రమములను, మా నాయనగారు ఉత్సవ నిర్వహణ - కళ్యాణోత్సవ

కార్యక్రమములను పర్యవేక్షించెడివారు. వీరిరువురు శ్రీ శాస్త్రిగారికి ఉభయ పార్శ్వములు. సుమారు 20 సం॥లు సాగిన ఈ గురు శుశ్రూష, హనుమత్‌సేవ 'సువర్చలాంజనేయం' ఖండికే మా నాయనగారి హృదయ స్పందన. నాకు మరుపురాని అనుభూతి. శ్రీ శాస్త్రిగారి గురువు శ్రీ జొన్నలగడ్డ శివసుందరరావుగారు, వారి పత్ని కూడా శ్రీ లలితా పరమేశ్వరీ ఉపాసకులు, పాదుకాంత దీక్షాపరులు. దేవీ దివ్యరూప సందర్శన, శ్రవణ, భాషణాది శక్తిమంతులు. వారి వద్ద అరవింద తత్వ దర్శనాన్ని దర్శించారు. దేవీ ఉపాసనా రహస్యములను మా నాయనగారు గ్రహించారు. బహుమంత్ర శాస్త్రవేత్త తూ॥గో॥ జిల్లా ముచ్చుమిల్లి వాస్తవ్యులు శ్రీమాన్ సుదర్శనం నారాయణాచార్యులు మొదలైన వారి వద్ద అనేక మంత్రశాస్త్ర రహస్యములను గ్రహించారు. తాను నిర్మించుకొన్న భవనమునకు బృందావనమని పేరు పెట్టుకుని అందులో తన యిష్ట దైవమైన శ్రీ కృష్ణుని ప్రతిష్ఠించుకుని తాను రచించి - ప్రచురించిన ముకుందమాల, వాసుదేవనామ శతకము ఇత్యాది గ్రంథములను శ్రీ కృష్ణ చరణ ప్రసూనములు చేయుటయే గాక తాను రచించిన 'భ్రమర గీతిక'లోని తానూ ఒక భ్రమరమై జీవితాంతము శ్రీకృష్ణ చరణాంబుజ పానమొనర్చి అయాచిత జీవితమును గడిపినారు. 1929 సం॥లో మా నాయనగారి జీవనోపాధికి కదు గడ్డు కాలమైన సమయములో శ్రీ పట్టాభిగారు "నీవు కటిక దారిద్ర్యమునైనను అనుభవింతువేగాని జ్యోతిషమును నీ ఉపాధికి వినియోగించుకొనవుగదా! " అని ఉత్తరము వ్రాయగా "షడంగమైన జ్యోతిషమును తన పొట్ట కూటికై వినియోగించుకొనను తాను నమ్మిన ఆ శ్రీకృష్ణ పరమాత్మయే తనకు అన్నం పెట్టు" నని తిర్గి ప్రత్యుత్తరమిచ్చిన ధీరోదాత్తుడు, నిత్య సంతుష్టుడు.

నిత్యకర్మానుష్ఠానములో ఎంతో కఠోర నియమములను పాటించెడివారు. మా బంధువుల యిండ్లకు వెళ్ళినను స్వయంపాక భోజనమే చేసెడివారు. అవసానదశలో హాస్పిటల్‌లో ఉండగా తన కోడలిచేత చేతిమీద నీరు పోయించుకుని సంధ్యా వందనలోని అర్ఘ్యప్రధానమొనర్చిన నిత్య కర్మిష్ఠి.

**వంశోద్ధరణ :**

తన వంశోద్ధరణకై లభించిన దైవానుగ్రహం జీవితంలో మరొక ముఖ్యమైన సంఘటన. బందరు, బుట్టాయిపేటలోని శ్రీ మైలవరపు 'అన్నపూర్ణమ్మ' గారి అనుగ్రహము - శ్రీ లక్ష్మీ నృసింహ పాదార్చన ఆయన జీవితానికి ఒక వెలుగు. మా పితరులకు బహు సంతానము నష్టమైనది. తనకిక సంతానప్రాప్తి లేదు వంశము నిర్వంశమగునేమోయని భీతిల్లినప్పుడు పైన చెప్పిన శ్రీ 'అమ్మ'గారి ప్రియ శిష్యుడు, శ్రీ లక్ష్మీ నృసింహ భక్తుడు శ్రీ స్వామి సాక్షాత్కారము కలిగిన శ్రీ తాళ్ళూరి నారాయణరావుగారి పరిచయము కలిగి ఆశ్రమమునకు విచ్చేయుట జరిగినది. శ్రీ స్వామిని తనకు వంశోద్ధారకుని యివ్వమని వేడుకొనుట జరిగినది. ఎన్ని సార్లు వేడుకొన్నను తనకు సంతానము నిల్చెడి యోగము లేదనుటచే ఏమైనను తనకు నిర్వంశముకాని వంశోద్ధారకుడు కావాలని కోరుటచే శ్రీ స్వామి మా నాయనగారికి కలిగిన సంతానమును తనకు "దత్తత" చేయమనుట, "తనకు సంతానము కలిగినచో అటులనే స్వామికి వదలివేయుదు" నని వాగ్దానము చేయగా ఒక వంశ బీజము కలిగినాడు. 'వంశము నిల్పగా ఒక్కడైనన్ కల్గడె' అని ఏనాడో తాను వ్రాసుకొన్నట్లుగా ఏక పుత్రుడై నిలచినాడు. ఆ 'భగవత్కటాక్ష రస ప్రవాహ పాత బిందు కణమే' ఈ వ్యాసకర్త.

## స్వాతంత్ర్య సమరయోధులు :

తన 22వ యేటనే 1921 సం॥లో గాంధీగారు విజయవాడ వచ్చి ఇచ్చిన ఉపన్యాసముచే ఉత్తేజితులై వానపాముల హైస్కూలులో ఉపాధ్యాయ వృత్తిని త్యజించి అసహాయోద్యమంలో పాల్గొన్నారు. 1921 నుండి 1923 వరకు తూర్పు కృష్ణాజిల్లా కాంగ్రెసు ప్రచారకునిగా, 1923-1924 సం॥ బందరు పట్టణ కాంగ్రెస్ కమిటీ సెక్రటరీగాను తన సేవలందించారు. విదేశీ వస్త్ర బహిష్కరణ - స్వదేశీ వస్త్ర ధారణలో తాను ఖద్దరు ధరించుటయేకాక బందరు జాతీయ కళాశాలలో డ్రైయింగ్ & ప్రింటింగ్ విభాగానికి 1921 నుండి 1927 వరకు మేనేజరుగా వ్యవహరిస్తూ పల్నాడు తాలూకాల నుంచి నూరు మంది సాలీలను, మగ్గాలను తాను తిరిగి తీసుకొనివచ్చి ఖద్దరు చేనేత వస్త్రాలను అద్దకం పనులను చేయించారు. అదే బందరు పట్టణానికి కలంకారీ వస్త్రములకు ఖ్యాతిని తెచ్చి పెట్టింది. ఆ మధ్య కాలంలోనే 1923, 1927లలో బొంబాయి, బెంగుళూరు నగరాలలో జరిగిన ఖాదీ ఎగ్జిబిషన్‌కు ప్రతినిధిగా పంపబడి రజత పతకములను, 1928లో మద్రాసులో జరిగిన దక్షిణ భారత ఖాదీ ఎగ్జిబిషన్‌లో గాంధీగారి సువర్ణ హస్తములతో స్వర్ణ పతకమును పొందినారు. సహకార రంగంలో రూరల్ సూపర్‌వైజరుగా 1928 నుండి 1933 వరకు పనిచేశారు. శ్రీ పట్టాభి సీతారామయ్యగారు, చెఱుకువాడ నరశింహంపంతులుగారు, బెజవాడ గోపాలరెడ్డిగారు మొదలైన మహామహుల సహచర్యంలో1930లో ఉప్పు సత్యాగ్రహంచేసి రాజమండ్రి - రాయవెల్లూరు జైలులో కారాగార శిక్ష ననుభవించారు.

ఖాదీ పరిశ్రమలో తన పూర్వానుభవాన్ని పురస్కరించుకుని శ్రీ పట్టాభిగారు ప్రారంభించిన చరఖా సంఘములో క్యాషియర్‌గా 1941 నుండి 1950 వరకు పనిచేస్తూనే ఖద్దరు మూటలను బుజాన వేసుకుని ఊరూరా ఖాదీ ప్రచారం చేశారు. చరఖా సంఘం ముగిసిన తర్వాత ఆంధ్ర బ్యాంక్ స్టాఫ్ క్రెడిట్ సొసైటీ (ప్రస్తుతం కో-ఆపరేటివ్ బ్యాంకు)ను ఆంధ్రబ్యాంకు ఉద్యోగులు ప్రారంభించినపుడు వీరిని ప్రథమ ఉద్యోగిగా దాన్ని ప్రారంభించారు. అందులో 3 సం॥లు పనిచేసి పదవీ విరమణ చేశారు. ఆ తర్వాత తన శేషజీవితాన్ని సాహిత్య వ్యాసంగము, జ్యోతిష, వాస్తు సలహాలలో ఎన్నో వేల మందికి తన విజ్ఞానాన్ని అందించారు.

## మహా ప్రస్థానం :

పింగళివారి మాటల్లో "ఇతని భక్తి విస్తృత వ్యాప్తి కలది అందుచేతనే ఇతడు ఒక భగవద్భక్తుడే కాక గురు భక్తుడు, దేశ భక్తుడు, గాంధీ భక్తుడు, పితృ భక్తుడు, మాతృ భక్తుడు, గోత్ర భక్తుడు".

1987 సం॥ ఆగష్టులో కొద్దిపాటి సుస్తీకి బందరు హాస్పిటల్‌లో చేర్చాం. ప్రముఖవైద్యులు డా॥ అశ్వినీ కుమార్, డా॥ పింగళి గోవిందరావుగార్లు వైద్యం చేస్తున్నారు. ఉండుండి 'ఒరేయ్' అని పిలిచేవారు. 'ఏమిటి నాన్నగారు' అంటే మిమ్ములను కాదురా 'వాడిని' అని చేయెత్తి పైకి ఆకాశం వైపు చూసేవారు. 'మీకేం కావాలి? అని అడిగితే నావైపు, మా కుమారులు ఇద్దరివైపు చూపిస్తూ "మీరు సేవ చేస్తున్నారు కదా! నా కింకా ఏమి కావాలి? 'I am satisfied' అన్నారు. శివకేశవ అభేద తత్వాన్ని ఆ విధంగా "జీవైక్య సంధానమొనర్చి' శ్రీకృష్ణ సన్నిధికి చేరినారు.

# జాతీయ కవి గురుజాడ రాఘవశర్మ

ముదిగొండశాస్త్రి

జాతీయ అవార్డు గ్రహీత

**పదరా ఢిల్లీ వేగ పట్టుకుందాము !**
**స్వాతంత్ర్యధ్వజమట - స్థాపించుదాము ॥పదరా॥**
**నెత్తురు వరదల - నిలిచిన గెడ్డ**
**సత్తువగలదేని - సాగుమోబిడ్డ ॥పదరా॥**
**మర ఫిరంగుల చూచి - మరలిపోబోకు**
**పర ప్రభువు కంటె మేల్ - మరణమె మనకు**

అంటూ వందలాది గేయాలు పాడుతూ స్వాతంత్ర్య ఉద్యమం వైపు నడచిన జాతీయ ఉద్యమ కవి గురుజాడ రాఘవశర్మగారు. వీరు పలికిన ప్రతి పదంలోనూ జాతీయ భావాలు ఇమిడి వుంటాయి. వీరి కవితల్లో భావం ఉరకలేస్తూ పరిగెడుతుంది. ఉద్యమ కవితలు వ్రాసేవారికి ఉండవలసిన లక్షణాలు మన గురుజాడ రాఘవశర్మగారిలో ఉన్నాయి. కాబట్టి ఆయన కవితలకు ఆనాడు ప్రతి ఒక్కరు స్పందించి ఉద్యమంలోకి అడుగుపెట్టారు.

గంభీరమైన భావాలలో, అలతి అలతి పదాలలో చక్కటి కవితలు వ్రాయడం గురుజాడ వారికే చెల్లు. ఉప్పు సత్యాగ్రహం చేస్తున్న సమయంలో ఒకపక్క పోలీసులు లాఠీ చార్జీ చేస్తున్నప్పుడు కూడా గురుజాడ రాఘవశర్మగారు ....

రామ రామ రామాభిరామ రామా ! శ్రీరామా !
లోకనాయక ! పావన నామ ! లోకాభిరామ !
ఎగురుచున్న పరరాజ్య పతాకము ఎగర కొట్టెరండీ !
పేదవానికి గంజిలోనికి ఆధరువీ ఉప్పే
పేదవారికి దారిచూపితే పెంచేది యీ ఉప్పే

అంటూ బుర్రకథ పాడుతూ ఉద్యమకారులకు ఊరట కలిగించారు. ఉప్పు సత్యాగ్రహం సమయంలో గురుజాడను అరెస్టు చేసినప్పుడు కోర్టులో ధైర్యంగా గేయం పాడుతూ బ్రిటిష్‌వారిని తీవ్రంగా దుయ్యపట్టారు.

పల్లె పట్టణముల - పిల్లా జెల్లా కలిసి

బందరు రేవున మేము
సంద్రపు - నీళ్ళు తెచ్చి కాచినాము
ఉప్పు కొల్లగ - వండ జేరాము
చట్టముల్లంఘించియె - కాచినాము
కాని చల్లని - యీ ప్రభుత్వము
సైపనొల్లక - పదత్రోసి నోరు కట్టెనయ్య
ఉప్పుసేయుట మానకింక - దాన
చప్పున రాజ్య మస్తగతము పొందు
అని పాడారు దీనికి బహుమానంగా 9 నెలలు కఠినశిక్ష విధించారు.

స్వాతంత్ర్యము వచ్చిన తరువాత ఆయన ఆనందంతో పురివిప్పిన నెమలిలా పదజాలాన్ని ఎంతో ఆనందంతో ప్రయోగిస్తూ పద్యాలు వ్రాసారు.

సీ॥ నేడుగా తమ మేని నెత్తురులోడ్చి
రాజ్యశ్రీని జేకొన్న యట్టిదినియు
నేడుగా జగతి బానిస జాతి యను పేరు
పొగొట్టుకొన్నట్టి పుణ్యదినము
నేడుగా యెన్నడువీడని దాస్యశృం
ఖలముల ద్రెంచిన ఘన దినమ్ము
నేడుగా పరజాతి నిక త్రోసి రాజని
యాట గట్టించిన యట్టి దినము

సీ॥ నేడుగా దేశమంతా పున్నెము ఫలించి
ఖండ ఖండాతరముల అఖండ యశము
బడిసినట్టి దినము, సంబరముతోడ
జేరుడి స్వాతంత్ర్య భారత వీరులార !

అంటూ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన వీరులందరికి ఆయన పద్యసుమాలు అందించారు. 1947 ఆగష్టు 15వ తేదీన పరజాతిని త్రోసిన రోజని, దేశమాత పున్నెము ఫలించిన దినమని ఎంతో సంబరంగా చెప్పారు. అలాగే అదే రోజు ....

విహరింపవమ్మా - విహరింపవమ్మా
సాతంత్ర్య వినువీధి - జాతీయ జెండా అంటూ

ఆడనీరా - యెగిరి ఆడనీరా - విప్పి
హాయిగా, భారత - జాతీయ జెండా

అంటూ జెండా పై జాతీయ గేయాలు వ్రాసారు. అలాగే

చేయెగురవేయరా - జాతీయజెండా
హాయిగా స్వాతంత్ర్య వాయువులలోన ॥చేయెగురు॥
స్వాతంత్ర్య జాతికిది - చక్కని వెలుగు
జాతి పేరు జగాన - స్థాపింప గలుగు

అంటూ జెండా పాటలు వ్రాసారు.

అలాగే గాంధీ మహత్ముని పై ఎన్నో పాటలు, పద్యాలు వ్రాసారు.

మూగవాడే మన నౌ గాంధీ యంచు
రెండక్షరంబులు పల్క నట్టివాడు

అంటూ వ్రాసారు. అలాగే పట్టాభి పై, రాట్నం పై, విశ్వనాధ సత్యనారాయణ పై వీరు పాటలు పద్యాలు వ్రాసారు.

జాతీయోద్యమ పద్యములు, గేయములు

"జాతీయ జానపద గేయ సంపుటిలలోని ఎన్నో పద్యాలు వీరికి గల జాతీయవాదం, అహింసా వాదంల పై గల విశ్వాసాన్ని చాటి చెబుతాయి.

జెండా వీరుడు తోట నరసయ్యనాయుడు, కోనేరు సెంటరులో జెండా ఎగుర వేసినప్పుడు

కుందు పై జాతీయజెండా ప్రతిష్ఠింప
రండోయి ! రండు ! రా రండు !
దండిగ వైరులు, గుండులు పేల్చిన
చెండుచు, నెత్తురు, కండలురాల్చిన
జెండాఎత్తర ! జాతికి ముక్తి ర
ప్రాణముండి, యభిమానముండి, నిజ ప్రాణములైన బలియొసంగి - మన
జెండా యెత్తర - జాతికి ముక్తిర

అంటూ కోనేరు సెంటరులో దెబ్బ తింటా గురుజాడ రాఘవశర్మ గారి పాటతో ఈ వ్యాసం ముగిద్దాం.

# నేనెఱిగిన గురుజాడ

**చింటకుర్తి అచ్యుతరావు**

**కార్యదర్శి, బృందావనపుర కమిషన్ &**

**హోల్‌సేల్ మర్చంట్స్ అసోసియేషన్, మచిలీపట్నం**

గురుజాడ రాఘవశర్మగారితో నాకున్న పరిచయము చాలా గొప్పది. ఆయనతో మాట్లాడటమే ఒక ఆర్ట్. ఆయన మాట్లాడే ప్రతి మాటలోను ఏదో ఒక ప్రత్యేకత ఉంటుంది. ఒక సాహిత్య పదమో, ఒక జ్యోతిష అంశమో, ఒక పాటో, ఒక పద్యమో, ఒక జాతీయ ఉద్యమ చారిత్రక విషయమో ఆయన నోటివెంట వినబడుతుండేవి. ఏదైనా సమస్య వచ్చినప్పుడు ఆయనతో చెబితే, ఆ సమస్యకు వెంటనే మెరుపులాంటి ఒక సమాధానం యిచ్చేవారు. వెంటనే నా సమస్యకు పరిష్కారం దొరికిందిగదా అని వెళ్ళిపోయేవాడిని. తరువాత కనబడినపుడు "ఏమిటి! అచ్యుతరావు! అప్పుడేదో అడిగావుగా? ఏమైంది? అని అడిగేవారు. నేను వచ్చిన రోజునే మీరు ముడి విప్పారుగా! అని నేననేవాడ్ని. ఇలా మా యిద్దరి అనుబంధం ఒక గురుశిష్య సంబంధమో, స్నేహ బంధమో ఇప్పటికీ నాకు తెలీదు. వ్యాపారమైనా, లావాదేవీలైనా, కుటుంబ సమస్యలైనా ఎవరూ ఎప్పుడూ అడిగితే అప్పుడు వారికి అక్కడ జవాబు దొరికేది. నేను వెళ్లినపుడు ఆయన చుట్టూ చాలా మంది ముహూర్తాలు పెట్టమనో, తాను వ్రాసిన కవిత చూడమనో, ఒక పద్యాన్ని పూరించమనో వస్తూండేవారు. దేవాలయాల ముహూర్తాలు అలాగే రాజకీయ నాయకులు వారు ప్రారంభించే పనులకు ముహూర్తాలు పెట్టమని వస్తూండేవారు. రాఘవశర్మగారు చాలా వేగంగా వారు అడిగిన వాటికి జవాబు చెప్తుండేవారు. ఒకోసారి ఆయన ఒక శాస్త్రవేత్తలాగా కనబడేవారు. పంచె కట్టుకుని జ్యోతిషం చక్రాలు వేసే సామాన్యుడిలాగా కనబడే రాఘవశర్మగారి దగ్గర యిన్ని అంశాలపై పరిజ్ఞానం ఉందా? అని నాకోసారి ఆశ్చర్యము అనిపించింది. నేను వెళ్లినపుడు ఒకసారి జరిగిన సంఘటన నేను యిప్పటికి మరచిపోలేనిది. శర్మగారి దగ్గరకు ఒక పెళ్ళి ముహూర్తం కోసం కొందరు పెద్ద మనుషులు వచ్చారు. ఈయన చాలా సార్లు వారిని త్రిప్పుతున్నారు. క్షణంలో ముహూర్తం పెట్టే శర్మగారు ఎందుకిలా త్రిప్పుతున్నారని వాళ్ళు వెళ్ళిపోయిన తరువాత అడిగాను. ఈ పెళ్ళి కొడుకు జాతకం కుదిరేటట్టు లేదయ్యా! అందుకు చెప్పలేక ఇన్ని రోజులు త్రిప్పుతున్నా. ఆ పెద్ద మనిషి ఎక్కడకీ వెళ్ళడు. మళ్ళీ రేపు వస్తాడు. అప్పుడు పెళ్ళి కుదరదని చెప్పేస్తాలే. వాళ్ళమ్మాయికి ఇంకో సంబంధం చూస్తుకుంటాడు. ఈ మాటలు విన్నప్పుడు నా గుండె జలదరించింది. బరువైన మాట కూడా మృదువుగా చెప్పే స్వభావం ఆయనది. ఆయన నిండైన విగ్రహం, వాక్చాతుర్యం, ముక్కు సూటి ఆలోచనలు నన్నెంతో ప్రభావితం చేసాయి. అందుకే గురుజాడ రాఘవశర్మగారిని నేను మరచిపోలేక పోవుచున్నాను. వారి శతజయంతి ఉత్సవాలు జరుపుకోవడం మన కెంతో గర్వకారణం.



# కీ॥శే॥ 'కవిశేఖర' శ్రీ గురుజాడ రాఘవశర్మగారి

# శతజయంత్యుత్సవ ఆహ్వానము

## కార్యక్రమం

సా॥ 6-00 గంటలకు : **వేదాశీర్వచనం**

ప్రార్థన : **శ్రీమతి విశ్వనాథ శాంత కుమారి & గురుజాడ సిస్టర్స్**

| | | |
|---|---|---|
| కార్యక్రమ వివరణ | : | **గురుజాడ చిరంజీవి,** కవి, వాస్తు, జ్యోతిష్య పండితులు |
| జ్యోతి ప్రజ్వలన | : | **శ్రీ బాడిగ రామకృష్ణ,** బందరు పార్లమెంట్ సభ్యులు |
| చిత్రపట ఆవిష్కరణ | : | **శ్రీ ద్వైత రామచంద్రశాస్త్రి**<br>సెక్రటరీ & కరస్పాండెంట్, హిందూ కాలేజి అనుబంధ సంస్థలు |
| అధ్యక్షోపన్యాసం | : | **శ్రీ బోయిన వెంకటేశ్వరరావు,** I.A.S<br>జడ్జి - డిస్ట్రిక్ కన్స్యూమర్ ఫోరం, కాకినాడ |
| అనుగ్రహ భాషణ | : | శ్రీ సిద్ధేశ్వరీ పీఠాధిపతులు (కుర్తాళం)<br>**శ్రీశ్రీశ్రీ సిద్ధేశ్వరానంద భారతీమహాస్వామీజీ** |
| ముఖ్య అతిథి ప్రసంగం | : | **శ్రీ బాడిగ రామకృష్ణ,** బందరు పార్లమెంట్ సభ్యులు |
| సంచిక ఆవిష్కరణ | : | **గౌ॥ శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు**<br>ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉన్నత విద్యాశాఖా మంత్రి |

## ప్రసంగములు

**శ్రీ పేర్ని వెంకట్రామయ్య (నాని),** బందరు శాసన సభ్యులు

**శ్రీ మండలి బుద్ధప్రసాద్,** అవనిగడ్డ శాసన సభ్యులు

**శ్రీ బూరగడ్డ వేదవ్యాస్,** మల్లేశ్వరం శాసన సభ్యులు

**శ్రీ బచ్చుల అర్జునుడు,** మున్సిపల్ ఛైర్మన్, మచిలీపట్నం

**శ్రీ కూచిభొట్ల చంద్రశేఖర శర్మ,** మైసూర్ దత్త పీఠ ఆస్థాన విద్వాంసులు

అంశం : **మహా మనీషి - గురుజాడ**

**శ్రీ పువ్వాడ తిక్కన సోమయాజి,** రిటైర్డ్ ఎల్.ఐ.సి ఆఫీసర్

అంశం : **'కవి - పండితుడు - కవిశేఖర గురుజాడ'**

**డా॥ బృందావనం ధన్వంతరి ఆచార్య** అధ్యక్షులు - హిందూ కాలేజి అనుబంధసంస్థలు

అంశం : **బహుముఖ ప్రజ్ఞాశాలి - గురుజాడ**

**శ్రీ యాబలూరి లోకనాథశర్మ,** అధ్యక్షులు, జ్యోతిష్య విద్యాపీఠం, విజయవాడ

అంశం : **జ్యోతిష్య శాస్త్రవేత్త - రాఘవశర్మ**

**శ్రీ చింతకుర్తి అచ్యుతరావు**

కార్యదర్శి - బృందావనపుర కమీషన్ & హోల్‌సేల్ మర్చంట్స్ అసోసియేషన్

అంశం - **నేనెరిగిన గురుజాడ రాఘవశర్మగారు**

**శ్రీ ఆర్.డి.ఎల్. నరసింహమూర్తి,** సంపాదకులు - ఉదయసంచారి

అంశం - 'విశిష్ట వ్యక్తి - రాఘవశర్మ'

వందన సమర్పణ - **శ్రీ ముదిగొండ శాస్త్రి**

ప్రభుత్వ పాఠ్య పుస్తకాల రచయిత

**కార్యక్రమ అనంతరం విశిష్ట వ్యక్తులకు సన్మానం**

## ఆహ్వాన సంఘం

అధ్యక్షులు : **శ్రీ పేర్ని వెంకట్రామయ్య (నాని),** బందరు శాసనసభ్యులు

సమన్వయకర్త : **శ్రీ దింటకుర్తి అచ్యుతరావు**

ఉపాధ్యక్షులు : **డా॥ బి.ధన్వంతరి ఆచార్య**

'కళాబంధు' **శ్రీ చలమలశెట్టి నాంచారయ్య**

**శ్రీ గుడివాడ రామచంద్రరావు**

**డా॥ శ్రీ రావి రంగారావు**

కార్యదర్శులు : **శ్రీ గురుజాడ చిరంజీవి,** (G.D.N. Sharma)

**శ్రీ సి. శేషాచార్యులు** (అప్పాజీ)

సంయుక్త కార్యదర్శులు : **శ్రీ కొల్లు శ్రీనివాసరావు,** M.D. City Cable

**శ్రీ ముదిగొండ శాస్త్రి**

## కార్యవర్గ సభ్యులు

శ్రీ గురుజాడ వెంకటేశ్వరరావు
శ్రీ గుడివాడ వెంకట గున్నయ్యశెట్టి
శ్రీ శిర్విశెట్టి సత్యన్నారాయణ (తాతారావు)
శ్రీ ఆర్.డి.ఎల్. నరశింహమూర్తి
శ్రీ సి.వి.ఎస్. రామకృష్ణ
శ్రీ దొండపాటి దేవదాసు
శ్రీ ఎ.ఆర్.కె. మూర్తి
శ్రీ కె.వై.యల్. నరసింహం
శ్రీ యం.కామశాస్త్రి
శ్రీ చలమలశెట్టి కోటేశ్వరరావు
శ్రీ విశ్వనాథ సత్యనారాయణ
శ్రీ ద్వైత శివరామ శాస్త్రి
శ్రీ ద్వైత లక్ష్మణశాస్త్రి
శ్రీ చిత్తజల్లు నాగేశ్వరరావు
శ్రీ బొమ్మిడి శ్రీరాములు
శ్రీ మద్దుల గిరీష్ కుమార్

డా॥ పింగళి గోవిందరావు
డా॥ ఎ. అశ్వనీకుమార్
శ్రీ కొల్లూరి కోటేశ్వరరావు
శ్రీ జంధ్యాల రాధాకృష్ణ
శ్రీ కారుమూరి రాజేంద్రప్రసాద్
శ్రీ విడియాల చక్రవర్తి
శ్రీ కొట్టి రామారావు
శ్రీ ఎస్. కృష్ణాజీ
శ్రీ కొల్లూరు రామకృష్ణారావు
శ్రీ ఎమ్. వి. సీతాపతిరావు
శ్రీ జి.యస్.వి.ఆర్.పి. సత్యన్నారాయణ
శ్రీ కె. శివకుమార్ (ఆడిటర్)
శ్రీ యం. నాగేంద్ర కుమార్ (ఆడిటర్)
శ్రీ వేమూరి రామకృష్ణ
శ్రీ ఘంటసాల పద్మనాభ శర్మ
శ్రీ పి. మురళీకృష్ణ (ఇంజినీర్)

మనుమలు, మనుమరాళ్ళు, అల్లుళ్ళు, కోడళ్ళు మరియు బృందావన్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్ & విష్ణు ఏజన్సీస్ స్టాఫ్

# 'కవిశేఖర' శ్రీ గురుజాడ రాఘవశర్మగారి శతజయంత్యుత్సవ సంక్షిప్త పరిచయము

**డా॥ మాదిరాజు రామలింగేశ్వరరావు**

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, కవి, పండితులు, వాస్తు జ్యోతిష శాస్త్రవేత్త శ్రీ గురుజాడ రాఘవశర్మగారి శత జయంత్యుత్సవము 2004వ సంవత్సరం జూన్ 20వ తేదీన మచిలీపట్నం, హిందూ కళాశాల ఆడిటోరియంలో పూజ్యశ్రీ సిద్ధేశ్వరీ పీఠాధిపతులు, రాష్ట్ర మంత్రివర్యులు, పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులు, పురప్రముఖులు, కవులు, పండితులు, వాణిజ్య, పారిశ్రామికవేత్తల సమక్షంలో కన్నుల పండుగగా జరిగినది.

సాయంత్రం 5 గంటలకు అతిధులకు తేనీటి విందు ఇచ్చే కార్యక్రమము ఒకవైపు కొనసాగుతుండగా మచిలీపట్నం యువగీతిక వారిచే 'కవిశేఖర' శ్రీ గురుజాడ రాఘవశర్మగారు రచించిన దేశభక్తి గీతాలు కర్ణపేయంగా స్ఫూర్తిదాయకంగా ఆలపించబడ్డాయి.

సాయంత్రం 6-00 గంటలకు శిష్య - ప్రశిష్య - పరివార సమేతముగా విచ్చేసిన 'పూజ్య అతిథి' శ్రీ సిద్ధేశ్వరీ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ సిద్ధేశ్వరానంద భారతీస్వామిజీని శ్రీ రాఘవశర్మగారి పుత్రులు శ్రీ చిరంజీవిగారు, వారి కుటుంబ సభ్యులు, యితర పుర ప్రముఖులు, ఆహ్వాన సంఘ సభ్యులతో కలిసి వేదనాదము, మంగళవాద్య వాదనలతో పూర్ణ కుంభముతో స్వాగతము పలికి సభామండపమున ఆశీనులను చేసిరి.

శ్రీ కె.వై.యల్. నరశింహం అటు పిమ్మట వేదిక మీదకు సభకు అధ్యక్షత వహించవలసినదిగా కాకినాడ డిస్ట్రిక్ట్ కన్స్యూమర్స్ ఫోరం జడ్జిగా సేవలందిస్తున్న శ్రీ బోయిన వెంకటేశ్వరరావు, ఐ.ఎ.ఎస్‌గారిని తొలుత ఆహ్వానించారు. అటు పిమ్మట ఈ కార్యక్రమం సందర్భంగా ప్రత్యేకంగా ఆవిష్కరించనున్న సంచికను ఆవిష్కరించేందుకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యాశాఖామాత్యులు గౌ॥ శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావుగారిని, బందరు పార్లమెంటు సభ్యులు శ్రీ బాడిగ రామకృష్ణగారిని ఆహ్వానించారు. వీరుకాక వేదికపై బందరు శాసన సభ్యులు శ్రీ పేర్నివెంకట్రామయ్య (నాని),మల్లేశ్వరం శాసన సభ్యులు శ్రీ బూరగడ్డ వేదవ్యాస్, మచిలీపట్నం పురపాలక సంఘ అధ్యక్షులు శ్రీ బచ్చుల అర్జునుడుగారు, హిందూ కాలేజి మరియు అనుబంధ సంస్థల అధ్యక్షులు డా॥ శ్రీ బృందావనం ధన్వంతరీ ఆచార్యులు, సెక్రటరీ మరియు కరస్పాండెంట్ శ్రీ ద్వైత రామచంద్రశాస్త్రి, రిటైర్డ్ ఎల్.ఐ.సి. ఆఫీసరు శ్రీ పువ్వాడ తిక్కనసోమయాజి గారు, విజయవాడ, జ్యోతిష విద్యా పీఠం అధ్యక్షులు శ్రీ యాబలూరి లోకనాధశర్మగారు, బృందావనపుర కమిషన్ & హోల్‌సేల్ మర్చంట్స్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ దింటకుర్తి అచ్యుతరావుగారు, ఉదయ సంచారి సంపాదకులు శ్రీ ఆర్.డి.ఎల్.

నరశింహమూర్తిగారు, శ్రీ మాజేటి సీతాపతిరావు, తదితరులు సాదరంగా స్వాగతింపబడి ఆసీనులైనారు.

బందరు పార్లమెంటు సభ్యులు శ్రీ బాడిగ రామకృష్ణగారి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ఆరంభమయింది. కవిశేఖర శ్రీ గురుజాడ రాఘవశర్మగారి తైలవర్ణ చిత్రాన్ని హిందూ కళాశాల మరియు అనుబంధ సంస్థలకు సెక్రటరీ & కరస్పాండెంట్ అయిన శ్రీ దైత రామచంద్రశాస్త్రిగారు ఆవిష్కరించారు.

వేదాశ్వీరచనంతో సభా కార్యక్రమం ఆరంభమయింది. కవి, వాస్తు, జ్యోతిష పండితులు 'కవిశేఖర' శ్రీ గురుజాడ రాఘవశర్మగారి కుమారుడు శ్రీ గురుజాడ చిరంజీవి తన తండ్రిగారి పట్ల శ్రద్ధాభక్తులను ప్రకటిస్తూ కార్యక్రమ రూపకల్పన ఎలా జరిగిందో, అందుకు ఎవరెవరు సహకరించారో సంక్షిప్తంగా వివరించారు. శ్రీమతి విశ్వనాథ శాంతకుమారి మరియు గురుజాడ సిస్టర్స్ ప్రార్థనతో ఆరంభమయిన ఈ కార్యక్రమం ఆద్యంతం హృద్యంగా సాగింది.

డాక్టర్ బోయిన వెంకటేశ్వరరావుగారు తన అధ్యక్షోపన్యాసంతో వేదిక నలంకరించిన ప్రతి వ్యక్తితో తన పరిచయాన్ని, వారి విశిష్ఠతలను వివరించారు. ముఖ్యంగా శ్రీ సిద్ధేశ్వరీపీఠాధిపతులు పూర్వాశ్రమంలో డాక్టర్ ప్రసాదరాయకులపతిగా ఉన్నప్పుడు వారితో ఉన్న అనుబంధాన్ని జ్ఞాపకం చేసుకుని వారు నేడున్న అత్యున్నత ఆధ్యాత్మిక పీఠానికి, స్వామీజీకి అంజలి ఘటించారు. శ్రీ గురుజాడ రాఘవశర్మగారి రచనలను గురించి ముఖ్యంగా 'కల్పలత' ను గురించి ఆ రచనా వైశిష్ట్యాన్ని గురించి వివరించారు. రాయవెల్లూరు లోనూ, రాజమండ్రిలోనూ కారాగార శిక్షననుభవిస్తూ శ్రీ గురుజాడ రాఘవశర్మగారు రచించిన స్వాతంత్ర్య గీతాలను ఆ గీతాలలో ప్రతి ఫలించిన దేశభక్తిని సోదాహరణంగా వివరించారు. శ్రీ గురుజాడ రాఘవశర్మగారికి పోతన అన్నా, దేవకీనందనుడు శ్రీ కృష్ణుడన్నా అమితమైన అభిమానమని చెప్పారు. సిద్ధేంద్ర యోగి మీద శ్రీ గురుజాడ రాఘవశర్మగారు రచించిన పుస్తకాన్ని ప్రచురించమని శ్రీ చిరంజీవి గారిని శ్రీ డాక్టర్ బోయిన వెంకటేశ్వరరావుగారు కోరారు.

ఈ జయంత్యుత్సవ సందర్భముగా ఎందరో కవి, పండిత ప్రముఖుల వ్యాసాలు, శ్రీ శర్మగారికి పలు సందర్భాలలో సమర్పించిన సన్మాన పత్రములు, వారి జీవిత కాలములో అనేకానేక సాహిత్య, రాజకీయ, సన్మాన సభలలో ఎందరెందరో ప్రముఖులతో కలిసి వేదికనలంకరించిన ఫోటోలతోను ఎంతో సర్వాంగ సుందరంగా వెలువరించిన సంచికను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉన్నత విద్యాశాఖామాత్యులు గౌ॥ శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావుగారు ఆవిష్కరించిన అనంతరం ప్రసంగిస్తూ శ్రీ రాఘవశర్మగారితో తన తండ్రికిగల పరిచయం గురించి గాంధీజీతో వారికున్న సాన్నిహిత్యాన్ని గురించి వారు చేసిన సాహిత్య సేవను గురించి విన్నాననీ ఆ మహనీయుని శతజయంతి ఉత్సవాలలో పాల్గొనగల్గి నందుకు చాలా ఆనందిస్తున్నాని, అసెంబ్లీ సమావేశం మరుసటి రోజు ఆరంభమవుతున్నందున ఎక్కువ సేపు ఉండలేకపోతున్నానని అన్నారు. వారికి కుర్తాళం

పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సిద్ధేశ్వరానంద భారతీ మహాస్వామి జ్ఞాపికను ప్రదానం చేశారు.

మల్లేశ్వరం శాసనసభ్యులు శ్రీ బూరగడ్డ వేదవ్యాస్‌గారు మాట్లాడుతూ శ్రీ రాఘవశర్మగారిని గురించి తన తండ్రి గారు తరచూ చెప్తుండేవారని, బందరు పట్టణం గర్వించదగ్గ స్వాతంత్ర్య సమరయోధుడు కవిశేఖరుడు శ్రీ రాఘవశర్మగారని ప్రస్తుతించారు. మద్రాసులో జరిగిన దక్షిణ భారత ఖాదీ ఎగ్జిబిషన్‌లో గాంధీగారి సువర్ణ హస్తములతో స్వర్ణ పతకమును పొందిన విషయాన్ని శ్రీ వేదవ్యాస్ శ్లాఘించారు. సినిమా మరియు టి.వి. ఛానల్స్ ప్రభావం వల్ల క్రమేపీ అంతరిస్తున్న భారతీయ సంస్కృతికి పూర్వ వైభవాన్ని కల్గించటానికయినా శ్రీ రాఘవశర్మగారి రచనలను విద్యార్థులకు పాఠ్య పుస్తకములుగాను, గ్రంథాలయములకు పఠన పుస్తకములుగాను నిర్ణయించ వలసిన అవసరం ఎంతైనా ఉందని ఈ సభలో విద్యాశాఖామాత్యులు కూడా ఉన్నారు కనుక వారు తప్పక సహకరిస్తారని ఆశిస్తున్నానని అన్నారు.

ఆ తర్వాత శ్రీ సిద్ధేశ్వరీ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ సిద్ధేశ్వరానంద భారతీమహా స్వామి గారికి శ్రీ క్రైమైయల్. నరసింహం ఆహ్వాన సంఘం తరపున సన్మాన పత్రాన్ని చదివి వినిపించగా, శ్రీ గురుజాడ రాఘవశర్మగారి కుమారులు శ్రీ చిరంజీవిగారు, వారి కుటుంబ సభ్యులు స్వామిజీని భక్తి శ్రద్ధలతో సన్మానించి సన్మాన పత్రాన్ని సమర్పించారు.

ఆ తర్వాత కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠాధిపతులు తమ అనుగ్రహ భాషణంచేస్తూ, శ్రీ గురుజాడ రాఘవశర్మగారితో తమ పూర్వాశ్రమంలో గల అనుబంధాన్ని తెలియజేశారు. తమ భాషణంలో వారు తొలుత దక్షిణదేశం చివర చిత్రానదీ తీరంలో కన్యాకుమారి అగ్రానికి దగ్గరగా కుర్తాళంలో శ్రీ సిద్ధేశ్వరీ పీఠం తెలుగు వారి పీఠంగా కొనసాగుతున్న వివరాలు చెప్పారు. మౌనస్వామి శ్రీ శివచిదానంద సరస్వతికి వారు అంజలి ఘటించారు. కుర్తాళం పీఠానికి మౌన స్వామి తరువాత వచ్చిన పీఠాధిపతులిద్దరూ బందరు వారేనని ఈ సందర్భంగా వారు గుర్తుచేశారు. మౌనస్వామి తరువాత పీఠాన్ని అలంకరించిన శ్రీ విమలానంద భారతి – పూర్వాశ్రమంలో కానుకొల్లు త్రివిక్రమ రామారావుగారు హిందూ హైస్కూలులో టీచరు. వారితోనే శ్రీ చల్లపిళ్ళ వేంకటశాస్త్రిగారున్నూ టీచరు. వారి శిష్యులే పింగళి లక్ష్మీకాంతంగారు. వారు నాకు యూనివర్సిటిలో ఆచార్యులు. వారి వద్దనే పి. హెచ్.డి చేసారు. వారి తరువాత పీఠానికి వచ్చినటువంటి విమలానంద త్రివిక్రమ రామానంద భారతీ స్వామి పూర్వాశ్రమంలో చిట్టూరి రామారావుగారు కూడా బందరు వారే. ఈ విధంగా బందరు పట్టణం తమకు సాహిత్యపరంగా పింగళి లక్ష్మీకాంతం గారి వలనా, ఆధ్యాత్మికపరంగా శ్రీశ్రీశ్రీ విమలానంద భారతీ స్వామి, శ్రీశ్రీశ్రీ త్రివిక్రమ రామానంద భారతీ స్వామిగార్ల వలన "గురు స్థానం" అయిందని చెప్పారు. ఆ విధంగా లౌకిక, అలౌకిక 'గురు' పరంపరకు సంబంధించిన ఒక అత్యద్భుత పవిత్ర ప్రదేశమైన బందరు పట్టణంలోనికి అడుగు పెట్టినందుకు తమకు చాలా సంతోషంగా ఉందన్నారు. శ్రీ రాఘవశర్మగారిని తాము 1960వ సంవత్సరము యందు నుండి కూడా ఎరుగుదునని చెప్పారు. గుంటూరు పట్టణంలో శ్రీ మిన్నికంటి గురునాథ



యువగీతిక, మచిలీపట్నం వారిచే శర్మగారు రచించిన
జాతీయ గీతాల సంగీత విభావరి



పూజ్య అతిథి శ్రీ.శ్రీ.శ్రీ సిద్ధేశ్వరానంద భారతీస్వామి వారిని
గురుజాడ చిరంజీవి గారు పూర్ణకుంభంచే ఆహ్వానము



వేదపండితుల స్వస్తి వాచనతో సభా ప్రారంభం



విశ్వనాధ శాంతకుమారి మరియు గురుజాడ సిస్టర్స్‌వారు ఆలపిస్తున్న ప్రార్థన



ఆహ్వానితులను వేదికపైకి ఆహ్వానిస్తున్న శ్రీ కె.వై.ఎల్.నరశింహం



ఆహ్వాన సంఘ అధ్యక్షులు, బందరు నియోజకవర్గ శాసన సభ్యులు
శ్రీ పేర్ని వెంకట్రామయ్య (నాని) గారిని ఆహ్వానిస్తున్న శ్రీ విశ్వనాధ సత్యనారాయణగారు

*With Best compliments from :*








మంత్రివర్యులు శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావుగారిని
ఆహ్వానిస్తున్న శ్రీ గురుజాడ వెంకటేశ్వరరావుగారు



శ్రీ బాడిగ రామకృష్ణగారిని ఆహ్వానిస్తున్న శ్రీ దింటకుర్తి అచ్యుతరావుగారు,
సిటీ కేబుల్ యం.డి. శ్రీ కొల్లు శ్రీనివాసు, శ్రీ ముదిగొండశాస్త్రి



గురుజాడ చిరంజీవిగారు తన తండ్రిగారి జయంత్యుత్సవ
ప్రాముఖ్యతను గూర్చి వివరణ



బందరు పార్లమెంటు సభ్యులు
గౌ॥ శ్రీ బాడిగ రామకృష్ణగారిచే జ్యోతి ప్రజ్వలన





శ్రీ గురుజాడ రాఘవశర్మగారి తైలవర్ణ చిత్ర పటాన్ని ఆవిష్కరించి,
ప్రసంగిస్తున్న హిందూ కాలేజి మరియు అనుబంధ సంస్థల సెక్రటరీ & కరస్పాండెంట్ శ్రీ దైత రామచంద్రశాస్త్రిగారు



జ్యోతిష విద్యాపీఠ అధ్యక్షులు శ్రీ యాబలూరి లోకనాధశర్మగారి
ప్రసంగ అనంతరం వారిని సత్కరిస్తున్న శ్రీ జి.ఆర్.కె.ఎస్.ఎన్.శర్మ



ప్రసంగిస్తున్న బృందావనపుర కమీషన్ & హోల్‌సేల్ మర్చంట్స్ అసోసియేషన్
కార్యదర్శి శ్రీ దింటకుర్తి అచ్యుతరావు



ప్రసంగిస్తున్న ఎల్.ఐ.సి రిటైర్డ్ ఆఫీసరు శ్రీ పువ్వాడ తిక్కన సోమయాజీగారు



శ్రీ పువ్వాడ తిక్కన సోమయాజీగారిని సత్కరిస్తున్న
డా॥ రావి రంగారావుగారు



హిందూ కాలేజి అనుబంధ సంస్థల అధ్యక్షులు డా॥ బృందావనం ధన్వంతరీ
ఆచార్యులుగారిని సత్కరిస్తున్న శ్రీ యం.కామశాస్త్రి



శ్రీ బోయిన వెంకటేశ్వరరావుగారిని సత్కరిస్తున్న శ్రీ ఎ.ఆర్.కె. మూర్తిగారు




సభాధ్యక్షులు బోయిన వెంకటేశ్వరరావుగారు అధ్యక్షోపన్యాసం
వేదికను అలంకరించిన శ్రీ స్వామిజీ, విద్యాశాఖామాత్యులు



శ్రీ స్వామిజీని పుష్పమాలాంకృతులను
శ్రీ గురుజాడ చిరంజీవి మరియు వారి కుమారులు





శ్రీ స్వామిజీకి సన్మానపత్రం సమర్పిస్తున్న శ్రీ గురుజాడ చిరంజీవిగారు మరియు ఆహ్వాన సంఘ సభ్యులు
అనంతరం అనుగ్రహ భాషణం చేస్తున్న శ్రీ స్వామిజీ



శ్రీ స్వామిజీకి జ్ఞాపిక సమర్పిస్తున్న గురుజాడ చిరంజీవిగారు
కుటుంబ సభ్యులు మరియు ఆహ్వాన సంఘ సభ్యులు



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉన్నత విద్యాశాఖామాత్యులు
గౌ॥ శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావుగారిచే జయంత్యుత్సవ సంచిక ఆవిష్కరణ



ప్రసంగిస్తున్న శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావుగారు



శ్రీ స్వామిజీ చేతుల మీదుగా జ్ఞాపికను అందుకుంటున్న శ్రీ పిన్నమనేని



ప్రసంగిస్తున్న మల్లేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యులు
శ్రీ బూరగడ్డ వేదవ్యాస్‌గారు



శ్రీ స్వామిజీ చేతుల మీదుగా జ్ఞాపికను అందుకుంటున్న శ్రీ బూరగడ్డ వేదవ్యాస్



ప్రసంగిస్తున్న మచిలీపట్నం మున్సిపల్ ఛైర్మన్ శ్రీ బచ్చుల అర్జునుడు



వారికి జ్ఞాపికను అందజేస్తున్న శ్రీ ఆర్.డి.ఎల్. నరసింహమూర్తిగారు

శర్మగారి ఇంటికి శ్రీ రాఘవశర్మగారు తరచూ వస్తూ ఉండేవారు. అక్కడకు తనకు కబురు చేయగా తమ పూర్వాశ్రమంలో తరచూ కలిసేవారట. అలా వచ్చినపుడే స్వామిజీ యింటికి కూడా వస్తుండేవారట. అప్పుడు ఆధ్యాత్మిక విషయములను గురించి, యోగ సాధనను గురించి వారితో చర్చలలో పాల్గొనే వాడినని స్వామిజీ గుర్తు చేసుకున్నారు. స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్న సిద్ధులు, యోగులు, ఆత్మలతో మాట్లాడే శక్తి శ్రీ కాళీమాత తనకు ప్రసాదించిందని ఆ విధంగా వారి గురించి తాము చేసిన పరిశోధనను గురించి శ్రీ రాఘవశర్మగారితో చర్చించేవాడినని చెప్పారు. జిల్లెళ్ళమూడి అమ్మవారి జాతకం వ్రాసిన ఖ్యాతి, ఆమె గత జన్మను గురించి కూడా చెప్పగల్గిన శక్తి కల్గిన శ్రీ రాఘవశర్మగారికి ఉత్తమ జ్యోతిష శాస్త్రజ్ఞుని గౌరవం దక్కుతుందని స్వామిజీ చెప్పారు. స్వాతంత్ర్య ఉద్యమం జరిగే రోజుల్లో బ్రిటీష్ ప్రభుత్వాన్ని ఎదిరించి కవిత్వం చెప్పిన వారి సంఖ్య చాలా స్వల్పమని, అందులో శ్రీ గురుజాడ రాఘవశర్మగారు ఒకరవటం గర్వించదగ్గ విషయమని చెప్పారు. పండిత ప్రకాండులు జార్జి ప్రభువును ఆంగ్లేయ అధికారులను కీర్తించిన సమయంలో శ్రీ గురుజాడ రాఘవశర్మగారు ధిక్కరిస్తూ సాహసించి స్వాతంత్ర్య గీతాలను రచించారని ప్రశంసించారు.

గాంధీగారు ఒక సామాన్య మానవుడు కాదు ఆయనలో ఒక సిద్ధుడో, యోగియో ప్రవేశించి ఉండాలి లేకపోతే ఇన్ని లక్షలు, కోట్లమంది ఆయన మాటను ఎలా శిరసావహించి స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొని ఉంటారు? స్వాతంత్ర్య సమరంలో పాల్గొనుటకు భక్తిభరితమైన కవిత్వం వ్రాసి సమాజానికి అందించాలి అని దేవతలు కొంతమంది సిద్ధపురుషులను మానవ లోకానికి పంపిస్తూ ఉంటారు. అలా పంపించిన వ్యక్తుల్లో శ్రీ రాఘవశర్మగారు ఒకరని అన్నారు.

శర్మగారు ఇట్టి విశిష్ఠ రచనలు చేసారంటే వారిలో ఏదో జన్మాంతర సంస్కారం ఉండి ఉంటుందని వారి రచనలు చదివితే తనకు అనిపించిందని స్వామిజీ అన్నారు. శ్రీ గురుజాడ రాఘవశర్మగారి చిత్ర పటాన్ని చూస్తుంటే పలు కాంతి కిరణాలు తేజఃపుంజాలు ప్రసరిస్తున్నాయని అందులో ఆయన సజీవులై యున్నారని తాను విశ్వసిస్తున్నానని అన్నారు. ఆయనకు బృందావన నామము, బృందావన ధామము, బృందావన కృష్ణుడన్న ఎనలేని భక్తి. ఆ బృందావన ధామంలో ఆయన తప్పక ఉన్నారు. మీరెప్పుడైనా వెళ్ళి చూసిరండి. ఈ సారి బందరు వచ్చినప్పుడు వెళ్ళి వారిని దర్శించి ఆయన ఆశీర్వచనము పొందుతానని ఆయన యందుగల భక్తిని చాటుకున్నారు. అలాంటి వ్యక్తి వంశీయులు, వారి కుమారులు, మనుమలు ధన్యులు. అలాంటి వ్యక్తి శతజయంత్యుత్సవము చేసి బందరు పట్టణవాసులు తమ కర్తవ్యాన్ని నెరవేర్చు కున్నారని శ్లాఘించారు. అటువంటి మహనీయునికి నివాళులర్పించే కార్యక్రమంలో పాల్గొనటం తనకు ఎంతో సంతోషకరమైన విషయం అన్నారు.

విజయవాడ జ్యోతిష విద్యాపీఠం అధ్యక్షులు శ్రీ యాబలూరి లోకనాథ శర్మగారు మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ సిద్ధేశ్వరానంద భారతీ మహాస్వామిని వాగ్దేవీ స్వరూపంగా అభివర్ణించారు. జగద్గురువయిన శ్రీ

కృష్ణ భగవానుని తత్త్వాన్ని ఎరిగినందున శ్రీ రాఘవశర్మగారు "గురుజాడ"లో నడిచిన వ్యక్తియని ప్రశంసించారు. శ్రీ రాఘవశర్మగారు తమ తండ్రికి చాలా ఆప్తులని ఇద్దరూ సమ వయస్కులని చెప్పారు. శ్రీ రాఘవశర్మగారు ఉపాసనాపరుడయినందున అత్యుత్తమ జ్యోతిష్కుడు కాగల్గారని అన్నారు. శ్రీ గురుజాడ గొప్ప "ద్రష్ట మహర్షి" అని శ్రీ యాబలూరి లోకనాథశర్మగారు కీర్తించారు.

హిందూ కళాశాల మరియు అనుబంధ సంస్థలకు సెక్రటరీ & కరస్పాండెంట్ అయిన శ్రీ దైత రామచంద్ర శాస్త్రి గారు మాట్లాడుతూ శ్రీ రాఘవశర్మగారు తమ కుటుంబానికి ఎంతో సన్నిహితులని చెప్పారు. శ్రీ రాఘవశర్మగారు ముఖతః స్వాతంత్ర్య సంగ్రామంలో తాము నిర్వహించిన పాత్రను వివరించి చెప్తుండేవారని, తాము వారి మాటలను విని ఎంతో స్ఫూర్తిని పొందగల్గామని చెప్పారు.

జీవిత బీమా సంస్థలో ఆఫీసరుగా పనిచేసి రిటైరయిన శ్రీ పువ్వాడ తిక్కనసోమయాజిగారు శ్రీ గురుజాడ రాఘవశర్మగారి కవిత్వాన్ని గురించి, పాండిత్యాన్ని గురించి ప్రసంగిస్తూ తమ తండ్రిగారు 'కవిపాదుషా' శ్రీ పువ్వాడ శేషగిరిరావుగారికి శ్రీ రాఘవశర్మగారు 'బంధువు', 'ఆత్మ బంధువు', 'కవితా బంధువు' అని చెప్పారు. మరో లోకంలో దేవేంద్ర సభలో వారిద్దరూ సమావిష్టులై ఈ కార్యక్రమాన్ని గురించి ముచ్చటించుకుంటూ సంతోషాన్ని పొందుతూ ఉంటారని శ్రీ సోమయాజిగారు అన్నారు. శ్రీ శర్మగారు తమ రచనలో చూపించిన "అద్వైతసిద్ధాంత" స్వరూపాన్ని వారు సోదాహరణంగా వివరించారు. శ్రీ శర్మగారు రచించిన పద్యములను వారి గొంతుకతో వినే అదృష్టం తమకు కల్గిందని శ్రీ తిక్కన సోమయాజిగారన్నారు.

'ఉదయ సంచారి' పత్రికా సంపాదకులు శ్రీ ఆర్. డి.ఎల్. నరసింహమూర్తిగారు ప్రసంగిస్తూ 'జంతూనాం నరజన్మ దుర్లభం' అంటూ విప్రత్వం, వైదిక కర్మలను పరిపూర్ణంగా నిర్వర్తించిన శ్రీ రాఘవశర్మగారు సార్ధక జన్ములని ప్రస్తుతించారు. తమ కుటుంబానికి రాఘవశర్మగారితో అరుపదులకు పైగా అనుబంధం ఉందని చెప్పారు. 'జయరాత్రాలు' చాలా అద్భుతంగా తమ తండ్రిగారు జరిపిన సందర్భంలో శ్రీ రాఘవశర్మగారు జ్యోతిష సంబంధమైన కార్యక్రమాన్ని నిర్వహించారన్నారు. అటు స్వాతంత్ర్య సమరయోధునిగా ఇటు జ్యోతిషశాస్త్రవేత్తగా రెండు పరస్పర విరుద్ధమైన ప్రవృత్తులకు ప్రతినిధిగా శ్రీ రాఘవశర్మగారు నిలిచారని ప్రస్తుతించారు. కృష్ణాపత్రికను తన సంపాదకత్వంలో నిర్వహిస్తున్నప్పుడు శ్రీ రాఘవశర్మగారు తమకు తగు సూచనలు చేస్తూ, మంచి కవిత్వాన్ని పత్రికకు అందించే వారని శ్రీ నరసింహమూర్తిగారు జ్ఞాపకం చేసుకున్నారు.

బృందావనపుర కమీషన్ మరియు హోల్‌సేల్ మర్చంట్స్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ దింటకుర్తి అచ్యుతరావు మాట్లాడుతూ బందరులో జరిగిన ఏ కార్యక్రమంలోనయినా శ్రీ రాఘవశర్మగారిని ముందు వరుసలో ఆసీనులను చేసి నిర్వాహకులు తమ గౌరవాన్ని ప్రకటించుకొనేవారని అన్నారు. శ్రీ రాఘవశర్మగారి రచనల వైశిష్ట్యాన్ని గురించి కూడా

శ్రీ అచ్యుతరావుగారు ప్రేక్షకులకు తెలియజేశారు. జ్యోతిషశాస్త్రాన్ని ధనార్జన కొఱకు కాకుండా పరుల క్షేమాన్ని కాంక్షించి వినియోగించుకునే వారని శ్రీ అచ్యుతరావు కొనియాడారు.

మచిలీపట్నం పురపాలక సంఘ అధ్యక్షులు శ్రీ బచ్చుల అర్జునుడు శ్రీ రాఘవశర్మగారి వ్యక్తిత్వాన్ని, మహనీయతను ప్రశంసిస్తూ, కార్యక్రమంలో పాల్గొన్నందుకు తామెంతో అనందాన్ని, స్ఫూర్తిని పొందామని చెప్పారు.

ఆ తర్వాత ఆగమశాస్త్ర పండితులు శ్రీ వేదాంతం అనంత పద్మనాభాచార్యులవారికి, జ్యోతిష శాస్త్రవేత్త శ్రీ పింగళి వేంకట సుబ్రహ్మణ్యాచలపతిరావుగారికి, స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ మంత్రి వేంకటేశ్వరరెడ్డిగారికి, ప్రముఖ కవి శ్రీ దాసి బసవయ్యగారికి శ్రీ రాఘవశర్మగారి కుటుంబ సభ్యులు సన్మానం చేశారు. సన్మానితులు సంక్షిప్తంగా తమ స్పందనను తెలియజేశారు.

దాదాపు అయిదు గంటలసేపు సాగిన ఈ విశిష్ట కార్యక్రమం..... ఎంతో ఆనందాన్ని, స్ఫూర్తిని కల్గించిదనటంలో ఏమీ సందేహం లేదు. ఈ కార్యక్రమానికి రూపకల్పన చేసిన రాఘవశర్మగారి పుత్రులు, పౌత్రులు, ఆహ్వాన సంఘానికి బందరు శాసన సభ్యులు శ్రీ పేర్ని వెంకట్రామయ్య (నాని) అధ్యక్షులుగాను, శ్రీ దింటకుర్తి అచ్యుతరావు సమన్వయకర్తగానూ, శ్రీ గుడివాడ రామచంద్రరావు, డా॥ రావి రంగారావు ఉపాధ్యక్షులుగాను, శ్రీ గురుజాడ చిరంజీవి, శ్రీ సి. శేషాచార్యులు (అప్పాజీ) కార్యదర్శులుగాను, సిటీ కేబుల్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కొల్లు శ్రీనివాసరావు, శ్రీ ముదిగొండ శాస్త్రి సంయుక్త కార్యదర్శులుగాను వ్యవహరించారు.

శ్రీ ముదిగొండ శాస్త్రి గారి వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది. కాని ఒక మధురస్మృతిగా మాత్రం బందరు పుర ప్రజల హృదయాలలో ఇది స్థిరంగా నిలిచిపోయింది.





# మరపురాని మహా మనీషి శ్రీ గురుజాడ రాఘవశర్మ

**డా॥ బోయిన వెంకటేశ్వరావు**, I.A.S
M.A. (Litt), B.L.Ph.D. ,
జడ్జి - డిస్ట్రిక్ కన్స్యూమర్ ఫోరం, కాకినాడ

ప్రతిరోజు సాయంత్రం 5-00 గంటల సమయంలో రైల్వేట్రాక్ ప్రక్క నుండి కబుర్లు చెప్పుకుంటూ నడుస్తూ వెళ్ళే 60 ఏళ్ళ వృద్ధుడొకాయన, 16 సం॥ల ఎస్.ఎస్.ఎల్.సి చదువుతున్న కుర్రాడొకడు, బందరు వాసులకు సుపరిచితులే. వీళ్లిద్దరి మధ్య వున్న వయస్సు అంతరం వీరి ఆత్మీయ స్నేహానికి అడ్డం కాలేదు. ఆ 60 ఏళ్ళ వృద్ధులే శ్రీ గురుజాడ రాఘవశర్మగారు! ఆనాటి 16 సం॥ల ఆ కుర్రాడు నేనే. నాకు ఛందస్సు నేర్పించి పద్యాలు వ్రాయడం నేర్పిన గురువరేణ్యులు శ్రీ గురుజాడ.

పి.యు.సి పాసవ్వగానే బి.ఏ లో స్పెషల్ తెలుగు, స్పెషల్ ఇంగ్లీష్ (1958లో మొట్టమొదటి సారిగా బందరు హిందూ కాలేజీలో ప్రవేశపెట్టబడిన గ్రూప్) గ్రూప్ తీసుకోమని నన్ను ప్రోత్సహించింది కూడా శ్రీ రాఘవశర్మగారు. బి.ఏ (లిట్) తర్వాత 'కో-ఆపరేటివ్ సబ్ రిజిస్ట్రారు' గా డైరెక్ట్ సెలక్షన్ వచ్చినప్పుడు,ఆప్యాయంగా నా తల నిమురుతూ 'ఇది కేవలం ప్రారంభమే. ముందు ముందు ఇంకా పెద్ద పోస్టులు నీకు రానున్నాయి' అని నన్ను వెన్నుతట్టి ప్రోత్సహించిన జ్యోతిషశాస్త్రవేత్త కూడా ఈ కవిశేఖరులే. ఆయన వ్రాత దర్శకులు - స్రష్ట. ఆయన వాక్కుకు అమోఘమైన శక్తి ఉంది. ఆయన చెప్పినట్లుగానే నాకు వరుసగా మూడుసార్లు గ్రూప్ - 1 గెజిటెడ్ ఆఫీసర్గా 'డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ కో-ఆపరేటివ్ సొసైటీస్' మునిసిపల్ కమిషనర్,'డిప్యూటీ కలెక్టర్'గా డైరెక్ట్ సెలక్షన్స్ రావడం ఒక ఎత్తయితే, ఆ వచ్చిన పోస్టులలో ఏ దిశగా నాకు పోస్టింగ్ వస్తుందో కూడా చెప్పిన త్రికాలజ్ఞులు ఆయన.

ట్రైబల్ ఏరియాలో పోస్టింగ్ వస్తుందని చెప్పినప్పుడు నన్ను ఖమ్మం జిల్లా పాల్వంచలో "సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ" స్పెషల్ డిప్యూటీ కలెక్టర్గా పోస్ట్ చేసారు.

బహుముఖీన వ్యక్తిత్వ విలసనంతో పాటు జాతక, సాహిత్య విభాగాలలో వారి ప్రజ్ఞ అసమాన్యం. అనితర సాధ్యం. ఆయన స్వాతంత్ర్య సమరయోధులు. జాతీయాభిమానాన్ని, దేశభక్తి స్ఫూర్తిని కలిగించే జాతీయ గీతాలను ఆయన రచించడమేగాకుండా, ప్రసిద్ధ జాతీయ గేయాల పరిచయం కలిగించే వ్యాసాలతో కూడిన ఆయన గ్రంథాన్ని ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ప్రచురించింది. జాతీయ గీతాలు భావసంపదను, ఆయా గేయాల రచయితల జీవిత ఘట్టాలను శ్రీ గురుజాడవారు ఆ గ్రంథంలో హృద్యంగా పొందుపర్చిన తీరు విద్వన్మణుల ప్రశంసలను పొందింది. జాతీయ గేయాలలో, జాతి ఔన్నత్యం, ఆత్మ గౌరవం, జాతి యొక్క సహజ సంస్కృతి ఎలా ప్రతిఫలించిందో, ఆయన సోదాహరణంగా వివరించారు.

చిలకమర్తివారి తేనెలొలుకు కమ్మని పలుకు

"భరత ఖండంబు చక్కని పాడియావు
హిందువులు లేగదూడలై యేడ్చుచుండ
తెల్లవారను గడుసరి గొల్లవారు
పితుకుచున్నారు మూతులు బిగియగట్టి"

రాయప్రోలు వారి – "ఏ దేశమేగినా ఎందుకాలిడినా" గరిమెళ్లవారి – "వందనమిదిగైకొనుమీ ! భారతజననీ" దువ్వూరి వారి – "జోహార్! జోహార్ భారతమాతా" వడ్డాది రచించిన" "దండాలు! దండాలు! భారతమాత" దేవులపల్లి వారి"జయ జయ ప్రియభారత జనయిత్రీ! దివ్యధాత్రీ" బంకించంద్ర ఛటర్జీ రచించిన "వందేమాతరం" రవీంద్రనాథ్ ఠాగూర్ "జనగణమణ" మొదలైన హృదయ భావ పరిపూర్ణమైన రసార్ద్ర గేయాలలోని అమోఘశక్తిని, అవి దేశభక్తిని ఎలా ప్రజ్వలింపజేసిందీ అద్భుతంగా వివరించారు. జాతీయజెండా పుట్టు పూర్వోత్తరాలు గురించి, జెండా సత్యాగ్రహోద్యమం గురించి, బందరు కోనేరు సెంటర్ స్తంభం (గుండు) పైన జెండా ప్రతిష్టించినపుడు జరిగిన లాఠీచార్జి సంఘటన గురించి, ఒకప్రక్క పోలీసులు లాఠీలతో తెగబాదుతున్నా, జబ్బలు పట్టుకుని ఇవతలకు లాగుతున్నప్పుడు, భుజాల నుండి నెత్తురు ధారగా కారుతున్నా, జెండా ప్రతిష్ఠించి, గట్టిగా ధృఢంగా నిలబడ్డ జెండావీరుడు తోట నరసయ్యగారి ధైర్యసాహసాలు గురించి, ఇంకా ఎన్నో ఒళ్ళు గగుర్పొడిచే సన్నివేశములను గురుజాడ వారు ఈ గ్రంథంలో పొందుపర్చారు.

రాఘవశర్మగారు కృష్ణ భక్తి తత్పరులు. ఎక్కువగా కృష్ణనామ స్మరణం చేస్తుండేవారు. 'ముకుందమాల' ను సంస్కృతం నుండి తెలుగులోనికి అనువదించినప్పుడు, మూలంలోని అన్ని విశేషాలను, గంభీరార్థాలను, మృదుమధురంగా అనువదించి దానికి మరింత శోభను, వన్నెను తెచ్చారు. ముకుందుని అమితంగా ఆరాధించిన ఈ భక్తాగ్రణి బందరు పట్టణాన్ని 'బృందావనం'గా భావించడమేకాక తన యింటికి బృందావన అని పేరు పెట్టుకున్నారు. తన కావ్యాలకు 'బృందావన ప్రసూనములు' అని, ఆయన మనుమలు పెట్టిన ప్రింటింగ్ ప్రెస్‌కు 'బృందావన్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్' అని పేరు పెట్టారు.

గురుజాడ రాఘవశర్మగారి కావ్యం "కల్పలత" ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర, మద్రాస్, మైసూర్, ఉత్కళ, ఉస్మానియా విశ్వ విద్యాలయాలలో పాఠ్య భాగంగా చేయబడటం, అనేక మార్లు పునర్ముద్రణ పొందడం వారి అమోఘ కావ్య రచనా శక్తికి తార్కాణం.

స్వాతంత్రోద్యమ ప్రారంభం నుండి, స్వాతంత్ర్యం లభించే వరకు జరిగిన అనేక ఘట్టాలను ఆయన పద్యాలలో, పాటల్లో, గేయాల్లో సర్వసులభమైన సరళశైలిలో పొందుపరిచారు. "స్వాతంత్ర్య పథం" కవితా సంకలనం అనేక మార్లు పునర్ముద్రణ పొందింది. గాంధీజీ అహింసా విజయయాత్రను వర్ణించిన "నవకాళి" మహాత్ముని సత్యాన్వేషణ మార్గాన్ని, వారి హిత బోధలను వివరించింది. బంగ్లాదేశ్‌లోని "నౌకాలి" దురంతం గురుజాడ రాఘవశర్మగారిని తీవ్రంగా కలిచివేసింది. ఆయన అనుభూతిలోని విషాదం వీర కవితా ప్రవాహమై గేయ రూపంగా వెలువడింది. అది కొన్ని లక్షల గుండె లోతుల్లోకి చొచ్చుకొని వెళ్ళింది.

గురుజాడ రాఘవశర్మగారి జీవితం సహకారోద్యమం, ఖాదీ కలంకారి ఉద్యమాలతో

ముడిపడి వుంది. ఈ రెండు ఉద్యమాల సాఫల్యాల గురించి ఆయన ఉత్తేజకరమైన ఉపన్యాసాలు చేసేవారు. మహా వక్తగా, ఒక ఉద్వేగం, ఉద్విక్తమవుతుంటే అనుభూతి ఆవిష్కరింపబడుతున్నట్లు సభల్లో మాట్లాడుతుంటే జనం లాలాప్యపారవశ్యాన్ని పొంది చప్పట్లు కొడుతుంటే వాటిని మా నాన్నగారు స్వర్గీయ శ్రీ బోయిన వీరరాఘవయ్యగారు (కమర్షియల్ టాక్స్ ఆఫీసరు) తరచు చెప్తుండేవారు.

నాకు రాఘవశర్మగారితో వున్న సాన్నిహిత్యం ఆయన నా యవ్వన ప్రాయంలో, పోటీ పరీక్షలు వ్రాయమని నన్ను ప్రోత్సహించిన ఆ స్మృతులు నాకు మధుర జ్ఞాపకాలుగా ఇంకావెన్నంటే వున్నాయి.

సాహితీవేత్తగా, జ్యోతిష శాస్త్ర నిష్ణాతునిగా ఏమాత్రం అతిశయం లేకుండా గలగలా మాట్లాడుతూ, చిన్నా పెద్దలతో కలిసిమెలిసి పోయే వ్యక్తిత్వంతో శ్రీ గురుజాడ రాఘవశర్మగారు నా గుండె జ్ఞాపకాలలో ఇంకా సజీవులే!

ఆయన శతజయంతి సభలో కుర్తాళం పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ సిద్ధేశ్వరానంద భారతీస్వామివారు, మంత్రులు, యం.ఎల్.ఏలు, శ్రీ బచ్చుల అర్జునుడు వంటి బందరు పట్టణ ప్రముఖులు నివాళులర్పించడం ఒక మహోజ్వల సన్నివేశం. ఇంత గొప్ప సభకు అధ్యక్షత వహించడం నా అదృష్టంగా భావిస్తున్నాను.





శ్రీనిలయంబు, మౌనిపరిసేవితసద్మము, దేవతాళికిం
పూనిన తావు వైరిని కరోగ్రశరాళికి డాలు, అంజనీ
సూనుడు పేర్మిమై తిరుగుచోటు, నిజాశ్రిత భక్తకోటి, సం
త్రాణము, నీ మహాస్థలము,నాయన! చేర్చి తివన్నపూర్ణల
క్ష్మీనరసింహదేవ, దయసేయగదే స్థిరభక్తి నీపయిన్।

**- గురుజాడ రాఘవశర్మ**

# అంకితం



కొలిచినఁ గల్గు దేవతలకున్ దయ, యా పితృదేవతావళిన్
దలచిన వంశవృద్ధియగుఁ దామర తంపరవోలె, దట్టమై
మొలిచిన వంశ భూజమట పూచిన తంగెడు భంగి మా కొలం
బెలమి వహింప **సంచిక** సమర్పణ జేసెద మీదు భక్తితోన్।

**- గురుజాడ చిరంజీవి**

With Best Compliments from :

P. Ganesh

☎ : 0866-2570934
Cell : 9440175937

# SANTOTSH PAPER AGENCIES

WHOLE SALE PAPER DEALERS
Art Paper, Art Board &
All variety Papers, Boards

D.No. 28-8-9, A.S. Road, Shop No. 4,
Varun Towers, Beside Priyadarshini Theatere,
VIJAYAWADA- 520 002.

*With Best Compliments from :*

# SREEVANI OFFSET PRINTERS

**24-60/A, Ramanaidupet**

**MACHILIPANTAM - 521 001.**

**☎ : 221137, 226667**

*With Best Compliments from :*



**Chandra Sekhar Komaragiri**

Principal

# *Sree Balaji Vidyalayam*

English Medium High School

**24-63, Ramanaidupet, MACHILIPANTAM - 521 001.**

**☎ : 222125 (S), 222818 (R)**

శుభాకాంక్షలతో....

☎ 252665

# బందరు డివిజన్ రా & బాయిల్డ్ రైస్ మిల్లర్స్ వెల్‌ఫేర్ అసోసియేషన్

(రి.నెం. 527/1995)

## మచిలీపట్నం - 521002.

| ప్రెసిడెంట్ : | ట్రెజరర్ : | సెక్రటరీ : |
|---|---|---|
| **ఎస్.. కృష్ణాజీరావు** | **పి.ఎల్. పాండురంగారావు** | **ఎ. హరి రామకృష్ణ** |
| ☎ : Mill : 251329, (R) 251461 | ☎ : Mill : 258128, 258175, Res : 223627 | ☎ : Mill : 244508, Res : 244328 |
| (R) 08674-253304 | Cell : 98481 86008 | Cell : 98481 53528 |

| | | |
|---|---|---|
| 1. | శ్రీ గుడివాడ రామచంద్రరావు | గౌరవాధ్యక్షులు |
| 2. | శ్రీ సోమూరి కృష్ణాజీరావు | అధ్యక్షులు |
| 3. | శ్రీ తమ్మన ఆంజనేయులు | ఉపాధ్యక్షులు - 1 |
| 4. | శ్రీ తాడేపల్లి మెహర్ బాబా | ఉపాధ్యక్షులు - 2 |
| 5. | శ్రీ అన్నం హరిరామకృష్ణ | కార్యదర్శి |
| 6. | శ్రీ కంతేటి పుల్లయ్య | సహాయ కార్యదర్శి-1 |
| 7. | శ్రీ ప్రత్తిపాటి ప్రభాకరరావు | సహాయ కార్యదర్శి-2 |
| 8. | శ్రీ పాలకుర్తి లక్ష్మీపాండురంగారావు | కోశాధికారి |
| 9. | శ్రీ చలువాది ఆంజనేయులు | కమిటీ సభ్యులు |
| 10. | శ్రీ మాజేటి శ్రీనివాస చక్రవర్తి | " |
| 11. | శ్రీ వంకాయల ప్రసాదరావు | " |
| 12. | శ్రీ అన్నావఝుల చంద్రశేఖర్ | " |
| 13. | శ్రీ సబ్బిశెట్టి హరనాధబాబు | " |
| 14. | శ్రీ కొప్పర్తి నరశింహమూర్తి | " |
| 15. | శ్రీ చిడేపూడి నారాయణరావు | " |
| 16. | శ్రీ వత్తుమిల్లి వెంకటేశ్వరరావు | గౌరవ సలహా సంఘ సభ్యులు |
| 17. | శ్రీ తమ్మన సూర్యనారాయణరావు | " |

మరియు సభ్యులు

*With Best Compliments from :*

# Kanthi

## KANTHI PRINTING INKS PVT. LTD.

PITCHAIAH STREET, VENKATESWARAPURAM,
VIJAYAWADA - 520 010. A.P.
TEL: 0866 - 2471751

*With Best Compliments from :*

☎ 0866 - (O) 2571652

# OSWAL PAPERS

B.O. : 26-3-135, NRP ROAD, GANDHI NAGAR
VIJAYAWADA -3

*With Best Compliments from :*

Coates

# COATES OF INDIA LIMITED

**SOUTHERN REGION**

**A Dainppon Ink & Chemicals Inc. Group Company**

92, Sheik Maistry Street, Royapuram,

CHENNAI - 600 013.

Telephone : 25952601 / 2602 / 2603, Fax : 25953850

E-mail : coateschennai@mds.coates.com

Web Site : www.coatesofindia.com

**REGISTERED OFFICE :**

**Transport Depot Road, Kolkata 700 088**

**GROUP**

*With Best compliments from :*

వధూవరుల అన్వేషణలో సమయము, శ్రమ, ధనము ఆదా చేసుకోనండి

# వాసవీ సేవా సంస్థ (రి)

ఆర్యవైశ్య వధూవరుల పరిచయ - సామూహిక వివాహ సంస్థ

వివాహాది శుభాకార్యములకు సంగీత,నృత్య కచేరీలు మరియు సభలు, సమావేశములు జరుపుకొనుటకు తీర్చిదిద్దబడిన

## శ్రీమతి అన్నం వీరరాఘవమ్మ రాఘవరావు కళ్యాణ మందిర్

25/16, బుట్టాయిపేట, ఐదురోడ్ల సెంటరు, మచిలీపట్నం. ☎ 231543

కొల్లూరి రామకృష్ణారావు, అధ్యక్షులు
గెల్లి సత్యనారాయణమూర్తి, కార్యదర్శి
కాళేపల్లి జగన్మోహనరావు, కోశాధికారి
మామిడి వేణుగోపాలరావు, ఉపాధ్యక్షులు
నిడమానూరి దుర్గామల్లేశ్వరరావు, కన్వీనర్
వై.వి.ఆర్. పాండురంగారావు, కార్యదర్శి
ఓలేటి సుబ్బారావు (బాలయ్య), ఉపాధ్యక్షులు
తూనుగుంట్ల మాణిక్యాలరావు, ఆర్గనైజర్

*With Best compliments from :*

మీకు కావలసిన అన్ని రకముల
విజిటింగ్ కార్డ్స్, పామ్‌ప్లేట్స్, రిజిష్టర్లు,
ఓచర్ పుస్తకములకు, ఫోటోతో సహా నిర్యాణం కార్డులకు
మరియు అన్ని రకముల గవర్నమెంట్ ప్రింటింగ్ వర్కులకు
పేరు పొందిన వారు

# మధు ఆఫ్‌సెట్ ప్రింట్స్ & గ్రాఫిక్స్

24/193, చాకిరేవుపాలెం పంజా 3 రోడ్ల కార్నర్ ఆఫ్‌సెట్ ప్రెస్
రామానాయుడుపేట, మచిలీపట్నం - 521 001

ప్రొప్రయిటర్ : జె. మధుసూదనరావు, B.A.,Lit.,

☎ : 223171 (O), 227037 (R), Cell : 9848127037

*With Best Compliments from :*

# GANDHI VIDYALAYA

Recognised by Government of A.P. ☎: 223433

**Balaramunipet, MACHILIPATNAM**

**English Medium High School L.K.G to Xth**

*Members of Managing Committee*

**Sri G.V. Gunnaiah Chetty**
Secretary & Correspondent

**Sri M.V. Sitapati Rao**
Treasurer

Sri Gudivada Ramachandra Rao
Sri Tammana Anjaneyulu (Hanuman)
Sri Jangala Haranadha Babu
Sri Palakurthi Gopala Krishna Murthy
Sri Tadepalli Meherbaba
Sri Tatavarti Satyanarayana Murthy
Sri Kuralla Ramachandra Rao
Sri Palakurthi Lakshmi Ganapati Rao

**Moto : *Education Brings Perfection***

**Smt. K. Jewlett,** M.Sc., M.Ed.,
Head Mistress, High School

**P. Srinivasa Murthy,** M.A., M.Ed.,
Head Master, Elementary School

శుభాకాంక్షలతో....



శ్రీ ఆత్మూరి లక్ష్మినృసింహసోమయాజులు
బి.ఏ., బి.ఎల్., డి.జి.డబ్ల్యు, సి.టి.
కరింగల్ జమీందారు

స్థాపితం : 1915 ☎: 222322

# శ్రీలక్ష్మీ నృసింహ సోమయాజి వైశ్య సమాజము

డోర్.నెం. 7/177, ఆజాద్ రోడ్డు, మచిలీపట్నం - 521 001 (ఆం॥ప్ర॥)

అధ్యక్షులు :
**శ్రీ గుడివాడ వెంకట గున్నయశెట్టి**
☎: 223502 (R)

ఉపాధ్యక్షులు :
**శ్రీ నిడమానూరి దుర్గామల్లేశ్వరరావు (దుర్గారావు)**
☎: 226424 (O)

కార్యదర్శులు : శ్రీ గుడివాడ రామచంద్రరావు, ☎ : (O) 223077,222419, (R) 222682, 229123
శ్రీ మాజేటి వెంకటసీతాపతిరావు, ☎ : (O) 222240, 228840, (R) 221906, 222930

సహాయ కార్యదర్శులు : శ్రీ మామిడి ధనతర్నారావు
శ్రీ తుమ్మలపల్లి జగన్నాథం, ☎ : (O) 227802, (R) 229791

లైబ్రరి కార్యదర్శి : శ్రీ వై. వి. ఆర్. పాండురంగారావు, ☎ : (O) 227045, (R) 221535

అనుబంధ సంస్థలు : వాసవి విద్యాపరిషత్, గాంధీ విద్యాలయ,
శ్రీమతి కొల్లిపర లక్ష్మీనరసమ్మ రావుబహుద్దూర్ గంగాధర బాబూరావు ఆర్యవైశ్య కళ్యాణ మందిరము
వాసవీ విద్యార్థి వసతి గృహము, తమ్మనవారి అపర కర్మల సత్రము

**సేవా పథకములు : ✤ విద్యానిధి ✤ వివాహనిధి ✤ పోషక నిధి ✤ వైద్య నిధి ✤ దహన సంస్కార నిధి**

*With Best Compliments from :*



# మాస్టర్ ఇ.కె. బాలభాను విద్యాలయం

**14/264, ఈడేపల్లి, మచిలీపట్నం.ఫోన్ : 22388**

*Ch. S. N. Raju*, B.A.,
PRINCIPAL

---

ESTD : 1982 ☎ ITI : 222560, Res. : 221410

# కృష్ణవేణి I.T.I/ I.T.C.,

(భారత ప్రభుత్వముచే శాశ్వత గుర్తింపుపొందిన సంస్థ)

ప్రభుత్వ గుర్తింపు నెం. DGET - 6/1/20/99-TC

**బైపాస్ రోడ్, సాయినగర్ కాలనీ, మచిలీపట్నం - 521001.**

**మా సంస్థ శిక్షణనిస్తున్న కోర్సులు**

| | | | |
|---|---|---|---|
| 1. ఎలక్ట్రిషియన్ | - | 2 సం॥లు | SSC Pass |
| 2. ఫిట్టర్ | - | 2 సం॥లు | SSC Pass |
| 3. ఎలక్ట్రానిక్ మెకానిక్ | - | 2 సం॥లు | SSC Pass |
| (స్త్రీ అభ్యర్థినులు కూడా అర్హులే) | - | | |
| 4. డీజిల్ మెకానిక్ | - | 1 సం॥ | SSC Pass |

**మా ఐ.టి.ఐలో చదువు విద్యార్థులకు ఐ.టి.ఐ ఆవరణలో ఉచిత కంప్యూటర్ శిక్షణా సౌకర్యము కలదు.**

మా ఐ.టి.ఐ స్థాపించి 22 సంవత్సరములు పూర్తయిన శుభసందర్భమున మా ఐ.టి.ఐలో చేరు ప్రతి విద్యార్థికి (అన్ని కులములవారికి) ఐ.టి.ఐ చదువుటకు కావలసిన అన్ని రికార్డు పుస్తకములను మరియు కాలేజిలో ధరించవలసిన యూనిఫారమును ఉచితముగా ఇచ్చుచున్నామని తెలియజేయుటకు మిక్కిలి సంతోషిస్తున్నాము.

The Andhra Bank Employees' Co-operative Bank Ltd.
EACH FOR ALL
ALL FOR EACH
REGD. NO. 2NN
ESTD. 1952
Hyderabad

# ది ఆంధ్రా బ్యాంక్ ఎంప్లాయీస్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్

స్థాపితం : 1952, రిజిష్టర్డు & సెంట్రల్ ఆఫీస్ : బ్యాంక్ స్ట్రీట్, హైదరాబాద్

శాఖలు : మచిలీపట్నం ✱ హైదరాబాదు ✱ రాజమండ్రి

మా బ్యాంకు ప్రప్రథమ ఉద్యోగి అయిన
కీ॥శే॥ 'కవిశేఖర' శ్రీ గురుజాడ రాఘవశర్మ గారి
శత జయంత్యుత్సవము సందర్భమున

ఆహ్వాన సంఘము వారికి, మా ఖాతాదారులకు,
శ్రేయోభిలాషులకు, మా హృదయ పూర్వక అభినందనలు.

డిపాజిట్లపై ప్రస్తుతము అమలులో వున్న వడ్డీ రేట్లు

| | వయో వృద్ధులకు | ఇతరులకు |
|---|---|---|
| 30 రోజుల నుండి 90 రోజుల వరకు | 5.75% | 5.25% |
| 91 రోజుల నుండి 180 రోజుల వరకు | 6.00% | 5.50% |
| 181 రోజుల నుండి 1 సం॥ వరకు | 7.00% | 6.50% |
| 1 సం॥ పైబడి 2 సం॥ల వరకు | 7.50% | 7.00% |
| 2 సం॥ల పైబడి | 8.25% | 7.75% |

ది. 31-3-2004 నాటికి

| మొత్తం వ్యాపారం | మొత్తం డిపాజిట్లు | మొత్తం ఋణములు |
|---|---|---|
| రూ. 249 కోట్లు | రూ. 144 కోట్లు | రూ. 105 కోట్లు |

లాభం : 141 లక్షలు

B.S.R. Mohan Reddy
President

K. Vijaya Kumar
Vice -President

DIRECTORS

V. Anil Kumar
B. Ashok Kumar
C. Yerikala Reddy
K.Janaki Ram
V. Narayana Rao
Naresh Kumar
K. Rama Chander Rao
K.R.K. Reddy
S. Satyaki Prasad
N.V.Satyanrayana
R.M.Dasaradha Ramaiah

V. Rama Krishna Rao
Chief Manager

P. Purnachandra Rao
Offciating Secretary


Multi Colour Brochures
Annual Reports
Carton Boxes
Magazines
Calenders
Posters
HEIDELBERG
No more film
Direct plates from computer
INTRODUCING STATE-OF-THE-ART CTP (COMPUTER TO PLATE)
TECHNOLOGY FIRST OF ITS KIND IN COASTAL ANDHRA
Digital Designing
Colour Scanning, Printing of
All Publicity Material
VIJAYAWADA
OFFSET PRINTERS
39-2-55, Pitchaiah Street, Labbipet, VIJAYAWADA - 520 010. A.P., INDIA.
Ph : +91 - 866 - 2476324, 2479820